అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ


సమగ్ర తెలుగు దినపత్రిక

శనివారం 16-11-2024

సంపుటి : 10 | సంచిక : 317 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు | వెల : 6.50



కొనసట్లే!



ముఖ్యమంత్రి ఆదేశించినా మందకొడిగానే..

- తేమ, నాణ్యత పేరుతో తూకంలో తీవ్ర జాప్యం..
- రోజులతరబడి ఎదురుచూడలేక మిల్లర్లకే అమ్ముకుంటున్న వైనం
- తక్కువ ధరకు కొని ఎక్కువ ధరకు ఇతర రాష్ట్రాలకు..
- వరికోతలు ఊపందుకుంటున్నా ఏర్పాట్లు శూన్యం

జిల్లాకో ప్రత్యేక అధికారిని నియమించినా మారని పరిస్థితి

- ఇప్పటివరకు ప్రభుత్వ ఆధ్వర్యంలో 9.5 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- ఎఫ్‌సీఐ లక్ష్యం నెరవేరేనా...

ధాన్యాన్ని అమ్ముకునేందుకు రైతుల పాట్లు



నవతెలంగాణ - కరీంనగర్/వరంగల్/ఖమ్మం/మెదక్ ప్రాంతీయ ప్రతినిధులు


ధాన్యాన్ని పండించడం కంటే, పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికే ఎక్కువ కష్టపడాల్సి వస్తోందని రైతు ఆవేదన చెందుతున్నాడు. ధాన్యం సేకరణలో ప్రభుత్వ పెద్దల మాటలు ఘనంగా ఉన్నా.. ఆచరణ అనుకున్నంతగా లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకునేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ అధికారులు ఐకేపీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని చెబుతున్నా, ధాన్యాన్ని అమ్ముకోవడానికి రైతులు రోజుల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొనుగోలుకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రత్యేకంగా జిల్లాకొక ప్రత్యేక అధికారిని నియమించినా పరిస్థితుల్లో మార్పు లేదు. ఎఫ్‌సిఐ విధించిన తేమశాతం నిబంధనలతో పాటు, సీఎంఆర్ విషయంలో మిల్లర్లు, ప్రభుత్వం మధ్య సరియైన ఒప్పందాలు జరగక కొనుగోళ్లు మందకొడిగా జరుగుతున్నాయి. ప్రభుత్వ కేంద్రాల్లో తేమ, నాణ్యత పేరుతో తూకంలో తీవ్ర జాప్యం.. రోజుల తరబడి పడిగాపులు పడలేక, మరోవైపు వాతావరణంలో తేమ పెరగడం, అకాల వర్షాల భయంతో వచ్చినకాడికే చాలనుకొని మిల్లర్లకే అమ్ముకుంటున్న పరిస్థితి నెలకొంది. దీనికి తోడు ఐకేపీ కేంద్రాల్లో ఒక చోట లారీల కొరత, మరో చోట మిల్లుల వద్ద ధాన్యం రోజుల తరబడి దించడంతో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు ఆశించిన మేరకు ధాన్యం రావడం లేదని క్షేత్రస్థాయి పరిస్థితుల్ని బట్టి తెలుస్తోంది. ఈ సమస్యల మధ్య సతమతమవుతూ చేసేదేమీ లేక చివరికి తక్కువ రేటుకు దళారులకు అమ్ముకుంటున్నారు. వ్యాపారులు, మిల్లర్లు పెద్దఎత్తున కల్లాల నుంచే కొనుగోలు చేస్తున్నారు. పచ్చివడ్లనే సన్నాలకు క్వింటా రూ.2400 నుంచి రూ.2600, దొడ్డురకానికి రూ.1850-రూ.1900 ఇచ్చి మరీ కొనుగోలు చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.500 బోనస్‌తో ఈసారి భారీ ఎత్తునే సన్నరకం వరి సాగు విస్తీర్ణం పెరిగింది. ఆ మేరకు దిగుబడీ వస్తోంది. ఖరీఫ్‌లో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని ఎఫ్‌సీఐ లక్ష్యంగా పెట్టుకుంది. ఆ విధంగా ఏడువేల పైగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఐకేపీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు, మరికొన్ని కేంద్రాలను ధాన్యం సేకరణకు సిద్ధం చేసింది. అక్టోబర్ నుంచి విడతల వారీగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించింది. ఆ రకంగా రాష్ట్రవ్యాప్తంగా 28 జిల్లాల్లో ధాన్యం కొనుగోళ్లు ఊపందుకున్నాయని, ఇప్పటివరకు 9.5 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి సేకరించినట్టు ప్రభుత్వం ప్రకటించింది. ఇలా అయితే ఎప్పటిలోగా లక్ష్యం మేరకు ...6లో

కొన్నిచోట్ల ధర తగ్గించి..మరికొన్ని చోట్ల రూ.2600 చెల్లించి..

ప్రభుత్వం రూ.2,320 మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ ప్రకటించింది. అయితే ప్రభుత్వ కేంద్రాల్లో విక్రయించాలంటే 17 శాతం తేమ వచ్చేవరకు ధాన్యాన్ని ఎండలో ఆరబెట్టాలి. పైగా ధాన్యంతో తాలు, తేమ పేరుతో కొర్రీలు పెడుతుండటంతో రైతులు రోజుల తరబడి అవస్థలు పడుతున్నారు. దీంతో చేసేదేమీ లేక మిల్లర్లకు అమ్ముకునేందుకు మొగ్గుచూపుతున్నారు. అయితే వరి కోతలు పెరుగుతూ ధాన్యం వచ్చేకొద్దీ మిల్లర్లు, వ్యాపారులు ధర తగ్గిస్తున్నారు. ప్రారంభంలో క్వింటాకు రూ.2,600 - రూ.2,700 మధ్య కొని ఇప్పుడు రూ.2,200 నుంచి రూ.2,300కే కొంటున్నారు.

శ్రీలంకలో లెఫ్ట్ ప్రభంజనం

జేవీపీ నేతృత్వంలోని ఎన్‌పీపీకి మూడింట రెండొంతుల మెజార్టీ



శ్రీలంక మరో చరిత్ర సృష్టించింది. గురువారం జరిగిన పదవ పార్లమెంటు ఎన్నికల్లో జనతా విముక్తి పెరమున నేతృత్వంలోని వామపక్ష కూటమి నేషనల్ పీపుల్స్ పవర్ (ఎన్‌పీపీ)కి ప్రజలు మూడింట రెండొంతుల మెజార్టీతో అఖండ విజయం చేకూర్చారు. ఎన్నికల సంఘం వెల్లడించినదాని ప్రకారం మొత్తం 225 స్థానాలు ఉన్న పార్లమెంటులో 160 సీట్లలో ఎన్‌పీపీ విజయ దుందుభి మోగించగా, సమీప ప్రత్యర్థి సజిత్ ప్రేమదాస నేతృత్వంలోని సామాగి బలవేగయా (ఎస్‌జేబీ) 40 సీట్లకే పరిమితమైంది. మిగతా పార్టీలేవీ సింగిల్ డిజిట్ దాటలేదు. ఎన్‌పీపీ ప్రభంజనానికి దజనుకు పైగా మాజీ మంత్రులు మట్టి కరిచారు.

మొత్తం స్థానాలు 225
సాధారణ మెజార్టీ113
నేరుగా ఎన్నిక జరిగిన స్థానాలు : 196
దామాషా పద్ధతిన ఎన్నిక జరిగినవి 29
జేవీపీ నేతృత్వంలోని ఎన్‌పీపీ : 159
జేఎస్‌బీ : 40
ఇతర పార్టీలు సింగిల్ డిజిట్‌కే పరిమితం

కొలంబో: అధ్యక్షుడు అనూర కుమార దిసనాయకె ఆర్థిక, రాజకీయ రంగాల్లో తేనున్న మార్పులకు శ్రీలంక ప్రజలు పూర్తి మద్దతు పలికారు. తమిళులు అధికంగా ఉండే ఉత్తర, తూర్పు ప్రాంతాల్లో సైతం ఎన్‌పీపీ స్పష్టమైన ఆధిక్యత సాధించడం గమనార్హం. ఎన్నికల ప్రచారంలో ఒక జాతికి వ్యతిరేకంగా మరొక జాతిని ఎగదోసే విచ్ఛిన్నకర రాజకీయాలకు కాలం చెల్లిందని, దేశం ముందున్న గడ్డు సవాళ్లను అధిగమించేందుకు అందరం కలసి ముందుకు సాగుదామని అధ్యక్షుడు దిసనాయకె ఇచ్చిన పిలుపునకు ప్రజలు సానుకూలంగా స్పందించారు. దేశ ఆర్థిక, రాజకీయ రంగాల్లో వినూత్న మార్పులు తెచ్చేందుకు తనకు పార్లమెంటులో మూడింట రెండొంతుల మెజార్టీ ఇవ్వాలన్న అధ్యక్షుడి విజ్ఞప్తిని మన్నించి అసాధారణ విజయం చేకూర్చారు. బండ్లు ఓడలవుతాయి, ఓడలు బండ్లు అవుతాయన్న నానుడి నిజం చేస్తూ గత పార్లమెంటు ఎన్నికల్లో కేవలం మూడు స్థానాలకే పరిమితమైన లెఫ్ట్ కూటమి ఈ సారి 160 సీట్లు (దామాషా పద్ధతిలో లభించిన సీట్లను కూడా కలుపుకుని) సాధించగా, గత పార్లమెంటులో 145 స్థానాలు కలిగివున్న మాజీ అధ్యక్షుడు మహిందా రాజపక్స నేతృత్వంలోని శ్రీలంక పీపుల్స్ ఫ్రంట్ ఈసారి రెండు సీట్లతో సరిపెట్టుకుంది. గత సారి 54 స్థానాలు సాధించిన సామాగి జన బలవేగయా(ఎస్‌జీబీ) పార్టీ ఇప్పుడు 40 స్థానాలతో సరిపెట్టుకుంది. రెండవ అతి పెద్ద పార్టీ అదే కాబట్టి ప్రతిపక్ష హోదా దక్కించుకుంది. మాజీ అధ్యక్షుడు రణిల్ విక్రమ సింఘె అధ్యక్ష ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని చవిచూశాక, పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఆయన నాయకత్వంలోని డెమొక్రటిక్ ఫ్రంట్ పోటీ చేసి నాలుగు స్థానాలు మాత్రమే గెలుచుకోగలిగింది. మరో మాజీ అధ్యక్షుడు మహిందా రాజపక్సె పార్టీకి రెండు సీట్లు మాత్రమే దక్కాయి. 1948లో బ్రిటిష్‌వారి నుంచి స్వాతంత్ర్యం ...15లో



రాబందుల్లా భూములు గుంజుతుండ్రు

మేం అధికారంలోకి రాగానే మీ సంగతి చూస్తాం

- లగచర్లలో గొడవ చేసింది కాంగ్రెసోళ్లే..
- బీఆర్‌ఎస్ వాళ్లను టార్గెట్ చేసి కేసులు
- సంగారెడ్డి జైల్లో నిందితులతో కేటీఆర్ ములాఖత్

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

"రాబందుల్లా రైతుల నుంచి భూముల్ని గుంజుకుంటున్న సీఎం రేవంత్‌రెడ్డి.. మీరుండేది ఐదేండ్లే.. బీఆర్‌ఎస్ వాళ్లను టార్గెట్ చేసి అరెస్టు చేసి జైళ్లలో పెట్టారు. మా ప్రభుత్వం అధికారంలోకి వస్తది. అప్పుడు మీ సంగతి చూస్తం..' అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కంది జైల్లో శుక్రవారం లగచర్ల బాధితులతో ఆయన ములాఖత్ అయ్యారు. అనంతరం మీడియాతో కేటీఆర్ ...15లో

సమగ్ర కుటుంబ సర్వే దేశానికి ఆదర్శం

నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా చేపట్టండి : అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం




నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సమగ్ర కుటుంబ సర్వే దేశానికి ఆదర్శమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో సర్వేపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. సర్వేను జాప్యం లేకుండా నిర్దేశించిన కాలపరిమితిలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మొదటి దశలో నిర్వహించిన లిస్టింగ్‌లో మార్కింగ్ చేసిన 1,16,14,349 ఇండ్లల్లో సమగ్రంగా సర్వే నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర పౌరుల అభ్యున్నతికే వివరాలు సేకరించడం జరుగుతున్నదనీ, రాష్ట్ర గవర్నర్ వివరాలతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు. ఇప్పటివరకు సర్వేలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొంటున్నారని చెప్పారు. సర్వే తీరును రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ఆటంకాలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శుక్రవారం వరకు 87, 807 మంది సిబ్బంది రాష్ట్రవ్యాప్తంగా 44.1 శాతం సర్వే పూర్తి చేశారని తెలిపారు. 52,493 రూరల్, 40,901 అర్బన్ బ్లాకులుగా విభజించి కుటుంబ సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, ప్రణాళికాశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా తదితరులు హాజరయ్యారు.

కేంద్రం తీరుతో కాసులకు కటకట

గతేడాదితో పోలిస్తే రాబడిలో 6 శాతం తగ్గుదల..

- మొత్తం అంచనాలు రూ.2.74 లక్షల కోట్లు
- సెప్టెంబరు నాటికి వచ్చిన సొమ్ము రూ.1.08 లక్షల కోట్లు
- పన్నుల వాటాల్లోనూ రెండు శాతం తగ్గుదల
- సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతిబంధకం



బి.వి.యన్.పద్మరాజు

'రూపాయి రాక.. రూపాయి పోక...' ప్రభుత్వాలు బడ్జెట్‌ను ప్రతిపాదించే సమయాల్లో తరచుగా వినిపించే పదాలివి. ఇప్పుడివే పదాల గురించి రాష్ట్ర ప్రభుత్వం పదేపదే ఆలోచిస్తోంది. ఎందుకంటే ఖజానా నుంచి రూపాయి పోవటం ఎక్కువగా ఉంటే, తిరిగి రావటం తక్కువగా ఉంటోంది. దీంతో పరిస్థితి కాసులకు కటకటగా మారింది. కేంద్రంలోని మోడీ సర్కారు నిధుల విషయంలో మోకాలడ్డటమే దీనికి ప్రధాన కారణం. గతేడాదితో పోలిస్తే రాబడి ఆశాజనకంగా లేకపోవటం మరో కారణం. కేంద్ర ప్రభుత్వ పన్నుల్లో రాష్ట్ర వాటా, వాటితోపాటు అక్కడి నుంచి రావాల్సిన గ్రాంట్లు, ఇతర సాయాల విషయంలో మోడీ సర్కారు మొండి చేయి చూపటం వల్ల రేవంత్ ప్రభుత్వ అంచనాలు తారుమారవుతున్నాయి. సెప్టెంబరుతో ముగిసిన రెండో త్రైమాసికానికి సంబంధించిన కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ (కాగ్) లెక్కలు ఇవే విషయాలను విశదీకరిస్తున్నాయి. ఫలితంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై తీవ్ర ప్రభావం పడుతోంది.

గత జులైలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.2.91 లక్షల కోట్లతో పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రతిపాదించారు. ఇందులో అన్ని రకాల ఆదాయాల ద్వారా (రెవెన్యూ రాబడి, మూలధన రాబడి) రూ.2,74,057 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేశారు. అయితే గత సెప్టెంబరు నాటికి ఇందులో కేవలం రూ.1,08,011 కోట్లే ఖజానాకు చేరాయి. గతేడాది ఇదే సమయంతో పోలిస్తే ఇందులో ...5లో

ఓటేయలేదని దళితుల ఇండ్లకు నిప్పు

- అంబేద్కర్ విగ్రహం ధ్వంసం
- రాళ్లు రువ్వి.. ట్రాన్స్‌ఫార్మర్ తగలబెట్టి
- మధ్యప్రదేశ్‌లో దుండగుల దుశ్చర్య

3లో..



ఝాన్సీ మెడికల్ కాలేజీలో భారీ అగ్నిప్రమాదం

10 మంది చిన్నారులు సజీవ దహనం

వివరాలు 2లో

గ్రూప్-3 నిర్వహణకు సర్వం సిద్ధం

- ఏర్పాట్లు పూర్తి చేసిన టీజీపీఎస్సీ • రేపటినుంచి రాతపరీక్షలు
- పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే గేట్లు మూసివేత
- ఉదయం 9.30, మధ్యాహ్నం 2.30 వరకే అభ్యర్థులకు అనుమతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో గ్రూప్-3 పోస్టుల భర్తీకి సంబంధించి ఆది, సోమవారాల్లో రాతపరీక్షలు జరగనున్నాయి. ఈ పరీక్షల నిర్వహణకు సంబంధించి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) సర్వంసిద్ధం చేసింది. పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఏర్పాట్లను పూర్తి చేసింది. ఆదివారం రెండు విడతల్లో ఉదయం, మధ్యాహ్నం, సోమవారం ఒకే విడత ఉదయం మాత్రమే రాతపరీక్షలను టీజీపీఎస్సీ నిర్వహించనుంది. ఈనెల పదో తేదీ నుంచి టీజీపీఎస్సీ వెబ్‌సైట్ ద్వారా హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునేందుకు అవకాశం కల్పించింది. ఆదివారం ఉదయం మొదటి పరీక్ష ప్రారంభమయ్యే వరకు హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునేందుకు అవకాశమున్నది. గ్రూప్-3కి రాష్ట్రవ్యాప్తంగా 5,36,477 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. వారి కోసం 1,401 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసింది. గ్రూప్-3లో మొత్తం మూడు పేపర్లున్నాయి.

ఆదివారం ఉదయం మొదటి విడతలో జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్ పేపర్, మధ్యాహ్నం రెండో విడతలో హిస్టరీ, పాలిటీ అండ్ సొసైటీ పేపర్లకు పరీక్షలు జరుగుతాయి. సోమవారం ఉదయం విడతలో ఎకానమి, డెవలప్‌మెంట్ పేపర్‌కు పరీక్షను టీజీపీఎస్సీ నిర్వహిస్తుంది. పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే గేట్లు మూసివేస్తామని అధికారులు స్పష్టం చేశారు. సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అభ్యర్థులకు సూచించారు. మొదటి విడతలో ఉదయం పది నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షను నిర్వహిస్తారు. ఉదయం 8.30 నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులకు అనుమతి ఉంటుంది. ఉదయం 9.30 గంటలకు గేట్లు మూసివేస్తారు. ఆ తర్వాత వచ్చిన అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించబోరు. రెండో విడత మధ్యాహ్నం మూడు నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్ష జరుగుతుంది. మధ్యాహ్నం ఒకటిన్నర నుంచి అభ్యర్థులకు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి ఉంటుంది. మధ్యాహ్నం 2.30 గంటల వరకే అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారు. ఆ తర్వాత వచ్చిన వారికి అనుమతి ఉండబోదు. మొదటి రోజు తెచ్చిన హాల్‌టికెట్‌ను మిగతా రోజు జరిగే పరీక్షకు కూడా తేవాలని అధికారులు సూచించారు. హాల్‌టికెట్‌లో ఉన్న నిబంధనలను పాటించాలని కోరారు. సాంకేతికంగా ఏమైనా సమస్యలుంటే టీజీపీఎస్సీ హెల్ప్‌డెస్క్ 040-23542185, 040-23542187 నెంబర్లతో పాటు helpdesk@tspsc.gov.in మెయిల్‌ను సంప్రదించాలని సూచించారు. తెలంగాణ తొలి గ్రూప్-3 ద్వారా 1,388 పోస్టుల భర్తీకి టీఎస్‌పీఎస్సీ 2022, డిసెంబర్ 30న నోటిఫికేషన్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే.

ఝాన్సీ మెడికల్ కాలేజీలో భారీ అగ్నిప్రమాదం

- 10 మంది చిన్నారులు మృతి



ఝాన్సీ: శుక్రవారం అర్ధరాత్రి మహారాణి లక్ష్మీ బాయి మెడికల్ కాలేజీలోని నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లోని (ఎస్ఎన్‌సీయూ) వార్డులో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ మంటల్లో ఊపిరాడక పదిమంది నవజాత శిశువులు మరణించారు. మంటలు చెలరేగిన వార్డులో 47 మంది నవజాత శిశువులు ఉన్నారు.ఘటన జరిగిన వెంటనే 31 మంది నవజాత శిశువులను సురక్షితంగా తరలించినట్టు అధికారులు తెలిపారు. ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. పది మంది నవజాత శిశువులు మృతి చెందడంతో ఆస్పత్రి ఆవరణలో గందరగోళం నెలకొంది.తమ బిడ్డలు సురక్షితంగా ఉన్నారా..లేదా అని తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి.

ఈ ఘటనపై యూపీ సీఎం యోగి ఆరా తీశారు. ఉప ముఖ్యమంత్రి బ్రిజేష్ పాఠక్‌ను ఝాన్సీ వద్దకు పంపారు. ఆయన ఆరుగురు ముఖ్య ఆరోగ్య కార్యదర్శులు కూడా ఝాన్సీ వద్దకు చేరుకున్నారు. ఘటనపై విచారణ నివేదికను 12 గంటల్లోగా సమర్పించాలని సీఎం యోగి కోరారు. ప్రమాదంపై కమిషనర్, డీఐజీ విచారణ చేపట్టారు.

PUBLIC NOTICE

The General Public is hereby informed that my firm, M/s. TIRUMALA SAI SECURITY SERVICE, a registered Partnership with PAN No. AAQFT6183R and Registration No. 2606 of 2020, having its registered office at Plot No. 32/B, Krishna Reddy Nagar, New Bowenpally, Hyderabad Dist., Telangana State, India, represented by its Partners namely, Balivada Bhasker Rao and N Adhikesavan have decided to dissolve the firm. Any person having any claim or objection may intimate the undersigned in writing within 7 days from today with supporting documents in any, failing which I shall proceed with the dissolution process as if there are no objections or claims from any person.

BALIVADA BHASKER RAO,
Managing Partner
Plot No.13, Hanuman Nagar, Bowenpally, Hyderabad-500011
(M) 9490472540

NOTICE

PD/IR/A24/936/2024

14.11.2024

Mr. B Akshay Deep (M430/4194)
H.No.1-5-139, Musheerabad New Police Station back side Secunderabad-500 020 Mobile-9502141531

This has reference to the Show cause notice for dismissal letter No. PD/IR/A24/922/2024 dt. 28.10.2024 sent to your residential address on 30.10.2024 has been returned to sender.
Despite numerous opportunities povided by the company to imporve your attendance and fulfill your duties regularly, there has been no noticeable improvement. This continued absenteeism disrupts our production schedules and impacts the company's operation. Therefore, I have concluded that dismissal is a fair and just course of action to address this issue.
I feel it is now imperative and legitimate to invoke Voluntary Abandonment of Service on you and levy the punishment of dismissing you from the services of the Company. You are hereby directed to submit your written explanation within 7 (Seven) days of publication of this Notice, failing which it will be assumed that you have no explanation to offer and above punishment Infliction would follow.

S. Sriram
Vice President - Technical
VST INDUSTRIES LIMITED
Muppireddypally, Kalakkal Village, Toopran, Medak District
Telangana-502 336
Ph: 08454245857/08454245900

TMT (INDIA) LIMITED

CIN: L99999TG1976PLC002002
Registered Office: A-28, 2nd Floor, Journalist Colony, Road No.70, Jubilee Hills, Hyderabad, TG- 500033 IN Tel:040-23204088, E-mail:cstmtindia@gmail.com
Website: www.tmtindia.in

30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి స్టాండ్‌అలోన్ అడిటేచేయని ఆర్థిక ఫలితాల నివేదిక సారాంశం (రూ.లక్షల్లో)

క్ర.సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.09.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం 31.03.2024 ఆడిట్‌చేసినవి
1.	ఆపరేషన్‌ల నుండి పూర్తి ఆదాయం (నికర)	0.00	0.00	4.17
2.	మినహాయింపుగల మరియు అసాధారణ ఐటంలు మరియు పన్నుకు ముందు లాభం/(నష్టం)	-7.23	-14.48	-34.31
3.	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు అసాధారణ ఐటంల తరువాత)	-7.23	-14.48	-34.31
4.	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం (నష్టం) (మినహాయింపుగల మరియు అసాధారణ ఐటంలకు తరువాత)	-7.23	-14.48	-34.31
5.	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	-4.75	-7.91	-42.57
6.	ఈక్విటీ వాటా మూలధనం	495.38	495.38	495.38
7.	గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివ్యాల్యుయేషన్ రిజర్వులు మినహాయించి)		-1098.32	
8.	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్‌ల కొరకు)			
	1. బేసిక్:	-0.15	-0.29	-0.69
	2. డైల్యూటెడ్:	-0.15	0.29	-0.69

గమనిక: సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజిలతో దాఖలుచేయబడిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్లు: www.bseindia.com మరియు లిస్టెడ్ ఎంటిటీ: www.tmtindia.com పై అందుబాటులో ఉంటాయి.

FOR TMT (INDIA) LIMITED
సం/- వేణు క్రిష్ణ కిషోర్ బాబు పొతం
పూర్తికాలిక డైరెక్టర్
DIN: 06734586

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-11-2024

PEETI SECURITIES LIMITED

D. No:7-3-81/1, Old Kurnool Road, Kattedan, HYDERABAD-500077
30.09.2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు (రూ.లక్షల్లో)

క్ర.సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.09.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సం॥నికి 30.09.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	508.58	975.78	499.44
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	8.58	6.98	16.58
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికరలాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	8.58	6.98	16.58
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటం తరువాత)	7.74	6.22	12.82
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం(కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	47.44	57.47	39.97
6	ఈక్విటీ వాటా మూలధనం	375.04	375.04	375.04
7	ఇతర ఈక్విటీ (గత సంవత్సరపు బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా (రివ్యాల్యుయేషన్ రిజర్వు మినహాయించి)	864.83	864.83	747.51
8	వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంలకు ముందు (రూ.10/-ల చొప్పున)			
	ఎ. బేసిక్:	0.21	0.17	0.34
	బి. డైల్యూటెడ్:	0.21	0.17	0.34

గమనికలు:
1) పై పేర్కొన్న ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు సిఫారసు చేయబడినవి మరియు గురువారం, 10 నవంబర్, 2023న నిర్వహించిన వారి సమావేశంలో కంపెనీయొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
2) త్రైమాసికం/ వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా బిఎస్ఇ లిమిటెడ్ www.bseindia.com నందు అందుబాటులో వున్నాయి.

for Peeti Securities Limited
సం/-
రాజేష్ పిట్టీ
పూర్తికాలపు డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 11-11-2024

VASUNDHARA RASAYANS LIMITED

CIN No. L24110TG1987PLC007242
Registered & Corporate Office : Shed No. 42, Phase-II IDA, Mallapur, Hyderabad - 500 076

30.09.2024తో ముగిసిన త్రైమాసికం & అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు (రూ.లక్షల్లో)

క్ర.సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.09.2024 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 30.06.2024 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 30.09.2023 (ఆడిట్‌చేయనివి)
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	1,031.41	807.69	959.14
2	పన్నుకు ముందు నికర లాభం(+)/నష్టం(-)	198.10	116.42	187.75
3	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం (+)/నష్టం(-)	146.59	86.15	138.94
4	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కాలవ్యవధిలో కంప్రైసింగ్ లాభం/ (నష్టం) మరియు ఇతర సమగ్ర ఆదాయం పన్ను తరువాత)	-	-	-
5	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ వాటాకు రూ.10/- చొప్పున)	317.82	317.82	317.82
6	వాటా ఒక్కింటికి రాబడి (ఇపిఎస్) (వార్షికం కానిది)			
	ఎ) బేసిక్ (*)	4.61	2.71	4.37
	బి) డైల్యూటెడ్(*)	4.61	2.71	4.37

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజిలతో దాఖలుచేసిన త్రైమాసికం/ మూడు నెలల ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్ యొక్క పై పేర్కొన్నవి సారాంశం. ముగిసిన త్రైమాసికం/ మూడు నెలలు మరియు సంవత్సరానికి ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజి వెబ్‌సైట్స్: (www.bseindia.com)పై మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.vrlindia.in పై అందుబాటులో ఉంటాయి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఉత్తర్వుల మేరకు
FOR VASUNDHARA RASAYANS LIMITED
సం/-
సునిల్ కుమార్ జైన్
పూర్తికాలిక డైరెక్టర్
DIN:00117331

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-11-2024

AAK SOUTH EAST INDIA PRIVATE LIMITED
(formerly Arani Agro Oil Industries Pvt. Ltd.)
CIN: U15142TG1986PTC006854
Regd. Off: 3rd Floor, H. No. 1-3-176/4/B/10, Padmashali Colony, Kavadiguda, Near Gandhi Nagar Post Office, Hyderabad, Telangana - 500080.

ఫామ్ నెం.ఐఎన్‌సి-26

(కంపెనీల(వ్యవస్థాపన) రూల్స్,2014లోని రూల్30కు అనుగుణంగా)
(కంపెనీ తమ రిజిస్టర్డ్ కార్యాలయాన్ని ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి మార్చేందుకు ప్రచురించాల్సిన ప్రకటన)

రీజనల్ డైరెక్టర్ ఎదుట, సౌత్ ఈస్ట్ రీజియన్

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్13లోని సబ్-సెక్షన్(4) విషయంలో మరియు కంపెనీ (వ్యవస్థాపన) రూల్స్, 2014లోని రూల్ 30(6)(ఎ) విషయంలో మరియు

ఆక్ సౌత్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్, దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: మూడో అంతస్తు, ఇంటి నెం.1-3-176/4/బి/10, పద్మశాలి కాలనీ, కవాడిగూడ, గాంధీనగర్ పోస్ట్ ఆఫీస్, హైదరాబాద్, తెలంగాణ-500 080 విషయంలో

......పిటిషనర్

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 13 ప్రకారం పిటిషనర్ కంపెనీ మెమోరాండమ్ ఆఫ్ అసోసియేషన్‌లో మార్పుల నిమిత్తం మరియు ధ్రువీకరణ కోసం 15,నవంబర్, 2024 తేదీన జరిగిన అసాధారణ సర్వసభ్య సమావేశంలో ప్రవేశపెట్టబడిన ప్రత్యేక తీర్మానంలోని నిబంధనలకు అనుగుణంగా కంపెనీ తమ రిజిస్టర్డ్ కార్యాలయాన్ని "తెలంగాణ రాష్ట్రం" నుంచి "మహారాష్ట్ర రాష్ట్రం"కు అనగా జ్యూరిస్డిక్షన్ ఆఫ్ రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, మహారాష్ట్ర- ముంబయి వద్దకు మార్చాలని తీర్మానించింది. ఈమేరకు కేంద్ర ప్రభుత్వానికి/ రీజనల్ డైరెక్టర్‌కు దరఖాస్తు చేసుకోవాలని కంపెనీ ప్రతిపాదించినది.
మెమోరాండమ్ ఆఫ్ అసోసియేషన్‌లో కంపెనీ ప్రతిపాదించిన రిజిస్టర్ కార్యాలయం మార్పుకు సంబంధించిన ప్రతిపాదన వల్ల ఎవరికైనా ఇబ్బంది కలిగినట్లయితే ఎంసిఏ-21 (www.mca.gov.in) పోర్టల్‌లో సంప్రదించి ఇన్వెస్టర్ కంప్లయింట్ ఫామ్‌ను నింపాలి లేదా అతడు/ ఆమె తమ అభ్యంతరాలను అఫిడవిట్ ను జతచేసి రిజిస్టర్డ్ పోస్టు ద్వారా **రీజనల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయాత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500068** చిరునామాకు ఈ ప్రకటన వెలువడిన తేదీ నుంచి 14 (పద్నాలుగు) రోజుల్లోపు ఆసక్తి మరియు ప్రతిపాదనను వ్యతిరేకించే కారణం ఏమైనా ఉంటే తెలియజేయొచ్చు. దీనితో పాటు అప్లికెంట్ కాపీని జతచేసి పైన పేర్కొన్న రిజిస్టర్డ్ కార్యాలయానికి కూడా పంపాలి.

దరఖాస్తుదారు కొరకు మరియు తరఫున
ఆక్ సౌత్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్
సం/-
(ధీరజ్ జి.తల్‌రేజా)
డైరెక్టర్
DIN: 07674485

తేది:15-11-2024
ప్రదేశం: హైదరాబాద్

FORM -II
KVK ENERGY & INFRASTRUCTURE PRIVATE LIMITED

Registered Office Address: No.6-3-1109/A/1, 3rd Floor, Navabharat Chambers, Raj Bhavan Road, Somajiguda Hyderabad 500082 &
Corporate Office Address: Plot No.484/A, Road No.36, Jubilees Hills, Hyderabad-500033.

NOTICE UNDER SUB-SECTION (2) OF SECTION 15 OF THE ELECTRICITY ACT, 2003

1 The person above-named, a company incorporated under the Companies Act, 1956 a Private Limited KVK ENERGY & INFRASTRUCTURE PRIVATE LIMITED has made an application under sub-section (1) of Section 15 of the Electricity Act, 2003 for grant of Category IV licence for inter State trading in electricity in India before the Central Electricity Regulatory Commission, New Delhi. The necessary details in respect of the applicant are given hereunder.

i) Authorized, issued, subscribed and paid-up capital.
(a) Authorised share capital: Rs.94,00,00,000
(b) Issued share capital: Rs. 15,50,00,000
(c) Subscribed share capital: Rs.15,50,00,000
(d) Paid up share capital: Rs.15,50,00,000

ii) Shareholding pattern (indicate the details of the shareholders holding 5% or more shares)
Name of the shareholder Citizenship Residential Status No. of shares % of share of the total paid up capital- GBR International Private Limited with 50.36% and GBR Ventures Private Limited with 49.64%

iii) Financial and technical strength. -KEIL & its subsidiaries are in power generation foe last 20 years. We have developed coal, gas, hydel, bio fuel, wind and solar power plants and have supplied electricity generated from these plants to distribution licensees and industrial consumers.

iv) Management profile of the applicant including details of past experience of the applicant and/or the persons on the management of the applicant in generation, transmission, distribution and trading of electricity or similar activity.

Management Profile
KVK Energy & Infrastructure Private Limited has established a strong reputation over the past 20 years in the power generation sector. The company's management team brings a wealth of experience and expertise in the various facets of the energy industry, including generation, transmission, distribution, and trading of electricity.

Past Experience:
Power Generation: Over the last two decades, KVK Energy & Infrastructure has successfully executed numerous power generation projects across key regions in India. The company's notable projects have been completed in Chhattisgarh, Orissa, Tamil Nadu, and Andhra Pradesh. This extensive experience underscores their capability in delivering large-scale energy solutions.

Having Qualified full-time professionals:
1. System Operation or Power Trading or Energy Risk Management - Mr.K.S.Praksh Rao, Electrical Engineer with 20 years vast experience.
2. Finance, Commerce and accounts: CA/ICWA/MBA(Finance) -Mr.M.A.Khayyum, CA with 18 years vast experience.

v) Volume of electricity intended to be traded during the first year after grant of licence and future plans of the applicant to expand volume of trading - 2000 mus.

vi) Geographical areas within which the applicant will undertake trading in electricity: - throughout the country.

vii) Net worth as on 31st March of three consecutive years immediately preceding the year of application or for such lesser period as may be applicable and on the date of the special balance sheet accompanying the application;

YEAR	NET WORTH
2021-22	1,69,54,685
2022-23	7,62,80,313
2023-24	11,02,74,039
2024-25	11,02,74,039

viii) Year-wise current ratio and liquidity ratio of the applicant for three years preceding the year in which the application is made, or for such lesser period as may be applicable and on the date of the special balance sheet accompanying the application;

YEAR	CURRENT RATIO	LIQUIDITY RATIO
2021-22	0.06	0.06
2022-23	0.18	0.18
2023-24	1.53	1.53
2024-25	1.53	1.53

ix) (a) A statement whether the applicant is authorized to undertake trading in electricity under the Memorandum of Association or any other document. - YES
(b) If so, reproduce the specific provision of Memorandum of Association or any other document so authorizing trading in electricity.
1. To carry on in India or else where the business to generate, receive, produce, improve, buy, sell, resell, acquire, use, transmit, accumulate, employ, distribute, develop, handle, protect, supply and to act as collaborator or otherwise to deal in electric power in all its branches at such place or places as may be permitted by appropriate authorities by establishment of thermal power plants, hydraulic power plants, atomic power plants, wind power plants, solar power plants and other power plants based on any source of energy as may be developed or invented in future.
2. To transmit, distribute, supply and sell such power either directly or through transmission lines or facilities of central/state governments, other consumers of electricity including for captive consumption for any industrial projects promoted by this company or promoter companies, joint venture companies or other wise and generally to develop, generate, accumulate power at any other place or places and to transmit, distribute, sell and supply such power.

x) No pending undischarged insolvent cases towards the applicant, associates, or partner, or promoters, or Directors.

xi) Details of cases, if any, in which the Applicant or any of his Associates or partners or promoters or Directors has been convicted of an offence involving moral turpitude, fraud or any economic offence during the previous three years preceding the year of making the application and the year of making the applicant and the date of release of the above person from imprisonment, if any, consequent to such conviction. Name of the person Relationship with the Applicant Nature of offence Date of conviction – No pending cases.

xii) Submitting Fresh application there is no refusal of licence.

xiii) Whether the Applicant has been granted a licence for transmission of electricity. - NO

xiv) Whether an order cancelling the licence of the Applicant, or any of his Associates, or partners, or promoters, or Directors has been passed by the Commission. - NO

xv) Whether the Applicant or any of his Associates, or partners, or promoters, or Directors was ever found guilty in any proceedings for contravention non-compliance of any of the provisions of the Act or the rules or the regulations made thereunder or an order made by the Appropriate Commission, during the year of making the application or five years immediately preceding that year. -- NO

2 The application made and other documents filed before the Commission are available for inspection by any person with Ms.Jyothi, Sr. Manager, Plot No.484/A, Road No.36, Jubilee Hills, Hyderabad-500033- Phone No.040- 6622 5114.

3 The application made and other documents filed before the Commission have been posted on: http://www.kvkenergy.com

4 Objections or suggestions, if any, on the application made before the Commission may be sent to the Secretary, Central Electricity Regulatory Commission 6th, 7th & 8th Floors, Tower B, World Trade Centre, Nauroji Nagar, New Delhi- 110029 within 30 days of publication of this notice, with a copy to the applicant.

5 No objections or suggestions shall be considered by the Commission if received after expiry of 30 days of publication of this notice.

Place: Hyderabad
Date: 14.11.2024

PN Prasada Raju
Director

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్., 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హొసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ICICI బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్, రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేశారు.

బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాం. ఆ ఆస్తితో ఏవైనా లావాదేవీలు జరిపినచో ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి ఉంటుంది.

క్ర.సం.	రుణగ్రహీత(ల) పేరు/లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి యొక్క వివరణ/లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	పివిఆర్ ట్రేడింగ్ కం.-విశ్వేశ్వరరావు పి & పల్లికొండ సునీత /ప్రొప్రైటర్ విశ్వేశ్వరరావు పి చేత ప్రాతినిధ్యం వహించునది, ఫ్లాట్ నెం. 103, ఫ్లాట్ నెం. 602, రాశీ అవెన్యూస్ ప్రైవేట్ లిమిటెడ్, చంద్రికా విలాసినీ అపార్ట్‌మెంట్, రాజానగర్, దివాన్ చెరు గ్రామపంచాయతీ, పాలచెర్ల రూరల్, తూర్పుగోదావరి, రాజమండ్రి- 533102/ 249105001942	(రుణపత్రంలో వివరించినది/ ఆస్తి పత్రంలో కవరైనది ప్రకారం :- ఈస్ట్ ఫేసింగ్ ఫ్లాట్ నెం.103 మొత్తం, 1207 చదరపు అడుగులు, 2వ అంతస్తులో, కీరవాణి బ్లాక్ యొక్క ది చంద్రికా విలాసినీ అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్ యొక్క ప్లాట్ నెం.7లో, ఆర్ సర్వే నెం.602/11 యొక్క పాలచర్ల గ్రామం, దివాన్ చెరువు పంచాయతీ, రాజనగరం మండలం, తూర్పుగోదావరి జిల్లా., సరిహద్దులు ఈ విధంగా :- (1207 చదరపు అడుగుల విస్తీర్ణం గల ఏరియా.,సరిహద్దులు:- ఉత్తరం: 40 అడుగుల లేఅవుట్ రోడ్, దక్షిణం : ఫ్లాట్ నెం.849బి 166 చ.గజాల లేఅవుట్ యొక్క తూర్పు :ఫ్లాట్ నెం.6, 127.6 చ.గజాల లేఅవుట్ యొక్క, పడమర: ఫ్లాట్ నెం.8, 27.6 చ.గజాల లేఅవుట్ యొక్క., లాంఛనప్రాయ స్వాధీనతా తేది : 12 నవంబర్, 2024.	జూలై 06, 2024 రూ. 10,93,533.00/-	తూర్పు గోదావరి, రాజమండ్రి & సికింద్రాబాద్

పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/హామీదారు(లు), మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్టయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.

తేది : నవంబర్ 16, 2024
ప్రదేశం : సికింద్రాబాద్

నిజాయితీగా, అధీకృత సంతకందారు,
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కొరకు.

NEUEON TOWERS LIMITED

Corp & Admin. Office: #24, Nagarjuna Hills, Punjagutta, Hyderabad, Telangana - 500082
CIN: L40109TG2006PLC049743

Extract of Standalone Unaudited Financial Results for the Quarter & Half year ended 30th September, 2024

Rupees in Lakhs

S. No	Particulars	Quarter ended 30-Sep-24 (Un Audited)	Quarter ended 30-Jun-24 (Un Audited)	Quarter ended 30-Sep-23 (Un Audited)	Halfyear ended 30-Sep-24 (Un Audited)	Halfyear ended 30-Sep-23 (Un Audited)	Year Ended 31-Mar-24 (Audited)
1.	Total income from operations	1.12	3.52	37.12	4.63	74.22	152.72
2.	Net Profit / (Loss) for the period (before Tax,Exceptional and/or Extraordinary items)	(2,396.34)	(2,372.63)	(2,348.57)	(4,768.98)	(4,671.29)	(9,369.77)
3.	Net Profit / (Loss) for the period before Tax (after Exceptional and/or Extraordinary items)	(2,396.34)	(2,372.63)	(2,348.57)	(4,768.98)	(4,671.29)	(9,369.77)
4.	Net Profit / (Loss) for the period after Tax	(2,396.34)	(2,372.63)	(2,348.57)	(4,768.98)	(4,671.29)	(9,369.77)
5.	Total Comprehensive income for the period (Comprising Profit/ (Loss) for the period (after tax) and other Comprehensive income (after tax))	(2,396.34)	(2,372.63)	(2,348.57)	(4,768.98)	(4,671.29)	(9,369.77)
6.	Paid up Equity Share Capital (Face value Rs. 10 per share)	5,654.45	5,654.45	5,654.45	5,654.45	5,654.45	5,654.45
7.	Reserves (excluding Revaluation Reserves) as shown in the balance sheet of previous year.						(153,366.00)
8.	Earnings Per Share (of Rs.10/- each)						
	1. Basic:	(4.24)	(4.20)	(4.15)	(8.43)	(8.26)	(16.57)
	2. Diluted:	(4.24)	(4.20)	(4.15)	(8.43)	(8.26)	(16.57)

Note: The above is an extract of the detailed format of Standalone Quarterly & Halfyearly unaudited Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing Obiligations and Disclosure Requirements) Regulations, 2015. The Full format of the statement of Standalone audited Financial Results are available on the Company's website (www.neueon.in) and on the websites of the Stock Exchange websites (www.bseindia.com and www.nseindia.com).

Place : Hyderabad
Date : 14.11.2024

Sd/-
For Neueon Towers Limited
RAYACHOTI SUDHEER
Managing Director

SPACENET ENTERPRISES INDIA LIMITED

[CIN : L72200TG2010PLC068624]
Regd. Off. Address: Plot No.114, Survey No.66/2, Raidurgam, Prasanth Hills, Gachibowli, NavKhalsa, Serilingampally, Ranga Reddy, Hyderabad-500008, Telangana, India.
Tel: 040 48578444, Email: cs@spacenetent.com, info@spacenetent.com, Web: http://spacenetent.com/

30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ.లక్షల్లో ప్రతి షేర్ డాటాకు మినహా)

క్ర.సం.	వివరాలు	స్టాండ్‌అలోన్ ముగిసిన త్రైమాసికం 30.09.2024 ఆడిట్‌చేయనివి	స్టాండ్‌అలోన్ ముగిసిన అర్ధసంవత్సరం 30.09.2024 ఆడిట్‌చేయనివి	స్టాండ్‌అలోన్ ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 30.09.2024 ఆడిట్‌చేయనివి	కన్సాలిడేటెడ్ ముగిసినఅర్ధ సం॥కి 30.09.2024 ఆడిట్‌చేయనివి	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి
1.	ఆపరేషన్‌ల నుండి పూర్తి ఆదాయం	2636.78	5292.38	2405.96	4,512.26	7,961.52	2,901.24
2.	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల ఐటంలకు ముందు)	128.35	329.85	243.17	386.33	690.16	274.98
3.	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్నుకు ముందు, మినహాయింపుగల ఐటంల తరువాత)	128.35	329.85	243.17	386.33	690.16	274.98
4.	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం)	90.50	245.15	243.17	348.48	605.46	274.98
5.	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	90.50	244.95	243.02	352.99	609.77	274.83
6.	కంపెనీ యొక్క చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ. 1/- చొప్పున)	5623.68	5623.68	5336.70	5,623.68	5,623.68	5,336.70
7.	వాటా ఒక్కింటికి రాబడి/నష్టం నామినల్ విలువ రూ. 1/- చొప్పున						
	-బేసిక్	0.02	0.04	0 .05	0.06	0 .11	0.05
	-డైల్యూటెడ్	0.02	0.04	0 .05	0.06	0 .11	0.05

గమనికలు:
సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలుచేసిన 30.09. 2024తో ముగిసిన త్రైమాసికం& అర్ధ సంవత్సరానికిఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. 30.09.2024తో ముగిసిన త్రైమాసికం& అర్ధసంవత్సరానికి ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్అనగా నేషనల్ స్టాక్ఎక్స్ఛేంజీ ఇండియా లిమిటెడ్ https://www.nseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్: http://www.spacenetent.com పై కూడా అందుబాటులో ఉంటాయి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల కొరకు మరియు తరఫున
For Spacenet Enterprises India Limited
సం/-
వాసుదేవ రావు మరక
పూర్తికాలిక డైరెక్టర్
DIN: 05111313

ప్రదేశం: హైదరాబాద్
తేది: 15-11-2024

ADITYA ISPAT LIMITED

Plot No: 20 Phse V, IDA, Jeedimetla, Hyderabad - 500055. Phone: +914023773675,
Fax +914023746169 www.adityaispat.com email:info@adityaispat.com CIN:L27109TG1990PLC012099

30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి లాభనష్టాల యొక్క ఆడిట్‌చేయనివి స్టాండ్‌అలోన్ నివేదిక (రూ.లక్షల్లో)

	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.09.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.06.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం 31.03.2024 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	1408.62	1069.49	1796.85	2478.11	3133.89	6267.72
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/ నష్టం (పన్ను మరియు మినహాయింపుగల ఐటెంలకు ముందు)	(45.92)	(67.54)	1.50	(113.46)	2.28	(266.44)
3	పన్ను తరువాత కాలవ్యవధిలో నికర లాభం/నష్టం (మినహాయింపుగల ఐటెంల తరువాత)	(53.67)	(53.68)	1.10	(107.35)	1.68	(231.47)
4	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(53.67)	(53.68)	1.10	(107.35)	1.68	(221.91)
5	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.10/- చొప్పున)	535 F.V.Rs.10/-	535 F.V.Rs.10/-	535 F.V.Rs.10/-	535 F.V.Rs.10/-	535 F.V.Rs.10/-	535 F.V.Rs.10/-
6	రిజర్వులు (గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివ్యాల్యుయేషన్ రిజర్వులు మినహాయించి)	-	-	-	-	-	319.85
7	వాటా ఒక్కింటికి రాబడి (ఇపిఎస్) (ముఖ విలువ రూ.10/- చొప్పున) (వార్షికం కానిది) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) బేసిక్ వాటా ఒక్కింటికి రూ.లలో	(1.00)	(1.00)	0.02	(2.00)	0.03	(4.33)
	డైల్యూటెడ్ వాటా ఒక్కింటికి రూ.లలో	(1.00)	(1.00)	0.02	(2.00)	0.03	(4.33)

గమనికలు:
1. పైపేర్కొన్న ఆడిట్‌చేయని ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 14.11.2024న నిర్వహించిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి. పై ఆర్థిక ఫలితాల పరిమిత సమీక్షను కంపెనీ యొక్క చట్టబద్ధ ఆడిటర్లు నిర్వహించారు.
2. కంపెనీ ఒకే ఒక సెగ్మెంట్‌ను డీల్ చేస్తుంది అనగా., బ్రైట్ స్టీల్ బార్స్ మరియు వైర్స్. ఆ విధంగా కంపెనీ సింగిల్ రిపోర్టబుల్ సెగ్మెంట్‌ను కలిగియుండి, సెగ్మెంట్ వారీగా ఆపరేటింగ్ సెగ్మెంట్ పై ఐఎన్‌డి ఏఎస్ 108 యొక్క అవసర నిమిత్తం డిస్‌క్లోజర్ చేయబడినవి దీనికి వర్తించబడవు.
3. కంపెనీ 1 ఏప్రిల్, 2017 నుండి సంబంధిత రూల్స్‌తో చదవగల కంపెనీల చట్టం, 2013 క్రింద నిర్దేశించినట్లుగా ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (ఇండ్-ఏఎస్)ను ఆమోదించింది. తదనుగుణంగా కంపెనీస్ (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్) (అమెండ్‌మెంట్స్) రూల్స్, 2016చే సవరించినట్లుగా కంపెనీస్ (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్) రూల్స్, 2015 క్రింద గుర్తించిన ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (ఐఎన్‌డి ఏఎస్)ను అనుసరించి ఈ ఫలితాలు సిద్ధం చేయబడినవి.
4. గత కాలవ్యవధి/ సంవత్సరపు అంకెలు ప్రాతిపదికన అవసరమైనచోట ప్రస్తుత కాలవ్యవధి వర్గీకరణకు నిర్ధారణకు రీ-గ్రూప్/రీ అరెంజ్ చేయబడినవి.
5. సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజిలతో దాఖలుచేసిన 30.09.2024తో ముగిసిన త్రైమాసిక & అర్ధ సంవత్సరానికి ఆర్థిక ఫలితాలు యొక్క వివరణాత్మక ఫార్మెట్ యొక్క సారాంశం పైవిధంగా వున్నది. ముగిసిన సదరు త్రైమాసికం మరియు సంవత్సరపు ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్: www.bseindia.com పై అందుబాటులో వుంటాయి. అలీ కంపెనీ వెబ్‌సైట్: www.adityaispat.com పై కూడా అందుబాటులో వుంటాయి.

For ADITYA ISPAT LIMITED
సం/-
(ఆదిత్య చవాన్)
మేనేజింగ్ డైరెక్టర్
DIN 10349309

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-11-2024

ఓటేయలేదని దళితుల ఇండ్లకు నిప్పు

అంబేద్కర్ విగ్రహం ధ్వంసం

- రాళ్లు రువ్వి.. ట్రాన్స్‌ఫార్మర్ తగలబెట్టి
- మధ్యప్రదేశ్‌లో దుండగుల దుశ్చర్య
- గోహ్తా గ్రామంలో ఆందోళనకర పరిస్థితులు
- బీజేపీ కార్యకర్తల పనే : కాంగ్రెస్



భోపాల్ : మధ్యప్రదేశ్‌లో విజయ్‌పూర్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక అనంతరం కొందరు దుండగులు రెచ్చిపోయారు. హింసను సృష్టించారు. ఓటేయలేదని దళితుల ఇండ్లకు నిప్పు పెట్టారు. అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేశారు. షియోపూర్ జిల్లాలోని విజయ్‌పూర్‌లో ఆందోళనకర పరిస్థితులకు కారణమయ్యారు. పోలీసులు, స్థానిక ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం ఉపఎన్నిక జరిగింది. అనంతరం దళితులు అధికంగా ఉండే గోహ్తా గ్రామంలో కొందరు దుండగులు తీవ్ర అలజడిని సృష్టించారు. దళితులే టార్గెట్‌గా బుధవారం అర్ధరాత్రి వారి ఇండ్లకు నిప్పుపెట్టారు. రాళ్లు రువ్వారు. ట్రాన్స్‌ఫార్మర్‌ను తగలబెట్టారు. దాదాపు 200 మంది ఈ దారుణానికి పాల్పడ్డారని స్థానికులు తెలిపారు. అంతేకాకుండా, అంబేద్కర్ విగ్రహాన్ని సైతం దుండగులు ధ్వంసం చేశారని చెప్పారు. షియోపూర్ ఎస్పీ వీరేంద్ర జైన్ మాట్లాడుతూ.. రెండు పార్టీలకు మధ్య వివాదానికి సంబంధించి పోలీసులకు సమాచారమందింది. ఘటనా స్థలానికి చేరుకున్న అధికారులు.. కాలి బూడిదైన మినుము పొట్టును గుర్తించారు. ఈ విషయంలో ఎలాంటి అధికారిక ఫిర్యాదూ అందలేదు. ఎవరికీ గాయాలు కాలేదు. అయితే, మరొక అధికారి దళితుల ఇండ్లకు నిప్పుపెట్టిన ఘటనను చిన్నదిగా చేసి చూపించే ప్రయత్నం చేశారు. దానిని ఎన్నికలకు సంబంధించిన హింసగా చూపించాలనుకున్నారు.

ఎన్నికల్లో ఇలాంటి అల్లర్లు సాధారణమేననీ, ఇందులో ఎలాంటి తీవ్ర అలజడి చోటు చేసుకోలదని చెప్పారు. అధికారికంగా ఫిర్యాదు అందిన తర్వాతే చర్యలుంటాయని ఆయన చెప్పారు. ఈ ఘటనలో ఏ ఒక్క అరెస్టూ జరగకపోవటం, ఘటన పట్ల పోలీసులు వ్యవహరిస్తున్న తీరు పలు అనుమానాలకు తావిస్తున్నదని దళితులు, దళిత సంఘాల నాయకులు అన్నారు.

గిరిజనులు, దళితుల ఇండ్లను లక్ష్యంగా చేసుకొని బీజేపీ కార్యకర్తలు దాడులకు దిగారని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జితూ పట్వారీ ఆరోపించారు. అయితే, ఈ ఆరోపణలను బీజేపీ రాష్ట్ర చీఫ్ వి.డి శర్మ తోసిపుచ్చారు. బీజేపీ పాలనలో రాష్ట్రంలో దళితులు, గిరిజనులకు రక్షణ లేకుండా పోయిందని దళిత, గిరిజన సంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేశారు.



గుజరాత్ తీరంలో
భారీగా మళ్లీ డ్రగ్స్

- 700 కేజీల మెథాంఫెటమిన్ స్వాధీనం
- దాని విలువ దాదాపు రూ.1700 కోట్లుగా అంచనా
- ఎనిమిది మంది ఇరానీయన్ల అరెస్ట్: ఎన్సీబీ వెల్లడి

గాంధీనగర్ : గుజరాత్ తీరంలో మరొకసారి భారీ ఎత్తున డ్రగ్స్ పట్టుబడటం కలకలం రేపింది. భారత నౌకాదళం, గుజరాత్ పోలీసులు, నార్కొటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్సీబీ) అధికారులు చేపట్టిన జాయింట్ ఆపరేషన్‌లో.. భారత సముద్ర జలాల్లోకి ప్రవేశిస్తున్న ఒక బోటులో 700 కేజీల మెథాంఫెటమిన్ గుర్తించారు. దీనిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ డ్రగ్ విలువ దాదాపు రూ.1700 కోట్లుగా ఉంటుందని వారు అంచనా వేశారు. అయితే, ఆ సమయంలో ఎలాంటి గుర్తింపు పత్రాలు లేకుండా బోటులో ఉన్న ఎనిమిది మంది విదేశీయులను పోలీసులు అరెస్ట్ చేశారు. తాము ఇరానీయన్లమని అరెస్టయినవారు చెప్పినట్టు అధికారులు తెలిపారు. డ్రగ్స్‌తో ఒక బోటు భారత జలాల్లోకి ప్రవేశిస్తున్నదని నిఘావర్గాల నుంచి అందిన సమాచారం మేరకు తాము రంగంలోకి దిగామని ఎన్సీబీ అధికారి జ్ఞానేశ్వర్ సింగ్ వెల్లడించారు. సాగర్-మంతన్-4 కోడ్ పేరుతో ఆపరేషన్‌ను చేపట్టామని వివరించారు. భారత నౌకా దళం.. బోటును గుర్తించి, అడ్డుకున్నదని చెప్పారు. బోటులో సోదా చేయగా డ్రగ్స్‌ను గుర్తించినట్టు చెప్పారు. డ్రగ్ సిండికేట్‌లో సంబంధాలను గుర్తించటానికి దర్యాప్తు కొనసాగుతున్నదని తెలిపారు. ఇందుకోసం విదేశీ ఏజెన్సీల సాయాన్ని కోరుతున్నామని చెప్పారు.

గుజరాత్‌లో వరుసగా డ్రగ్స్ పట్టుబడుతుండటం ఆందోళన కలిగిస్తున్నది. ఈ ఏడాది మూడు కేసుల్లో ఇప్పటి వరకు 11 మంది ఇరాన్ దేశస్థులు, 14 మంది పాకిస్థానీలు అరెస్టయ్యారు. వారంతా గత తొమ్మిది నెలలుగా జైలులో మగ్గుతున్నారు. అధికారులు చేపట్టిన భారీ ఆపరేషన్‌లలో పోర్‌బందర్ దగ్గర అరేబియన్ సముద్రం నుంచి 4000 కేజీలకు పైగా డ్రగ్స్ స్వాధీనమైంది. తొమ్మిది నెలల క్రితం ఎన్సీబీ, గుజరాత్ ఏటీఎస్, నేవీ చేపట్టిన జాయింట్ ఆపరేషన్‌లో భారీ ఎత్తున 3,132 కేజీల పలు రకాల డ్రగ్స్ పట్టుబడింది. ఐదుగురు పాక్ దేశస్థులను అధికారులు అరెస్ట్ చేశారు. మరొక మేజర్ ఆపరేషన్‌లో భాగంగా రూ.60 కోట్ల విలువ చేసే 173 కేజీల డ్రగ్స్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిని అరెస్ట్ చేశారు. కొన్ని రోజుల క్రితమే, ఇదే ప్రాంతం నుంచి రూ.600 కోట్లు విలువ చేసే 86 కేజీల హెరాయిన్‌ను అధికారులు సీజ్ చేశారు.

'ఎన్నికల తనిఖీ'లీలలు

తాజాగా అమిత్ షా హెలికాప్టర్‌లో సోదాలు



న్యూఢిల్లీ: మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలలో కేంద్రంలోని బీజేపీ కూటమి కన్నేసింది. ఇలాంటి తరుణంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనే నేతల బ్యాగులు, హెలికాప్టర్లలో తనిఖీల పరంపర హాట్ టాపిక్ మారింది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, డిప్యూటీ సీఎం అజిత్ పవార్, జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ సహా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బ్యాగులను అధికారులు సోదా చేశారు. అయితే, ప్రతిపక్షాలకు చెందిన నేతల తనిఖీలకే కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ) పరిమితమైందనే వాదన పలు పార్టీల నుంచి వచ్చింది. ఈ వాదన విమర్శలకు దారి తీసింది. ఆ తర్వాత ఈసీ మేం ఎవరినైనా తనిఖీ చేస్తామంటూ స్టేట్‌మెంట్లు ఇచ్చింది. మరోవైపు ప్రతిపక్షాలకు చెందిన నేతలపైనే సోదాలు చేస్తుందన్న విమర్శల నేపథ్యంలో ఇప్పుడు హెూంమంత్రి అమిత్‌షా తో పాటు పలువురిని తనిఖీలు చేస్తోంది. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే.. 'తనిఖీల్లో ఏముంటుంది..? చేరాల్సిన మూటలు ఎప్పుడో చేరిపోతాయి. ఓటర్లకు అందాల్సిన తాయిలాలు చేరుతూనే ఉన్నాయి. ఈ తనిఖీల పేరుతో ఓటరు దృష్టిని మరలించటమే తప్ప మరోకటి కాదు' జనం అనుకుంటున్నారు.

ప్రధాని మోడీ విమానంలో సాంకేతిక లోపం

న్యూఢిల్లీ: ప్రధాని మోడీ ప్రయాణిస్తున్న విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని జార్ఖండ్‌కు వెళ్లారు. దేవఘర్‌లో ఆయన విమానానికి సాంకేతిక సమస్య వచ్చింది. సాంకేతిక సమస్యను పరిష్కరించేంతవరకు ఆ విమానం అక్కడే ఉండనున్నది. జార్ఖండ్‌లో మోడీ రెండు చోట్ల బహిరంగ సభల్లో పాల్గొన్నారు. బిర్సా ముండా జయంతి ఉత్సవం సందర్భంగా ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జన్‌జాతీయ గౌరవ్ దివస్‌గా ఈ రోజును సెలబ్రేట్ చేసుకుంటారు. దేవఘర్‌కు 80 కిలోమీటర్ల దూరంలో .. జార్ఖండ్‌లోని గోడ్డాలో రాహుల్ గాంధీ హెలికాప్టర్‌కు కూడా సాంకేతిక సమస్య వచ్చింది. దీంతో ఆయన హెలికాప్టర్ 45 నిమిషాల పాటు గ్రౌండ్‌పైనే ఉండిపోయింది. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ నుంచి క్లియరెన్స్ కోసం రాహుల్ ఎదురు చూశారు. అసెంబ్లీ ప్రచారాన్ని అడ్డుకోవాలనే రాహుల్ హెలికాప్టర్‌కు సమస్య వచ్చేలా చేశారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది.

పినాకా రాకెట్ లాంచర్ ప్రయోగం సక్సెస్

న్యూఢిల్లీ: పినాకా రాకెట్ లాంచర్‌ను డీఆర్డీవో విజయవంతంగా పరీక్షించింది. ప్రపంచవ్యాప్తంగా వెపన్ సిస్టమ్‌కు డిమాండ్ ఉన్న నేపథ్యంలో.. అడ్వాన్స్‌డ్ గైడెడ్ వెపన్ సిస్టమ్‌ను డీఆర్డీవో అభివృద్ధిచేసింది. పినాకా ఆయుధ వ్యవస్థకు చెందిన రేంజ్, కచ్చితత్వాన్ని, స్థిరత్వాన్ని, ఫైరింగ్ రేట్‌ను పరీక్షించారు. ప్రొవిజినల్ స్టాఫ్ క్వాలిటేటివ్ రిక్వైర్మెంట్స్ ట్రయల్స్‌లో భాగంగా పినాకా వెపన్ సిస్టమ్‌ను టెస్ట్ చేశారు. పినాకా లాంచర్ల ద్వారా 12 రాకెట్లను ఫైరింగ్ చేసినట్టు ఒక ప్రకటనలో తెలిపారు. మేకిన్ ఇండియా ఉత్పత్తికి రక్షణ శాఖ ఊతమిస్తున్న సందర్భంగా ఇతర దేశాలు ఆ వెపన్ సిస్టమ్‌పై ఆసక్తి చూపుతున్నాయి. పినాకా మల్టీ బారెల్ రాకెట్ లాంచర్‌పై ఫ్రాన్స్ ఆసక్తిగా ఉన్నట్టు తెలుస్తున్నది. అమెరికాకు చెందిన హిమార్స్ సిస్టమ్‌తో సమానంగా పినాకా వెపన్ సిస్టమ్‌ను పోల్చుతున్నారు. రక్షణ ఉత్పత్తుల్లో పినాకా ఎగుమతి రికార్డు సృష్టించనున్నది. ఆర్మేనియా తొలుత వీటి కోసం ఆర్డర్ ఇచ్చింది. ఆర్మీని బలోపేతం చేసుకునేందుకు ఫ్రాన్స్ కూడా ఆ వెపన్ సిస్టమ్‌పై ఇంట్రెస్టింగ్‌గా ఉన్నది.

మరికొన్ని వారాల్లో ఆ సిస్టమ్‌ను టెస్ట్ చేయనున్నట్టు ఫ్రాన్స్ తెలిపింది. భారత ఆర్మీ వద్ద ఉన్న రష్యన్ గ్రాడ్ బీఎం-12కు బదులుగా ఈ రాకెట్ సిస్టమ్‌ను తయారు చేశారు. 1999లో కార్గిల్ యుద్ధ సమయంలో దీన్ని వినియోగించారు. వ్యూహాత్మకంగా ఎత్తు ప్రదేశాల్లో ఉన్న పాకిస్థాన్ స్థావరాలను పికానా సిస్టమ్ ద్వారా పేల్చివేశారు. ఆర్మమెంట్ రీసర్చ్ అండ్ డెవలప్మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ ఈ పినాకా రాకెట్ సిస్టమ్‌ను డెవలప్ చేసింది.

'మహా' కోడ్ ఉల్లంఘనలు

- ఈసీకి ఆరువేలకు పైగా ఫిర్యాదులు
- రూ.536 కోట్ల విలువ చేసే నగదు, మద్యం స్వాధీనం
- ఎన్నికల సంఘం వెల్లడి



ముంబయి : ఈనెల 20న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న మహారాష్ట్రలో కోడ్ ఉల్లంఘనలు భారీ సంఖ్యలో జరుగుతున్నాయి. రాష్ట్రంలో ఎన్నికల సంఘం (ఈసీ)కి ఆరువేలకు పైనే ఫిర్యాదులు అందాయి. అలాగే, రూ.500 కోట్లకు పైగా విలువ చేసే నగదు, మద్యం, ఇతర ఖరీదైన వస్తువులు సీజ్ అయ్యాయి. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి(సీఈఓ) ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీఈఓ సమాచారం ప్రకారం.. గత కొన్ని రోజుల నుంచి రాష్ట్రంలో మోడల్ కోడ్ ఉల్లంఘనలకు సంబంధించి ఈసీకి 6,382 ఫిర్యాదులు అందాయి. ఇందులో ఒక్కటి మినహా మిగతావన్నీ పరిష్కారమయ్యాయి. ఈసీ కింద ఉండే ఏజెన్సీలు రాష్ట్రంలో రూ.536 కోట్లకు పైగా విలువ చేసే నగదు, వస్తువులను సీజ్ చేశాయి. రాష్ట్రంలో గతనెల 15న ఎన్నికల షెడ్యూల్ ప్రకటన అనంతరం మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) వెంటనే అమలులోకి వచ్చిన విషయం విదితమే. అప్పటి నుంచి ఈనెల 14 మధ్య ఎన్నికల సంఘానికి చెందిన సీవిజిల్ యాప్ ద్వారా ఈ ఫిర్యాదులు అందాయి. అలాగే, రూ.536.45 కోట్ల విలువ చేసే అక్రమ నగదు, మద్యం, నార్కొటిక్స్, విలువైన ఆభరణాలను కేంద్ర, రాష్ట్ర ఏజెన్సీలు స్వాధీనం చేసుకున్నాయి. 288 అసెంబ్లీ స్థానాలున్న మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు ఈనెల 23న వెలువడనున్న విషయం విదితమే.

బీజేపీ విధానాలతోనే చేనేత సంక్షోభం

- పథకాలన్నీ బుట్టదాఖలు
- 22 నుంచి అధ్యయన యాత్ర : చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు చెరుపల్లి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల చేనేత రంగం సంక్షోభంలో కూరుకు పోయిందని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు చెరుపల్లి సీతారాములు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో "చేనేత పడుగు పేకల ఆత్మీయ కలయిక" కర పత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మూడో సారీ అధికారాన్ని చేపట్టిన బీజేపీ చేనేత పేరెత్తడానికి కూడా ఇష్ట పడటం లేదని విమర్శించారు. రూ.45లక్షల కోట్ల కేంద్ర బడ్జెట్లో ఆ రంగానికి రూ.200 కోట్లు మాత్రమే కేటాయించారని ఆరోపించారు. నేషనల్ టెక్స్‌టైల్ బోర్డు, హండ్ల్యూమ్ బోర్డు, హ్యాండిక్రాఫ్ట్ బోర్డులను మోడీ సర్కార్ రద్దు చేసిందని ఆరోపించారు. త్రిఫ్ట్ పథకంతో పాటు ముడి సరుకులపై ఉన్న 20 శాతం సబ్సీడీని ఎత్తివేశారని విమర్శించారు. ఎన్నో ఏండ్ల పోరాటం ద్వారా చేనేత కార్మికులు సాధించుకున్న పథకాలను నిర్వీర్యం చేశారని వాపోయారు.

వాటిని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం నుంచి ఇద్దరు కేంద్రం మంత్రులు ఉన్నా ఏనాడూ చేనేత కార్మికుల హక్కుల గురించి మాట్లాడ లేదని విమర్శించారు. రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్నా సంక్షోభంలో ఉన్న చేనేత రంగాన్ని ఆదుకోవడంలో విఫలమయ్యిందని వ్యాఖ్యానించారు. ఇటీవల ప్రకటించిన చేనేత రుణాలను మాఫీ చేయడంతో పాటు సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని కోరారు. చేనేత, పవర్‌లూం రంగాలకు వేర్వేరుగా ప్రత్యే బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చేనేత కార్మికుల సమస్యలపై సానుకూలంగా స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతామని హెచ్చరించారు.

నవంబర్ 22 నుంచి చేనేత అధ్యయన యాత్ర

రాష్ట్రంలో చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఈ నెల 22 నుంచి చేనేత అధ్యయన యాత్ర చేపడుతున్నట్టు చెరుపల్లి ఈ సందర్భంగా ప్రకటించారు. యాత్ర చివరి రోజైన డిసెంబర్ 10న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో "పడుగు పేకల ఆత్మీయ కలయిక" పేరుతో సదస్సు నిర్వహించనున్నట్టు తెలిపారు.


క్షేత్ర స్థాయిలో చేనేత రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై అధ్యయనం చేసి ఆయా అంశాలతో కూడిన నివేదికను ప్రభుత్వానికి అందిస్తామని వెల్లడించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతికుమార్, ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్, రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి పైళ్ల ఆశయ్య, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉసురు తీస్తున్న రుణభారం

మహారాష్ట్రలో పెరుగుతున్న రైతుల బలవన్మరణాలు | బాల కార్మికులుగా మారుతున్న చిన్నారులు

- తల్లులకు తప్పని వేధింపులు, ఛీత్కారాలు
- ఊరట ఇవ్వని ప్రభుత్వ చర్యలు

ముంబయి : పంట రుణాలు చెల్లించలేక దిక్కుతోచని పరిస్థితులలో మహారాష్ట్రలో అన్నదాతలు బలవన్మరణానికి పాల్పడుతున్నారు. రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రైతుల ఆత్మహత్యలు అధికార మహాయుతి ప్రభుత్వాన్ని కలవరపెడుతున్నాయి. ఒక్కో రైతన్న కుటుంబానిది ఒక్కో కన్నీటి గాథ. తన తండ్రి ఉరి వేసుకొని చనిపోయాడని 13 సంవత్సరాల గోపికర్ చెప్పాడు. ఐదు సంవత్సరాల వయసులోనే తండ్రి దూరం కావడంతో ఇప్పుడతను పూనేలోని స్నేహవాన్ అనాథాశ్రమంలో తలదాచుకుంటున్నాడు. వితంతువైన తల్లికి దూరంగా కాలం గడుపుతున్నాడు. ఆమె గ్రామంలో ఓ వ్యవసాయ క్షేత్రంలో దినసరి కార్మికురాలిగా పనిచేస్తూ పొట్టపోసుకుంటోంది.



కరువు కోరల్లో...

గత సంవత్సరం మహారాష్ట్రలోని 66 శాతం ప్రాంతం కరువు కోరల్లో చిక్కుకుపోయింది. ఈ సంవత్సరం మే నాటికి అది 73 శాతానికి పెరిగింది. గత ఐదు సంవత్సరాలలో రాష్ట్రంలో 8000 మంది అన్నదాతలు ఆత్మహత్య చేసుకున్నారు. వారిలో 52 శాతం మంది మరఠ్వాడా, 39 శాతం మంది విదర్భ ప్రాంతాలకు చెందిన వారే. కరువు సహాయక చర్యలు కానీ, రుణ మాఫీలు కానీ రైతుల కష్టాలను తీర్చడం లేదు. ఇటీవలి సార్వత్రిక ఎన్నికలలో ఎన్డీఏ ఈ రెండు ప్రాంతాలలోనూ తుడిచిపెట్టుకొని పోయింది.

అంతం కాదు...ఆరంభమే

ప్రతి రైతు తాను ఆత్మహత్య చేసుకునే ముందు ఇక కష్టాలన్నీ కడతేరిపోతాయని అనుకుంటాడు. కానీ అప్పుడే కష్టాలు మొదలవుతాయని స్నేహవాన్ వ్యవస్థాపకుడు, సామాజిక కార్యకర్త అశోక్ దేశ్‌మణి చెప్పారు. స్నేహవాన్‌లో ఉంటున్న చిన్నారులలో ఎక్కువ మంది మరఠ్వాడా ప్రాంతానికి చెందిన వారే. రైతుల ఆత్మహత్యల నుండే బాల కార్మికులు, బాల్య వివాహాలు వంటి సమస్యలన్నీ పుట్టుకొస్తున్నాయని ఆయన తెలిపారు. విదర్భ, మరఠ్వాడా ప్రాంతాలకు చెందిన రైతులు ఆత్మహత్య చేసుకుంటుంటే అందుకు వారి భార్యలనే నిందించడం పరిపాటిగా మారిపోయింది. వారిని మానసికంగా, శారీరకంగా వేధించడం మొదలవుతుంది. అనేక సందర్భాలలో కుటుంబ సభ్యుల నుండే ఛీత్కారాలు ఎదురవుతాయి. కొందరు వితంతువులు తమ పిల్లలను బంధువులకే విక్రయించి ప్రతిఫలంగా కొంత సొమ్ము తీసుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతోంది.

ఇది ఓ గీత కథ...

'వ్యవసాయదారుడైన నా భర్త ఆత్మహత్య చేసుకున్నాడు. చేసిన అప్పు చాలా ఎక్కువగా ఉంది' అని 30 ఏండ్ల గీతా నర్వాడే చెప్పారు. 16 సంవత్సరాల వయసులో ఆమెకు వివాహమైంది. ఇప్పుడు ఆమెకు ఇద్దరు మగ పిల్లలు. పొలం పనులు చేసుకుంటూ వారిని పోషిస్తోంది. వారి భవిష్యత్తు అవసరాల కోసం కొంత సొమ్ము ఆదా చేద్దామని అనుకుంటే ఇప్పుడు రోజులు గడవడం ఎలా అంటూ మామ అడ్డుపడ్డాడు.

అనాథలవుతున్న చిన్నారులు

మహారాష్ట్రలోని విదర్భ, మరఠ్వాడా ప్రాంతాలలో వేలాది మంది చిన్నారులు అనాథలుగా మారిపోయారు. రుణభారంతో కన్నవారు ఆత్మహత్యలకు పాల్పడడంతో వారంతా దిక్కులేని వారయ్యారు. రాష్ట్రంలో బలవన్మరణాలకు పాల్పడిన రైతులలో 90 శాతం మంది ఈ రెండు ప్రాంతాలకు చెందిన వారే. దీనిని బట్టి అక్కడ పరిస్థితి ఎంత దుర్భరంగా ఉన్నదో అర్థమవుతోంది. గత సంవత్సరం రాష్ట్రంలో 2,851 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. గడచిన కొన్ని సంవత్సరాలుగా ఇలాంటి వార్తలే అక్కడి నుండి వినవస్తున్నాయి. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయమేమంటే ఆత్మహత్య చేసుకున్న ప్రతి రైతు తన కుటుంబంలోని కనీసం ముగ్గురు సభ్యులను సామాజిక, ఆర్థిక ఇబ్బందులలో నెట్టారు.

అధికారికంగా 2,851 ఆత్మహత్యలు నమోదు కాగా సుమారు ఐదు వేల మంది చిన్నారులు ఆ ఒక్క ఏడాదిలోనే అనాథలయ్యారు. వీరిలో చాలా మంది పేదరికంతో అలమటించిపోతున్నారు. విద్యకు దూరమయ్యారు. చివరికి బాల కార్మికులుగా మారిపోయారు. మరోవైపు వితంతువులైన తల్లులు ఆర్థిక, సామాజిక ఇబ్బందులతో విలవిలలాడుతున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ అన్ని పార్టీలు రైతుల సంక్షోభం గురించే ఉపన్యాసాలు దంచేస్తున్నాయి. మరి ఆత్మహత్య చేసుకున్న అన్నదాతల పిల్లల మాటేమిటి?



చివరికి ఆమె ఆ కుటుంబం నుండి పిల్లలతో బయటికి రావాల్సి వచ్చింది. వితంతువులకు భర్త తరఫు వారి నుండి కొంత ఆర్థిక సాయం అందాల్సి ఉందని నిబంధనలు చెబుతున్నాయి. అయితే రుణ బకాయిలు చెల్లించాల్సి రావడంతో అది సాధ్యం కావడం లేదు. 'నాలుగైదు లక్షల రూపాయల బకాయిలు ఉన్నాయి. వాటిని తీర్చేందుకు కొంత భూమిని అమ్మేశారు. నా భర్త మరణానంతరం ఆ భూమి నాకు సంక్రమించాల్సి ఉంది. ఇప్పుడు పిల్లలను చదివించడానికి నా వద్ద ఎలాంటి ప్రత్యామ్నాయాలు లేవు' అని గీత కన్నీటితో చెప్పారు.

పొలం పనులు చేసినా పొట్ట నిండదు

చాలా మంది వితంతువులు పొలం పనులకు వెళ్లాల్సి వస్తోంది. విదర్భ, మరఠ్వాడా ప్రాంతాలలో వారికి రోజుకు రూ.100-250 వేతనం ఇస్తారు. నెలంతా కష్టపడినా వచ్చేది రూ.3000-7000 మాత్రమే. ఈ కొద్దిపాటి మొత్తంలో జీవన సమరం సాగించడం అసంభవం. కుటుంబం నుండి మద్దతు కూడా ఉండదు. అలాంటప్పుడు పిల్లలను ఎలా చదివించాలని వారు ప్రశ్నించారు.

చివరికి జరిగేదేమిటి ? చదువు, ఆటపాటలతో గడపాల్సిన చిన్నారులు బాల కార్మికులుగా మారుతున్నారు. తండ్రి పురుగుమందు తాగి ఎందుకు చనిపోయాడో తెలుసుకోలేని వయసు వారిది. కానీ ఆ రెండు ప్రాంతాలలో ఉంటున్న చిన్నారులకు మాత్రం పరిస్థితి అనతికాలంలోనే అర్థమవుతోంది. సాగునీరు లేకపోవడంతో పంటలు పండవు. పంట పండకపోతే రుణ భారం కొండలా పెరుగుతూనే ఉంటుంది. చివరికి దానిని చెల్లించలేక ఆత్మహత్యే శరణ్యమని రైతులు భావిస్తున్నారు.

నవతెలంగాణ

నా మతం విజ్ఞాన శాస్త్రమే,
జీవితాంతం నేను దానినే ఆరాధిస్తాను - సివి రామన్

శనివారం 16 నవంబరు 2024
www.navatelangana.com

సంపాదకీయం

కొసరు గురించే..!



అసలు గురించి నేటి తెలంగాణలో మాట్లాడే గొంతుల్ని వినబడనీయడం లేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల ప్రచార హోరులో ఆ సన్నటి గొంతుకలు కప్పివేయబడుతున్నాయి. ఆర్భాటాలు, పటాటోపాలు మెండుగా చేయగలిగే వారికే ప్రాధాన్యత లభిస్తోంది. బూర్జువా మీడియా కథనాలు కూడా ఆ ప్రచారార్భాటంలో మునిగితేలుతున్నాయి. దానికి వంత పాడుతున్నాయి. వాటి చుట్టూనే ప్ర'దక్షిణా'లు చేస్తున్నాయి.

ముంజేతి కంకణానికి అద్దమెందుకన్నట్టు, ఈ వారంలో, మరీ ప్రత్యేకంగా మొన్న 12న లగచర్ల ఘటన తర్వాత మీడియాలో చర్చంతా కేటీఆర్ అరెస్టు అవుతాడా? కాడా? పట్నం నరేందర్‌రెడ్డికి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం ఆయనేనా? సీన్లోలేని నరేందర్‌రెడ్డి హైదరాబాద్ కేబీఆర్ పార్క్‌లో ఉదయం వాకింగ్ చేసుకుంటూంటే అరెస్టు చేయడం ఏం న్యాయం? ఇది ఒక చర్చకాగా, రైతుల కోసం తాను జైలుకెళ్లడానికైనా సిద్ధమని కేటీఆర్ వీరంగం వేస్తున్నారు. మహా అయితే (జైల్లో 'చిప్పకూడు' తినిగా వచ్చు) స్లిమ్‌గా బయటికి వస్తారట. మీడియాలో చక్కర్లు కొడ్తున్న విశేషాలివి.

రెండు పంటలు పండే భూమిని ఎట్టి పరిస్థితుల్లో సేకరించరాదు. 2013 భూసేకరణ చట్టం ప్రకారమే నష్టపరిహారం చెల్లించాలి వంటి విషయాలపై రైతులను ఒప్పించుకుని ముందుకు సాగడమే ఉత్తమ మార్గం. అదే సమయంలో ఫార్మా కర్మాగారాలవల్ల ఏర్పడే జల, వాయు కాలుష్యాలు ప్రజల జీవించే హక్కులకే గొడ్డలిపెట్టు. దీనికి పరిష్కారమేమిటో ప్రభుత్వమే చెప్పాలి. వికారాబాద్ జిల్లాలో ఫార్మాసిటీ ఏర్పాటుకు సంబంధించిన పై అంశాలన్నీ పరిగణనలోకి తీసుకునే రేవంత్ సర్కార్ ముందుకుసాగాలి.

కాని అక్కడ 'అసలు' సమస్య రేవంత్‌రెడ్డి బ్రదర్స్ కాదు. కేటీఆరో, నరేందర్ రెడ్డో కూడా కాదు. ఫార్మాసిటీ! 'అసలు' సమస్య, మూడు గ్రామాలు లగచర్ల, హకీంపేట, పోలేపల్లి + రెండు తండాలకి చెందిన 1,274 ఎకరాల 25 గుంటల భూమికి సంబంధించినది. దీని గురించి మాట్లాడుతున్నవారెవరూ? 'ఫార్మా సిటీ' అనే పేరు చూడ్డానికి 'స్టయిల్'గా ఉన్నా, దాని వల్ల వచ్చే జల, వాయు, పర్యావరణ కాలుష్యమెంత? దానిపై 'అసలు' చర్చే లేదు. ఈ 'అసలు' సమస్యలు ప్రధాన మీడియాలో కనపడవు, వినపడవు. ఈ మీడియా మాయాజాల మెంతుందంటే లగచర్ల ఫేమస్ అయినంతగా ఆ ఒక్క గ్రామంలోనే 560 ఎకరాలు ప్రభుత్వ సేకరణ చిట్టాలో ఉందనే విషయం రోజూ పత్రికలు చదివే వారికి సైతం తెలియని విషయం. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో భూములకు రెక్కలొచ్చి ఆకాశంలో ఎగరబట్టి చాలాకాలం అయింది. సాధారణ ప్రజల నుండి అమాయక గిరిజన రైతుల వరకూ ఈ విషయం తెలిసినదే.

ఇప్పటిదాకా వివిధ రాష్ట్రాల అనుభవం చూసినా, దీనికి ఉత్తర దిక్కునున్న సంగారెడ్డి జిల్లా 'నిమ్జ్' (నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ మాన్యుఫాక్చరింగ్ జోన్)ను చూసినా, దక్షిణానున్న జడ్చర్లలో 964 ఎకరాల్లోని సెజ్ చూసినా సేకరించిన భూమికి, దాన్లో వెలిసే కంపెనీలకు, వచ్చే ఉపాధికీ అసలు పొంతనే లేదు. రైతులకున్న భూములు పోతున్నాయి. ఉద్యోగాలు దొరకడం లేదు. దొరికినా అన్‌స్కిల్డ్ లేబర్ పనులు, అదీ కాంట్రాక్టర్ల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉంటున్నాయి. పైగా కాలుష్యాన్ని కొనితెచ్చు కుంటున్నారు. ఇవన్నీ 'అసలు' సమస్యలు. వీటిపై ప్రధాన మీడియాలో చర్చేలేదు. కనీసం కొందరు వామపక్ష మేధావులు మాట్లాడే ఉపన్యాసాల కవరేజి కూడా ఇవ్వట్లేదు.

రాష్ట్రంలో లక్షలాది రైతులకి సంబంధించిన రుణమాఫీ సమస్య అలానే ఉంది. 20 లక్షల మందికి 18 వేల కోట్ల రూపాయలు ఇచ్చారు. ప్రభుత్వం చెప్తున్నట్లే ఇంకో ఇరవై లక్షల మందికి 13 వేల కోట్ల రూపాయలు ఇవ్వాలి. ఖరీఫ్ అయిపోయింది. రబీ సీజన్ ప్రారంభమవుతోంది. 'రైతు భరోసా' ఎకరానికి రూ.7,500 చొప్పున ఇస్తానన్నది ఇవ్వలేకపోతున్నారు. వ్యవసాయ ప్రధాన రాష్ట్రంలో ఈ పరిస్థితి వల్ల రైతాంగం తీవ్ర ఇక్కట్ల పాలవుతున్నది. ఇది రాష్ట్ర జీఎస్‌డీపీపై ప్రభావం చూపుతుంది.

మొత్తం మీద ప్రజల కష్టాలు ఎన్నోరెట్లు పెరిగాయి. పిల్లల చదువులకి, వైద్యానికి అధిక మొత్తంలో ఖర్చు చేయవలసి వస్తున్నది. నేటి సమాజంలో బహుశా అప్పులేని వారు దాదాపు ఉండరు. రైతాంగం మరీ అప్పుల్లో కూరుకుపోతున్నది. ఈ దశలో ఉన్న కాస్త భూమినైనా చేజారిపోకుండా చూసుకునేందుకు చాలా సందర్భాల్లో తెగించి పోరాడు తున్నారు. ఆ విషయం గమనించకుండా అంతా ప్రాయోజిత కార్యక్రమమేనని ప్రభుత్వ పెద్దలు కొట్టిపారేయడం తగదు. సుమారు 1,300 ఎకరాల భూమిని ఫార్మాసిటీ మింగేయడం నిజమైన సమస్య. దాన్ని పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత. ఫ్యాక్టరీలు రావద్దని ఎవరూ చెప్పరు. దానికి సేకరించాల్సిన భూమి ఏ తరహాది? రెండు పంటలు పండే భూమిని ఎట్టి పరిస్థితుల్లో సేకరించరాదు. 2013 భూసేకరణ చట్టం ప్రకారమే నష్టపరిహారం చెల్లించాలి వంటి విషయాలపై రైతులను ఒప్పించుకుని ముందుకు సాగడమే ఉత్తమ మార్గం. అదే సమయంలో ఫార్మా కర్మాగారాలవల్ల ఏర్పడే జల, వాయు కాలుష్యాలు ప్రజల జీవించే హక్కులకే గొడ్డలిపెట్టు. దీనికి పరిష్కారమేమిటో ప్రభుత్వమే చెప్పాలి. వికారాబాద్ జిల్లాలో ఫార్మాసిటీ ఏర్పాటుకు సంబంధించిన పై అంశాలన్నీ పరిగణనలోకి తీసుకునే రేవంత్ సర్కార్ ముందుకుసాగాలి. చివరిగా ఒక విషయాన్ని గుర్తించాలి. 'అసలు' సమస్యలు ప్రజల జీవితాలతో పెనవేసుకున్నవి. ఏరుదాటారు కాబట్టి వాటి గురించి ప్రభుత్వ పెద్దలు మాట్లాడకపోవడం అన్యాయం. దాన్ని మీడియాలో ఎక్స్‌పోజ్ చేయకపోవడం అనైతికం.

నష్టాలబాటలో హైదరాబాద్ మెట్రో : రెండో దశ అవసరమా?



దొంతి నర్సింహారెడ్డి
9010205742

వేగంగా ప్రయాణించే పట్టణ పాసింజర్ రైలు రవాణా వ్యవస్థ, మెట్రోగా ప్రసిద్ధి చెందింది. పట్టణ ప్లానర్లు, రాజకీయ నాయకుల ఊహలను ఆకట్టుకుంది. రాజకీయవేత్తలకు తమ ఆధునికత దృక్పథానికి ప్రతిబింబించే ఆధునిక హామీగా మారింది.ఒక సాంకేతిక అద్భుతంగా, ఆకర్షణీయ డిజైన్ చూసి మురిసిపోతూ ప్రపంచ పట్టణాలకు దీటుగా అభివృద్ధి చెందామని గొప్పలు చెప్పుకోవడానికి కూడా ఇది ఉపయోగపడు తున్నది. మెట్రోకు రాజకీయవేత్తల నుండి బలమైన మద్దతు లభించడంతో ప్రత్యామ్నా యాల మీద కనీసం చర్చించే అవకాశాలు మృగ్యమయ్యాయి. భారతదేశంలోని పది నగరాలలో మెట్రో రైలు ప్రాజెక్టులు ప్రారంభించారు.అదనంగా ముప్పై కంటే ఎక్కువ నగరాల్లో మెట్రో ప్రతిపాదనలున్నాయి. కనీస అంచనాల మేరకు ఈ విస్తరణకు 5-6 లక్షల కోట్ల రూపాయలు ఖర్చవుతాయి. ఇంత పెట్టుబడి ఎక్కడిది? మెట్రోకు పెట్టుబడి అంతటా అప్పులే. భారతీయ పట్టణాల్లో మెట్రో రైలు వ్యవస్థ అందరికి ఉపయోగపడడం లేదని అనుభవం ఉన్నా దానినే పరిష్కారంగా రుద్దడం శోచనీయం. వాస్తవాలకు దూరంగా సాంకేతిక విప్లవం పేరిట ఆకర్షణీయ ప్రయాణ వ్యవస్థ మీద మాత్రమే ప్రజా ధనం పెట్టుబడిగా పెట్టడం అలవాటుగా మారింది. అన్ని నగరాల్లో మెట్రో రైలు ఆర్థిక, సామర్థ్య లోటుతోనే నడుస్తున్నది. వాటిని నడిపే సంస్థల ఆర్థిక పరిస్థితి ఎల్లప్పుడూ ప్రమాదకర ఒత్తిడిలోనే ఉంటున్నది. పెద్ద మొత్తంలో పెట్టిన మూలధన ఖర్చుల (అప్పులు, వడ్డీ)తో పాటు అధిక నిర్వహణ ఖర్చులు, పెరగని రాబడితో సతమతమవుతున్నాయి.

మెట్రో రైలు స్వతంత్ర రవాణా వ్యవస్థగా మనజాలదు. ఇతర రవాణా వాహనాల వ్యవస్థతో అనుసంధానం చేస్తేనే దానికి మనుగడ. హైదరాబాద్‌లో మెట్రో రైలు ఏర్పాటు చేద్దామని 2005 సంవత్సరంలో నిర్ణయించినప్పుడు సామూహిక రవాణా అవసరమైన ప్రయాణికుల సంఖ్య రోజుకు 35 లక్షలు. అయితే మెట్రో రైలు కేవలం ఐదు లక్షల మందికే డిజైన్ చేశారు. మిగతా ముప్పయి లక్షల పైన ప్రయాణికులు తమ సొంత రవాణా వ్యవస్థ మీద ఆధారపడే పరిస్థితి తెచ్చారు. కొందరికే వసతి కల్పించి అందరికి అన్యాయం చేసిన వ్యవస్థగా మెట్రో రైలు మిగిలిపోయింది.మెట్రో రైలు ప్రతిపాదన వచ్చినప్పటి నుంచి బస్సుల సంఖ్య పెంచకపోవడం, బస్సు రవాణా వ్యవస్థ పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం మొదలైంది. అటు బస్సుల వ్యవస్థను బలోపేతం చేయక, మెట్రో రైలు పూర్తి స్థాయి ప్రత్యామ్నాయంగా ఎదగక హైదరాబాద్ నగర ప్రజలు నానాయాతనలు పడుతున్న పరిస్థితి నెలకొంది.

నష్టలొచ్చినా, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులున్నా, ట్రాఫిక్ రద్దీ పెరుగుతున్నా కూడా భారతదేశంలో మెట్రో రైలు రాజకీయ పక్షాలలో ఉన్న మద్దతు అసమానం. నగరంలో మెట్రో రైలుబొమ్మ పెట్టుకుని పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రజాధనం దుర్విని యోగపరచడానికి, ప్రజా వ్యతిరేక ప్రయోజనాలకు వెనుకాడడం లేదు రాజకీయవేత్తలు. మన రాజ్యాంగంలో నిర్ణేతల అతిని, ప్రజా వ్యతిరేక చర్యలను నిలువరించటానికి ఏర్పాటు చేసిన వ్యవస్థ, పరిపాలన పద్ధతులు, సంస్థలు అన్నీ విఫలమయ్యాయి. చివరికి, న్యాయ వ్యవస్థ కూడా ఈ రకమైన ప్రజావనరుల దుర్వినియోగం అరికట్టలేకపోతున్నది.ప్రభుత్వాధినేతల మూర్ఖపు ఆలోచనలకు అడ్డుకట్ట ప్రజల్లో చైతన్యంతో కూడిన ప్రజాభిప్రాయమే ఇక దిక్కు.

మెట్రో రూట్ ఎందుకు మార్చారు?

మెట్రో మొదటి దశ ఇంత ఘోరంగా ఉండగా, గత ఐదేండ్ల నుంచి మెట్రో రెండో దశ మీద తెలంగాణా ప్రభుత్వం దృష్టి పెట్టింది. 2 నవంబర్, 2024,న హైదరాబాద్ మెట్రోరైలు రెండో దశకు తెలంగాణ ప్రభుత్వం నుంచి పరిపాలనా అనుమతి లభించింది. ప్రాథమికంగా, ఐదు మార్గాలకు సంబంధించిన వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదికలు (డీపీఆర్‌లు) ఖరారు చేసి, ఆమోదించింది. ఇదివరకే 2018లో, హైదరాబాద్ మెట్రో రైల్ రెండోదశ డీపీఆర్ దాదాపుగా ఖరారు అయినట్లు ప్రకటించింది. ఏది ఏమైనా రెండవ దశ డీపీఆర్ ఖరారు కావడానికి ఆరేండ్ల పైనే పట్టింది. అయితే, అప్పుడు ప్రకటించిన రెండవ దశ మార్గాలు వేరు, ప్రస్తుతం ప్రకటించిన మార్గాలు లేవు. రూట్ ఎందుకు మార్చారు? అసలు మెట్రో రూట్ నిర్ణయం రాజకీయంగా జరుగుతున్నదా, లేక శాస్త్రీయ అధ్యయనాల మేరకు జరుగుతున్నదా?రాష్ట్ర ప్రభుత్వంలో అధికార మార్పుతో రూట్లు మారాయి. మెట్రో రైల్ వ్యవస్థ ఏర్పాటు రాజకీయంగా, రియల్ ఎస్టేట్‌లో కొందరి ప్రయోజనాలే పరమావధిగా నిర్ణయమవు తున్నది అనేది స్పష్టమైపోయింది.సాంకేతిక లేదా ఆర్థిక పరిమితులపై ఆధారపడి ఉండటం లేదు. ప్రయాణికులకు ఎక్కడ అవసరం, ఏ రకం ప్రయా ణికులకు ఇది ఉపయోగ పడుతుంది, ఎంచుకున్న మార్గం లాభసాటిగా ఉంటుందా? వగైరా ప్రశ్నలకు సమాధానం లేదు. ప్రజలతో సంప్రదింపులు లేవు. మంత్రులు, ముఖ్యమంత్రులు వారి అనుయాయులతో కలిసి నిర్ణయించి ప్రకటిస్తున్నారు. డీపీఆర్‌నూ దానికి అనుగుణంగానే తయారు చేస్తున్నారు.

డీపీఆర్‌లు ఇప్పటివరకు ప్రజలకు అందుబాటులో లేవు. ఇదివరకు కూడా లేవు, ఇప్పుడూ పెట్టడం లేదు. ప్రజల వనరులు ఉపయోగించే ప్రతి నిర్ణయం, చర్య, కార్యక్రమం ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత పాలకుల మీద ఉన్నా కూడా బహిరంగంగా ప్రజలకు ఉపయోగపడని ప్రాజెక్టులు చేపడుతున్నారు. ప్రతి మెట్రో మార్గం మీద టెక్నో-ఎకనామిక్ అధ్యయనం చేయాలి. లేకుంటే, కోట్ల రూపాయల పెట్టుబడులు మృగ్యమవుతాయి. ప్రజల రవాణా సమస్య పరిష్కారం కాకపోగా వేరే ప్రత్యామ్నాయం మీద పెట్టుబడి పెట్టే వనరులు కూడా కోల్పోతాం. ఏ రకమైన టెక్నాలజీ ఉపయోగించాలి, పెట్టుబడి ఎంత, రాబడి ఎట్లా వగైరా అంశాలను మెట్రో రైలు విషయంలో తుంగలో తొక్కుతున్నారు. ఈ రకమైన రాజకీయ, స్వప్రయోజన నిర్ణయాలు తీసుకోవడం వల్లనే ఢిల్లీతో సహా దేశంలో ఉన్న మెట్రోరైలు సంస్థలు నష్టాల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. నష్టలొచ్చినా, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులున్నా, ట్రాఫిక్ రద్దీ పెరుగుతున్నా కూడా భారతదేశంలో మెట్రో రైలు రాజకీయ పక్షాలలో ఉన్న మద్దతు అసమానం. నగరంలో మెట్రో రైలుబొమ్మ పెట్టుకుని పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రజా ధనం దుర్విని యోగపరచడానికి, ప్రజా వ్యతిరేక ప్రయోజ నాలకు వెనుకాడడం లేదు రాజకీయవేత్తలు. మన రాజ్యాంగం లో నిర్ణేతల అతిని, ప్రజా వ్యతిరేక చర్యలను నిలువరించటానికి ఏర్పాటు చేసిన వ్యవస్థ, పరిపాలన పద్ధతులు, సంస్థలు అన్నీ విఫలమయ్యాయి. చివరికి, న్యాయ వ్యవస్థ కూడా ఈ రకమైన ప్రజావనరుల దుర్వినియోగం అరికట్టలేకపోతున్నది. ప్రభుత్వాధినేతల మూర్ఖపు ఆలోచనలకు అడ్డుకట్ట ప్రజల్లో చైతన్యంతో కూడిన ప్రజాభిప్రాయమే ఇక దిక్కు.

ప్రజా నిధులు దుర్వినియోగం

హైదరాబాద్ మెట్రో రైలు మొదటి దశ శ్రీధరన్ లాంటి నిపుణులు కూడా నష్టాలూ వస్తాయి, వద్దు అని హెచ్చరించారు.అది నిజమే అయ్యింది. గత కొన్నేండ్లుగా ఎల్అండ్‌టి మెట్రో రైల్ సంస్థ నడుపుతున్న మూడు కారిడార్‌లను అమ్మే ప్రయత్నం చేస్తున్నది. 46 కి.మీల పొడవు మెట్రో రైలుకు అయిన ఖర్చు రూ.13వేల కోట్ల పైనే. నష్టాలు వస్తాయని ముందే ఊహించి వాణిజ్యం ద్వారా నష్టాల భర్తీ పేరిట హైదరాబాద్ నగరం నడిబొడ్డున ఉన్న ఖరీదైన 300 ఎకరాల భూములిచ్చినా కూడా ఫలితం దక్కలేదు. ఆఖరుకు కొందరికే ఈ 'సుఖ' ప్రయాణం అందుబాటులోకి వచ్చింది. లక్షల మంది తమ సొంత వ్యవస్థ మీద ఆధారపడే పరిస్థితికి తీసుకొచ్చింది. ఇతర రవాణా వ్యవస్థలు నిర్వీర్యమయ్యే దుస్థితి దాపురించింది. ఇంత జరిగినా, తెలంగాణ ప్రభుత్వాన్ని మరో దశ ప్రయత్నానికి పూనుకోవడం శోచనీయం. అసంఖ్యాకుల ప్రయాణ అవసరాలను తీర్చే రవాణా వ్యవస్థ గురించి ఆలోచించకుండా, నగర అభివృద్ధి క్రమం గురించి పునరాలోచించకుండా మళ్లీ అదే నష్టాల మెట్రో రైలు మీద ప్రభుత్వం పెట్టుబడులు పెట్టడం ప్రజా వ్యతిరేక చర్యకాకపోతే మరేమిటి?

ప్రస్తుతం ప్రకటించిన రెండవ దశ (ఫేజ్ 2)లో ఐదు మార్గాలకు వేసిన పెట్టుబడి కూడా చాలా ఎక్కువ. ప్రతి కిలోమీటరు పెట్టుబడి రూ.264 కోట్ల నుండి రూ.372 కోట్ల వరకు ఉంది. ఇవి ప్రాథమిక అంచనాలు మాత్రమే. అనివార్యమైన వ్యయ పెరుగుదల వల్ల ఇది కిలోమీటరుకు రూ.500 కోట్లు దాటవచ్చు. ఇది ఆచరణీయమా? ఢిల్లీ మెట్రో మూడవ దశ ఒక కిమీకి ప్రాజెక్ట్ వ్యయం ఎక్కువగా ఉన్నది. ప్రతి కిలోమీటర్ ఖర్చు మొదటి దశలో (ఫేజ్-1)రూ.162.6 కోట్లు కాగా, ఫేజ్-2లో రూ.150.7 కోట్ల రూపాయలకు తగ్గింది. మూడవ దశలో రూ.286.2 కోట్లుగా అంచనా వేశారు. ప్రతి కిమీ ఖర్చు సాధారణంగా పొడవు పెరిగినా కొద్ది తగ్గుతుందని నమ్ముతారు. ఇది నిజానికి ఫేజ్-2లో జరిగింది. కానీ అనూహ్యంగా ఢిల్లీ మెట్రో ఫేజ్-3లో పెరిగింది. అంతిమంగా, ఢిల్లీ మెట్రో ఫేజ్3అయిన ప్రతి కి.మీ ఖర్చు: భూగర్భ మార్గంలో కిలోమీటరుకు రూ.552 కోట్లు, ఎలివేటెడ్ మార్గంలో కిలోమీటరుకు రూ.221 కోట్లు. ఢిల్లీతో పోలిస్తే హైదరాబాద్ రెండో దశ ఖర్చు ఇంకా ఎక్కువ.రెండోదశకు అయ్యే మొత్తం ఖర్చు అంచనా రూ.24,269 కోట్లు. ఇందులో రాష్ట్రం, కేంద్రం, ప్రయివేటు సంస్థల భాగస్వామ్య పెట్టుబడులు ఉంటాయని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. ఎవరి వాటా ఎంత ఉన్నా మొత్తం అప్పుల ద్వారా మాత్రమే సమకూరుతుంది. అప్పుల మీద వడ్డీలు కూడా ఖర్చుల్లోకి తీసుకోవాలి.

సమీకృత రవాణా వ్యవస్థ ఏర్పాటుకు తగిన కసరత్తు చేయకుండా ఎయిర్ పోర్ట్ ప్రయాణికులకు, ఇప్పటికే వాహనాలు ఉన్న వారికి అదనంగా మెట్రో రైలు మీద మాత్రమే పెట్టుబడి పెడితే నగర రవాణా ఇంకా జటిలం అవుతున్నది తప్పితే ఫలితం ఉండటం లేదు. ప్రణాళిక స్థాయి నుంచే నష్టాలు గ్యారంటీ అని తెలిసినా మెట్రో రైలు వ్యవస్థ ప్రయోజనాలు ప్రయాణికులకు కాకుండా, ఇతరుల ప్రయోజనాలను పరిపూర్ణం చేస్తున్నది. మెట్రో రైలు మార్గాలలో నిద్రాణమైన రియల్ ఎస్టేట్ రంగానికి ప్రోత్సాహమిస్తున్నది. ఊహాజనిత పెట్టుబడులకు మెట్రో రైలు మాత్రమే తోడ్పడదు. నగర రవాణా చిక్కుముడులను పరిష్కరిస్తే, సగటు ప్రయాణికుల వెతలు తీరిస్తే కూడా అవే ప్రయోజనాలు అందుతాయి. మెట్రోరైలు వల్ల కేవలం ఆయా రంగాల్లో కొందరికి మాత్రమే ప్రయోజనాలు చేకూరుతాయి.

రియల్ ఎస్టేట్‌కు ప్రోత్సాహకం!

ప్రజల రవాణా సమస్య పరిష్కరించే ఆలోచనకు బదులు రవాణా వ్యవస్థ ద్వారా పెట్టుబడులు సేకరించి రియల్ ఎస్టేట్ రంగానికి ఊతమివ్వడానికి మెట్రోరైలును ఉపయోగిస్తున్నారు తప్ప అసలు సమస్యను పరిష్కరించడం లేదు. అసంఖ్యాకుల ప్రయాణ వెతలు తీర్చే ప్రణాళికలు ప్రభుత్వం చేయడం లేదు. ఈ జాడ్యం హైదరాబాద్ వంటి మహా నగరాలకే పరిమితం కాకుండా ఇతర నగరాలకు, పట్టణాలకు విస్తరిస్తున్నది. పట్టణ పేదల రవాణా వ్యవస్థ గురించి ఆలోచించకుండా, దానికి అవసరమైన నిధులివ్వకుండా, పట్టణాభివృద్ధిలో అందరికి ఉపయోగపడే రవాణా ఉపాయాలు పొందుపరచకుండా, ఖరీదైన కార్లు, మెట్రో రైలు కోసం పని చేస్తున్న మునిసిపల్ సంస్థలు, ప్రభుత్వాధినేతలు పాలనలో విధిగా ఉండాల్సిన సామాజిక న్యాయాన్ని విస్మరిస్తున్నారు. సమీకృత రవాణా వ్యవస్థ ఏర్పాటుకు తగిన కసరత్తు చేయకుండా ఎయిర్ పోర్ట్ ప్రయాణికులకు, ఇప్పటికే వాహనాలు ఉన్న వారికి అదనంగా మెట్రో రైలు మీద మాత్రమే పెట్టుబడి పెడితే నగర రవాణా ఇంకా జటిలం అవుతున్నది తప్పితే ఫలితం ఉండటం లేదు. ప్రణాళిక స్థాయి నుంచే నష్టాలు గ్యారంటీ అని తెలిసినా మెట్రో రైలు వ్యవస్థ ప్రయోజనాలు ప్రయాణికులకు కాకుండా, ఇతరుల ప్రయోజనాలను పరిపూర్ణం చేస్తున్నది. మెట్రో రైలు మార్గాలలో నిద్రాణమైన రియల్ ఎస్టేట్ రంగానికి ప్రోత్సాహమిస్తున్నది. ఊహాజనిత పెట్టుబడులకు మెట్రో రైలు మాత్రమే తోడ్పడదు. నగర రవాణా చిక్కుముడులను పరిష్కరిస్తే, సగటు ప్రయాణికుల వెతలు తీరిస్తే కూడా అవే ప్రయోజనాలు అందుతాయి. మెట్రోరైలు వల్ల కేవలం ఆయా రంగాల్లో కొందరికి మాత్రమే ప్రయోజనాలు చేకూరుతాయి.



రైట్ పాత్...రైట్ పాత్



జంధ్యాల రఘుబాబు
9849753298

ఇన్సూరెన్స్ ఉద్యోగులుగా, ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఎ.ఐ.ఐ.ఇ.ఎ) కార్యకర్తలుగా ఎల్.ఐ.సిలో, సాధారణా బీమా సంస్థల్లో ఉద్యమాలు జరుగుతున్నప్పుడు, ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఇచ్చే నినాదాల్లో ఎ.ఐ.ఐ.ఇ.ఎ రైట్ పాత్ అంటే రైట్ పాత్ రైట్ పాత్ అంటూ నినదిస్తాము. నిజమే రైట్ పాత్ అంటే సరైన మార్గంలో మా యూనియన్ వెళ్తోందని అర్థం. సరైన మార్గంలో పోతూ మళ్లీ అదే అరుస్తారెందుకు? అని బయటి వాళ్లకు ఎవరికైనా అనుమానం రావచ్చు. ఇంతకీ ఈ సరైన మార్గమంటే ఏమిటి? సరైన మార్గం ఎందుకు సరైనది? అంటే ఇంకో మార్గ మేదో సరైనది కాదు అన్న అర్థాలు ఈ రైట్ పాత్ రైట్ పాత్‌లో ఉన్నాయన్న విష యం మరువరాదు. ఆ అపసవ్య మార్గాలు ప్రభుత్వాలవి కావచ్చు, మేనేజిమెంటువి కావచ్చు, లేదా ప్రపంచబ్యాంకు, ఐ.ఎం.ఎఫ్ సంస్థల వద్ద అప్పులు తీసుకొని అవి చెప్పినట్టు తోలుబొమ్మల్లా ఆడేవారి మార్గం సరైనదిగా ఉండక పోవచ్చు. అంటే అది రాంగ్ పాత్ అన్నమాట. ఇప్పుడు దానిగురించి తెలుసుకుందాం.

ఒక మార్గం సరైనదో కాదో అన్నది ఎవరు తేల్చాలి, ఎందుకు తేల్చాలి అన్న ప్రశ్నలు ముఖ్యం. ప్రజలకు మేలు చేసేవైతే మంచివి అని ఒక వర్గం, కాదు కాదు పెద్దోళ్లకు మేలు చేసేవే మంచి మార్గా లని అవే మా రైట్ పాత్‌లని ఒక వర్గం చెప్పొచ్చు. అంతెందుకు ఎం.బి.యే పాఠాల్లో చేప్పే విషయం ఒకటుంది అదేమంటే ప్రభుత్వం వ్యాపారం చేసేవాళ్లకు అన్ని సౌకర్యాలు అందజేయాలి, అప్పుడు వాళ్లు బాగా లాభాలు సంపాదిస్తారు కాబట్టి ఆ తరువాత ఆ లాభాల్లో కొంత ప్రజలకు, సామాజిక కార్యక్రమాలకు ఖర్చు చేస్తారని చెబుతారు. నిజ జీవితంలో ఆ విధానం మనకు కనిపిస్తుందా? లాభాలు గడించినోళ్లు ఇంకా ఇంకా లాభాలకోసం పడగలెత్తుతున్నారు కాని ప్రజలకేం చేస్తున్నారు అన్న విషయంలో ఇంకా వెనుకే ఉన్నారు.

అదే విధానం ప్రభుత్వ రంగ సంస్థల విషయం తీసుకొని పరిశీ లిద్దాం. ఈ సంస్థలు కూడా ప్రజలకు సేవ చేసుకుంటూ వ్యాపారం చేస్తు న్నాయి కదా, మరి వీరికి కావలసిన వన్నీ ప్రభుత్వాలు అందిస్తున్నాయా అంటే ఊహూ అన్న సమాధానమొస్తుంది. అటు లాభాలు గడిస్తున్న ప్రయివేటు సంస్థలు పన్నులు ఎగ్గొడుతుంటే, ప్రభుత్వ సంస్థలు మాత్రం తమ లాభాలపై డివి డెండును ఠంఛన్‌గా ప్రభుత్వానికి చెల్లిస్తున్నాయి. అంతేకాదు రాష్ట్రాల విద్యుత్ సంస్థలకు, మునిసిపాలిటీలకు సహాయం చేయడమే కాదు ప్రభుత్వాల చేతకానితనం వల్ల మూతపడిపోతున్న ఇతర ప్రభుత్వ సంస్థల్ని మీదేసుకుని మోస్తున్నాయి కూడా. ఎల్.ఐ.సీ ఇందులో చాలా చాలా ముందుంది. అందుకే అది చేసే పనులను రైట్ పాత్ రైట్ పాత్ అంటు న్నాము, దాని వెనుకనున్న సంఘాన్ని కూడా రైట్ పాత్ రైట్ పాత్ అంటున్నాము.

'నీ మిత్రులెవరో చెప్పు... నేను నీ గురించి చెబుతా' అని షేక్స్‌పియర్ అన్నాడు. దేశంలో ఎవరు ఎవరికి మిత్రులో అందరికీ తెలుసు, వాళ్ల ఆస్తుల వివరాలూ తెలుసు. ప్రపంచ కుబేరుల్లో మనవాళ్ల ఎంతమంది, నిరుపేదల్లో మనవాళ్ల ఎంతమంది అన్న విషయంపై గణాంకాలు సేకరిస్తే మొత్తం తేటతెల్లమైపోతుంది. అలాగే ఎల్.ఐ.సిని జి.ఐ.సి. కంపెనీలను నిలబెడుతున్న ఎ.ఐ.ఐ.ఇ.ఎ మిత్రులు సహజంగానే బ్యాంకు ల్లోనూ, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉన్న యూనియన్లు, సి.ఐ.టి.యు లాంటి వామపక్ష ట్రేడ్ యూనియన్లు, వామపక్ష పార్టీలు. వీళ్లంతా ఎప్పుడూ ప్రజల గురించి ఆలోచించే వాళ్లే అంటే వాళ్లకు ప్రజలే మిత్రులు. ఇప్పుడు చెప్పండి షేక్స్‌పియర్ చెప్పింది నిజమా కాదా. మిత్రుల సంఖ్య తగ్గుతూ ఉన్నా పోరాటతత్వం మాత్రం తగ్గలేదన్నది వాస్తవం. ఎందుకంటే 'పోరాడితే పోయేదేమి లేదు..బానిస సంకెళ్లు తప్ప' అన్న సూత్రానికి కట్టుబడి ఉన్నోళ్లు మరి.

ముందే చెప్పుకున్నట్టు ఊరకే రైట్ పాత్ రైట్ పాత్ అని అరిస్తే సరిపోదని కళాజాతాలతో ప్రజల్ని సమైక్యపర చుకుంటూ ఈనెల పదమూడో తేదీ నుంచి నాలుగురోజులు కళా జాతాలు జరిపి పదహారున బెంగళూరు చేరి అక్కడ 19వ తేదీ వరకు సమావేశాలు జరిపి తాము నడుస్తున్న మార్గం సరైనదేనని మరొక్కసారి ధృవపరచుకొని ముందుకు సాగుతారు. కళాజాతాల్లో, తరువాత మహాసభల్లోనూ ప్రజలకోసం ఉన్న ప్రభుత్వరంగ సంస్థల్ని ఎలా కాపాడుకోవాలి, దానికోసం తామేమి చేస్తున్నాము, ప్రజలేమి చేయాలి, నాయకులేమి చేయాలి, ప్రభుత్వాలు ఏమి చేయాలి అన్నవి నిగ్గుతేల్చి నిటారుగా నిలబడతారు. విష యాలను ప్రజల ముందుంచుతారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించే వాళ్లు మరి. అలాగే ప్రజాప్రభుత్వమని చెప్పుకునే వాళ్లు ప్రజల కోసమున్న ఈ సంస్థల్ని ఎలా రక్షిస్తారు? భక్షించాలని చూసే ప్రయివేటువారికి అప్పజెప్తుతారా అనీ గట్టిగా ప్రశ్నిస్తారు.

ఈ జోనల్ మహాసభల తరువాత అఖిల భారత మహాసభలు. అందులో జీవిత బీమా, సాధారణ బీమా సంస్థల ఉద్యోగులు పాల్గొం టారు. ఐదురోజులు జరిగే ఈ మహాసభల్లో తమ సంస్థల బాగోగులే కాక అంతర్జాతీయ, జాతీయ, ప్రాంతీయ అంశాలేమిటి అక్కడెక్కడో యుద్ధం జరిగితే ఇక్కడ ధరలు పెరగడమేమిటి? అమెరికా అధ్యక్ష ఎన్నికలకీ మన స్టాక్ మార్కెట్టుకీ సెన్సెక్స్‌కీ లంకె ఏమిటి? ప్రపంచీకరణ యుగంలో మనం ఎలా మారాలి, ఎందుకు మారాలీ? అన్న విషయాలన్నీ చర్చించి ఈ మూడేళ్లు తామేమి చేశాం, ముమ్ముందు ఏమిచేయాలి, మనం నడు స్తున్న మార్గం సరైనదేనా, ఈ మార్గంలో తమ మిత్రులెవరు, వారి సంఖ్యను పెంచడం కూడా మన కర్తవ్య మేనన్న నిజమైన రైట్ పాత్‌ని తప్ప కుండా చూపుతారు. 'ఓ ప్రభుత్వమా నువ్వూ రైట్ పాత్‌లోకి రాకుంటే నీకు మనుగడ ఉండదు' అని తెల్పుతారు. ప్రజాధనం ప్రజా శ్రేయస్సు కోసమేనని నినదిస్తారు

రోడ్డుకి కుడిపక్కన పోతూ రైట్‌పాత్ అనుకో కండి ఎదురుగా వచ్చే వాహనాలు గుద్దుతాయి. ఎడమ పక్క నడవండి అటుగా పోయే లెఫ్ట్‌వాళ్లు మీతో వస్తారు. లెఫ్ట్‌పాత్ ఎప్పుడూ రైట్‌పాతే మరి!!

ఐదురోజులు జరిగే ఈ మహాసభల్లో తమ సంస్థల బాగోగులే కాక అంతర్జాతీయ, జాతీయ, ప్రాంతీయ అంశాలేమిటి అక్కడెక్కడో యుద్ధం జరిగితే ఇక్కడ ధరలు పెరగడమేమిటి? అమెరికా అధ్యక్ష ఎన్నికలకీ మన స్టాక్ మార్కెట్టుకీ సెన్సెక్స్‌కీ లంకె ఏమిటి? ప్రపంచీకరణ యుగంలో మనం ఎలా మారాలి, ఎందుకు మారాలీ? అన్న విషయాలన్నీ చర్చించి ఈ మూడేళ్లు తామేమి చేశాం, ముమ్ముందు ఏమి చేయాలి, మనం నడుస్తున్న మార్గం సరైనదేనా, ఈ మార్గంలో తమ మిత్రులెవరు, వారి సంఖ్యను పెంచడం కూడా మన కర్తవ్యమేనన్న నిజమైన రైట్ పాత్‌ని తప్పకుండా చూపుతారు. 'ఓ ప్రభుత్వమా నువ్వూ రైట్ పాత్‌లోకి రాకుంటే నీకు మనుగడ ఉండదు' అని తెల్పుతారు. ప్రజాధనం ప్రజా శ్రేయస్సుకోసమేనని నినదిస్తారు.





అహింసకు మరోరూపం 'సహనం'

ప్రస్తుతం దేశంలో రోజురోజుకూ హింసాత్మక ధోరణి పెరుగుతున్నది. ఇది రానురానూ కులాలు, మతాలు, ప్రాంతీయ విభేదాలు, చివరికి భిన్నత్వంలో ఏకత్వాన్ని కూడా సవాల్ చేస్తున్నది. ఇది సూచిస్తున్నదేమిటి? మన రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉన్నదనడానికి ఇదో సంకేతం. అయితే అహింసను రూపుమాపడానికి అనువైన ఆయుధం సహనశీలత. అన్నిమతాలను గౌరవించడం, అందరినీ సమానత్వంతో చూడటం ఇక్కడ కీలకం. సహృదయుల్లో కనిపించే ప్రధాన సుగుణాల్లో ఇదొకటి. అహింసకు ప్రతిరూపం సహనగుణమే. ఇతరులను సంస్కృతి, వారసత్వం, జీవనసరళి, వైవిధ్యత, ఆచార వ్యవహారాలు, భావప్రకటన స్వేచ్ఛలను గౌరవించడం, విభేధాలను సానుకూలతతో అంగీకరిం చడం, ప్రశంసించడం మన నిత్యజీవన విధానం కావాలి. విభేధాల్లో సహితం సామరస్యత ప్రదర్శించడమే సహనశీలతగా అర్థం చేసుకోవాలి. ప్రపంచవ్యాప్తంగా అనేక వైవిధ్యభరిత ఆచార వ్యవహారాలు, సంస్కృతులు, భాషలు, పద్ధతులు, జాతులు, కళలు ఉన్నాయి. ఈ వైవిధ్యతలే మానవ జాతి ఎదుగుదలకు, అద్భుత ఆనందమయ అనుభవాలకు పునాదులు. భిన్నత్వంలో ఏకత్వ సాధన



ద్వారా పరస్పర గౌరవం, సమాజాభివృద్ధి ఏండ్లకొద్దీ జరుగుతున్నది. ఇతరులు పాటించే ఆచారాలను, మత విశ్వాసాలను, కుల వారసత్వాలను గౌరవిస్తూ, సమన్వయ భావనలతో ముందుకు సాగడానికి సహనం అనే అద్భుత గుణం ఉపయుక్తమవుతున్నది. సహనశీలత ద్వారా ఇతరుల మానవ హక్కులు, మౌళిక స్వేచ్ఛ పరిరక్షించబడతాయి.

విశ్వ మానవాళి జీవనసరళి సహజంగానే వైవిధ్యభరితం, విలక్షణం. అయినప్పటికీ వారిని శాంతి సామరస్యాలతో కట్టి ఉంచేది దారమే సహన గుణ సంపద అని గమనించాలి. మానవ సమాజ ఏకీకరణకు, ప్రశాంత జీవన విధానాలు కొనసాగడానికి సహనం అనే గుణం ప్రధానమైనదని అంగీకరించిన ఐరాస 1995 ఏడాదిని "అంతర్జాతీయ సహన సంవత్సరం(ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ టాలరెన్స్)"గా పాటించడం, దానికి కొనసాగింపుగా 1996 నుంచి 16 నవంబర్ రోజున "అంతర్జాతీయ సహన దినోత్సవం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ టాలరెన్స్)"గా పాటించడం ఆనవాయితీగా మారింది. సహన భావన మన సంస్కృతి, వారసత్వం, ఆచారాల్లో దాగి ఉంది. అంతర్జాతీయ సహన దినం వేదికగా సహనశీలత ప్రాధాన్యాన్ని వివరించడం, అహింస ఆలోచనలను తట్టిలేపడం, ఓపికను ప్రదర్శించడం, సామాజిక సామరస్యతను పాటించడం, ఇతరుల అభిప్రాయాలు/జీవన విధానాలను గౌరవించడం, ప్రపంచ మానవాళిలో సోదర భావాన్ని జాగృత పరచడం, మానవ హక్కులను పరిరక్షించడం, సహనశీలత కేంద్రంగా చర్చలు/ విద్యార్థుల కు పోటీలు/సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం లాంటి పలు ఆలోచనలను కార్యరూపంలోకి తేవచ్చు.

నేటి ప్రపంచంలో ఏ మూలన చూసిన అశాంతి, సంఘర్షనలు, తీవ్రవాద ధోరణులు, ఉగ్రవాద రక్తపాతాలు, మత ఘర్షణల మంటలు, కులాల కుమ్ములాటలు, మానవ హక్కుల హననాలు, యుద్ధాలు, సాంస్కృతిక విభేదాలు, వేర్పాటువాద హింసలు, ప్రాంతీయతత్వాలు కొనసాగు తూనే ఉన్నాయి. అసహనం రెక్కలు విచ్చుకొని పేట్రేగి పోతున్నది. ఈ విపత్కర పరిస్థితుల్లో ప్రపంచ మానవాళి శాంతి, సమన్వయం, సౌభ్రాతృత్వ బాటలో నడవడానికి సహనమనే ఏకైక సాధనం. సహనగుణాలను పెంచడానికి ప్రపంచ దేశాలు కృషి చేయాలని, విద్యలో భాగంగా చిన్నతనం నుంచే సహన బీజాలను చిన్నారుల మనో ఫలకాలపై నాటాలని, సమ్మిళిత అభివృద్ధి, అవకాశాలకు పెద్ద పీట వేయాలనేది అంతర్జాతీయ సహనదినం బోధిస్తున్నది. ఇతరుల ఆచారాలను పాటించకపోయినా వారి భావనలను గౌరవిస్తూ అంగీకరించడమే ప్రపంచ శాంతి స్థాపనకు పెట్టుబడి అని మరిచిపోరాదు.

అంగీకారం, సహనం, క్షమాగుణం, కరుణ, దయ, పరస్పర గౌరవాలు మానవ జీవితాన్ని సుసంపన్నం చేస్తాయని నమ్మడం మన కనీస కర్తవ్యం. అందరికీ జీవించే హక్కు సమానంగా ఉంది. పౌర సమాజం, వివిధ మానవ జాతులు తమ వైవిధ్యభరిత జీవన విధానాలను శాంతియుతంగా కొనసాగించడానికి ప్రతి ఒక్కరిలో సహన గుణం మెల్కోవాలి. విభేదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవడం, సమన్వయ భావనలను ప్రదర్శిం చడం, అందరూ ఒక్కటే అన్న ఆలోచనలకు పట్టాభిషేకం చేయడం చేయాలి. వివక్షను తరిమేయడం, ఇతరుల భావాలను గౌరవిస్తూ అంగీకరించడం, సంకుచిత ఆలోచనలను పాతరేయడం లాంటి సహజీవన పాఠాలను నేటి డిజిటల్ యువత వంటపట్టించుకోవాలి. రేపటి ఆనందమయ శాంతియుత సమాజ క్షేత్రంలో సహన బీజాలను నేటినుంచే నాటడం అలవర్చుకోవాలి. సహనా నికి సంకెళ్లు వేస్తే హిం సాగ్ని రెచ్చిపోతుంది. అసహనం అంటరానిదని, పరస్పర గౌరవ భావనలను అలవాటు చేసుకోవాలి. అసహనాన్ని ఆమెడ దూరం తరిమి, అంగీకార ఆలోచనలను దరికి చేర్చుకొని రేపటి ప్రపంచ మానవాళికి సహనశీల శాంతియుత సహజీవన విధానాన్ని వివరించాలి. అది ఆచరణలో పెట్టేవిధంగా కృషి చేయాలి.

(నేడు "అంతర్జాతీయ సహన దినోత్సవం")

- డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

విద్యారంగ కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుదాం

ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బరిలో టీఎస్‌యూటీఎఫ్

నవతెలంగాణ- కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

విద్యారంగ కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుదామని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పిలుపునిచ్చారు. కరీంనగర్ నగరంలోని వాగేశ్వరి డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఉదయం టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో మెదక్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - కరీంనగర్ జిల్లాల శాసన మండలి నియోజకవర్గం ఎన్నికల సన్నాహక సమావేశాన్ని రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. నిరంతరం ప్రభుత్వ విద్యాలయాల రక్షణకు అవసరమైనప్పుడు పోరాటాలు చేసేందుకు, సలహాలు, సూచనలు ఇచ్చే అభ్యర్థిని ఈ నియోజకవర్గంలో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రయివేటు పాఠశాలలు నడుపుతున్న కార్పొరేట్లు, రియల్ ఎస్టేట్ చేసే వారు ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పోటీలో ఉంటే వారిని తిరస్కరించి ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించే అభ్యర్థులని గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులందరికీ ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు రావాల్సిన నాలుగు డీఏలను, పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కులగణన సర్వే చేస్తున్న ఉపాధ్యాయులపై ఒత్తిడి చేయొద్దన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న డీఈవో, ఎంఈవో పోస్టులను ప్రమోషన్ ద్వారా నియమించాలని డిమాండ్ చేశారు. టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య మాట్లాడుతూ.. మేధావుల సభకు మేధావులను మాత్రమే పంపాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఈ నియోజకవర్గంలో అభ్యుదయవాదులు టీఎస్‌యూటీఎఫ్ అభ్యర్థిగా బరిలో ఉంటారన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు ప్రమోషన్‌లు ఇవ్వటం, నూతన ఉపాధ్యాయులను నియమించడం, ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్, పాఠశాలల పరిశుభ్రత కోసం సర్వీస్ పర్సన్లను నియమించడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలో ఇంకా 12వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నందున మంరో డీఎస్సీని వెంబడే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఏకీకృత సర్వీసు రూల్స్‌పై విధానపరమైన నిర్ణయం తీసుకుని పర్యవేక్షణ పోస్టుల ఖాళీలను ప్రమోషన్ ద్వారా నియమించాలని కోరారు. ప్రైమరీ స్కూల్ టీచర్లకు మాత్రమే కులగణన సరేలో డ్యూటీ వేయడం తగదన్నారు. హైస్కూల్లో పనిచేసే ఉపాధ్యాయులను కూడా ఉపయోగించుకొని సర్వేని పూర్తి చేయాలన్నారు. సర్వే చేస్తున్న ఉపాధ్యాయులపై ఒత్తిడి లేకుండా చూడాలని కోరారు. సమావేశంలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి.లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు ఎ.వెంకటి, డి.సత్యానంద్, జి.శ్రీధర్, 15 జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, ప్రిన్సిపల్ ఆఫీస్ బేరర్లు పాల్గొన్నారు.

టీఎస్‌పీఈఏ నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ (టీఎస్‌పీఈఏ) నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా పీ రత్నాకరరావు, పీ సదానందం ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ ఎన్నికలు ఈనెల 13న ఎన్నికల అధికారి సమ్మయ్య నేతృత్వంలో జరిగాయి. నూతన కార్యవర్గం మూడేండ్లు అధికారంలో ఉంటుంది.

అసోసియేషన్‌కు రాష్ట్ర వ్యాప్తంగా 4,916 మంది ఇంజనీర్లు సభ్యులుగా ఉన్నారు. సెంట్రల్ కమిటీ, ట్రాన్స్‌కో, జెన్‌కో, ఎస్పీడీసీఎల్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్పీడీసీఎల్‌లో రహస్యబ్యాలెట్ ద్వారా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. 80.7 శాతం మంది ఇంజనీర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్‌గా జెఎల్ జనప్రియ, అదనపు ప్రధాన కార్యదర్శిగా ఎమ్ వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు.

కేంద్రం తీరుతో కాసులకు కటకట

(మొదటిపేజీ తరువాయి)

ఆరు శాతం మేర ఆదాయం తగ్గింది. గతేడాది సెప్టెంబరులో మొత్తం అంచనాల్లో 45 శాతం ఆదాయమొస్తే, ఈసారి అది 39 శాతానికి తగ్గటం గమనార్హం. మరోవైపు కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా కూడా అంతంతమాత్రంగానే ఉండటంతో ఆర్థికశాఖ ఉన్నతాధికారులకు ఏం చేయాలో పాలుపోవటం లేదు. ఈ రూపంలో మొత్తం రూ.18,384 కోట్లు వస్తాయని రేవంత్ సర్కార్ అంచనాలేస్తే, రెండో త్రైమాసికం నాటికి వచ్చింది రూ.7,533 కోట్లే. గతేడాది ఇదే సమయానికి 42 శాతం ఆదాయం లభిస్తే, ఇప్పుడు అది రెండు శాతం తగ్గి, 40 శాతంగా నమోదైంది. ఈ క్రమంలో జీతాలు, భత్యాలు, నిర్వహణతోపాటు సంక్షేమ కార్యక్రమాలకు ఆ కొద్దిపాటి నిధులను సర్దుబాటు చేయటం ఆర్థికశాఖకు కత్తిమీద సాములా తయారైంది. ఒకవైపు రాబడి అనుకున్నంత స్థాయిలో లేకపోవటం, మరోవైపు కేంద్రం శీతకన్నేయటంతో ఖజానా కుదుపులకు లోనవుతోందని ప్రభుత్వ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. బీఆర్ఎస్ సర్కార్ పదేండ్లపాటు కొనసాగిన దరిమిలా, ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను అర్థం చేసుకోవటం, వాటిని ఆకళింపు చేసుకోవటానికి పెట్టుబడిదారులు, పారిశ్రామికవర్గాలు కొంత సమయం తీసుకుంటున్నాయని అధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలో పన్నులు, పన్నేతర రాబడుల్లో కొంత మేర స్తబ్దత నెలకొందని తెలిసింది. కేంద్రంలో మూడోసారి కొలువుదీరిన మోడీ సర్కార్ నిధుల విషయంలో తెలంగాణ పట్ల తీవ్ర వివక్ష కొనసాగిస్తోందని ఆర్థికశాఖ అధికారులు వాపోతున్నారు. అంతిమంగా ఇది పథకాలు, కార్యక్రమాల అమలుపై పెను ప్రభావాన్ని చూపుతోంది. ఈ క్రమంలోనే ఆదాయాన్ని పెంచుకోవటం, వనరులను సద్వినియోగం చేసుకోవటంపై ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క సీరియస్‌గా దృష్టి సారించారు. ఆ క్రమంలో ఆయన వారానికోసారి ఉన్నతస్థాయి సమీక్షలు నిర్వహిస్తున్నారు. దీనికి కొనసాగింపుగా ఇటీవల నిర్వహించిన మంత్రివర్గ సమావేశంలో 'ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుపై ముందుగా దృష్టి సారిద్దాం, అవి పూర్తిగాక ముందే మీరు జిల్లాల్లో, నియోజకవర్గాల్లో ఎలాంటి హామీలివ్వొద్దు, ఆ తర్వాత ప్రజల్లో పలుచన కావొద్దు...' అంటూ ముఖ్యమంత్రి రేవంత్, తన మంత్రివర్గ సహచరులకు దిశా నిర్దేశం చేశారు.

ఎస్‌బిఐ రుణ వడ్డీ రేట్లు పెంపు

ముంబయి : దేశంలోనే అతిపెద్ద విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) తన రుణ గ్రహీతలపై మరింత భారం మోపనుంది. రుణాలపై వడ్డీ రేట్లను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్ ఆధారిత రుణ రేట్లను (ఎంసిఎల్ఆర్) 0.05 శాతం మేర పెంచుతున్నట్లు ప్రకటించింది. మూడు, ఆరు నెలల కాలావధుల ఎంసిఎల్ఆర్‌ను కూడా పెంచినట్లు తెలిపింది. ఏడాది కాలానికి ఎంసిఎల్ఆర్‌ను 0.05 శాతం మేర పెంచి 9 శాతానికి చేర్చినట్లు వెల్లడించింది. పెంచిన వడ్డీ రేట్లు నవంబర్ 15 నుంచే వర్తిస్తాయని తెలిపింది.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై- 600032
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవెల్-2), బిల్డింగ్ నెం.క్యూ2, ఆరుమ్ Q parc, Gen 4/1, TTC, థానె బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి- 400710.

డిమాండ్ నోటీసు

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమైనారు, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చినారు)** నుండి రుణ సహాయం పొందినారు. పలుమార్లు పొందిన రుణ సహాయంపై సదరు రుణగ్రహీతలు/ హామీదారులు అసలు మరియు వడ్డీ మొత్తములను గడువు తేదీలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/ మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించినారు. అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి** సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత తేదీతో డిమాండ్ నోటీస్ జారీ చేస్తూ SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/ హామీదారులు/ తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో క్రింద తెలిపినట్లు చెల్లించవలసిందిగా కోరడమైంది. సదరు నోటీసులు వారి ఆఖరిగా తెలిసిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/ హామీదారు(ల) పేరు	ఎన్‌పిఎ తేది: 13.02.2015
1). **రావ్స్ కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్య వహిస్తున్న దాని మేనేజింగ్ డైరెక్టర్ కె.వి. శ్రీనివాస రావు,** తండ్రి కె. వెంకటరత్నం, వయస్సు సుమారు 60 సంవత్సరాలు, ఓ/కు. ఇ.నెం. 4-10-30, స్ట్రీట్ నం. 7, హెచ్ఎంటి నగర్, నాచారం, హైదరాబాద్ - 500076, 2). **రావ్స్ కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్య వహిస్తున్న దాని డైరెక్టర్ ఎం. శ్రీనివాస రావు,** తండ్రి ఎం.వి. ఆంజనేయులు, వయస్సు సుమారు 59 సంవత్సరాలు, ఓ/కు. ఇ.నెం. 4-10-30, స్ట్రీట్ నం. 7, హెచ్ఎంటి నగర్, నాచారం, హైదరాబాద్ - 500076, 3) **కె.వి. శ్రీనివాస రావు,** తండ్రి కె. వెంకటరత్నం, వయస్సు సుమారు 60 సంవత్సరాలు, నివాసం : ఇ.నెం. 4-7-31/4/1, సరస్వతి నగర్ కాలనీ, బాపూజీ నగర్, నాచారం, హైదరాబాద్ - 500076, 4) **ఎం. శ్రీనివాస రావు,** తండ్రి ఎం.వి. ఆంజనేయులు, వయస్సు సుమారు 59 సంవత్సరాలు, నివాసం : ఇ.నెం. 10-91, స్ట్రీట్ నం. 10, హెచ్ఎంటి నగర్, నాచారం, హైదరాబాద్ - 500076 **(ఆస్తి యజమాని)** మరియు **(ఆస్తి చిరునామా)** ఎం. శ్రీనివాస రావు తండ్రి ఎం.వి. ఆంజనేయులు, వయస్సు సుమారు 59 సంవత్సరాలు, నివాసం : ప్లాట్ నం. 12/1, సర్వే నం. 211/1 & 212/2, బ్లాక్-8, బాపూజీ నగర్, నాచారం (గ్రామం), ఉప్పల్ మండలం, రంగారెడ్డి జిల్లా - 500076. 5) **ఉమా మహేశ్వరి,** భర్త కె.వి. శ్రీనివాస రావు, వయస్సు సుమారు 57 సంవత్సరాలు, నివాసం : ఇ.నెం. ఇ.నెం. 4-7-31/4/1, సరస్వతి నగర్ కాలనీ, బాపూజీ నగర్, నాచారం, హైదరాబాద్ - 500076 **(హామీదారు)**, 6) **ఆర్. ప్రదీప్,** తండ్రి ఆర్. సుబ్బయ్య, వయస్సు సుమారు 61 సంవత్సరాలు, నివాసం : ఇ.నెం. 8-3-648/8/1-4, ఎల్‌బిసి కాలనీ, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్ - 500076 **(హామీదారు)**. ...రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీత/ హామీదారులు/ చట్టబద్ధవారసులు	డిమాండ్ నోటీసు తేది : 01.11.2024 రావలసిన బకాయి మొత్తం రూ. 4,62,60,928/- (రూపాయలు నాలుగు కోట్ల అరవై రెండు లక్షల అరవై వేల తొమ్మిది వందల ఇరవై ఎనిమిది మాత్రమే) రుణ మొత్తం రూ. 1,00,00,000/- (రూపాయలు ఒక కోటి మాత్రమే)

సెక్యూర్డ్ ఆస్తుల యొక్క ఆస్తి చిరునామా : NRYNDTF1208310004 - స్థిరాస్తి వివరణ : షెడ్యూల్-ఎ: ఎం. శ్రీనివాస రావు పేరున ఆస్తి కలదు. రంగారెడ్డి జిల్లా, ఉప్పల్ మండలం, నాచారం గ్రామం, బాపూజీనగర్, బ్లాక్ నం. 8 వద్ద 133 చ.గజాలు లేదా 111.18 చ.మీ.ల విస్తీర్ణం కలిగి సర్వే నం. 211/1 మరియు 212/2 నందు ప్లాట్ నం. ఎస్/12/1 కు చెందిన ఆస్తి యావత్తు. **సరిహద్దులు : తూర్పు :** ప్లాట్ నం. ఎస్/2, **పడమర :** 30' వెడల్పు రోడ్డు, **ఉత్తరం :** ప్లాట్ నం. ఎస్/12, **దక్షిణం :** ప్లాట్ నం. ఎస్/13. **ప్రదేశం : ఉప్పల్**

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్యవడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/ లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను ఈ నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన అటువి సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయరాదని రుణగ్రహీతలను నిషేధించడమైనది.

తేది : 15.11.2024
ప్రదేశం : హైదరాబాద్
సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

NIHAR INFO GLOBAL LIMITED

NIHAR

CIN-L67120TG1995PLC019200

Regd. Office : Nihar house, Plot No. 34, Ganesh Nagar, West Marredpally, Secunderabad - 500 026. Telangana,Tel : 040-27705389/90, Website : www.niharinfo.in

30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం & అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం (రూ.లక్షల్లో)

వివరాలు	స్టాండ్అలోన్						కన్సాలిడేటెడ్					
	ముగిసిన త్రైమాసికం			ముగిసిన అర్ధ సంవత్సరం		ముగిసిన సంవత్సరం	ముగిసిన త్రైమాసికం			ముగిసిన అర్ధ సంవత్సరం		ముగిసిన సంవత్సరం
	30.09.2024 (ఆడిట్‌చేయనివి)	30.06.2024 (ఆడిట్‌చేయనివి)	30.09.2023 (ఆడిట్‌చేయనివి)	30.09.2024 (ఆడిట్‌చేయనివి)	30.09.2023 (ఆడిట్‌చేయనివి)	31.03.2024 (ఆడిట్‌చేసినవి)	30.09.2024 (ఆడిట్‌చేయనివి)	30.06.2024 (ఆడిట్‌చేయనివి)	30.09.2023 (ఆడిట్‌చేయనివి)	30.09.2024 (ఆడిట్‌చేయనివి)	30.09.2023 (ఆడిట్‌చేయనివి)	31.03.2024 (ఆడిట్‌చేసినవి)
పూర్తి ఆదాయం	(22.67)	(2.33)	88.94	(25.00)	(30.46)	(378.80)	(30.89)	5.68	110.80	(25.21)	(30.46)	(374.67)
నికర లాభం (పన్ను, మినహాయింపుగల &/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(22.67)	(2.33)	(13.42)	(25.00)	(30.46)	(378.80)	(30.89)	5.68	(6.66)	(25.21)	(30.46)	(374.67)
పన్నుకు ముందు నికర లాభం (మినహాయింపుగల &/లేదా అసాధారణ తరువాత)	(22.67)	(2.33)	(13.42)	(25.00)	(30.46)	(378.80)	(30.89)	5.68	(6.66)	(25.21)	(30.46)	(374.67)
పన్ను తరువాత నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	(22.69)	(2.35)	(13.58)	(25.04)	(30.50)	(378.87)	(29.16)	3.92	(4.99)	(25.25)	(30.50)	(375.82)
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం(కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/ నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(22.69)	(2.35)	(13.58)	(25.04)	(30.50)	(378.87)	(29.16)	3.92	(4.99)	(25.25)	(30.50)	(375.82)
చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ఈక్విటీ వాటాకు 10/- చొప్పున)	1,040.77	1,040.77	1,040.77	1,040.77	1,040.77	1,040.77	1,040.77	1,040.77	1,040.77	1,040.77	1,040.77	1,040.77
రిజర్వులు (ముగిసిన గత సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివ్యాల్యుయేషన్ రిజర్వులు మినహాయించి)	-	-	-	0	0	(85.03)	-	-	-	-	-	(83.45)
వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/-చొప్పున) (వార్షికం కానిది)												
ఎ) బేసిక్	(0.22)	(0.02)	(0.13)	(0.24)	(0.29)	(3.64)	(0.28)	0.04	(0.05)	(0.24)	0.07	(3.63)
బి) డైల్యూటెడ్	(0.22)	(0.02)	(0.13)	(0.24)	(0.29)	(3.64)	(0.28)	0.04	(0.05)	(0.24)	0.07	(3.63)

గమనికలు:
1) పై పేర్కొన్న ఆడిట్‌చేసిన ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు ఆ తరువాత 14 నవంబర్, 2024న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి. కంపెనీ యొక్క చట్టబద్ధ ఆడిటర్లు ఆర్థిక ఫలితాలకు సంబంధించి ఆడిట్‌ను నిర్వహించారు.
2) గత కాలవ్యవధి/ సంవత్సరపు అంకెలు అవసరమైనచోట రీగ్రూప్/ రీక్లాసిఫైడ్ చేయబడినవి.
3) ఆర్థిక ఫలితాల యొక్క వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.niharinfo.in పై కూడా లభించును.

బోర్డు ఉత్తర్వుల మేరకు
For Nihar Info Global Limited
సం/-
బోడ దివ్యేష్ నిహార్
(మేనేజింగ్ డైరెక్టర్)
DIN: 02796318

తేది: 14-11-2024
ప్రదేశం: సికింద్రాబాద్

VARIMAN GLOBAL ENTERPRISES LIMITED

CIN:L67120TG1993PLC016767

Regd. Office:1-2-217/10, 3rd and 4th Floor, Gagan Mahal, Domalguda, Hyderabad – 500029, Telangana, Website: www.varimanglobal.com

30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక (మొత్తం భారతీయ రూపాయలు రూ.లక్షల్లో ఇపిఎస్‌కు మినహా)

క్ర. సం.	వివరాలు	స్టాండ్అలోన్						కన్సాలిడేటెడ్					
		ముగిసిన త్రైమాసికం 30.09.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.06.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సంవత్సరానికి 30.09.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సంవత్సరానికి 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరానికి 31.03.2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన త్రైమాసికం 30.09.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.06.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సంవత్సరానికి 30.09.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సంవత్సరానికి 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరానికి 31.03.2024 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం	1,929.30	1,103.67	1,703.05	3032.97	2,380.74	4,992.19	3,209.74	2,357.58	3,352.84	5,567.32	5,895.69	11,332.83
2	ఇతర ఆదాయం	24.63	135.91	51.43	160.54	85.22	262.62	101.32	157.64	89.45	258.96	189.49	483.98
3	పూర్తి వ్యయాలు	1,940.50	1,229.58	1,536.54	3,170.09	2,299.56	5,192.76	3,274.35	2,487.60	3,200.68	5,761.95	5,875.98	11,660.48
4	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల &/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	13.42	10	217.94	23.43	166.4	62.05	36.71	27.62	241.61	64.33	209.2	156.34
5	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	10.87	7.4	211.05	18.27	129.79	49.64	38.74	20.44	209.97	59.18	172.59	131.29
6	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	10.87	7.4	211.05	18.27	129.79	49.64	38.74	20.44	209.97	59.18	172.59	131.29
7	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	10.87	7.4	211.05	18.27	129.79	49.64	38.74	20.44	209.97	59.18	172.59	131.29
8	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.1/- చొప్పున)	1945.81	1945.81	1945.81	1945.81	1945.81	1945.81	1945.81	1945.81	1945.81	1945.81	1945.81	1945.81
9	వాటా ఒక్కింటికి రాబడి (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) 1. బేసిక్ 2. డైల్యూటెడ్	0.01	0.004	0.11	0.01	0.67	0.03	0.02	0.01	0.11	0.03	0.09	0.67

గమనిక:
1. పై ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 14.11.2024న నిర్వహించిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి, చట్టబద్ధమైన ఆడిటర్లచే పరిమిత సమీక్షకు లోబడి ఉన్నాయి.
2. ప్రస్తుత కాలవ్యవధి కొరకు ఆదాయ పన్ను/ వ్యత్యాస పన్ను లయబిలిటీస్ ఏవేని వున్నచో, సంవత్సరపు చివరన నిర్ణయించబడును.
3. గత సంవత్సరం/ త్రైమాసికపు అంకెలు అనువవి ప్రస్తుత కాలవ్యవధి తోవాటిని పోల్చుటకు అవసరమైనచోట రీ-గ్రూప్ చేయబడినవి.
4. కంపెనీకి సెగ్మెంట్ రిపోర్టింగ్ వర్తించదు.
5. కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలలో మెసర్స్ స్ట్రాటన్ బిజినెస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (83.33% సబ్సిడరీ), మెసర్స్ వెర్టెక్స్ వెండింగ్ మరియు ఎంటర్‌ప్రైజెస్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ (51% సబ్సిడరీ), మెసర్స్ వి జోయిన్ట్ ఇన్నోవేషన్ ప్రైవేట్ లిమిటెడ్ (82.4 సబ్సిడరీ) మరియు మెసర్స్ కోవక్ష్ ఎడ్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్ (100% సబ్సిడరీ)తో కూడి వున్నాయి.

For Variman Global Enterprises Limited
సం/-
డి. శిరిష్
మేనేజింగ్ డైరెక్టర్
DIN : 01999844

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-11-2024

K&R RAIL ENGINEERING LTD

Regd. Office: 3rd Floor, Sai Krishna, Plot No.797 A, Road No.36, Jubilee Hills, Hyderabad, Telangana, 500033. Contact no.: 040-27000499/ 040-27017660,
Email Id: www.krrailengg.com. CIN: L45200TG1983PLC082576

30.09.2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక (రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	స్టాండ్అలోన్						కన్సాలిడేటెడ్					
		ముగిసిన త్రైమాసికం 30.09.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.06.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం 31.03.2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన త్రైమాసికం 30.09.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.06.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం 31.03.2024 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	16209.85	14226.64	16620.18	30436.49	36658.9	66590.6	16209.85	9913.79	15519.91	26123.64	31747.52	61570.95
2	పూర్తి వ్యయాలు	15452.16	13784.71	15308.63	29236.87	34643.67	65496.88	15464.64	9726.54	14620.24	25173.18	30379.87	60575.65
3	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను & మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	757.69	441.93	1311.55	1199.62	2015.23	1093.72	763.2	187.25	899.67	950.46	1367.65	995.3
4	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	757.69	441.93	1311.55	1199.62	2015.23	1093.72	763.2	187.25	899.67	950.46	1367.65	995.3
5	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	494.46	317.82	945.34	812.28	1452.9	778.46	499.98	134.1	648.04	634.09	985.48	711.88
6	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్నుతరువాత)	493.27	316.63	945.34	809.9	1452.9	776	499.98	134.1	648.04	634.09	985.48	711.88
7	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.5/- చొప్పున)	2850.9	2117.1	2117.1	2850.9	2117.1	2117.1	2850.89	2117.1	2117.1	2850.89	2117.1	2117.1
8	వాటా ఒక్కింటికి రాబడి (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) 1) బేసిక్:	2.27	1.5	4.47	3.73	6.86	4.62	2.3	0.63	3.06	2.91	4.65	3.36
	2) డైల్యూటెడ్	1.41	0.76	2.68	2.32	4.86	1.87	1.43	0.32	1.84	1.81	3.3	2.02

గమనికలు:
1) 30.09.2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 11.11.2024న నిర్వహించిన సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి. కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 133 క్రింద నిర్దేశించిన ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (ఐఎన్‌డి ఏఎస్)ను అనుసరించి ఆర్థిక ఫలితాలు సిద్ధం చేయబడినవి.
2) ఇండియాలో సాధారణంగా ఆమోదించిన ఇతర అకౌంటింగ్ విధానాలుమరియు అందులోని జారీచేసిన సంబంధిత రూల్స్‌తో చదవగల కంపెనీల చట్టం, 2013లోని ఐఎన్‌డి ఏఎస్ 34-ఇంటీరిమ్ ఫైనాన్షియల్ రిపోర్టింగ్ సెక్షన్ 133లోని పేర్కొన్న గుర్తించిన మరియు మెజర్‌మెంట్ ప్రిన్సిపుల్స్‌ను అనుసరించి పై పేర్కొన్న ఫలితాలు సిద్ధం చేయబడినవి.
3) కంపెనీ యొక్క వ్యాపార స్వభావం రైల్వే కాంట్రాక్టులు.
4) పోల్చుట నిమిత్తం గత కాలవ్యవధి అంకెలు అవసరమైనచోట రీగ్రూప్ చేయబడినవి.
5) కంపెనీ సింగిల్ సెగ్మెంట్‌ను నిర్వహిస్తున్నది, కావున సెగ్మెంట్ రిపోర్టింగ్ అవసరంలేదు.
6) గోయింగ్ కన్సర్న్‌గా కొనసాగే కంపెనీ సామర్థ్యం అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది మరియు మేనేజ్‌మెంట్ అభిప్రాయం ప్రకారం, కంపెనీ యొక్క పునరుద్ధరణ భవిష్యత్తులో సాధ్యమవుతుంది, తదనుగుణంగా నిర్వహణ దృష్టిపైన పేర్కొన్న ఫలితాలు గోయింగ్ కన్సర్న్‌గా ప్రాతిపదికన తయారు చేయబడ్డాయి.

For K&R Rail Engineering Ltd
సం/-
అమిత్ బన్సల్
పూర్తికాలిక డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-11-2024

CDG Petchem Limited

CDG Chandanlara Dugar Group CDG PETCHEM LIMITED

Regd. & Corp Office: Shyam Arihant, 1-8-304 to 307/10&11, Pattigadda Road, Secunderabad-500003
Telangana, India, Tel: 040-27909001, 66494900/1/2, Email: corporate@dugargroup.net
CIN:L51100TG2011PLC072532

30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	స్టాండ్అలోన్				కన్సాలిడేటెడ్			
		ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరం	ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరం
		ఆడిట్‌చేయనివి 30.09.2024	ఆడిట్‌చేయనివి 30.06.2024	ఆడిట్‌చేయనివి 30.09.2023	ఆడిట్‌చేసినవి 31.03.2024	ఆడిట్‌చేయనివి 30.09.2024	ఆడిట్‌చేయనివి 30.06.2024	ఆడిట్ చేయనివి 30.09.2023	ఆడిట్‌చేసినవి 31.03.2024
1.	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	111.12	269.67	480.99	1,607.81	605.30	642.26	1,172.76	4,126.47
2.	పన్నుకు ముందు నికర లాభం	(20.63)	(45.24)	(0.64)	(95.05)	(22.20)	(45.47)	1.92	(59.36)
3.	పన్నుల తరువాత నికర లాభం	(27.28)	(48.39)	(2.75)	(91.64)	(28.65)	(48.43)	(0.02)	(55.28)
4.	కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	(27.28)	(48.39)	(2.75)	(91.64)	(28.65)	(48.43)	(0.02)	(55.28)
5.	ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.10/- చొప్పున)	307.75	307.75	307.75	307.75	307.75	307.75	307.75	307.75
6.	బ్యాలెన్స్ షీట్స్‌లో చూపినట్లుగా ఇతర ఈక్విటీ								
7.	కాలవ్యవధి కొరకు వాటా ఒక్కింటికి రాబడి (ముఖ విలువ రూ.10/- చొప్పున) బేసిక్ & డైల్యూటెడ్ (రూ.)	(0.89)	(1.57)	0.77	(2.98)	(0.93)	(1.57)	(0.001)	(1.80)

* కంపెనీకి పై పేర్కొన్న కాలవ్యవధుల కొరకు రిపోర్టుకు ఏదేని మినహాయింపుగల లేదా అసాధారణ ఐటంలు లేవు.

గమనికలు:
1. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీతో దాఖలుచేసిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క వివరించిన ఫార్మాట్‌కు పై పేర్కొన్న వాటికి సారాంశం. త్రైమాసికం యొక్క ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్లు: (www.bseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్: (www.procurepoint.in) పై కూడా లభించును.
2. సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం కొరకు ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు సిఫారసు చేయబడినవి మరియు ఆ తరువాత 14 సెప్టెంబర్, 2024న నిర్వహించబడిన వారి సంబంధిత సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి. కంపెనీ యొక్క ఆడిటర్లు ఆర్థిక ఫలితాలకు సంబంధించి పరిమిత సమీక్షను నిర్వహించారు.
3. ప్రస్తుత కాలవ్యవధుల అంకెలను పోల్చుటకు వీలుగా అవసరమైనచోట గత కాలవ్యవధుల అంకెలు రీగ్రూప్/ రీక్లాసిఫైడ్ చేయబడినవి.

For CDG Petchem Limited
సం/-
మనోజ్ కుమార్ దుగర్
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00352733

ProcurePoint E - Sourcing

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14 సెప్టెంబర్, 2024



వికలాంగుల పింఛన్ రూ.6000లకు పెంచాలి

- 20 నుంచి వచ్చే నెల 9 వరకు రాష్ట్రవ్యాప్త ఉద్యమం
- 9న ఛలో హైదరాబాద్ :ఎన్‌పీఆర్‌డీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వికలాంగుల పింఛన్‌ను రూ. ఆరువేలకు పెంచాలనీ, పెండింగ్‌లో ఉన్న ఆసరా పింఛన్లను మంజూరు చేయాలని కోరుతూ ఈ నెల 20నుంచి వచ్చే నెల 9వరకు రాష్ట్ర వ్యాప్తంగా దశల వారీగా ఉద్యమం చేపట్టనున్నట్టు వికలాంగుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అడివయ్య ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 9న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఆ సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఎన్‌పీఆర్‌డీ సమావేశాన్ని అధ్యక్షులు కె వెంకట్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అడివయ్య మాట్లాడుతు అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వికలాంగుల పింఛన్‌ను రూ. 6000లకు పెంచుతామనీ, వృద్ధులు, వితంతువుల పింఛన్‌ను రూ. 4000 లకు పెంచుతామంటూ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి 11నెలలు దాటినా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. పింఛన్‌ను పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదని విమర్శించారు. పింఛన్ పెంపు కోసం 44 లక్షల మంది ఆసరా లబ్ధిదారులు, కొత్త పెన్షన్ల మంజూరు కోసం 24.85 లక్షల మంది ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగిస్తూ గత ప్రభుత్వం జీవో 34 ఇచ్చిందనీ, దాన్ని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. వికలాంగుల సంక్షేమ శాఖను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. 33 జిల్లాల్లో వికలాంగుల శాఖలో ఉద్యోగులను నియమించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగ నియామకాల్లో శారీరక వికలాంగుల రోస్టర్ 10 లోపు తగ్గించాలని డిమాండ్ చేశారు. తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులకు రూ. 25వేలు ప్రత్యేక అలవెన్స్ ఇవ్వాలన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను గుర్తించి, వాటి భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యాన్ని ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు. వికలాంగుల చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రాల్లో నిరుద్యోగ వికలాంగులకు స్వయం ఉపాధి కోసం ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఐకేపీ ఆధ్వర్యంలో నడుస్తున్న నైబర్ హుడ్ సెంటర్లను బలోపేతం చేసి, అందులో పనిచేస్తున్న సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్ అమలు చేయడానికి అసెంబ్లీలో చట్టం చేయాలని సూచించారు. వికలాంగుల సంక్షేమనికి బడ్జెట్‌లో 5శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు, సదరం సర్టిఫికెట్స్ రిజెక్ట్ అయిన వారికి వాటిని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టంతో పాటు నేషనల్ ట్రస్ట్, నేషనల్ పాలసీ, 2017మెంటల్ హెల్త్ కేర్ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు సమావేశంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు టి వరమ్మ, రాష్ట్ర కోశాధికారి ఆర్ వెంకటేష్, ఉపాధ్యక్షులు జె రాజు, కాషప్ప, సాయమ్మ, సహాయ కార్యదర్శులు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ పెంపు కోసం క్యాంపెయిన్ షెడ్యూల్

- నవంబర్ 20నుంచి 25వరకు గ్రామాల్లో ప్రచారం
- 25న కలెక్టరేట్ల ముట్టడి
- 28-29న వినతి పత్రాల సమర్పణ
- 30న ఆర్‌డీఓ కార్యాలయల ఎదుట నిరాహార దీక్షలు
- డిసెంబర్ 9న ఛలో హైదరాబాద్

ఫుట్‌పాత్‌ల ఆక్రమణ మాఫియా లాంటిదే..

- రోప్ అమలులో పోలీసులకు సహకరించాలని సీపీ ట్వీట్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తున్నారని, ఇది ఒక మాఫియా లాంటి చర్యలేనని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. హైదరాబాద్‌లో అమల్లోకి తీసుకొచ్చిన ఆపరేషన్ రోప్‌ను పక్కాగా నిర్వహించాలన్నారు. నగరంలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన చిరు వ్యాపారులు, హాకర్లు, వివిధ వస్తువులను అమ్ముకొనేవారు సైకిల్ ట్రాక్‌లు, ఫుట్‌పాత్‌లను నిర్దాక్షిణ్యంగా ఆక్రమించుకుంటున్నారని, ఇలాంటి సందర్భాల్లో పేదరికం, జీవనోపాధి తదితర అంశాలను తీసుకురావద్దని ఆ పోస్టులో పేర్కొన్నారు. ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తే ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతా యన్నారు. ప్రతి రోజూ క్రేన్ల సహాయంతో ట్రాఫిక్ క్లియరెన్స్ చేయాల్సిన అవసరముందన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని, దాంతో అధికారులు ఒత్తిడిని ఎదుర్కొంటారని సీపీ ఎక్స్‌లో పేర్కొన్నారు. ఆక్రమణల తొలగింపు, రోప్ అమలులో ట్రాఫిక్ సిబ్బందికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

టీయూటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీయూటీఎఫ్) రాష్ట్ర కార్యవర్గ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం శుక్రవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని ఉప్పల్ డిపో ఎదురుగా ఉన్న విజయరత్న హైస్కూల్‌లో వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర పూర్వ అధ్యక్షులు జంగిటి కైలాసం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

నూతన కమిటీ

2024-26 సంవత్సరానికి టీయూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులుగా రామినేని వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా లచ్చుమల్ల వెంకన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యనిర్వాహక అధ్యక్షులుగా ధార గణేష్, ఆర్థిక కార్యదర్శిగా బోయిన నాగేశ్వరావు, అదనపు ప్రధాన కార్యదర్శిగా బుర్ర రమేష్, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా ఎనగందుల శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి (మహిళ)గా సయ్యద్ రూహీ, తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ మాస పత్రిక చీఫ్ ఎడిటర్‌గా రాగుల వెంకటేశ్వర్లును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి, హన్మకొండ జిల్లా అధ్యక్షులు నూతకంటి బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.దశరథ, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కేటీపీపీలో 60రోజులపాటు విద్యుత్ ఉత్పత్తి బంద్

- 600 మెగావాట్ల ప్లాంట్‌కు ఓవరాలింగ్

నవతెలంగాణ-గణపురం

జయశంకర్-భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం(కేటీపీపీ) రెండోదశ 600 మెగావాట్ల ప్లాంట్‌లో రెండు నెలలపాటు విద్యుత్ ఉత్పత్తి నిలిపివేస్తున్నారు. వార్షిక మరమ్మతుల్లో భాగంగా ప్లాంట్‌ను ఓవరాలింగ్ చేసేందుకు అధికారులు సంసిద్ధం చేసుకున్నారు. శుక్రవారం సాయంత్రం నుంచి విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేసి మరమ్మతులు చేపట్టనున్నారు. గతంలో మొదటి దశ 500 మెగావాట్ల ప్లాంట్‌కు వార్షిక మరమ్మతుల సందర్భంగా విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేశారు. అది పునర్‌ప్రారంభం కాగా, ప్రస్తుతం రెండో దశ 600 మెగావాట్ల ప్లాంటుకు మరమ్మతులు చేపట్టనున్నారు.

నైపుణ్యం పేర "పీఎం ఇంటర్న్‌షిప్"

"భారత దేశంలో నైపుణ్యాభివృద్ధి-ఉపాధి చాలా ముఖ్యమైన అవసరాలు" వాటిని తీర్చేందుకు మా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ప్రధాని మోడీ బడ్జెట్ సందర్భంగా వ్యాఖ్యానించారు. యువతకు సాధికారత కల్పించే ప్రయత్నంలో భాగంగా భారత కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా 'ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్ స్కీమ్-2024'ను 2024 అక్టోబర్ 3న మోడీ ప్రారంభించారు. విద్య, ఉపాధికి వారధిగా ఈ పథకం నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఐదేండ్లల్లో కోటి మంది యువతకు ఇంటర్న్‌షిప్ పథకం ద్వారా నైపుణ్యశిక్షణ ఇవ్వనుంది. ఇంత వరకు బాగానే ఉన్నా.. నిరుద్యోగుల శ్రమను దోచి కంపెనీలకు లాభాలు కట్టబెట్టేందుకే అప్రెంటీస్‌షిప్ విధానాన్ని తెచ్చినట్టు కార్మిక సంఘాలు అంటున్నాయి.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

- పైలెట్ ప్రాజెక్టుగా 1.25 లక్షల మందికి ప్రతిపాదన
- ఐదేండ్లల్లో కోటి మందికి శిక్షణ
- ఈ ఏడాది తెలంగాణలో 7622 మందికి అప్రెంటీస్‌షిప్ అవకాశం
- నెలకు రూ.4500 స్టైఫండ్ చెల్లించనున్న కేంద్రం
- టెన్త్ నుంచి డిగ్రీ వరకు అర్హతతో అవకాశం
- కంపెనీలకు దోచిపెట్టేందుకే.. : సీఐటీయూ



వివిధ వ్యాపార, వాణిజ్య రంగాల్లో ఇంటర్న్‌షిప్‌ల ద్వారా యువతకు వాస్తవ ప్రపంచ వ్యాపార అనుభవాలను అందించడం కోసం టాప్ 500 కార్పొరేషన్లలో అవకాశాలను అందించాలని నిర్ణయించారు. ఆయిల్, గ్యాస్, ఎనర్జీ, ట్రావెల్, ఆస్పత్రులు, ఆటోమోటివ్, బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ వంటి ముఖ్య రంగాలు సహా 24 రంగాల్లో ఇంటర్న్‌షిప్‌లను అందిస్తారు. పీఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్‌లో అదానీ గ్రూఫ్, కోకాకోలా, డెలాయిట్, హెచ్‌డీఎఫ్‌సీ, ఐటీసీ, ఇన్ఫోసిస్, విప్రో, ఐసీఐసీ బ్యాంకు వంటి విభిన్న పరిశ్రమల్లోని ప్రముఖ కంపెనీలు ఇంటర్న్‌షిప్ అవకాశాలు అందిస్తాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో పైలెట్ ప్రాజెక్టుగా 1.25 లక్షల నియామకాలతోపాటు వచ్చే ఐదేండ్ల కాలంలో కోటి ఇంటర్న్‌షిప్‌లను సృష్టించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. తెలంగాణలో ఈ ఏడాది 7622 మందికి అప్రెంటీస్‌షిప్ కల్పిస్తారు. ఇంటర్న్‌షిప్‌కు ఎంపికైన నిరుద్యోగ యువతకు 12 నెలల శిక్షణ కాలంలో కేంద్ర ప్రభుత్వం రూ.4500, పరిశ్రమ భాగస్వాముల నుంచి రూ.500 ఆర్థిక సహాయం చేస్తారు. అదనంగా నిర్దిష్ట ప్రభుత్వ పథకాల కింద ఇన్సిడెంటల్స్, ఇన్సూరెన్స్ కవరేజీ కోసం ఇంటర్న్‌షిప్‌లకు రూ.6 వేలు వన్‌టైం గ్రాంట్‌గా లభిస్తుంది. ఈ స్కీమ్ ద్వారా వర్ధమాన నిపుణులకు ఆచరణాత్మక అనుభవాన్ని పొందేందుకు వీలుంటది. పరిశ్రమల నిపుణుల చేత శిక్షణ పొందుతారు. టీమ్‌వర్క్, కమ్యూనికేషన్, సమస్య-పరిష్కారం వంటి అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో ఇంటర్న్‌షిప్ దోహదపడుతుంది. విద్యార్థులు, ఇటీవలి గ్రాడ్యుయేట్‌లకు ఇది ఎంతో ఉపయోగ పడుతుందని కేంద్రం చెబుతోంది.

విద్యార్హతలు.. ఆన్‌లైన్ దరఖాస్తు

పీఎం ఇంటర్న్‌షిప్ స్కీంలో నైపుణ్య శిక్షణ పొందాలనుకున్న యువకులు http///pminternship.mca.gov,in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకునే వీలు కల్పించారు. అక్టోబర్ 12 నుంచి ప్రారంభమైన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ఈ నెల 15న ముగిసింది. ఇప్పటికే వేలాది మంది యువకులు దరఖాస్తు చేశారు. 21 నుంచి 30 ఏండ్ల వయస్సు యువకులు పీఎం ఇంటర్న్‌షిప్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశమిచ్చారు. టెన్త్ లేదా ఇంటర్‌మీడియట్ పూర్తి చేసిన వ్యక్తులు, ఐటీఐ గ్రాడ్యుయేట్లు, పాలిటెక్నిక్ డిప్లమా కల్గిన వాళ్లు, బీఏ, బీకాం, బీఎస్సీ, ఫార్మా వంటి డిగ్రీలున్న వాళ్లు ఇంటర్న్‌షిప్ ప్రొగ్రాంలో దరఖాస్తు చేసుకున్నాక, రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక అభ్యర్థుల ఫోన్ నెంబర్‌కు అందుబాటులో ఉన్న ఇంటర్న్‌షిప్‌ల గురించి నోటిఫికేషన్లు వస్తాయి. దరకాస్తుల్ని పరిశీలించి అర్హుల్ని ఎంపిక చేస్తారు. ఈ స్కీమ్‌లో పోస్ట్‌గ్రాడ్యుయేట్ చేసిన వాళ్లు అర్హులు కారు.

శిక్షణ పేర శ్రమ దోపిడీ

ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్ పథకం పేరిట నిరుద్యోగుల్ని శ్రమ దోపిడీకి గురి చేయడం తప్ప నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపే పరిస్థితి లేదు. ఇందులో అప్రెంటిస్‌షిప్ చట్టం 1961 ఉంఘటన కూడా కనిపిస్తోంది. ఈ చట్టం ప్రకారం అప్రెంటిస్‌షిప్ అందరికీ పర్మినెంట్ ఉద్యోగ కల్పనకు ప్రాధాన్యతనివ్వాలి. కానీ..! ఈ విధానంలో అలాంటి ప్రస్తావనేదీ లేదు. అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు విధానం కంటే కూడా అప్రెంటిస్‌షిప్ పద్ధతి దారుణమైనదిగా ట్రేడ్ యూనియన్స్ పేర్కొటున్నాయి. ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాంకులు సైతం అప్రెంటిస్‌షిప్ విధానంలో భాగంగా రూ.15 వేల జీతానికే నియమించుకుంటున్నాయి. వీటికి కేంద్రం రూ.4500 చెల్లిస్తే మిగతా సొమ్మును బ్యాంకులు చెల్లించి శ్రమ దోపిడీకి పాల్పడనున్నాయి. ఒక నిరుద్యోగి అప్రెంటిస్‌షిప్‌లో చేరాక వారితో చేయించే పని ఎక్కువ.. ఇచ్చే స్టైఫండ్ తక్కువగా ఉంటది. కేంద్రం రూ.4500, మంచి ప్రవర్తన ఉంటే కంపెనీ రూ.500 కలిపి నెలకు రూ.5 వేలు చెల్లిస్తారు. సదరు అప్రెంటిస్‌షిప్ వ్యక్తితో మాత్రం వెట్టి చాకిరీ చేయిస్తారు. ఇలా ప్రతి ఏటా అప్రెంటిస్‌షిప్ ట్రెనింగ్ వ్యక్తులతో పని చేయించుకోవడం ద్వారా పర్మినెంట్ ఉద్యోగుల నియామకాలు ఆగిపోతాయి. ప్రయివేట్ పరిశ్రమలు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద కంపెనీ లాభాల్లో 2 శాతాన్ని వైద్య, విద్యా, సామాజిక సేవా కార్యక్రమాల కోసం వెచ్చించాల్సి ఉంటది. కొత్తగా తెచ్చే అప్రెంటిస్‌షిప్‌లో భాగస్వామ్యమయ్యే కంపెనీలకు సీఎస్ఆర్ నుంచి మినహాయింపు కూడా ఇవ్వనున్నారు. అంటే ఇక నుంచి కంపెనీలు ఏటా వేల కోట్ల నిధుల్ని సీఎస్ఆర్ కింద కలెక్టర్లకు ఇచ్చే నిధుల్ని కూడా మిగుల్చుకునే అవకాశం ఏర్పడనుంది.

కార్పొరేట్ల లాభాలకే అప్రెంటిస్‌షిప్

చుక్క రాములు, సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు



నిరుద్యోగ సమస్యను పరిష్కరించాల్సిన కేంద్ర ప్రభుత్వం నూతన అప్రెంటిస్‌షిప్ విధానం పేరిట కార్పొరేట్లకు లాభాలు చేకూర్చే పనికి పూనుకుంది. నైపుణ్యలేమి, వర్తమాన నిపుణులకు ఆచరణాత్మక అనుభవాన్ని పెంపొందించేందుకే పీఎం ఇంటర్న్‌షిప్ పథకమని గొప్పగా చెబుతున్న మోడీ పరోక్షంగా కంపెనీలకు మేలు చేయాలనుకున్నారు. ఒక అప్రెంటిస్‌షిప్ ట్రైనర్‌తో 12 గంటలపాటు పని చేయిస్తే కంపెనీకి ఎంతో ఉపయోగం. కేంద్రం ఇచ్చే రూ.4500తోనే ట్రైనర్‌తో పని చేయిస్తారు. ఇప్పటికే కెనరా బ్యాంకు జాతీయ స్థాయిలో 3 వేల మంది అప్రెంటిస్‌షిప్ కింద తీసుకుంటున్నట్టు నోటిఫికేషన్ ఇచ్చింది. అందులోని ట్రైనర్స్‌కు కేంద్రం ఇచ్చే రూ.4500 పోగా మిగతా సొమ్మును బ్యాంకు చెల్లించి నిరుద్యోగి శ్రమను దోచుకోవాలని చూస్తుంది. ప్రయివేట్ కంపెనీలు అప్రెంటిస్‌షిప్ విధానాన్ని అసులుగా తీసుకుని నిరుద్యోగులతో వెట్టి చేయించే ప్రమాదముంది. ఎన్‌పీఎస్ న్యాప్ పేరిట కూడా మూడేండ్లపాటు అప్రెంటిస్‌షిప్ విధానాన్ని కొనసాగిస్తున్నారు. నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపాల్సిన కేంద్రం నిరుద్యోగ యువశక్తిని దోచుకునే కొత్త ఎత్తులు వేస్తోంది.

కొనట్లే!

(మొదటిపేజీ తరువాయి)

కొనుగోళ్లు పూర్తి చేస్తారన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. రాష్ట్రంలో పలుచోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలను నవతెలంగాణ బృందం పరిశీలించింది. కొనుగోళ్లు జరుగుతున్న తీరుపై రైతులు ఆవేదన చెందుతున్నారు.

చెబుతున్నది ఒక్కటి, జరిగేది మరొక్కటి

కరీంనగర్ జిల్లాలో ఆయా కేంద్రాల్లో పరిశీలిస్తే.. ప్రభుత్వ అంచనా ప్రకారం 3,17,980మెట్రిక్ క్వింటాళ్ల దొడ్డురకం, 1,17,778 మెట్రిక్ క్వింటాళ్ల సన్నరకం ధాన్యం మార్కెట్‌కు వస్తుందని భావించారు. తీరా కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభించడం, కొనుగోళ్లలోనూ తీవ్ర జాప్యంతో ఈ సమయానికి కనీసం 2లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం కొనాల్సి ఉండగా... కేవలం 57వేల క్వింటాళ్ల మాత్రమే కొనుగోలు చేశారు. అందుకు కారణాలు లేకపోలేదు. చాలా చోట్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటికీ ధాన్యం సేకరించడం లేదు. దిగుబడిలో 30శాతం మేర ఇప్పటికే మిల్లర్లు కొనుగోలు చేసినట్టు సమాచారం.

సిద్దిపేట జిల్లాలో ఇప్పటివరకు 2,548 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది. దీని విలువ రూ. 59.10 కోట్లు కాగా, ఇప్పటివరకు రైతులకు రూ. 13.60 కోట్లు మాత్రమే చెల్లించింది. సంగారెడ్డి జిల్లాలో మొత్తం 214 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఇప్పటివరకు 18,875మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ధాన్యం విలువ రూ. 43. 30 కోట్లు కాగా, రైతుల ఖాతాల్లో రూ.10. 70 కోట్లు మాత్రమే జమ చేశారు.

ఖమ్మం జిల్లాలో 324 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉన్నాయి. వీటిలో దొడ్డు రకం తీసుకునేది 58 కేంద్రాలు. మిగతావి అన్ని సన్నరకాలు. 67 మంది మిల్లర్లల్లో సీఎంఆర్



మిల్లు అవకతవకల్లో భాగంగా నాలుగు మిల్లులను డీ ఫాల్టర్లగా నిర్ధారించారు. 324 కేంద్రాల్లో ఇప్పటి వరకు కేవలం 298 మంది రైతుల నుంచి 2,444 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి క్వింటాకు రూ.400 నుంచి రూ 500 రూపాయల లాభంతో మిల్లర్లు ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. సీఎంఆర్ విషయంలో తిరకాసుతో ప్రయివేటుగా పెద్ద ఎత్తున కొనుగోళ్లు జరుగుతున్నాయి.

కేంద్రం ఎగుమతులపై నిషేధం ఎత్తివేతతోనే...

ఇటీవల కేంద్ర ప్రభుత్వం బియ్యం ఎగుమతులపై నిషేధాన్ని ఎత్తేసింది. ఈ పరిస్థితిని మిల్లర్లు, వ్యాపారులు మరింత లాభదాయకంగా మలుచుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. రైతుల నుంచి ఈ ధాన్యం కొని బియ్యంగా మార్చి ఎగుమతి చేసేందుకు మిల్లర్లు, వ్యాపారులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అమెరికా, ఫిలిప్పీన్స్, బంగ్లాదేశ్ వంటి దేశాల్లోనూ తెలంగాణ బియ్యానికి డిమాండ్ ఉంది. అందువల్ల అక్కడికి ఎగుమతి చేయడమే లక్ష్యంగా ప్రయివేటు మిల్లర్లు కొనుగోళ్లు చేపడుతున్నారు. నేరుగా రైతుల నుంచే దొడ్డురకం ధాన్యం క్వింటాకు రూ.1850 - 1900, సన్నరకం ధాన్యం క్వింటాకు రూ.2450-రూ.2600 ఇచ్చి కొనుగోలు చేస్తున్నారు.

తూకంలో కోతలు..మిల్లర్ల దగా

హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం కొండపర్తి గ్రామంలో ఓ కేంద్రంలో రైతులు తీసుకువచ్చిన ధాన్యం 40 కిలోల బస్తాలో తూకం వేసే క్రమంలో 41.50 కిలోల మేరకు ధాన్యం తూకం వేస్తూ 40 కిలోలుగా రికార్డు చేస్తున్నారు. ఈ వ్యవహారాన్ని స్వయంగా 'నవతెలంగాణ' పరిశీలించింది. ఈ విషయమై ప్రశ్నిస్తే గన్నీ, చెత్తా చెదారం కలిపి కిలో కోతపెడుతున్నట్టు చెబుతున్నారు. కొనుగోలు కేంద్రం నుంచి ధాన్యాన్ని లోడింగ్ చేయించి కేటాయించిన రైస్‌మిల్లు వద్దకు వెళ్లాక అక్కడి సిబ్బంది తిరిగి ధాన్యాన్ని తూకం వేస్తున్నారు. ధాన్యం నాణ్యత, తేమ శాతం, చెత్తాచెదారం పేరిట 3-4 కిలోల మేరకు తూకంలో కోత కోస్తున్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

ఈ-బిల్లింగ్‌లో తీవ్ర జాప్యం

రైతుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేయగానే ఈ-బిల్లింగ్ చేసి ట్రక్‌షీట్‌ను మిల్లర్ వద్దకు పంపాల్సి వుంటుంది. కొండపర్తిలో ఓపిఎంఎస్ గురువారం నుండే ప్రారంభించారు. 9వ తేదీ నుండి ధాన్యాన్ని కొనుగోలు చేసినా ఓపిఎంఎస్ మాత్రం 6 రోజులు ఆలస్యంగా ప్రారంభించారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులు తూకం వేసి ట్రక్‌షీట్‌ను మిల్లర్‌కు పంపించాక, అక్కడ మిల్లర్లు కూడా తూకం వేసి ట్రక్‌షీట్‌ను తిరిగి కొనుగోలు కేంద్రానికి పంపుతున్నారు. కొనుగోలు కేంద్రం, మిల్లర్లు ఇద్దరు కూడా ఓపిఎంఎస్‌లో డేటాను నమోదు చేశాక, సివిల్ సప్లయిస్ జిల్లా డిఎం బోనస్‌కు సంబంధించిన మొత్తాన్ని లాగిన్ ద్వారా నమోదు చేయాల్సి వుంది. ఈ ప్రక్రియ పూర్తయ్యాక ప్రభుత్వం సంబంధిత రైతు ఖాతాకు డబ్బులు జమ చేయనుంది. కొండపర్తి గ్రామంలో వారం రోజులైనా నేటికీ ఎవరికీ డబ్బులు జమ కాలేదని రైతులు తెలిపారు.



గాడిద పాల పేరుతో రూ.100 కోట్ల స్కాం

- మోసం చేశారని బాధితుల ఆవేదన
- సోషల్ మీడియాలో ప్రచారంతో నమ్మించి నట్టేట ముంచిన వైనం

నవతెలంగాణ - బంజారాహిల్స్

ఫ్రాంచైజీ మోడల్‌లో గాడిద పాలు తీసుకుని డాంకీ ప్యాలెస్ అనే సంస్థ తమను దాదాపు రూ.100 కోట్ల వరకు మోసం చేసిందని బాధిత రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బాధితులు మీడియా సమావేశంలో మాట్లాడారు. బహుళ పోషకాలు, రోగ నిరోధక శక్తి ఇచ్చే గాడిద పాలకు డిమాండ్ ఉందంటూ సోషల్ మీడియాలో ప్రచారం చేయడంతో అది చూసి తాము వారిని సంప్రదించినట్టు తెలిపారు. డాంకీ ప్యాలెస్ సంస్థను తమిళనాడుకు చెందిన కలెక్టర్‌తో ప్రారంభింపజేసి.. సోనికారెడ్డి యూట్యూబ్‌లో బాగా పబ్లిసిటీ చేసి రెండు గంటల ట్రైనింగ్‌కు 50 వేలు తీసుకున్నారన్నారు. 'డాంకీ ప్యాలెస్' మిస్టర్ బాబు ఉలగనాథన్ ఆధ్వర్యంలో గిరి సుందర్, బాలాజీ, సోనికారెడ్డి, డాక్టర్ రమేశ్ బృందం సెక్యూరిటీ డిపాజిట్ కింద ఒక్కో రైతు వద్ద రూ.5 లక్షలు తీసుకున్నారని తెలిపారు. అలాగే ఒక్కో పాడి గాడిదను రూ.80 వేల నుంచి రూ.1.50 లక్షల చొప్పున తమకు విక్రయించినట్టు చెప్పారు. ఆ గాడిదల నుంచి ఉత్పత్తి చేసిన పాలను లీటరుకు రూ.1600 చొప్పున కొనుగోలు చేస్తామని ఒప్పందం చేసుకున్నారన్నారు. ఆ తర్వాత 3 నెలలు నగదు చెల్లింపులు చేశారు కానీ 18 నెలలుగా డాంకీ ప్యాలెస్‌కు సరఫరా చేసిన పాల డబ్బులు, నిర్వహణ ఖర్చులు, షెడ్ నిర్మాణం, సిబ్బంది వేతనాలు, వెటర్నరీ చికిత్స ఖర్చులు తమకు ఇవ్వడం లేదని ఆరోపించారు. దీనిపై ప్రశ్నిస్తే ఒక్కొక్కరికీ రూ.15 లక్షల నుంచి రూ.70 లక్షల వరకూ చెక్కులు ఇచ్చారని అయితే, అవి బౌన్స్ అయ్యాయని తెలిపారు. తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో దాదాపు 400 మందికి పైగా రైతులు తమలాగే సుమారు రూ.100 కోట్ల వరకూ నష్టపోయారన్నారు. ఇదో పెద్ద స్కాం అని, దీని వెనుక రాజకీయ పెద్దల హస్తం ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. ఈ విషయంపై చెన్నయ్ పీఎస్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్తే పోలీసులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒప్పందం సమయంలో ఇచ్చిన జీఎస్టీ సంఖ్య, ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ కూడా నకిలీవేనని తేలిందన్నారు. ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్‌కు తమ గోడు వెళ్లబోసుకున్నామని, తమ సమస్య మీద తెలంగాణ నుంచి కేటీఆర్ ట్విట్టర్ ద్వారా స్పందించారని, అందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలుగు రాష్ట్రాల సీఎంలు న్యాయం చేయాలని, లేకుంటే తమకు ఆత్మహత్యలే శరణ్యం అని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. తమిళనాడు సీఎం స్టాలిన్‌ను సైతం వేడుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల బాధితులు పాల్గొన్నారు.

టెన్త్ పరీక్షల ఫీజు చెల్లింపు గడువును పొడిగించండి

- విద్యాశాఖ సంచాలకులకు టీఎస్‌జీహెచ్‌ఎంఏ లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పదో తరగతి విద్యార్థుల వార్షిక పరీక్షల ఫీజు చెల్లింపు గడువును ఈనెల 30 వరకు పొడిగించాలని తెలంగాణ స్టేట్ గెజిటెడ్ హెడ్మాస్టర్ల సంఘం (టీఎస్‌జీహెచ్‌ఎంఏ) ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డికి శుక్రవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి రాజభాను చంద్రప్రకాశ్, ప్రధాన కార్యదర్శి ఆర్ రాజగంగారెడ్డి, కోశాధికారి బి తుకారాం లేఖ రాశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల పరీక్ష ఫీజు చెల్లింపునకు మినహాయింపు ఇవ్వాలని కోరారు. జవాబు పత్రాల మూల్యాంకనం కేంద్రాలను 33 జిల్లాల్లో ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులకు పరీక్షా కేంద్రాల దూరాన్ని తగ్గించాలని తెలిపారు. పరీక్షల నిర్వహణ సందర్భంగా ఇచ్చే కంటింజెన్సీని ఒక్కో విద్యార్థికి కనీసం రూ.15 చొప్పున విడుదల చేయాలని కోరారు. పరీక్షా విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి చెల్లించే పారితోషికాన్ని పెంచాలని విజ్ఞప్తి చేశారు. గతేడాది పదో తరగతి వార్షిక పరీక్షలు, అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల మూల్యాంకనం బకాయిలను విడుదల చేయాలని కోరారు.

రూ.2 లక్షలకుపైగా రుణమాఫీపై త్వరలో ప్రకటన

- రైతు భరోసా సబ్‌కమిటీ నివేదిక రాగానే రైతులకు అందిస్తాం
- అన్నదాతల మనోధైర్యాన్ని దెబ్బతీసేలా బీఆర్ఎస్, బీజేపీ నేతల వ్యాఖ్యలు
- ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్రాలకు వెసులుబాటు కల్పించాలి
- కేంద్ర ప్రభుత్వం తమ బాధ్యతలను విస్మరిస్తోంది : మీడియా సమావేశంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్‌బాబు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



రాష్ట్రంలో రూ.2లక్షలకు పైబడిన వాళ్ళ రుణమాఫీపై త్వరలోనే ప్రకటన చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, శాసనసభా వ్యవహారాలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చెప్పారు. రైతు భరోసా సబ్ కమిటీ నివేదిక రాగానే రైతులకు అందజేస్తామన్నారు. రైతుల మనోధైర్యాన్ని దెబ్బతీసేలా బీజేపీ, బీఆర్ఎస్ నేతలు మాట్లాడటాన్ని తప్పుబట్టారు. ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్రాలకు వెసులుబాటు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో గల సచివాలయం మీడియాహాల్‌లో వారు విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ..ధాన్యం సాగులో పంజాబ్‌ను వెనక్కి నెట్టి తెలంగాణ మొదటి స్థానంలో ఉందని చెప్పారు. గతంలో 41లక్షల ఎకరాలల్లో ఉన్న దొడ్డు ధాన్యం ఈ ఏడాది 21లక్షలకు పడిపోయిందని తెలిపారు. దేశవ్యాప్తంగానూ సన్న ధాన్యానికి డిమాండ్ పెరుగుతున్న విషయాన్ని ప్రస్తావించారు. గతంలో ఈ రోజు నాటికి 17 జిల్లాల్లోనే కొనుగోళ్ల ప్రక్రియ జరిగిందని గుర్తుచేశారు. ఇప్పటికే 25 జిల్లాల్లో ధాన్యం కొనుగోలు ప్రారంభించామనీ, 9.7 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పూర్తయిందని వివరించారు. రైతులకు రూ.625 కోట్లు అందించామని తెలిపారు. మార్కెట్ యార్డులకు వచ్చే ప్రతి గింజనూ కొంటామని స్పష్టం చేశారు. రైతులపై ఒత్తిడిలేదనీ, ఓపెన్ మార్కెట్‌లోనూ అమ్ముకోవచ్చునని సూచించారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో గైడ్‌లైన్స్‌ను కేంద్ర ప్రభుత్వం మార్చాలని కోరారు. శ్రీధర్‌బాబు మాట్లాడుతూ..పదేండ్ల కాలంలో రైతులకు తీవ్ర అన్యాయం చేసిన బీఆర్ఎస్ ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నదని విమర్శించారు. సన్నరకం ధాన్యం తెస్తున్న రైతులకు రూ.500 బోనస్ ఇస్తున్నామని చెప్పారు. రైతుల విషయంలో ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేయడం తగదన్నారు. ఇప్పటి వరకు రూ.33 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో వేసేందుకు ప్రాసెస్ జరుగుతున్నదని చెప్పారు. కాళేశ్వరంతోనే నీళ్లిచ్చామని తప్పుడు ప్రచారం చేశారన్నారు. ఇప్పుడు ఈ ధాన్యం ఉత్పత్తి కాళేశ్వరంతో కాలేదు కదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఇవ్వని రైతు బంధు డబ్బులను కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిందని చెప్పారు. గత ప్రభుత్వ హయంలో గుట్టలకు - పుట్టలకు చెట్లకు రైతు బంధు ఇచ్చారని విమర్శించారు.

తమ ప్రభుత్వం అలా చేయకుండా నిజమైన రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. లగచర్ల ఘటనలో కలెక్టర్, గ్రూప్ - 1 అధికారిని చంపే ప్రయత్నం జరిగిందన్నారు. తామెవ్వరినీ తప్పుబట్టమనీ, విచారణలోనే అంతా తేలుతుందని చెప్పారు. రాష్ట్రంలో బీఆర్ఎస్-బీజేపీ కలిసి ప్రజా ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్రకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. ఆ ఘటన కారకుల్లో ఒకరుగా కేటీఆర్ ఉన్నట్టు ఆ పార్టీ నాయకులే చెబుతున్నారన్నారు. ప్రజల్లో సానుభూతి కోసమే కేటీఆర్ పదే పదే అరెస్టు అనే మాటను వాడుతున్నారని విమర్శించారు.

అక్రమ కట్టడాల నిరోధానికే మున్సిపల్ బిల్డింగ్ ట్రిబ్యునల్ : పద్మనాభరెడ్డి

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

మున్సిపల్ బిల్డింగ్ ట్రిబ్యునల్ చైర్మెన్, సభ్యుల నియామకంపై సుపరిపాలనా వేదిక అధ్యక్షుడు పద్మనాభరెడ్డి సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. 2016లో ట్రిబ్యునల్ ఏర్పాటు చేసినప్పటికీ ఇప్పటివరకు నియామకాలు లేవన్నారు. చైర్మెన్, సభ్యులను నియమించకపోవడంపై హైకోర్టు సైతం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్టు గుర్తుచేశారు. కొంత మంది బిల్డర్లు అక్రమ కట్టడాలు చేపట్టి అమాయకులకు విక్రయిస్తున్నారని విమర్శించారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ఇండ్లను కొనుగోలుచేసి సామాన్యులు మోసపోతున్నారని వివరించారు.అక్రమ కట్టడాల నిరోధానికే మున్సిపల్ బిల్డింగ్ ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు .ఎనిమిది ఏండ్ల క్రితమే ట్రిబ్యునల్‌లో నియామకాలు ఏర్పాటు చేసి ఉంటే, ఈ స్థాయిలో నిర్మాణాలు వెలిసేవి కావన్నారు. తక్షణమే మున్సిపల్ బిల్డింగ్ ట్రిబ్యునల్ చైర్మెన్‌తోపాటు సభ్యులనూ నియమించాలని సీఎం రేవంత్‌రెడ్డికి రాసిన లేఖలో కోరారు. ఈ మేరకు పద్మనాభరెడ్డి శుక్రవారం లేఖను మీడియాకు విడుదల చేశారు.

సీఎస్‌తో సుబ్రహ్మణ్యం భేటీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో నిటిఅయోగ్ సీఈవో బీ.వీ.ఆర్.సుబ్రహ్మణ్యం భేటీ అయ్యారు. శుక్రవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీ.ఆర్.అంబేడ్కర్ సచివాలయంలో ఆయన సీఎస్ శాంతికుమారితో సమావేశమై చర్చించారు.

ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్ర


టూరిజం కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని అస్థిరపరచాలని బీఆర్ఎస్ కుట్ర చేస్తున్నదని టూరిజం కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో ప్రతిపక్షం ఇంత దౌర్భాగ్య పరిస్థితుల్లో ఉందా? అంటూ ప్రజలు హేళన చేస్తున్నారని తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ నేతలతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. దేశంలో ఎక్కడాలేని విధంగా రెండు లక్షల రైతు రుణమాఫీ చేశామన్నారు. ఆ ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని చెప్పారు. జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేపడుతున్నదన్నారు. పారిశ్రామికంగా అభివృద్ధి, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. మాజీ మంత్రి కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి రైతులను రెచ్చగొట్టి అధికారులపై దాడులకు ఉసిగొల్పుతున్నారని విమర్శిం చారు. అధికారులను చంపే ప్రయత్నం చేయించారని చెప్పారు. మల్లన్నసాగర్ భూనిర్వాసితులకు బీఆర్ఎస్ సర్కారు సరైన నష్టపరిహారం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇటువంటి దాడులు చేస్తే ప్రాజెక్టులు కట్టేవారా? అని ప్రశ్నించారు. రైతులకు బేడీలు వేసింది బీఆర్ఎస్ సర్కారు కాదా? అధికారం పోయాక కేటీఆర్‌కు మతి భ్రమించిందని చెప్పారు. లగచర్ల దాడికి కారణమైన సురేష్‌కు అసలు భూమిలేనే లేదన్నారు. జైలుకు వెళ్లాల్సి వస్తుందనే భయంతో కేటీఆర్ ప్రభుత్వాన్ని అస్తిరపరచాలని ప్రయత్నిస్తున్నారని చెప్పారు. ఆ ఘటనలో కేసీఆర్, కేటీఆర్ ఉన్నా చట్ట ప్రకారం చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

డాలర్లు అమ్మకం

రూపాయి పతనం కట్టడికి
ఆర్‌బిఐ నిర్ణయం
ఖజానా నుంచి 26 బిలియన్ డాలర్ల



న్యూఢిల్లీ : అంతర్జాతీయ మార్కెట్‌లో రూపాయి విలువ క్రమంగా పడిపోతున్న నేపథ్యంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన వద్ద ఉన్న డాలర్లను భారీగా విక్రయించింది. దీంతో రూపీ విలువకు స్థిరత్వాన్ని అందించాలని భావించింది. సెప్టెంబర్ చివరి నుంచి నెల రోజుల్లోనే 26 బిలియన్ డాలర్ల రిజర్వులను విక్రయించింది. భారత కరెన్సీలో ఈ విలువ దాదాపు రూ.2.20 లక్షల కోట్లు. గురువారం నాటికి డాలర్‌తో రూపాయి మారకం విలువ 84.44 కనిష్టం వద్ద ముగిసింది.అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ గెలిచిన తర్వాత డాలర్ క్రమంగా బలపడుతోంది. ఇతర కరెన్సీలపై ఒత్తిడి పెరుగుతోంది. దీంతో సెంట్రల్ బ్యాంకులు తమ స్థానిక కరెన్సీల మారకపు రేటు ప్రభావితం కాకుండా తాత్కాలిక రక్షణ కోసం డాలర్లను విక్రయిస్తున్నాయని ది ప్రింట్ ఓ రిపోర్ట్‌లో పేర్కొంది. డిమాండ్, సరఫరాను దృష్టిలో పెట్టుకుని వేగంగా పడిపోతున్న రూపాయి విలువను ఆపడానికి ఆర్‌బిఐ చొరవ తీసుకుందని పేర్కొంది. సెప్టెంబర్ 10న డాలర్‌తో రూపాయి మారకం విలువ 83.97 వద్ద రికార్డు కనిష్ట స్థాయికి చేరుకుంది. ఆ తర్వాత సెప్టెంబర్ 20 నాటికి రూ.83.49కి పుంజుకున్నప్పటికీ నవంబర్ 15 నాటికి మళ్లీ 84.44 రికార్డ్ కనిష్టాన్ని చవి చూసింది. విదేశీ ఇన్వెస్టర్లు భారత మార్కెట్ల నుంచి భారీగా తమ పెట్టుబడులను తరలించుకుపోవడమూ రూపాయి విలువపై ఒత్తిడి పెంచింది. సెప్టెంబర్‌లో వేగంగా పడిపోతున్న రూపాయి విలువను మరింత పడిపోకుండా నిరోధించడానికి ఆర్‌బీఐ జోక్యం చేసుకుందని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు.

మరో 6.4 బిలియన్ డాలర్ల తగ్గుదల

విదేశీ మారకం నిల్వలు మరింత తరిగిపోయాయి. శుక్రవారం ఆర్‌బీఐ వెల్లడించిన గణంకాల ప్రకారం.. నవంబర్ 8తో ముగిసిన వారంలో మరో 6.4 బిలియన్ డాలర్లు తగ్గి 675.65 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. అంతకు ముందు నవంబర్ ఒకటో తేదీతో ముగిసిన వారంలో ఫారెక్స్ రిజర్వు నిల్వలు 2.675 బిలియన్ డాలర్లు పతనమై 682.13 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.

ఈ ఏడాది సెప్టెంబర్ చివరి వారంలో 704.885 బిలియన్ల రికార్డ్ స్థాయికి చేరిన మారకం నిల్వలు క్రమంగా తగ్గుతూ వస్తోన్నాయి. నవంబర్ 8తో ముగిసన వారంలో పసిడి నిల్వలు కూడా 1.936 బిలియన్ డాలర్లు తగ్గిపోయి 67.814 బిలియన్ డాలర్లకు చేరాయి. ఇక అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) వద్ద భారత్ రిజర్వు నిల్వలు 14 మిలియన్ డాలర్లు తగ్గిపోయి 4.298 బిలియన్ డాలర్లకు పరిమితం అయ్యాయి.

కోటి దీపోత్సవంలో పాల్గొన్న సీఎం దంపతులు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో



హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో ఓ ఆధ్యాత్మిక టీవీ ఛానల్ నిర్వహిస్తున్న కోటి దీపోత్సవం కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి, ఆయన భార్య గీతారెడ్డి పాల్గొన్నారు. శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా అరుణాచలేశ్వర కళ్యాణాన్ని నిర్వహించారు. సీఎం దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. జ్వాలాతోరణాన్ని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అర్చకులు ముఖ్యమంత్రి దంపతులకు వేదాశీర్వచనం చేశారు. అనంతరం సీఎం మాట్లాడుతూ 12 ఏండ్లక్రితం లక్ష దీపాలతో మొదలు పెట్టిన ఈ కార్యక్రమం కోటి దీపోత్సవంతో 13వ సంవత్సరంలోకి అడుగుపెట్టిందని తెలిపారు. సమాజహితాన్ని కాంక్షిస్తూ నిర్వహిస్తున్న ఇలాంటి కార్యక్రమాలు స్ఫూర్తివంతంగా ఉంటాయన్నారు. రాష్ట్రంలోని అన్ని శైవక్షేత్రాల్లో దీపోత్సవాలు నిర్వహించాలని దేవాదాయశాఖ నిర్ణయం తీసుకుందని తెలిపారు. కోటి దీపోత్సవంతో కార్తీకమాసంలో శివభక్తులు హైదరాబాద్‌వైపు చూసేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ప్రసంసించారు. రాష్ట్రానికి మేలు జరగాలని ఆకాంక్షించారు. ఈనెల 20వ తేదీ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా కోటి దీపోత్సవంలో పాల్గొననున్నారు.

నేడు మహారాష్ట్రకు సీఎం రేవంత్‌రెడ్డి

ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి శనివారం మహారాష్ట్రకు బయలుదేరుతున్నారు. శని, ఆదివారాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. శనివారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ నుంచి నాగ్‌పూర్‌కు చేరుకుంటారు.

20 ప్రాంతాలు.. 20 మంది నేతలు

- నేడు మూసీ పరివాహక ప్రాంత ప్రజల ఇండ్లలో బస్తీ నిద్ర : బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాక్టర్ కాసం వెంకటేశ్వర్లు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఉద్యమరీతిలో మూసీ పరివాహక ప్రాంతాల్లోని పేదల ఇండ్లలో బస్తీ నిద్ర పేరిట శనివారం కార్యక్రమం నిర్వహించనున్నట్టు బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు ప్రకటించారు. ఎంపిక చేసిన 20 ప్రాంతాల్లో బస చేసే 20 మంది నేతల పేర్లను ఆయన వెల్లడించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇండ్లు కూల్చివేయడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. 16వ తేదీ సాయంత్రం నాలుగు గంటల నుంచి 17న ఉదయం 9 గంటల వరకు బస్తీవాసులతో కలిసి ఉంటామని చెప్పారు. ఈ బస్తీ నిద్ర కార్యక్రమంలో కార్పొరేటర్లు, స్థానిక నాయకులు 8 జిల్లాలకు సంబంధించి బీజేపీ జిల్లా అధ్యక్షులు పాల్గొంటారని చెప్పారు. మూసీ సుందరీకరణ-పునరుజ్జీవం విషయంలో సమగ్రమైన నివేదిక బయటపెట్టాలని డిమాండ్ చేశారు. పేదల ఇండ్లను ఎట్టిపరిస్థితుల్లోనూ కూల్చనివ్వబోమని స్పష్టం చేశారు.



23న చెరుకు రైతుల రాష్ట్ర సదస్సు

- పోస్టర్ ఆవిష్కరించిన రైతు సంఘం నేతలు
- రాష్ట్రవ్యాప్త ఆందోళనలు నిర్వహిస్తాం : టి.సాగర్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

చెరుకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సాగర్ డిమాండ్ చేశారు. ఇదే అంశంపై ఈ నెల 23న ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో చెరుకు రైతు రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. చెరుకు రైతుల సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఆ సంఘం రాష్ట్ర కార్యాలయంలో సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ అరిబండి ప్రసాద్‌రావు, సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, లెల్లెల బాలకృష్ణతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ చెరుకు రైతులు ప్రజలకు తీపిని అందిస్తూ...వారు మాత్రం చేదును మింగుతున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. చెరుకు రైతుల ఇబ్బందులను మోడీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. బడా కార్పొరేట్ సంస్థలు కారుచౌకగా చక్కరను దిగుమతి చేసుకునేందుకే అనుమతి ఇవ్వడంతో చక్కర పరిశ్రమలు మూత పడుతున్నాయని చెప్పారు. ఆరుగాలం కష్టపడి పండించిన చెరుకును కంపెనీలకు ఇచ్చిన తర్వాత కనీసం నెల రోజులు గడిచినా రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయలేదని విమర్శించారు. పెండింగ్ డబ్బును వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం తీసుకొచ్చిన చక్కర ముసాయిదాను ఉపసంహరించుకోవాలని కోరారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. చెరుకు టన్నుకు రూ.4వేలు గిట్టుబాటు ధర ఇస్తామన్న హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం హర్యానా, పంజాబ్ తరహాలో స్టేట్ అడ్వయిజరీ ప్రైజ్ (ఎస్ఏపీ) ప్రకటించి రైతులకు గిట్టుబాటు ధర చెల్లించాలని డిమాండ్ చేశారు.

స్థాయికి మించి ఆర్ఎంపీల వైద్యం

- గోగురి వెంకటేష్‌పై విచారణ నిర్వహించిన టీజీఎంసీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆర్ఎంపీలు తమ స్థాయికి మించి చేస్తున్న వైద్యంతో ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతున్నదని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ బండారి రాజ్ కుమార్ తెలిపారు. పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కనగర్తి గ్రామంలో ఆర్ఎంపీ గొగురి వెంకటేష్ చేసిన వైద్యం వికటించి రోగి మద్దికుంట రాజయ్య కాళ్లు పడిపోయినట్టు వచ్చిన ఫిర్యాదుపై విచారించారు. అనంతరం రాజ్ కుమార్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. తన బందంతో కనగర్తి గ్రామాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసినట్టు తెలిపారు. ఈ పర్యటనలో బాధితుడు మద్దికుంట రాజయ్యని విచారణ చేయగా ఆర్ఎంపీ వెంకటేష్ ఇంజెక్షన్ వేయడం వల్ల గత ఇరవై రోజుల నుంచి తన కాళ్ళు లేపడం లేదని తెలిపారు. వెంకటేష్ కు ఎలాంటి అర్హత లేకపోయినా రోగులను అడ్మిట్ చేసుకోవడానికి, బెడ్లు వేశారనీ, అతని వద్ద ఎక్కువ మోతాదు కలిసిన స్టెరాయిడ్స్ లభించినట్టు తెలిపారు. ప్రజలు ఆరోగ్యంపట్ల అప్రమత్తంగా ఉండాలనీ, గ్రామాల్లో ఆర్ఎంపీలు డబ్బుల కోసం స్థాయికి మంచిన వైద్యం చేస్తూ చాలా మంది ప్రాణాలు పోవడానికి కారణమవుతున్నారని హెచ్చరించారు.


ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

- పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బిల్లులన్నీ వెంటనే చెల్లించాలని పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని నారాయణగూడలో పీఆర్టీయూటీఎస్ 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సంబంధించిన జీపీఎఫ్, మెడికల్ సరెండర్ లీవ్, టీజీఎల్ఐ, ఉద్యోగ విరమణ సౌకర్యాలు వంటి బిల్లులన్నీ ఏడాదిన్నర కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. దానివల్ల ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ బిల్లులన్నీ వెంటనే చెల్లించాలని కోరారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని పునరుద్ధరించాలనీ, సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులకు కనీస వేతనం (ఎంటీఎస్) అమలు చేయాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను విడుదల చేయాలనీ, రెండో పీఆర్సీని అమలు చేయాలని కోరారు. గురుకుల పాఠశాలల టైంటేబుల్‌ను విద్యార్థుల సౌకర్యానికి అనుగుణంగా మార్పు చేయాలని సూచించారు. మోడల్ స్కూల్, ఎయిడెడ్, గురుకుల ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలను అందించాలని చెప్పారు. ఆశ్రమ పాఠశాలల సీఆర్టీలకు కనీస వేతనం అమలు చేయాలంటూ తీర్మానం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి, కరీంనగర్ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు పేరి వెంకట్‌రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి గుండు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ ఏడాది పాలన

- నిరుద్యోగులకు భరోసా :
  టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది ప్రజాపాలన నిరుద్యోగులకు కొండంత భరోసానిచ్చిందని టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ అన్నారు. ఈ నేపథ్యంలో వచ్చేనెల 21న ఉస్మానియా యూనివర్సిటీలో బహిరంగసభ నిర్వహించనున్నట్టు తెలిపారు. సభకు టీపీసీసీ అధ్యక్షుడితోపాటు, మంత్రులు, ప్రొఫెసర్స్, మేధావులు, విద్యార్థి నేతలు పాల్గొంటారని తెలిపారు.నిరుద్యోగుల భవిష్యత్తు కోసమే ముఖ్యమంత్రి తపనపడుతున్నారని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. కేసీఆర్ తన పదేండ్ల పాలనలో నిరుద్యోగులను వంచించి నిర్లక్ష్యంగా, అవమానకరంగా చూశారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 50వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని గుర్తు చేశారు. 12 ఏండ్ల తర్వాత గ్రూప్ 1 పరీక్ష నిర్వహించాలని చెప్పారు. తెలంగాణలో కొలువులేని నిరుద్యోగుల్ని భవిష్యత్తుతో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిందన్నారు. కేటీఆర్, హరీశ్‌రావు తెలంగాణ బిడ్డల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారని విమర్శించారు. త్వరలో నిరుద్యోగులు కేటీఆర్‌కు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కాంగ్రెస్‌తోనే నిరుద్యోగులకు భద్రతను చాటి చెప్పేలా కదిలిరావాలని ఆయన కోరారు.

సీఎం సవాల్‌ను స్వీకరించాం.. మూసీ పక్కన ఇండ్లలో నిద్రిస్తాం

- 'ప్రక్షాళన చేయండి..పేదల ఇండ్లను కూల్చకండి' నినాదంతో ముందుకెళ్తాం
- మూడు నెలలు అక్కడే ఉండటానికైనా మేము సిద్ధం : కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సీఎం రేవంత్‌రెడ్డి విసిరిన సవాల్‌ను స్వీకరించి మూసీ పక్కన ఉన్న ప్రజల ఇండ్లలోనే శనివారం రాత్రి బసచేయబోతున్నామనీ, వారితోనే భోజనం చేసి నిద్రిస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి చెప్పారు. మూసీ ప్రక్షాళన చేయండి..పేదల ఇండ్లను కూల్చకండి నినాదంతో ముందుకెళ్తున్నామనీ, మూడు నెలలు అక్కడే ఉండటానికైనా తాము సిద్ధమని ప్రకటించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బేగంపేటలో గల టూరిజం ప్లాజాలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన తప్పుడు హామీలు, గ్యారంటీల గురించి మహారాష్ట్రలో అబద్ధపు ప్రచారాలు చేస్తున్నదని విమర్శించారు. తెలంగాణలో రైతులకు, యువతకు, రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఏ మొహం పెట్టుకుని మహారాష్ట్రలో ప్రచారం చేస్తున్నారని నిలదీశారు. ధాన్యం కొనుగోలు కోసం ప్రతి పైసా కేంద్ర ప్రభుత్వమే భరిస్తున్నప్పటికీ.. రాష్ట్ర ప్రభుత్వం, అధికార యంత్రాంగం మాత్రం కొనుగోలు చేయడంలో వైఫల్యం చెందిందని విమర్శించారు. శాంతిభద్రతల పర్యవేక్షణలో కాంగ్రెస్ సర్కారు వైఫల్యం చెందిందని విమర్శించారు. మజ్లిస్ పార్టీ, అసదుద్దీన్ ఒవైసీ, రాహుల్ గాంధీ ఆదేశాలతో పోలీసు అధికారుల బదిలీలు జరుగుతున్నాయని ఆరోపించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల ఓటు బ్యాంకు రాజకీయాలతో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు.

రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందనీ, వ్యాపారవేత్తలకు విశ్వాసం సన్నగిల్లటంతో పెట్టుబడులు వచ్చే పరిస్థితి లేదని చెప్పారు. కాంగ్రెస్‌పార్టీకి తెలంగాణ ఏటీఎంగా మారిందని ఆరోపించారు. మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇండ్లు కూల్చడం, నల్లగొండలో రైతులను రెచ్చగొట్టడం తప్పితే రేవంత్‌రెడ్డి చేసిందేమీ లేదని విమర్శించారు. పేదల ఇండ్లు కూల్చొద్దంటే బుల్డోజర్లతో తొక్కిస్తామని సీఎం అహంకారంతో మాట్లాడటం తగదని హితవు పలికారు.

ఎక్సైజ్ శాఖ డైరెక్టర్‌గా హరికిరణ్ బాధ్యతలు స్వీకరణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ ఎక్సైజ్ శాఖ డైరెక్టర్‌గా ఐఏఎస్ అధికారి చెవ్వూరు హరికిరణ్ శుక్రవారం హైదరాబాద్‌లోని నాంపల్లిలో గల అబ్కారీ భవన్‌లో బాధ్యతలు స్వీకరించారు. 2009 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఆయన కడప, తూర్పు గోదావరి జిల్లాల కలెక్టర్‌గా, అగ్రికల్చర్ స్పెషల్ కమిషనర్‌గా ఏపీలో పని చేశారు. రాష్ట్ర విభజన సమయంలో ఆయన్ని కేంద్రం తెలంగాణకు కేటాయించినప్పటికీ ఇరు రాష్ట్రాల పరస్పర అవగాహనతో ఇప్పటి వరకు ఆంధ్రప్రదేశ్‌లో విధులు నిర్వర్తించారు.

తాజాగా హైకోర్టు ఆదేశాలతో సొంత రాష్ట్రమైన తెలంగాణకు రాగా, ప్రభుత్వం ఆయన్ను ఎక్సైజ్ శాఖ డైరెక్టర్‌గా నియమించింది. ఎక్సైజ్ అడిషనర్ కమిషనర్ అజయ్‌రావు, జాయింట్ కమిషనర్లు ఖురేషి, కేఏబీ శాస్త్రి, సురేష్, శశిధర్‌రెడ్డి తదితరులు హరికిరణ్‌ను కలిసి ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

RESPONSE INFORMATICS LIMITED

CIN No. L72200TG1996PLC025871

Regd office :-3rd floor, 1-89/3/4, Raghuma Towers, Hi-tech City Road, Madhapur, Hyderabad, Telangana, India-500081.

30.09.2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక సారాంశం (రూ.లక్షల్లో)

క్ర. సం	వివరాలు	స్టాండ్అలోన్ ముగిసిన త్రైమాసికం 30-09-2024 ఆడిట్‌చేయనిది	30-06-2024 ఆడిట్‌చేయనిది	30-09-2023 ఆడిట్‌చేయనిది	ముగిసిన అర్ధ సంవత్సరం 30-09-2024 ఆడిట్‌చేయనిది	30-09-2023 ఆడిట్‌చేయనిది	ముగిసిన సంవత్సరం 31-03-2024 ఆడిట్‌చేసినది	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 30-09-2024 ఆడిట్‌చేయనిది	30-06-2024 ఆడిట్‌చేయనిది	30-09-2023 ఆడిట్‌చేయనిది	ముగిసిన అర్ధ సంవత్సరం 30-09-2024 ఆడిట్‌చేయనిది	30-09-2023 ఆడిట్‌చేయనిది	ముగిసిన సంవత్సరం 31-03-2024 ఆడిట్‌చేసినది
1	ఆపరేషన్స్ నుండి పూర్తి ఆదాయం	276.01	250.52	313.19	526.53	527.77	1040.85	912.21	968.15	1103.68	1880.36	1959.79	3402.59
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	18.96	17.24	16.34	36.20	25.89	27.39	56.58	77.77	299.40	134.34	357.80	257.74
3	పన్నుకు ముందు కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల & లేదా అసాధారణ ఐటంల తరువాత)	15.96	14.24	16.34	30.20	25.89	17.39	53.58	74.77	299.40	128.34	357.80	247.74
4	పన్ను తరువాత కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	8.93	9.50	19.31	18.43	27.33	47.11	35.71	45.92	217.47	81.62	259.67	219.54
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత)మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	8.93	9.50	19.31	18.43	27.33	47.11	35.71	45.92	217.47	81.62	259.67	219.54
6	చెల్లించిన ఈక్విటీ వాటామూలధనం (ముఖవిలువ వాటాకురూ.10/-చొప్పున)	818.95	818.95	747.64	818.95	747.64	747.64	818.95	818.95	747.64	818.95	747.64	747.64
7	గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివ్యాల్యూయేషన్ రిజర్వులు మినహాయించి రిజర్వులు	0	0	0	0	0	-161.36	0	0	0	0	0	17.89
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)												
	a) బేసిక్ :	0.11	0.12	0.26	0.23	0.37	0.63	0.53	0.60	2.91	1.13	3.47	2.94
	b) డైల్యూటెడ్:	0.11	0.12	0.26	0.23	0.37	0.63	0.53	0.60	2.91	1.13	3.47	2.94

గమనికలు:
1) 30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి పైన ఫలితాలను ఆడిట్ కమిటీ సమీక్షించింది మరియు 14 నవంబర్, 2024న జరిగిన సమావేశంలో కంపెనీ బోర్డు ఆఫ్ డైరెక్టర్లు ఆమోదించారు. ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల పరిమిత సమీక్షను చట్టబద్ధమైన ఆడిటర్లు నిర్వహించారు.
2) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 ప్రకారం ఈ నివేదిక ఉంది.
3) ఐఎన్‌డి ఏఎస్ 108 'ఐటీ కన్సల్టెన్సీ & స్టాఫింగ్' యొక్క అవసరం ప్రకారం కంపెనీ ఒకేఒక సెగ్మెంట్‌ను కలిగియున్నది.
4) ఫలితాలు బీఎస్ఇ లిమిటెడ్ వెబ్‌సైట్: www.bseindia.comపై మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.responseinformaticsltd.com నందు అందుబాటులో ఉంటాయి.
5) కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు అనునవి ఐఎన్‌డి ఏఎస్ 100 "కన్సాలిడేటెడ్ ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్" ఆధారంగా సిద్ధం చేయబడినవి. కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు దీని సబ్సిడరీ టెక్నాలజియా కార్పొరేషన్, యుఎస్ఏ మరియు డాటాట్యూట్స్ ఏఐ ప్రైవేట్ లిమిటెడ్ ఫలితాలలో కలిపి ఉన్నాయి.

ప్రదేశం: న్యూ జెర్సీ, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా
తేది: 16 నవంబర్, 2024

For RESPONSE INFORMATICS LIMITED
సం/-
సుబ్రమణియం సీతారామన్
మేనేజింగ్ డైరెక్టర్
DIN:06364310

SHALIMAR AGENCIES LIMITED

Regd Off. : Plot no.19, Sanali Spazio, Software unit Layout, Cyber Tower Area, Madhapur, Madhapur, Hyderabad, Shaikpet, Telangana, India, 500081
CIN: L72100TG1981PLC114084 , Web: www.shalimaragencieslimited.com
Email: Shalimaragenciesltd@gmail.com

30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని స్టాండ్అలోన్ ఆర్థిక ఫలితాలు

(మొత్తం రూ.లక్షల్లో ఇపిఎస్ మినహా)

వివరాలు	ముగిసిన ప్రస్తుత త్రైమాసికం 30.09.24 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన ముందరి 3 నెలలకు 30.06.24 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన గత సం॥నికి ముగిసిన త్రైమాసికం 30.09.23 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన అర్ధ సంవత్సరానికి 30.09.24 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన గత అర్ధ సంవత్సరానికి 30.09.23 (ఆడిట్‌చేయనివి)	గత సం॥నికి సంవత్సరం నుండి తేది అంకెలు 31.03.24 (ఆడిట్‌చేసినవి)
ఆపరేషన్‌ల నుండి మొత్తం ఆదాయం (నికర)	10.58	-	-	10.58	-	-
కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల &/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	4.69	(1.51)	(0.22)	3.18	(0.35)	(5.20)
పన్నుకు ముందు కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల&/లేదా అసాధారణ ఐటంల తరువాత)	4.69	(1.51)	(0.22)	3.18	(0.35)	(5.20)
పన్ను తరువాత కాలవ్యవధి నికరలాభం/(నష్టం) (మినహాయింపుగల &/లేదా అసాధారణ ఐటంల తరువాత)	4.71	(1.50)	(0.21)	3.21	(0.24)	(5.15)
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	4.71	(1.50)	(0.21)	3.21	(0.24)	(5.15)
ఈక్విటీ వాటా మూలధనం(ముఖ విలువ రూ.10/- చొప్పున)	6,971.23	300.10	300.10	6,971.23	300.10	300.10
వాటా ఒక్కింటికి రాబడి (కొనసాగుతున్న & నిలిచి పోయిన ఆపరేషన్‌ల కొరకు)(రూ. 10/-చొప్పున) బేసిక్ :	0.01	(0.05)	(0.007)	0.01	(0.008)	(0.17)
డైల్యూటెడ్ :	0.01	(0.05)	(0.007)	0.01	(0.008)	(0.17)

30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు

(మొత్తం రూ.లక్షల్లో ఇపిఎస్ మినహా)

వివరాలు	ముగిసిన ప్రస్తుత త్రైమాసికం 30.09.24 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన ముందరి 3 నెలలకు 30.06.24 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన గత సం॥నికి ముగిసిన త్రైమాసికం 30.09.23 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన అర్ధ సంవత్సరానికి 30.09.24 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన గత అర్ధ సంవత్సరానికి 30.09.23 (ఆడిట్‌చేయనివి)	గత సం॥నికి సంవత్సరం నుండి తేది అంకెలు 31.03.24 (ఆడిట్‌చేసినవి)
ఆపరేషన్‌ల నుండి మొత్తం ఆదాయం (నికర)	1,825.67	-	-	1,825.67	-	-
కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల &/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	94.66	-	-	94.66	-	-
పన్నుకు ముందు కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల&/లేదా అసాధారణ ఐటంల తరువాత)	94.66	-	-	94.66	-	-
పన్ను తరువాత కాలవ్యవధి నికరలాభం/(నష్టం) (మినహాయింపుగల &/లేదా అసాధారణ ఐటంల తరువాత)	83.65	-	-	83.65	-	-
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	81.93	-	-	81.93	-	-
ఈక్విటీవాటా మూలధనం(ముఖ విలువ రూ.10/- చొప్పున)	6,971.23	-	-	6,971.23	-	-
వాటా ఒక్కింటికి రాబడి (కొనసాగుతున్న & నిలిచి పోయిన ఆపరేషన్‌ల కొరకు)(రూ. 10/-చొప్పున) బేసిక్:	0.20	-	-	0.37	-	-
డైల్యూటెడ్:	0.20	-	-	0.37	-	-

గమనికలు:
30.09.2024తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని స్టాండ్అలోన్ ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీ ద్వారా సమీక్షించబడినవి మరియు 14.09.2024న నిర్వహించిన సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి. కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 133 క్రింద నిర్దేశించినట్లుగా ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్ (ఐఎన్‌డి ఏఎస్)ను అనుసరించి స్టాండ్అలోన్ ఆర్థిక ఫలితాలు సిద్ధం చేయబడినవి. స్టాండ్అలోన్ ఆర్థిక ఫలితాలు చట్టబద్ధమైన ఆడిటర్ల ద్వారా సమీక్షించబడినవి మరియు దానిపై పరిమిత సమీక్ష రిపోర్టును ఇచ్చారు.
30.09.2024తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీ ద్వారా సమీక్షించబడినవి మరియు 14.09.2024న నిర్వహించిన సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి. కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 133 క్రింద నిర్దేశించినట్లుగా ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్ (ఐఎన్‌డి ఏఎస్)ను అనుసరించి కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు సిద్ధం చేయబడినవి. కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు చట్టబద్ధమైన ఆడిటర్ల ద్వారా సమీక్షించబడినవి మరియు దానిపై పరిమిత సమీక్ష రిపోర్టును ఇచ్చారు.
త్రైమాసిక కాలంలో స్వాప్ ఆఫ్ షేర్స్ ద్వారా టెక్‌సాఫ్ట్ సిస్టం ఐఎన్‌సి, టిబెన్ వైల్డ్ వింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ("సిడబ్ల్యుడబ్ల్యుపిఎల్"), మిర్సివైల్డ్ వింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ("ఎండబ్ల్యుడబ్ల్యుపిఎల్")ను కంపెనీ కొనుగోలుచేసింది. టెక్‌సాఫ్ట్ సిస్టం ఐఎన్‌సి, సిడబ్ల్యుడబ్ల్యుపిఎల్" ఎండబ్ల్యుడబ్ల్యుపిఎల్"యొక్క వాటాదారులకు (వాటాకు రూ.5/- చొప్పున సెక్యూరిటీల ప్రీమియంతోకలిపి) ఈక్విటీ వాటాకు రూ.15/- ధర చొప్పున 09 ఆగష్టు, 2024న 6,67,11.260 ఈక్విటీ వాటాలను కంపెనీ కేటాయించింది.
సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలుచేసిన సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క పై పేర్కొన్నవి సారాంశం. ముగిసిన త్రైమాసికం ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్లు అనగా www.msei.in & www.bseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.shalimaragencieslimited.com పై కూడా అందుబాటులో ఉంటాయి.

For SHALIMAR AGENCIES LIMITED
సం/-
మోహన్ బాబు కర్జెలా
వైస్‌చైర్మన్/ డైరెక్టర్
DIN: 08570948

తేది: 14 నవంబర్, 2024
ప్రదేశం: హైదరాబాద్

VELJAN DENISON LIMITED

CIN: L29119TG1973PLC001670

Regd. Office: Plot No. 44, 4th Floor, HCL Towers, Begumpet, Hyderabad - 500 016
Phone: +91-40-2776 4546 Fax: +91-40-2776 5253 Web: www.veljan.in E-mail: info@veljan.in

30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం

(రూ.లక్షల్లో ఇపిఎస్ మినహా)

వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.09.2024 (Un-audited)	30.06.2024 (Un-audited)	30.09.2023 (Un-audited)	ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2024 (Un-audited)	30.09.2023 (Un-audited)	ముగిసిన సం॥ 31.03.2024 Audited
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	3733.55	3690.07	3389.40	7423.62	6593.11	13769.28
కాలవ్యవధి కొరకు నికర లాభం (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	823.13	754.69	632.99	1577.82	1431.03	2957.62
పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	823.13	754.69	632.99	1577.82	1431.03	2957.62
పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	604.91	508.73	469.34	1113.64	1062.40	2207.45
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	604.91	508.73	458.99	1113.64	1052.05	2207.45
ఈక్విటీ వాటా మూలధనం	450.00	450.00	450.00	450.00	450.00	450.00
గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివ్యాల్యూయేషన్ రిజర్వులు మినహాయించి రిజర్వులు	-	-	-	-	-	20488.06
వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) (రూ.లో) 1. బేసిక్ :	13.44	11.31	10.43	24.75	23.61	49.05
2. డైల్యూటెడ్ :	13.44	11.31	10.43	24.75	23.61	49.05

కంపెనీ యొక్క ఆడిట్‌చేయని స్టాండ్అలోన్ ఆర్థిక ఫలితాల యొక్క కీ నెంబర్లు: (రూ.లక్షలలో)

వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.09.2024 (Un-audited)	30.06.2024 (Un-audited)	30.09.2023 (Un-audited)	ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2024 (Un-audited)	30.09.2023 (Un-audited)	ముగిసిన సంవత్సరం 31.03.2024 (Audited)
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	3395.54	3366.65	3104.51	6762.19	5931.12	12425.46
పన్నుకు ముందు లాభం	749.80	675.79	584.24	1425.58	1283.21	2730.97
పన్ను తరువాత లాభం	556.09	500.71	432.21	1056.79	950.25	2036.53

గమనిక: సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద బిఎస్ఇ లిమిటెడ్‌తో దాఖలుచేసిన 30 సెప్టెంబర్, 2024తో త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల (స్టాండ్అలోన్ & కన్సాలిడేటెడ్) యొక్క వివరణాత్మక నమూనాకు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసికం ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు బిఎస్ఇ స్టాక్ ఎక్స్ఛేంజీ వెబ్‌సైట్ అనగా www.bseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ అనగా www.veljan.in పై కూడాను అందుబాటులో ఉన్నాయి.

బోర్డు డైరెక్టర్ల తరపున మరియు కొరకు
సం/-
యు. శ్రీ క్రిష్ణ
ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ & సిఇఓ
DIN: 08880274

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-11-2024

SRI KPR INDUSTRIES LIMITED

CIN: L20200TG1988PLC009157
5th Floor, V.K Towers (Formerly KPR House), Sardar Patel Road, Secunderabad – 500 003,
Phone: +91 40 27847121, E-mail: bwpl9@yahoo.com

30 సెప్టెంబర్, 2022తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి స్టాండ్అలోన్ & కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల నివేదిక

(రూ.లక్షల్లో)

వివరాలు	స్టాండ్అలోన్ ముగిసిన త్రైమాసికానికి 30.09.2024 (ఆడిట్‌చేయనివి)	30.06.2024 (ఆడిట్‌చేయనివి)	30.09.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన అర్ధ సంవత్సరానికి 30.09.2024 (ఆడిట్‌చేయనివి)	30.09.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సంవత్సరానికి 31.3.2024 (ఆడిట్‌చేసినవి)	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికానికి 30.09.2024 (ఆడిట్‌చేయనివి)	30.06.2024 (ఆడిట్‌చేయనివి)	30.09.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన అర్ధ సంవత్సరానికి 30.09.2024 (ఆడిట్‌చేయనివి)	30.09.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సంవత్సరానికి 31.3.2024 (ఆడిట్‌చేసినవి)
1 ఆపరేషన్స్ నుండి పూర్తి ఆదాయం	95.18	175.08	145.27	270.26	234.90	596.93	441.15	456.66	613.93	896.81	972.79	2099.92
2 కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (పన్ను మినహాయింపు మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	24.06	125.07	55.45	149.13	46.11	258.16	195.91	1883.33	320.62	463.24	406.16	1019.28
3 పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	24.06	188.72	55.45	149.13	46.11	258.16	195.91	267.33	320.62	463.24	406.16	1019.28
4 పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	19.73	146.22	43.11	165.95	23.29	172.02	160.23	258.90	259.14	419.13	315.97	787.91
5 కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత)& ఇతర సమగ్ర ఆదాయం(పన్ను తరువాత)	19.73	146.22	43.11	165.95	23.29	172.02	160.23	258.90	259.14	419.13	315.97	787.91
6 ఈక్విటీ వాటా మూలధనం	2014.57	2014.57	2014.57	2014.57	2014.57	2014.57	2014.57	2014.57	2014.57	2014.57	2014.57	2014.57
7 గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్స్‌లో చూపినట్లుగా రిజర్వులు						5888.81						9732.48
8 వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- వాటా ఒక్కింటికి) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషనల్ కొరకు) 1. బేసిక్	0.10	0.73	0.21	0.82	0.12	0.85	0.80	1.29	1.29	2.08	1.57	3.91
2. డైల్యూటెడ్	0.10	0.73	0.21	0.82	0.12	0.85	0.80	1.29	1.29	2.08	1.57	3.91

1. పై పేర్కొన్న ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 14 నవంబర్, 2024న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి, పరిగణించబడినవి మరియు రికార్డుపై చేర్చబడినవి.
2. వర్తించునట్లుగా కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 133 & ఇతర గుర్తించిన అకౌంటింగ్ ప్రాక్టీసెస్ మరియు విధానాల క్రింద నిర్దేశించిన ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (ఐఎన్‌డి ఏఎస్)తో అనుసరించి పై ఫలితాలు సిద్ధం చేయబడినవి.
3. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 (3) క్రింద అసవరమైన ముగిసిన త్రైమాసికానికి చట్టబద్ధమైన ఆడిటర్లచే పరిమిత సమీక్షకు స్వీకరించబడినవి.
4. ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు ఐఎన్‌డి-ఏఎస్ 108 క్రింద వర్తించునట్లుగా సెగ్మెంట్ వారిగా రిపోర్టింగ్ వేరుగా ఇవ్వబడినది.
5. సెబీస్ సర్క్యులర్ నెం.సిఐఆర్/సిఎఫ్‌డి/సిఎండి/15/2015 తేది.30 సెప్టెంబర్, 2015లో పేర్కొన్న ఆడిట్‌చేయని త్రైమాసికం ఫలితాల ఫార్మాట్ అనునది ఐఎన్‌డి ఏఎస్‌తో అనుసరించి అసవరమైన కంపెనీలకు వర్తించు కంపెనీల చట్టం, 2013 యొక్క షెడ్యూల్ 3 (డివిజన్ 3)లో సెబీస్ సర్క్యులర్ తేది.5 జులై, 2016కు అవసరమైనట్లుగా మార్పులు చేయబడినవి.
6. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 ప్రకారం, సంవత్సరం చివరన కన్సాలిడేటెడ్ ఫలితాలు ప్రచురించుటకు మరియు త్రైమాసిక ఆడిట్‌చేయని స్టాండ్అలోన్ ఫలితాలను ప్రచురించుటకు కంపెనీ ఆమోదించింది.
7. అవసరమైనచోట పరిగణించుటకు గత సంవత్సరం/ కాలవ్యవధిలోని సంబంధిత అంకెలు రీ-గ్రూప్ చేయబడినవి.

for Sri KPR Industries Limited
సం/-
ఎస్. కిషన్ రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
DIN:00038966

ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 14-11-2024

కులగణనతో పేదలకు ఎంతో లబ్ధి

కాంగ్రెస్ హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగొని రవి



నవతెలంగాణ - హయత్‌నగర్

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేతో పేదలకు ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు అందుతాయని, ప్రజలు నిర్భయంగా ఎన్యుమరేటర్లకు సమాచారం ఇవ్వాలని హయత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెన్నగొని రవి అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన మాట్లాడుతూ కుల సర్వేతో కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని ఓర్వలేక అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. కులగణన సర్వేకు అందరూ సహకరించాలని కోరారు. ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.



555వ గురునానక్ దేవ్‌జీ మహారాజ్ జయంతి సందర్భంగా ప్రబంధక్ కమిటీ ఆఫ్ గురుద్వారా సాహెబ్ సికింద్రాబాద్ మరియు గురుద్వారా శ్రీ గురు సింగ్ సభ ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్ సొసైటీ గ్రౌండ్స్‌లో నిర్వహించిన గురునానక్ జయంతి వేడుకలలో శుక్రవారం పాల్గొన్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి.

'మురుగు నీటి' పైప్‌లైన్ పనుల పరిశీలన



నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ సీపీఐ(ఎం) పార్టీ సుందరయ్య నగర్ శాఖల ఆధ్వర్యంలో శుక్రవారం మస్కతి డైరీ నుండి సుందరయ్య నగర్ కాలనీ వరకు నిర్మిస్తున్న అంతర్గత మురుగు నీటి కాలువ పైప్ లైన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు మాట్లాడుతూ తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలోని 22వ వార్డులో ఉన్న కమ్మగూడ సాయి ప్రియ నగర్, మస్కట్ డైరీ, హైకోర్టు కాలనీ, ప్రగతి నగర్ కాలనీ, ఆర్టీసీ కాలనీ, చుట్టుపక్కల కాలనీ నుంచి వస్తున్న డ్రైనేజ్ వాటర్ పైప్ లైను సుందరయ్య కాలనీ దగ్గరలో వదిలేయడం వల్ల కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఆ ప్రాంతంలో మురుగు నీరు జామై తీవ్ర దుర్వాసన వస్తుందన్నారు. లక్ష్మీ నగర్, ఇందిరమ్మ కాలనీ, సుందరయ్య కాలనీ ప్రజలు విష జ్వరాలతో అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

శ్రీ శ్రీనివాస కాలనీ లక్ష్మీ నగర్, ఇందిరమ్మ కాలనీ, సుందరయ్య కాలనీ, శ్రీరంగాపురం, ఆపిల్ ఎవెన్యూ కాలనీల డ్రైనేజ్ వాటర్ ఇక్కడి నుండే వెళ్తుందని ఈ యొక్క పైప్ లైన్ సైజు పెంచి తొర్రూరు రోడ్డు వరకు పొడిగించాలని కోరారు. ఈ పరిశీలనలో సీపీఐ(ఎం) పార్టీ ఇంజాపూర్ జోన్ బాధ్యులు మండల సత్యనారాయణ, మున్సిపల్ కమిటీ సభ్యులు ఇల్లూరు భాస్కర్, సుందరయ్య నగర్ సమన్వయ కమిటీ కార్యదర్శి పొట్టేలు శ్రీనివాసులు, శాఖ కార్యదర్శి ఐ.కృష్ణ, సీనియర్ నాయకులు బడుగు శంకరయ్య, కే. సత్యం, ఎం. ఆంజనేయులు, బి. మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

ఆచార్య

వినోభా బావే వర్ధంతి కార్యక్రమం



నవతెలంగాణ -అబ్దుల్లాపూర్‌మెట్

భూదాన యజ్ఞబోడు వ్యవస్థాపకుడు, అహింస మార్గంలో లక్షలాది మంది పేద ప్రజలకు అండగా నిలిచిన భూ దాత ఆచార్య వినోభాబావే అని అన్నారు. పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీలోని రావినారాయణ రెడ్డి కాలనీ పేస్-3లో సీపీఐ ఆధ్వర్యంలో ఆచార్య వినోభా బావే 42వ వర్ధంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజ్ రవీంద్రా చారి, కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాది రెడ్డిలు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాలర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో భూ దాన్ ఉద్యమం ద్వారా అధిక భూములు కల్గిన వారి నుంచి భూములను సేకరించి.. భూమి లేని పేదలకు పంచిపెట్టడం జరిగిందన్నారు. భూ దాన్ యజ్ఞ బోర్డు ద్వారా భూమి లేని పేదలకు నివాస స్థలాలు లభించాయని గుర్తు చేశారు. ఇప్పటికి భూమి లేని పేదలు నివాసం కోసం భూ పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అందుకు వినోభా బావే పోరాటం స్ఫూర్తిని యువత మార్గదర్శకంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, నాయకులు సైదులు ముదిరాజ్, యేశాలనర్సింహ, యాదగిరి, దేవమ్మ, క్రాంతి వినోద్, గణేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

నిమ్స్ విశ్రాంత ఉద్యోగుల

సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇటీవల నిమ్స్ లర్నింగ్ సెంటర్‌లో జరిగిన సమావేశంలో నిమ్స్ విశ్రాంత ఉద్యోగులు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎం.హరినాథ్ బాబు, ప్రధాన కార్యదర్శిగా ఆర్.శరత్ బాబు, కోశాధికారిగా రామరాజు, వైస్ ప్రెసిడెంట్లుగా వేణుగోపాల స్వామి, పూలమ్మ, జాయింట్ సెక్రటరీగా నాగరాజును ఎన్నుకున్నారు. కొత్తగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు నిమ్స్ డైరెక్టర్ నగరి భీరప్ప, మెడికల్ సూపరింటెండెంట్ నిమ్మ సత్యనారాయణను మర్యాద పూర్వకంగా కలిసి కొత్తగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు పరిచయం చేసుకుని, తమ సమస్యలను డైరెక్టర్‌కు తెలియజేశారు. ఇందుకు డైరెక్టర్ స్పందిస్తూ నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, దీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు పరిష్కారం చూపిస్తానని వారికి డైరెక్టర్ భరోసానిచ్చారు.

రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలి



నవతెలంగాణ -ఎల్బీనగర్

బీఎన్‌రెడ్డి నగర్ శివారు రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ శివారు కాలనీల డ్రైనేజీ అవుట్ లెట్ కోసం సాహెబ్ నగర్ గ్రామ రైతులు తమ సమస్యలను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. కొందరు రైతు లు తగు నష్టపరిహారం ఇవ్వాలని కోరిన నేపథ్యంలో శుక్రవారం ఎల్బీనగర్ జోన్ సిటీ ప్లానర్ శ్రీనివాస్ యాదవ్, టౌన్ ప్లానింగ్ ఏ.సీ.పీ.శ్యాంసన్‌ను తన కార్యాలయానికి పిలిపించి.. వారికున్న అనుమానాలు నివృత్తి చేశారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ సాగర్ కాంప్లెక్స్ నుండి వచ్చే వరద నీటిని కాప్రాయ్ చెరువులోకి రాకుండా గుర్రంగూడ ఫారెస్ట్ నుండి విపశ్యన ధ్యాన కేంద్రం మీదుగా దిగువన ఉన్న గాయత్రినగర్, పాపిరెడ్డి కాలనీ మరియు క్రిస్టల్ విల్లాస్ మీదుగా తీసుకెళ్లి మునగనూర్ మీదుగా అంబర్ పెట్ శివారులో కలిపి బీఎన్‌రెడ్డి నగర్ శివారు 21 కాలనీలలో నెలకొన్న వరద, డ్రైనేజీ సమస్య తీర్చడానికి ఒక ప్రణాళిక చేయడం జరిగిందని అన్నారు. ఇందులో భాగంగా ట్రంక్ లైన్ పనులు క్రిస్టల్ విల్లాస్ ఎదురుగా ఉన్న రైతుల పొలాల వరకు వచ్చి ట్రంక్ లైన్ పనులు ఆగిపోయాయని తెలిపారు. రైతు లకు తగు నష్టపరిహారం ఏ విధంగా ఇస్తే బాగుంటుందని అధికా రులను అడిగి రైతులకు వివరించినట్టు పేర్కొన్నారు. ఏ ఒక్క రైతు నష్టపోకుండా తగు చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వం నుంచి తగు నష్టపరిహారం ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. రైతులు సహకరిస్తే త్వరలోనే ఈ ట్రంక్ లైన్ సమస్య ఒక కొలిక్కి వస్తుందని రైతులకు విజ్ఞప్తి చేశారు. దానికి రైతులు సానుకూలంగా స్పందించారని తెలిపారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రభుత్వం నుండి తగు నష్టపరిహారం ఇప్పించడం జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, రైతులు జక్కిడి మోహన్ రెడ్డి, జక్కిడి శేఖర్ రెడ్డి, జక్కిడి శ్రీనివాస రెడ్డి, జక్కిడి సుధాకర్ రెడ్డి, జక్కిడి ప్రభాకర్ రెడ్డి, జక్కిడి హర్షవర్ధన్ రెడ్డి, జక్కిడి శ్రీకాంత్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని హస్తినాపురం డివిజన్‌కు తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు విచ్చేశారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర వైద్యశాఖ మంత్రి దామోదర రాజ నరసింహ, ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మధుయాష్కీ గౌడ్‌ల సమక్షంలో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును.. రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెరుగు రమేష్ రెడ్డి, హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దెంది శశిధర్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించారు.

నవతెలంగాణ - హస్తినాపురం

వేర్వేరు చోట్ల

ముగ్గురు అదృశ్యం



వ్యక్తి అదృశ్యం

నవతెలంగాణ-హయత్‌నగర్

ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హయత్ నగర్, బ్లడ్ బ్యాంక్ కాలనీకి చెందిన కొమ్ము నరేష్ అనే వ్యక్తికి కొమ్ము దీప్తితో 2011లో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమారులు. వీరి వైవాహిక జీవితంలో అప్పుడప్పుడు చిన్నచిన్న గొడవలు అవుతూ ఉండేవి. గొడవలు అయినప్పుడు కొమ్ము నరేష్ ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రెండు, మూడు రోజుల తర్వాత వచ్చేవాడు. ఈ నెల 7న వారిద్దరి మధ్య చిన్న గొడవ కాగా కొమ్ము దీప్తి తన ఇద్దరు పిల్లల్ని తీసుకొని వాళ్ళ అమ్మగారింటికి వెళ్లింది. అప్పడి నుండి కొమ్ము నరేష్ ఇంట్లో కనబడటం లేదు. అతని గురించి బంధువుల దగ్గర, చుట్టుపక్కల, స్నేహితుల దగ్గర వెతికినా ఫలితం లేకపోయింది. అతని భార్య దీప్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

యువతి అదృశ్యం

నవతెలంగాణ -నాగోల్

ఓ యువతి అదృశ్యమైన ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. నాగోల్ పోలీస్ స్టేషన్ సీఐ ఏ. సూర్య నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. నాగోల్ డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ కాలనీకి చెందిన పవార్ రాజేశ్వరి అనే యువతి ఘట్కేసర్‌లోని శ్రీ సాయి కన్స్ట్రక్షన్‌లో ఉద్యోగం చేస్తుంది. రోజువారి మాదిగానే ఉద్యోగానికని వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఆమె సెల్‌ఫోన్‌కు ఫోన్ చేయగా..స్విచ్ ఆఫ్ అని వస్తుంది. ఇంట్లో చూడగా..మొబైల్ ఫోన్‌ను ఇంట్లోనే ఉంచి సిమ్ కార్డును మాత్రమే తీసుకెళ్లినట్లు కుటుంబ సభ్యులు గుర్తించారు. వెంటనే కుటుంబ సభ్యులు ఘట్కేసర్‌లోని శ్రీ సాయి కన్స్ట్రక్షన్ కంపెనీలో విచారించగా.. వారం రోజుల కిందట నుండే ఇక్కడ పని మానేసిందని వారు చెప్పారు. ఆమె ఆచూకీ కోసం పరిసర ప్రాంతాలలో, బంధుమిత్రుల వద్ద విచారించినా ఫలితం లేకపోయింది. ఈ క్రమంలో తల్లి పవార్ కౌసల్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

విద్యార్థిని అదృశ్యం

నాగోల్ డివిజన్ పరిధిలోని అజయ్‌నగర్ కాలనీకి చెందిన బైండ్ల నందిని అనే విద్యార్థి హయత్ నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతోంది. ఈ నెల 13న ఉదయం 11 గంటలకు కాలేజీకి వెళ్తున్నానని చెప్పి వెళ్లింది. కానీ ఇంటికి తిరిగి రాలేదని సీఐ సూర్య నాయక్ తెలిపారు. కుటుంబ సభ్యులు ఆమె సెల్ఫోన్‌కు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వస్తుంది. దీంతో వెంటనే పరిసరాల ప్రాంతాలలో, బంధుమిత్రుల వద్ద విచారించినా ఆమె ఆచూకీ లభించలేదు. తల్లి బైండ్ల యాదమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

మైక్రోసర్జరీ అండ్ మైక్రోవాస్క్యులర్ నైపుణ్య అవగాహన

- 16, 17 తేదీల్లో పంజాగుట్ట నిమ్స్‌లో నిర్వహణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

నిమ్స్ న్యూరోసర్జరీ విభాగం జోన్ స్థాయి మైక్రోసర్జరీ అండ్ మైక్రోవాస్క్యులర్‌పై అవగాహన, రెండు రోజుల పాటు నైపుణ్య అవగాహనా సదస్సు నిర్వహించనున్నారు. నిమ్స్ హాస్పిటల్ న్యూరోసర్జరీ విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 16,17 తేదీల్లో హాస్పిటల్ ఆడిటోరియంలో జోన్ స్థాయి హ్యాండ్స్-ఆన్ మైక్రోసర్జరీ అండ్ మైక్రోవాస్క్యులర్ కోర్సుపై ప్రత్యేక అవగాహనా కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో దేశంలోని ప్రముఖ న్యూరోసర్జన్‌లు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమం నిమ్స్ న్యూరోసర్జరీ విభాగం అదనపు ప్రొఫెసర్ డాక్టర్ వై.తిరుమల్ సమన్వయంతో, బ్రెయిన్ బైపాస్ సర్జరీలు నిర్వహించడానికి అత్యవసరమైన అంతర్గత వాస్క్యులర్ అనాస్టమోసిస్‌లో నైపుణ్యాలను అభివృద్ధి చేయడంపై వివరిస్తారు. ఈ సాంకేతికతలు మోయమోయా వ్యాధి, క్లిష్టమైన అన్యూరిజం, గడ్డలు వంటి క్లిష్టమైన న్యూరోవాస్క్యులర్ పరిస్థితులను చికిత్స చేయడానికి, దేశంలోని పిల్లల్లో స్ట్రోక్ కేసులను నిర్వహించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఈ కార్యక్రమంలో వివరించనున్నారు. నిమ్స్ న్యూరోసర్జరీ విభాగ అధిపతి డాక్టర్ సుచంద భట్టాచార్య సారథ్యంలో, ఈ కార్యక్రమంలో మైక్రోసర్జికల్ సాంకేతికతల్లో నైపుణ్యం కలిగిన ఫ్యాకల్టీ సభ్యుల గౌరవనీయ ప్యానెల్ ఉంటుంది. వీరు పాల్గొనే వారికి అమూల్యమైన అవగాహన, ప్రయోగ, నైపుణ్యాలపై అవగాహన కల్పించనున్నారు. ఈ సదస్సుకు డాక్టర్ మనాస్ పాణిగ్రాహి, డాక్టర్ కృష్ణ శ్రీధర్, డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ సుచంద భట్టాచార్య లాంటి నిపుణులు హాజరుకానున్నారు.

వైస్ చైర్మెన్ కోట్ల శ్రీనివాస్‌కు సన్మానం



నవతెలంగాణ- చంపాపేట్

అన్ని వర్గాల అభివృద్ధి సీఎం రేవంత్ రెడ్డితోనే సాధ్యమని కోట్ల శ్రీనివాస్ అన్నారు. హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన వైస్ చైర్మెన్‌గా కోట్ల శ్రీనివాస్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు యాకుత్‌పురా నియోజకవర్గం సైదాబాద్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ జగన్ నాయక్, తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ ఫెలిసిటేటెడ్ మాడుగుల జంగయ్య, రాష్ట్ర రజకుల నాయకులు టీమ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కోట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. పాలకవర్గ సభ్యులు, అధికారుల సమన్వయంతో రైతులకు గిట్టుబాటు ధర లభించేలా కృషి చేస్తానన్నారు. మార్కెట్లో దళారీ వ్యవస్థకు తావు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

'షాపింగ్ మాల్స్ కట్టడం కోసమే మూసీ ప్రక్షాళన'



నవతెలంగాణ-హయత్ నగర్

పేద ప్రజల ఇండ్లు కూలగొట్టి..పెద్ద షాపింగ్ మాల్స్ కట్టడమే మూసీ ప్రక్షాళన అని బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి ఆరోపించారు. శుక్రవారం మన్సూరాబాద్‌లోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూసీ పరివాహక ప్రాంతంలో నివసించే ప్రజలు తాము ఇబ్బందులకు గురవుతున్నామని ఎప్పుడైనా దరఖాస్తు చేసుకున్నారా? అని ప్రశ్నించగా సీఎం రేవంత్ రెడ్డి.. మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్‌కు మూసీ పరివాహక ప్రాంతంలో బస చేయండి అని సవాలు విసిరాడు అని గుర్తుచేశారు. అయితే బీజేపీ పార్టీ సవాల్‌ను స్వీకరించి..నేడు సాయంత్రం 5 గంటలకు మూసీ పరివాహక ప్రాంతంలో 27 చోట్ల భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర నాయకులు, మంత్రులు, ఎమ్మెల్యేలు బస చేయనున్నారని తెలిపారు. పేద ప్రజల ఇండ్లను కూలగొట్టి పెద్ద షాపింగ్ మాల్స్ కట్టడమే మూసీ మూసి ప్రక్షాళన అని ఆరోపించారు. గతంలో కేసీఆర్ మూసీ పరివాహక ప్రాంతంలో 28000 అక్రమ కట్టడాలు కూల్చేయాలనగా నాడు రేవంత్ రెడ్డి ఏం అన్నారో గుర్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి సునీత రెడ్డి, అలె పురంధర్ తదితరులు పాల్గొన్నారు.

పారుతున్న మురుగు



నవతెలంగాణ - చంపాపేట్

యాకుత్‌పురా నియోజకవర్గం సంతోష్‌నగర్ డివిజన్ పరిధిలోని క్రిస్టల్ బార్ కాలనీ వద్ద మురుగునీరు పారుతోంది. దీని నుండి దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో స్థానిక ప్రజలు, వాహనదారులు తదితరులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి.. సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



బీసీలకు 9 మంత్రి పదవులివ్వాలి

బీసీ
జన చైతన్య
వేదిక జాతీయ అధ్యక్షులు
డాక్టర్ దాసరి అజయ్
కుమార్ యాదవ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

కాంగ్రెస్‌కు బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో 9 మంత్రి పదవులు బీసీలకు ఇవ్వాలని బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. దేశంలోని పార్టీలన్నీ ఆధిపత్య వర్గాల చేతుల్లోనే ఉన్నాయన్నారు. ఆధిపత్య వర్గాల చేతిలో ఉన్నన్ని రోజులు బీసీల బతుకులు మారుతాయనుకోవడం బీసీలు భ్రమలో బతకాల్సిందేనన్నారు. ఆధిపత్య వర్గాలకు ప్రత్యామ్నాయంగా బీసీ కులాల నాయకులు ఏకం కావాలన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో కీలకమైన శాఖలన్నీ అగ్రవర్ణాల వారికి మంత్రి పదవులు కేటాయించారన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కనీసం మండల్ కమిషన్ రిపోర్టును కూడా అమలు చేయలేదనీ, ఇప్పుడు బీసీ కులాల మీద ప్రేమ వలకబోస్తుందని ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తెలంగాణను దేశంలో రోల్ మోడల్‌గా సామాజిక న్యాయం జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని సామాజిక కులాలకు న్యాయం చేస్తానని చెప్పడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. తెలంగాణ మంత్రి వర్గంలో బీసీలకు 9 మంత్రి పదవులు కేటాయించేలా రాహుల్ గాంధీ ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. రాహుల్ గాంధీ సామాజిక న్యాయం తెలంగాణ నుంచే ప్రారంభించాలన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
10
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
శనివారం | నవంబర్ 16, 2024 | www.navatelangana.com

పేదలకు సీఎంఆర్ఎఫ్ వరం : కార్పొరేటర్ శ్రీదేవి



నవతెలంగాణ - చర్లపల్లి

సీఎం రిలీఫ్ ఫండ్ అనారోగ్యానికి గురైన నిరుపేదలకు ఒక వరం లాంటిదని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు. శుక్రవారం విద్యా మారుతీ కాలనీకి చెందిన కనకదుర్గకు మంజూరైన రూ.40 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును కార్పొరేటర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ప్రభుత్వం సామాన్య ప్రజలకు నాణ్యతమైన వైద్య సేవలు అందించేందుకు సీఎం రిలీఫ్ ఫండ్‌తో చేయూతనిస్తుందన్నారు. చెక్కులను మంజూరు చేయించిన కాంగ్రెస్ ఉప్పల్ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డికి, సీఎం రేవంత్‌రెడ్డికి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్‌కు లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

అబ్సల్యూట్ మేక్ ఓవర్ యూనిక్ సెలూన్ ప్రారంభం



నవతెలంగాణ-కాప్రా

కాప్రా డివిజన్ పరిధిలోని సైనిక్‌పూరి హై టెన్షన్ లైన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన అబ్సల్యూట్ మేక్ ఓవర్ యూనిక్ సెలూన్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు వ్యాపార రంగంలో రాణించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భైరీ నవీన్ గౌడ్, షాప్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



- చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్
- నేతాజీ నగర్ కాలనీలో పర్యటన

నవతెలంగాణ-చర్లపల్లి

చర్లపల్లి డివిజన్‌లోని ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అభివృద్ధి పనులను కొనసాగిస్తున్నామని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు. శుక్రవారం నేతాజీ నగర్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి పనులు, పెండింగ్ పనులపై అసోసియేషన్ సభ్యులతో వీధి వీధి పర్యటించారు. పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. డ్రయినేజీ, సీసీ రోడ్లు పూర్తి చేస్తామన్నారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మహేష్ ఆధ్వర్యంలో కార్పొరేటర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు మహేష్, ఐలేందర్, గణేష్ గౌడ్, అశోక్, శ్రీనివాస్, రాజు, సువర్ణ, పద్మావతి, అలేఖ్య, సత్తమ్మ సంధ్య, మేడ్చల్ ఏఎంసీ డైరెక్టర్ బాల్‌రెడ్డి, ప్రభుగౌడ్, గోపాల్ యాదవ్, శ్రీనివాస్, వెంకటరెడ్డి, పాండుముదిరాజ్, వెంకట్‌గౌడ్, శ్రీనివాస్, మురళీగౌడ్ ఉన్నారు.

కాప్రాలో బోరు బండి సీజ్



నవతెలంగాణ-కాప్రా

కాప్రా మండల పరిధిలోని గౌడపురి కాలనీలో అక్రమంగా బోర్ డ్రిల్లింగ్ చేస్తున్న బాలాజీ బోర్ వెల్స్ బోరు బండిని కాప్రా మండల రెవెన్యూ అధికారులు శుక్రవారం సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎవరైనా కాప్రా మండల పరిధిలో అక్రమంగా బోర్లు డ్రిల్లింగ్ చేస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో సుచరిత, ఆర్ఐ సాయి, రెవెన్యూ అధికారులు హెచ్చరించారు.

నీటి సమస్య లేకుండా పరిష్కరిస్తాం



- ఘట్కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ పావనీ జంగయ్య యాదవ్

నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో నీటి సమస్యలు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోనున్నట్టు ఘట్కేసర్ మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పవన్ జంగయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని గణపూర్ పక్కి టకియాలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ గణపూర్ పక్కి టక్కియా గ్రామంలో కొద్ది రోజులుగా హెచ్ఎండీఏకు సంబంధించిన వాటర్ పైప్‌లైన్ లీకేజీ కావడంతో మరమ్మతులు చేయించినట్టు తెలిపారు. అక్కడి ప్రజలు మంచి నీటి సమస్య ఉందని తెలపడంతో అతి త్వరలో మంచి నీటి బోర్ వేపిస్తానని, విద్యుత్ సమస్యలు లేకుండా చేస్తానని వారికి హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో ప్రతి వార్డు అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణపూర్ మాజీ సర్పంచ్ రూప్‌సింగ్, మాజీ ఉప సర్పంచ్ వేముల పరమేష్ గౌడ్, స్థానిక నాయకులు ఉన్నారు.

లక్ష్మారెడ్డికి మేకల రాము యాదవ్ పరామర్శ

- రూ.15 వేల ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

వాకింగ్‌కు వెళ్లి మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని సఫిల్ గూడ రైల్వే స్టేషన్ వద్ద ప్రమాదవశాత్తు కిందపడి గాయాలపాలైన ఆంధ్రజ్యోతి విలేకరి లక్ష్మారెడ్డిని బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్ శుక్రవారం ఈసీఐఎల్‌లోని సూర్య ఆర్థోపెటిక్ ఆస్పత్రిలో పరామర్శించారు.ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని రూ. 15 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నేత శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

నవతెలంగాణ - చర్లపల్లి

మల్లాపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని 33/11కేవీ నోమా ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4.30 వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని మల్లాపూర్ అసిస్టెంట్ ఇంజనీర్ కె.నాగ రాజు శుక్రవారం ఒక ప్రకటన తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు చాణిక్య నగర్, సూర్యా నగర్, గోకుల్ నగర్, చాణిక్యపూరి, మోడీ వెంచర్స్, చండియా నగర్, బాబా నగర్‌లో విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నట్లు తెలిపారు.

ట్రాఫిక్‌తో ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలి



- కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి
- రోడ్డుకు ఇరువైపులా పరిశీలన

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ట్రాఫిక్‌తో ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని వినాయక నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. డివైడర్ మధ్యలో ప్రజలు దాటుటకు ఇచ్చిన గ్యాప్ వెడల్పు పెంచాలని, రంబుల్ స్ట్రిప్స్ (స్పీడ్ బేకర్స్) రోడ్డు డేట్ వద్ద ఇరువైపులా వేసేలా చూడాలని ట్రాఫిక్ సీఐ నరసింహకు సూచించారు. వాయుపూరి బస్‌స్టాండ్ ఎదురుగా ఉన్న మెయిన్‌రోడ్డు దాటడానికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే ట్రాఫిక్ సీఐతో కలిసి మెయిన్ రోడ్డును పరిశీలించారు. వాయుపురి సుమంగళి ఫంక్షన్ హాల్ లైన్‌లో అక్కడున్న మెకానిక్ షాప్స్ వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలగడంతో ఆర్టీసీ బస్సులకు ఇబ్బంది కలుగుతుందని ఆర్టీసీ అధికారులు కార్పొరేటర్‌కు తెలిపారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ అక్కడ ఇల్లీగల్‌గా పార్క్ చేసిన వాహనాలను తొలిగించాలని ట్రాఫిక్ సిబ్బందికి సూచించారు. అనంతరం కాకతీయనగర్ గౌరి శంకర్ అపార్టుమెంట్స్ మెయిన్ రోడ్డులో ట్రాఫిక్ సమస్యతో తరచూ యాక్సిడెంట్స్ అవుతున్నాయని సీఐతో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ట్రాఫిక్‌తో ప్రజలకు సమస్యలు లేకుండా చూడాలని కోరారు. సమస్యలపై వెంటనే స్పందించిన ట్రాఫిక్ సిబందికి కార్పొరేటర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అధ్యక్షులు ఓం ప్రకాష్, మల్లేష్ యాదవ్, సాయి సురేష్ , శ్రీకాంత్, వెంకటేష్ , జగదీష్ చారీ, పంజా శ్రీనివాస్, స్థానిక కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఎరోటిక్ వాల్వ్ రీప్లేస్మెంట్..

గుండె శస్త్రచికిత్స విజయవంతం



నవతెలంగాణ-సిటీబ్యూరో

గుండె మార్పిడి నిర్వహించాల్సిన పేషెంట్‌కు సవాళ్లతో కూడిన అత్యధిక ప్రమాదకరమైన ఎరోటిక్ వాల్వ్ రీప్లేస్మెంట్ గుండె శస్త్రచికిత్సను మెడికవర్ హాస్పిటల్ వైద్యులు విజయవంతంగా నిర్వహించి రోగి ప్రాణాలను కాపాడారు. బీహార్‌కు చెందిన 59 ఏండ్ల ఓం ప్రకాశ్ ప్రసాద్ తీవ్రమైన గుండె వైఫల్యంతో బాధపడుతూ వివిధ హాస్పిటల్స్‌లో చికిత్స పొందారు. ఆయనకు లోఫ్లో, లో గ్రాడియెంట్ ఎరోటిక్ స్టెనోసిస్ అనే అరుదైన గుండె సమస్య నిర్ధారించబడింది. అందరికీ హార్ట్ పంపింగ్ కెపాసిటీ 65శాతం ఉండాలి, కానీ ఈ పేషెంట్‌కు కేవలం 19శాతం మాత్రమే ఉన్నది. 20లోపు ఉంటే గుండె మార్పిడి చేయాలి కానీ అతనికి ఎరోటిక్ వాల్వ్ మార్పిడి శస్త్రచికిత్స చేసి ప్రాణాలను కాపాడారు. బేగంపేట మెడికవర్ హాస్పిటల్స్‌లోని సీటీవీఎస్ డాక్టర్ సుధీర్‌ను పేషెంట్ సంప్రదించగా, వివిధ పరీక్షలు నిర్వహించారు. అక్టోబర్ 23వ తేదీన పేషెంట్‌కు ఎరోటిక్ వాల్వ్ రీప్లేస్‌మెంట్ (వాల్వ్ మార్చడం) శస్త్రచికిత్స నిర్వహించారు. 7 రోజులు ఐసీయూలో చికిత్స పొందిన తర్వాత క్రమంగా పేషెంట్ ఆరోగ్యం మెరుగు పడిన తర్వాత పదో రోజు రోగిని డిశ్చార్జ్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సాకేత్ మాట్లాడుతూ అన్ని విభాగాలు అనేస్తేషియా, ఆపరేషన్ తర్వాత కార్డియాక్ ఐసీయూ శ్రద్ధ, ఫిజియోథెరపీ, పోషకాహార విభాగం అన్ని పేషెంట్ త్వరగా రికవరీ అవ్వడంలో ప్రత్యేక పాత్రను పోషించారన్నారు. సెంటర్ హెడ్ రాజ్ కుమార్ మాట్లాడుతూ అత్యాధునిక సదుపాయాలు, పరికరాలు అనుభవజ్ఞులైన డాక్టర్స్ బృందం వల్లనే ఇలాంటివి సాధ్యపడుతాయన్నారు. అనంతరం డాక్టర్స్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సీటీవీఎస్ సర్జన్ డాక్టర్ సుధీర్, కార్డియాలజిస్ట్ డాక్టర్ సాకేత్, అనస్థీషియాలజిస్ట్ డాక్టర్ మానస, మెడికల్ సూపరింటెండెంట్ అభిలాష్ పాల్గొన్నారు.

ఒత్తిడి విశ్వవ్యాప్తం : ఆశా దీదీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

అసఫ్ జాహీ రాజ వంశానికి చెందిన 9వ నిజాం రౌనక్ యార్ ఖాన్ శాంతి సరోవర్ అకాడమీ ఫర్ ఎ బెటర్ వరల్డ్, "యాన్ ఈవినింగ్ ఆన్ స్ట్రెస్ డిటాక్స్" పేరుతో ఒక పరివర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రత్యేక సమావేశంలో ఢిల్లీ నుంచి ప్రేరణాత్మక నాయకురాలు ఆశా దీదీని ఆహ్వానించారు. మానసిక శ్రేయస్సు కోసం అంతర్గత పరిష్కారాలను వెలికితీసేటప్పుడు ఒత్తిడి నివారించడంపై దృష్టి పెట్టారు. ఆశా దీదీ స్ఫూర్తిదాయకమైన సెషన్‌ను అందించారు. ఒత్తిడి బహుముఖ స్వభావాన్ని-శారీరక, మానసిక, భావోద్వేగ పరిమాణాలను కలిగి ఉంటుంది. ఆమె ఒత్తిడి అనే భావనను వ్యక్తిగత ఎదుగుదలకు సవాలుగానూ, అవకాశంగానూ వివరించింది. నిశ్చలత, ప్రతిబింబంతో సంప్రదించినప్పుడు ఒత్తిడి తెలియజేసే ముఖ్యమైన సందేశాలను వివరించారు. ప్రతి గొప్ప వ్యక్తి సవాళ్లను ఎదుర్కొంటారనీ, ఒత్తిడి అనేది విశ్వవ్యాప్తం అని ఆశా దీదీ పేర్కొన్నారు. "ధ్యానం స్వీకరించడం, సానుకూల ఆలోచనను పెంపొందించడం ద్వారా, మనం జీవితంలోని అడ్డంకులను నావిగేట్ చేయవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో శాంతి సరోవర్ డైరెక్టర్, బికె సెంటర్స్, హైదరాబాద్ ఇన్‌చార్జి, అజయ్ మిశ్రా, తెలంగాణ మాజీ అదనపు ప్రధాన కార్యదర్శి, బ్రహ్మకుమారీస్ ఆర్గనైజేషన్‌లోని ఇతర ప్రముఖ సభ్యులు హాజరై, ఒత్తిడి నిర్వహణపై తమ అంతర్దృష్టిని అందించారు.

అన్నదానం ప్రారంభించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి





నవతెలంగాణ - చర్లపల్లి

శివుడి అనుగ్రహం అందరి మీద ఉండాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మల్లాపూర్‌లోని శ్రీ నందీశ్వరాలయంలో కార్తీకమాసం అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నందీశ్వరాలయంలో ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, హెచ్‌బీ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, అన్నప్రసాద దాతలు వాస్పరి శ్రీనివాస్ కృష్ణవేణి, జోగు రమేష్ విజయలక్ష్మి, జోగు వెంకటేష్ వర్మ, శ్రీ నందీశ్వరాలయ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్షర ఇంటర్నేషనల్ స్కూల్‌లో చిల్డ్రన్స్‌డే



నవతెలంగాణ-కాప్రా

నేటి పిల్లలే రేపటి నవ భారత నిర్మాతలని, వారి బంగారు భవిష్యత్తు కోసం మనమంతా కలిసి పనిచేద్దామని, బాలల శ్రేయస్సే లక్ష్యంగా కృషి చేద్దామని అక్షర విద్యాసంస్థల సీఈఓ మదన్ మోహన్ రావు అన్నారు. డాక్టర్ ఏఎస్‌రావు నగర్‌లోని అక్షర ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులకు దేశభక్తి గీతాలు, ఉపన్యాస, వ్యాసరచన, చిత్రలేఖనం, వంటి పలు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం బహుమతులు ప్రదానం చేశారు. వివిధ పోటీల్లో పాల్గొన్న తమ పిల్లలను చూసి విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. అంతకుముందు సాంస్కృతిక వేషధారణలో బాలలు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రితిక, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గౌతమ్ నగర్ డివిజన్‌లో బోరు రిపేరు



- పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నేతలు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని జేఎల్ఎస్ నగర్‌లో శిథిలావస్థలో ఉన్న బోర్ రిపేర్ పనులను కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎప్పటినుంచో బోరు రిపేర్‌కు వచ్చిందని తెలిపారు. సమస్యను స్థానికుల ద్వారా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకుపోగా శుక్రవారం మైనంపల్లి ఆదేశాల మేరకు శిథిలావస్థలకు చేరిన బోర్ పంపులు రిపేర్ పనులు ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మల్కాజిగిరి బీ బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, గౌతమ్ నగర్ డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్, నాయకులు ఎండీ ఫరీద్, జన్నయ్య, ప్రభాకర్, పరమేష్, పాండన్న, బాలరాజు యాదవ్, పీవీ సత్యనారాయణ, నాగరాజు, లక్ష్మణ్, సాయి శేఖర్, గౌతమ్, స్థానిక కాలనీ వాసులు, పాల్గొన్నారు.

ఐలాండ్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





నవతెలంగాణ-అల్వాల్

వైకుంఠ చతుర్దశి సందర్భంగా రాంనగర్‌లోని సాయిబాబా మందిరంలో ఐలాండ్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని స్థానిక కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, ఆలయ చైర్మెన్ బబ్లుతో కలిసి ప్రారంభించారు. భక్తులు ఈ శిబిరంలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు కార్పొరేటర్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ కృష్ణకాంత్, అరవింద్, ఆలయ అర్చకులు శ్రీధర్, సందీప్, లక్ష్మక్క, ప్రేమ్ కుమార్, దశమంతరెడ్డి తదితరులు ఉన్నారు.

పిల్లలు ట్రాఫిక్ సిగ్నల్స్ గౌరవించి

ఫుట్ పాత్‌పైన నడవడం అలవర్చుకోవాలి

- కార్పొరేటర్ శ్రవణ్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

పిల్లలు ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించి, ఫుట్‌పాత్ పైన నడవడం, రాష్ డ్రైవింగ్ కాకుండా, జాగ్రత్తగా నడవడం వంటివి ఇప్పటినుంచే అలవర్చుకోవాలని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ కోరారు. చిల్డ్రన్స్ డే సందర్భంగా మల్కాజిగిరి వెస్ట్ శ్రీకృష్ణ నగర్‌లోని కమ్యూనిటీ హాల్‌లో గురువారం సాయంత్రం కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ డే కార్యక్రమానికి ముఖ్యతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పిల్లలు ట్రాఫిక్‌పై, రోడ్డు సేఫ్టీ పైన ఇచ్చిన ఉపన్యాసానికి అభినందించారు. ట్రాఫిక్‌పై చిల్డ్రన్స్ డే రోజు చర్చించడం అభినందనీయమని కార్పొరేటర్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, శ్రీనివాస్, రాము, లక్ష్మణ్, శశాంక్, పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు బూత్ అధ్యక్షులతో సమావేశం



నవతెలంగాణ-నేరేడ్ మెట్

క్రియాశీలక సభ్యత్వమును ప్రతి ఒక్కరూ పూర్తి చేయాలని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ పిలుపునిచ్చారు. బీజేపీ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు బూత్ అధ్యక్షులతో శుక్రవారం కార్పొరేటర్ కార్యాలయంలో మౌలాలి డివిజన్ వర్క్ షాప్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు అనిపెద్ది సాయిబాబు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యతిథిగా మాజీ కౌన్సిలర్ నరసింహ గౌడ్ హాజరై మాట్లాడుతూ.. డివిజన్‌లో క్రియాశీలక సభ్యత్వం 25 మందికి పైగా చేయటం మిగిలిన వారు కూడా క్రియాశీలక సభ్యత్వానికి దగ్గరలో ఉండటం ప్రశంసనీయమన్నారు. అనంతరం మౌలాలి డివిజన్ అధ్యక్షులు సాయిబాబు మాట్లాడుతూ.. నవంబర్ 24వ తేదీ వరకు పూర్తి చేసి 25 వ తేదీలోపు జిల్లా కమిటీకి వివరాలు ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర మాజీ అధ్యక్షులు భాను ప్రకాష్, మల్కాజిగిరి పార్లమెంట్ కన్వీనర్ ఆర్కే శ్రీనివాసరావు, నాయకులు మహిపాల్ రెడ్డి, నాయకులు శేఖర్ యాదవ్, జగదీష్ యాదవ్, మురళి, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగారావు, యాదగిరి, కిరణ్ యాదవ్, డివిజన్ ఉపాధ్యక్షులు ఫణిందర్ రావు తదితరులున్నారు.

ఆలయాల్లో కార్తీక మాస శోభ..











- కీసరగుట్ట, చీర్యాల లక్ష్మీనృసింహ్మ స్వామి దర్శనానికి భారీగా తరలివచ్చిన భక్తులు

నవతెలంగాణ-కీసర

కీసరగుట్ట శ్రీరామలింగేశ్వర స్వామి, చీర్యాల లక్ష్మీ నృసింహ్మ ఆలయాల్లో కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు భారీగా తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ఉదయం నుండి నగరంలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున్న క్యూ లైన్‌లల్లో నిల్చోని స్వామిదర్శించుకున్నారు. ఆలయం ఎదురుగా ఉన్న శివలింగాలకు అభిషేకాలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. చీర్యాల లక్ష్మీనృసింహ్మ ఆలయంలో భక్తులు సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొని మొక్కులు చెలించుకున్నారు. ఈ కార్యక్రమంలో కీసరగుట్ట ఆలయ చైర్మెన్ తటాకం నాగలింగం శర్మ చీర్యాల లక్ష్మీ నృసింహ్మ స్వామి ఆలయ చైర్మెన్ మల్లారపు లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి ప్రత్యేక పూజలు

నేరేడ్‌మెట్‌లో..

కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం లల్వానీ నగర్ లోని ఆంజనేయస్వామి దేవాలయంలో కార్పొరేటర్ రాజ్యలక్ష్మి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో కార్తీక దీపారాధన చేశారు. అనంతరం ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్మించిన నూతన హాల్‌ను కార్పొరేటర్ కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్తీక దీపం పరమేశ్వరుడి స్వరూపంగా, ఈ దీప కాంతులు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని మహా శివున్ని వేడుకున్నట్లు తెలిపారు. ప్రజలందరికీ కార్తీక పౌర్ణమి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ గోపాల్, మధులేటి, నరేష్, ఉమకంత, కృష్ణ, కృష్ణమూర్తి, నాగార్జున, పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ దంపతులు

కార్తీక పౌర్ణమి సందర్భంగా భరత్ నగర్ లోని అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో శుక్రవారం మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరికీ ఆయురారోగ్యాలతో పాటు, సకల సౌభాగ్యాలను ప్రసాదించాలని ఆ పరమశివుని వేడుకున్నట్లు తెలిపారు.

కాప్రాలో..

ఉప్పల్ నియోజకవర్గం మీర్‌పేట్-హౌసింగ్ బోర్డ్ డివిజన్ నర్సింహా నగర్ కాలనీలో నిర్వహించిన శ్రీఅఖండ హరి పూజలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

శామీర్‌పేట్‌లో ఘనంగా కార్తీక పౌర్ణమి పూజలు

శామీర్‌పేటలో..

కార్తీక పౌర్ణమి సందర్భంగా తూంకుంట మున్సిపాలిటీ, శామీర్ పేట, మూడుచింతలపల్లి మండలాల్లోని శివాలయాల్లో ఆలయ పూజారులు శివ లింగానికి అభిషేకం చేసి కార్తీక పౌర్ణమి పూజలు ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. మహిళ భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి కార్తీక దీపాలు వెలిగించారు. కాగా తూంకుంట మున్సిపల్ కేంద్రంలోని గాయత్రీ మహాక్షేత్రంలో మహర్న్యాస రుద్రాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వి ఎల్ఎస్ మూర్తి, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్, యంసాని శ్రీనివాస్ తదితర భక్తులు పాల్గొన్నారు.



11
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
శనివారం | నవంబర్ 16, 2024 | www.navatelangana.com

ఈఎన్‌టీ ఆస్పత్రిలో ఘనంగా బాలల దినోత్సవం



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

కోఠిలోని ఈఎన్‌టి ప్రభుత్వ ఆస్పత్రిలో కాక్లియర్ ఇంప్లాంట్ పిల్లల బాలల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కర్ణన్ ఐఏఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొని, బధిరుల పిల్లలు మామూలుగా మాట్లాడటం చూసి చాలా ఆశ్చర్యపోయారు. వారందరితో సంతోషంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను చూసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆనంద్ ఆచార్య, ఆడియాలజిస్ట్ డాక్టర్ వీణా, ప్రొఫెసర్ డాక్టర్ కరుణ, ఈఎన్‌టిఆఫ్ ప్రొఫెసర్ డాక్టర్ శంకర్, డాక్టర్ నాగరాజ్ ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ శేఖర్, చారి మర్యదపూర్వకంగా కలిసారు. నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ఘనంగా బాలల సాంస్కృతికోత్సవం



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

తెలంగాణ సారస్వత పరిషత్తులో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నిర్వహించిన కోడూరు శాంతమ్మ స్మారక బాలల సాంస్కృతికోత్సవం అరుదైన దృశ్యాలను ఆవిష్కరించింది. ఒకవైపు ఏకపాత్రాభినయాలు, గీతాలాపనలు, మరోవైపు వ్యాసరచన, పుస్తక సమీక్షా రచన, వక్తృత్వ పోటీలతో పరిషత్తు ప్రాంగణం ప్రతిధ్వనించింది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 100కు పైగా ఉన్నతపాఠశాలలకు చెందిన సుమారు 1200 మంది విద్యార్థులు వివిధ అంశాల్లో పోటీపడ్డారు. తొలుత వచన కవిత్వం, పద్య కవిత్వం, కథ, చిత్రలేఖనం పోటీలకు రచనల్ని ఆహ్వానించగా 1120 ఎంట్రీలు వచ్చాయి. శుక్రవారం అప్పటికప్పుడు శీర్షికలు ప్రకటించి వ్యాసరచన, వక్తృత్వం, సమీక్షారచన, ఏకపాత్రాభినయం, పాటల పోటీ నిర్వహించగా 150 మంది పాల్గొన్నారు. బాలల్లో ప్రతిభకు లోటు లేదని ఈ పోటీలు రుజువు చేశాయి. సాయంత్రం బహుమతి ప్రదానోత్సవానికి విచ్చేసిన విద్యార్థులతో డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరం కిటకిటలాడింది. పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో శాంతా వసంతా ట్రస్టు అధ్యక్షులు పద్మభూషణ్ డాక్టర్ కేఐ వరప్రసాదరెడ్డి ముఖ్యఅతిథిగా, తెలంగాణ ప్రభుత్వపూర్వ సలహాదారు డాక్టర్ కె.వి రమణాచారి విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. డాక్టర్ వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. యాంత్రికత పెరిగిపోతున్న ఈ కాలంలో ఆలోచనలు కలిగించే ఇటువంటి కార్యక్రమాల ద్వారా బాలల్లో సృజనాత్మకత పెరిగి ఉత్తమ సమాజ నిర్మాణానికి దోహదం కలుగుతుందని అన్నారు. ఆచార్య శివారెడ్డి మాట్లాడుతూ.. బాలల వ్యక్తిత్వ వికాసానికి కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్న సాహిత్య సాంస్కృతిక ఉత్సవాలకు విశేషమైన స్పందన వస్తున్నదని అన్నారు. 80 సంవత్సరాల చరిత్ర కలిగిన తెలంగాణ సారస్వత పరిషత్తు ఇప్పుడు కొత్త మలుపు తీసుకుని భావి రచయితలను, కళాకారులను రూపొందించే కార్యక్రమాలు చేపడుతున్నదని డాక్టర్ రమణాచారి అన్నారు. పరిషత్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె.చెన్నయ్య స్వాగతోపన్యాసం చేస్తూ బాలల సమీకృత వ్యక్తిత్వ వికాస కోసం పలు ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంగీతాన్ని గురించి కలగా కృష్ణమోహన్, నాట్యకళను గురించి డాక్టర్ సుమిత్రా పార్థసారథి, నాటక కళను గురించి డాక్టర్ జె.విజయ్ కుమార్జీ తదితరులు ప్రసంగించారు. బాలల ప్రతిభా వంతులు అనే ప్రత్యేక సదస్సులో 11 ఏళ్ల బాలిక రెండు శతకాలు రచించి రెండు అష్టావధానాలు చేసిన లక్ష్మి అహల మొదలైన బాలలు తమ విశేషాలు వివరించారు. 75 మందికి పైగా 500 రూపాయలు నగదు బహుమతులు, జ్ఞాపిక, 85 మంది కి పైగా ప్రత్యేక ప్రశంస, జ్ఞాపిక, ఇతరులకు పాల్గొన్నట్టు ధృవీకరణ పత్రాలను అందజేశారు. ప్రముఖ బాలసాహితీవేత్త గరిపెల్లి అశోక్ కార్యక్రమ సమన్వయం చేశారు. పలువురు బాల సాహిత్య వేత్తలు పాల్గొన్నారు.

బిర్సా ముండా స్ఫూర్తితో పోరాటాన్ని కొనసాగిద్దాం



- గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.ధర్మనాయక్

నవతెలంగాణ-ధూల్ పేట్

బిర్సా ముండా స్ఫూర్తితో పోరాటాన్ని కొనసాగించాలని గిరిజన సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం.ధర్మనాయక్ అన్నారు. గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఫలక్నామా రవీందర్ నాయక్ నగర్ బస్తీలో నిర్వహించిన బిర్సా ముండా జయంతి ఉత్సవాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని చిత్ర పటానికి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొదటి తరం ఉద్యమంలో బిర్సా ముండా పోరాట స్ఫూర్తిని తీసుకొని భారతదేశంలో ఉన్నటువంటి గిరిజన హక్కులను కాపాడుకోవడం కోసం గిరిజనులు ఐక్యమవ్వాలన్నారు. బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్నటువంటి గిరిజన వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలన్నారు. దేశంలో ఉన్నటువంటి హక్కులను గిరిజనులకు దూరం చేసే కుట్ర జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో జల్, జంగల్, జమీన్ హమారా అనే నినాదంతో పోరాట చేసిన బిర్సాముండా నేటికీ గిరిజనులకు అందకుండా పోతున్నదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో గిరిజనుల ఓట్లను తీసుకుని వారి సమస్యలను పరిష్కరించడంలో కాలయాపన చేస్తున్నారన్నారు. బిర్సా ముండా స్ఫూర్తిని తీసుకొని తమ హక్కుల కోసం తమ సంక్షేమ ఫలాల కోసం రాజ్యాంగం కల్పించినటువంటి చట్టాలను అమలు చేయించుకోవడంకై ప్రయత్నం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వి.రామ్ కుమార్ నాయక్, సిఐటీయూ జిల్లా కార్యదర్శి ఎస్.కిషన్ నాయక్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఏ.కృష్ణ, గిరిజన సంఘం నాయకులు నరేందర్ నాయక్, శ్రీను, ఆంజనేయులు, జాను, రాము, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో వ్యాసరచన పోటీలు



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

అఫ్జల్ గంజ్ రాష్ట్ర కేంద్ర గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం రెండవ రోజు పాఠశాల విద్యార్థులకు తెలంగాణ ఉద్యమం అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. కళాశాల విద్యార్థులకు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కీలకమైన ఉద్యమకారుల గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఓరియంటల్ మాణి స్క్రిప్స్ లైబ్రరీ డైరెక్టర్ సుబ్బారావు, పౌర గ్రంధాలయం అసిస్టెంట్ డైరెక్టర్ నరసింహులు, చీఫ్ లైబ్రేరియన్ పీజీవి రాణి, గెజిటెడ్ లైబ్రేరియన్ శ్రీ0పర్ణ, గ్రేడ్ వన్ ఆఫీసర్ కేసరి హనుమాన్, లైబ్రరీ అధికారులు తదితరులు పాల్గొన్నారు. విజేతలైన విద్యార్థులకు 20వ తేదీన బహుమతులు, సర్టిఫికెట్లు అందజేయనున్నారు.

'నాయి బ్రాహ్మణులు రాజకీయంగా ఎదగాలి'



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ప్రభుత్వ నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు రాష్ట్రంలో ఉన్న నాయి బ్రాహ్మణులు అందరూ సహకరించాలని మాజీ టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా గౌరవ అధ్యక్షులు, నాయి బ్రాహ్మణ నాయకుడు సిహెచ్ వెంకటేష్ నాయి అన్నారు. శుక్రవారం కోఠిలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో 33 జిల్లాల్లో ఉన్న నాయి బ్రాహ్మణులు తమ ఇంటికి వచ్చే సర్వే అధికారులకు తమ కులం పేరు నాయి బ్రాహ్మణ, (సబ్ కాస్ట్ మంగలి) అని చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ క్షౌవర వృత్తి చేసే వారైనా, ఉద్యోగస్తులైన, సన్నాయి వాయించే వారైనా, కళ్యాణ కట్టల్లో పనిచేసేవారైనా ప్రతి ఒక్కరూ మన కులం మంగలి అని చెప్పుకోవడం వల్ల రాష్ట్రంలో మన జనాభా ఎంత ఉందో ప్రభుత్వానికి తెలుస్తుందని చెప్పారు. జనాభా సంఖ్య తెలవడం వల్ల మనకు రాజకీయ అవకాశాలు వస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరూ సమగ్ర కుటుంబ సర్వేకు సహకరించాలన్నారు. సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయంగా మనం ఎదుగువచ్చని పేర్కొన్నారు.

ఘనంగా గురునానక్ దేవ్ జయంతోత్సవాలు



నవతెలంగాణ-ధూల్ పేట్

గురునానక్ దేవ్ 555వ జయంతోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఏర్పాటు చేసిన విశాల్దావాన్ ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. విశాల్దావాన్ ఉత్సవాలకు నగరం నుంచే కాకుండా ఇతర జిల్లాలనుంచి పెద్ద ఎత్తున్న సిక్కులు కుటుంబసమేతంగా తరలివచ్చారు. గురునానక్ జయంతి ఉత్సవ విశాల్ దీవాన్లో గుర్బానీకీర్తనలను భక్తి శ్రద్ధలతో ఆలపించారు. పంజాబ్ గోల్డెన్ టెంపుల్‌కు చెందిన బాయ్ లాక్వేదంర్సింగ్, బాయ్ అమ్రిత్సింగ్బే, బాయ్ చరణ్ జిత్ సింగ్, బిల్దేవ్ సింగ్, హర్విందర్సింగ్ నగర కీర్తనలు ఆలపించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఇతర రాష్ట్రాల నుంచి తరలి వచ్చిన సిక్కులు పవిత్ర గ్రంథంను దర్శించుకున్నారు. ప్రభంధక కమిటీ ప్రతినిధులు ఎస్.బలేవ్సింగ్ బగ్గా, సత్య వేందర్సింగ్, జప్పాల్సింగ్, జోగేందర్సింగ్ ముఖ్రాల్. ఎస్.జగన్మోహన్సింగ్, హరిప్రీత్సింగ్, తదితరులు పాల్గొన్నారు. కాగా గ్రేటర్ హైదరాబాద్ మహానగరపాలక సంస్థ మేయర్ గద్వాల విజయలక్ష్మి వివిధ పార్టీలకు చెందిన నాయకులు తరలి వచ్చి గురుగ్రంథ్ సాహెబ్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

ప్రభుత్వాలను దించే సత్తా విద్యార్థులకుంది



- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య

నవతెలంగాణ-అంబర్‌పేట

విద్యార్థులను విస్మరిస్తే.. ప్రభుత్వాలను దించే సత్తా విద్యార్థులకుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. నాలుగు రోజుల్లో విద్యార్థుల ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలని, స్కాలర్షిప్స్ పెంచాలని లేని పక్షంలో విద్యార్థి ఉద్యమాన్ని ఆపడం ఎవరి తరం కాదని అన్నారు. బీసీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ అధ్యక్షతన శుక్రవారం కాచిగూడలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 16వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా కాలేజీ విద్యార్థులు తరగతులను బహిష్కరించి చేపట్టిన కలెక్టరేట్లు, ఆర్డీఓ, తహశీల్దార్ కార్యాలయాల ముట్టడిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇందుకు కళాశాలల యాజమాన్యాలు కూడా పూర్తి స్థాయిలో సహకారం అందించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 11 నెలలు గడుస్తున్నా ఇంతవరకు స్కాలర్షిప్స్, ఫీజులకు ఒక్క రూపాయి కూడా బడ్జెట్ ఇవ్వలేదన్నారు. రూ.14 లక్షల మంది విద్యార్థులకు స్కాలర్షిప్స్ ఇవ్వడానికి రూ.4వేల కోట్లు బడ్జెట్ కేటాయించడం లేదన్నారు. నిధులు లేవంటూనే విద్యార్థులకు స్కాలర్షిప్స్ చెల్లించకుండా కొందరు కాంట్రాక్టర్లకు వేలకోట్ల బిల్లులు ఎలా చెల్లిస్తున్నారని ప్రశ్నించారు. అప్పులు, ఆదాయం, ఖర్చులపై ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఫీజు బకాయిలు, స్కాలర్షిప్స్ కోసం ఎదురుచూస్తున్న 14 లక్షల మంది విద్యార్థులు ఒకేసారి రోడ్లపైకి వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ప్రభుత్వం అర్థం చేసుకోవాలని సూచించారు. నీలం వెంకటేష్, ఆళ్ళ రామకృష్ణ. జి.అనంతయ్య, తంగెళ్లముడి నందగోపాల్, సి. రాజేందర్, మోది రాందేవ్, ఉదయ్, వీరన్న, రవికుమార్, కట్ట లింగస్వామి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయం, శాంతి కోసం ముస్లింలు గళమెత్తాలి



- సాదతుల్లా హుస్సేనీ

నవతెలంగాణ-ధూల్ పేట్

న్యాయం, శాంతి స్థాపన కోసం ముస్లింలు ముందుకు రావాలని జమాఅతె ఇస్లామీ హింద్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదతుల్లా హుస్సేనీ పిలుపునిచ్చారు. హైదరాబాద్ పహాడీ షరీఫ్‌లోని హుడా గ్రౌండ్‌లో జరిగిన జమాఅతె ఇస్లామీ హింద్ అఖిల భారత సదస్సులో సంస్థ సభ్యులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ప్రస్తుత ప్రపంచంలోని నైతిక, ఆధ్యాత్మిక, సామాజిక, రాజకీయ, ఆర్థిక సమస్యలపై మాట్లాడారు. సభ్యులకు వారి బాధ్యతలను గుర్తు చేస్తూ.. శాంతియుత, న్యాయవంతమైన సమాజాన్ని నిర్మించాలంటే, మనకు ఉన్నతమైన నైతిక స్వభావం అవసరమన్నారు. ఈ సమావేశంలో జమాత్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొనడం ఇస్లామీయ ఉద్యమానికి బలం చేకూర్చిందన్నారు. ప్రేరణాత్మక అనుభవాలను పంచుకోవడం, ఉన్నత లక్ష్యాల కోసం త్యాగం, క్రమశిక్షణ అలవర్చుకోవడం, మానసిక, మేధో సామర్థ్యాన్ని సాధించడం, సామూహిక నైతిక బలాన్ని పెంపొందించుకోవడం ఈ సమావేశాల లక్ష్యమని వెల్లడించారు. ఇస్లాం పట్ల సానుకూల ప్రజాభిప్రాయాన్ని ఏర్పరచడానికి గల ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ముస్లింలు, ఇతర వెనుకబడిన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ వారి మధ్య ఐక్యత ఉండాలని దాని ప్రాధాన్యతను నొక్కి చెప్పారు. ప్రస్తుతం ఈ వర్గాలు క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొంటున్నారని.. అయితే కఠినమైన దశలను అధిగమిస్తేనే విజయాలు సొంతమవుతాయని చెప్పారు. పరిస్థితులు ఎంతగా కఠినంగా ఉన్నా చింతించకుండా వాటిని సవాల్‌గా తీసుకొని అధిగమించాలని సూచించారు.

వడ్డీ లేని రుణాలతో.. సమాజానికి జమాఅతె, దాని అనుబంధ సంస్థల కృషిని గురించి జమాఅతె ఇస్లామీ హింద్ సెక్రెటరీ టి.ఆరిఫ్ అలీ ఈ సమావేశంలో వివరించారు. గత 2 సంవత్సరాలలో 8 లక్షలకు పైగా కుటుంబాలు విద్య, ఆరోగ్యం, ఆర్థికంగా లబ్ధి పొందాయి. గత 10 ఏండ్లలో 130కి పైగా మైక్రోఫైనాన్స్ సొసైటీల ద్వారా లక్షలాది కుటుంబాలకు వందల కోట్ల రూపాయలను వడ్డీ లేని రుణాల రూపంలో అందించి వారి జీవితాల్లో పెను మార్పులు తెచ్చామని తెలిపారు. వేలాది మంది అమాయకులకు న్యాయ, ఆర్థిక సహాయం అందిస్తున్నామని వెల్లడించారు.

ప్రజల స్థితిగతులపై ప్రజా సంకల్ప పాదయాత్ర




- టీఆర్ఎస్ (డీ) అధ్యక్షులు నరాల సత్యనారాయణ

నవతెలంగాణ-హిమాయత్ నగర్

తెలంగాణ ప్రజల స్థితిగతులు తెలుసుకోవడానికి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రతి గ్రామంలో పల్లెనిద్ర చేస్తూ ప్రజా సంకల్ప పాదయాత్ర ప్రారంభించినట్లు టీఆర్ఎస్ (డీ) అధ్యక్షులు నరాల సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి గడిచిన 10 ఏండ్లలో తెలంగాణ సంపద అవినీతికి ఆహుతి అయిందని, ప్రజాధనం వ్యర్థమై ప్రజలు కష్టాల పాలు అయ్యారని ఆరోపించారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగం, పేదరికం పెరిగిందని, ఆదాయ అసమానతలు, విపరీతంగా నిత్యవసర ధరలు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల కష్టాలు, విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్, ఆరోగ్యశ్రీ పథకాలు, పెన్షన్ సౌకర్యం, రైతు రుణమాఫీ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళిత బంధు గత ప్రభుత్వం గాలికి వదిలేసిందని విమర్శించారు. గత పది సంవత్సరాల కాలంలో అవినీతి రాజ్యమేలిందని, కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి, విద్యుత్ ఒప్పందంలో అవకతవకలు జరిగాయని, అవినీతి చేసిన అధికారులు ప్రపంచ దేశాలకు పారిపోయారన్నారని తెలిపారు. హైదరాబాద్ రాష్ట్ర రాజధాని భారతదేశంలో ఒక అద్భుతమైన రాజధానని, హైదరాబాద్ రాజధానిని తీసివేస్తే మిగిలిన జిల్లాలలో పరిస్థితి ఎడారి మయంగా గత ప్రభుత్వం మార్చివేసిందని విమర్శించారు. తెలంగాణ కోసం అమరులైన 1,300 మంది విద్యార్థుల ఆత్మబలిదానాలకు, తెలంగాణ మేధావులు, సకల జనుల పోరాటాలకు అర్థమేముందని ప్రశ్నించారు. వీటన్నింటికి కారణమైన గత సీఎం కేసీఆర్ పై, ఆయన చేసిన అవినీతి అక్రమాలపై సీబీఐ విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

బీజేపీ అప్పిల్ కమిటీ సభ్యులుగా శ్రీనివాస్



నవతెలంగాణ-అంబర్‌పేట

బీజేపీ రాష్ట్ర స్థానిక సంస్థల అప్పిల్ కమిటీ సభ్యులుగా, పార్టీ రాష్ట్ర సహ కోశాధికారిగా డాక్టర్ ఓ. శ్రీనివాస్ రెడ్డి నియమితులయ్యారు. ఆయన నియమాకాన్ని బీజేపీ రాష్ట్ర ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎండల లక్ష్మీనారాయణ శుక్రవారం ప్రకటించారు. ఈ సందర్భంగా డీడీ కాలనీలోని తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బీజేపీ పటిష్టత కోసం అంకితభావంతో అందిస్తున్న సేవలను గుర్తించి పార్టీ అదిష్ఠానం తనకు ఈ బాధ్యతలు అప్పగించడం సంతోషంగా ఉందని అన్నారు. బీజేపీ స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నియమ నిబంధనల ప్రకారం జరిగే విధంగా తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. పార్టీ తనపై పెట్టిన నమ్మకాన్ని ఓమ్ము చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలు విజయవంతంగా జరిగేలా కష్టపడతామని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏమైనా విభేదాలు తలెత్తితే వాటిని వెంటనే పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ పదవి ఇచ్చినందుకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి, రిటర్నింగ్ అధికారికి, బీజేపీ సీనియర్ నాయకులు చింత సాంబమూర్తికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

అమాయక ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు



- నాయకులు రాణి రుద్రమ రెడ్డి, గౌతమ్ రావు

నవతెలంగాణ-అంబర్‌పేట

మూసీనది ప్రక్షాళన పేరుతో అమాయక ప్రజలను అనేక ఆవస్థలకు గురి చెయ్యడం సరైంది కాదని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం బీజేపీ నగర కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా.ఎస్.గౌతమ్‌రావుతో కలిసి ఆమె విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఈరోజు సాయంత్రం 4 గంటల నుంచి ఎల్లుండి ఉదయం 9 గంటల వరకు బీజేపీ నాయకులు గోల్నాక డివిజన్‌లో బస చేస్తారని ఆమె పేర్కొన్నారు. గోల్నాక డివిజన్‌లోని తులసి నగర్‌లో కేంద్ర మంత్రి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు గౌతమ్ రావు, శాసన్ నగర్‌లో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్‌వీఎస్-ఎస్ ప్రభాకర్, కమల నగర్‌లో చింతల రామచంద్రారెడ్డి, అంబేద్కర్‌నగర్ లో మాజీ మంత్రి కృష్ణ యాదవ్ బస చేస్తారని రాణి రుద్రమ రెడ్డి వివరించారు. అదేవిధంగా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా.ఎస్. గౌతమ్ రావు మాట్లాడుతూ.. మూసీ నది పరివాహక ప్రాంతంలో నివసించే ప్రజలపై రాష్ట్ర ప్రభుత్వం కక్ష్య సాధిస్తుందని ఆయన ఘాటుగా విమర్శించారు. సబర్మతీ నది ప్రక్షాళనకు 2200 కోట్లు, నమో గంగ నదికు 44 వేల కోట్లు కాగా, మూసీనదిని ప్రక్షాళన చేసేందుకు 1,50,000 కోట్లు ఎందుకోసమని గౌతమ్ రావు ప్రశ్నించారు. మూసీనదిని అడ్డుకుంటే బుల్డోజర్లతో తొక్కించుకొని వెళ్తానని చెప్పిన రేవంత్ రెడ్డి, మేము బస చేసే ప్రాంతాలకు రావాలని ఆయన సవాల్ విసిరారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు అమృత, ఉమా రమేష్ యాదవ్, గోల్నాక డివిజన్ అధ్యక్షులు రవీందర్ గౌడ్, ఓబీసీ మోర్చా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ యోగాను అలవర్చుకోవాలి

- ఉచితంగా ప్రజలకు యోగా శిక్షణ
- సీనియర్ ఆయుర్వేద మెడికల్ ఆఫీసర్ శ్రీనివాసరావు



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ప్రజలు ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను అలవర్చుకోవాలని ఆయుర్వేద పాలి క్లినిక్ సీనియర్ ఆయుర్వేద మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరావు అన్నారు. కింగ్ కోఠి జిల్లా ఆసుపత్రి ఆవరణలో గల ప్రభుత్వ ఆయుర్వేద పాలి క్లినిక్ యోగ సెంటర్‌లో ప్రజలకు ఉచితంగా యోగా శిక్షణ ఏర్పాటు చేశారు. నిత్యం ప్రజలకు వివిధ శారీరక ధృఢత్వంతోపాటు, మానసికంగా కూడా ధృఢంగా ఉండాలంటే యోగా మంచి సాధనమని ఆయన తెలిపారు. ప్రజలు ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోని యోగా ఆవశ్యకత తెలుసు కోని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యోగా నేర్చుకొనుటకు ఎలాంటి డబ్బులు కట్టవలసిన అవసరం లేదన్నారు. యోగ నేర్పడానికి ఒక టీచర్‌ని ఆయుష్ శాఖ నియమించింది అన్నారు. ప్రభుత్వం ఉచితంగా నిర్వహించే యోగా శిక్షణనేర్చుకోవడానికి ప్రతి ఒక్కరు ఉదయం 6 గంటలకే కింగ్ కోఠి ఆసుపత్రిలోనీ యోగ సెంటర్‌కు చేరుకోవాలని గంటపాటు యోగ ఆసనాలు వేయాలని సూచించారు యోగ వల్ల ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనం ఉంటుందని పేర్కొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



- పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు పి.మహేష్

నవతెలంగాణ-ముషీరాబాద్

పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్‌లను విడుదల చేసి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు పి.మహేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం గ్రేటర్ హైదరాబాద్ ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం విద్యానగర్ మార్క్స్ భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం పది నెలలు గడుస్తున్నా నేటికీ విద్యారంగ సమస్యల మీద దృష్టి పెట్టకపోవడం సరైనది కాదన్నారు. విద్యార్థులకు ఇవ్వవలసిన ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్‌లను విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన జాప్యం చేస్తుందన్నారు. దీనితో పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమయ్యే పరిస్థితి ఉందన్నారు. రియంబర్స్మెంట్ రాకపోవడంతో ప్రైవేట్ యాజమాన్యాలు విద్యార్థులను బలవంతంగా ఫీజులు కట్టెల ఒత్తిడి చేస్తూ వేధింపులకు గురి చేస్తున్నాయన్నారు. రియంబర్స్మెంట్ సకాలంలో విడుదల కాకపోవడంతో స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్ మీద ఆధారపడి నడుస్తున్న చిన్న తరహా ప్రైవేటు డిగ్రీ కాలేజీలు మూతకు గురవుతున్నాయన్నారు. ఇప్పటికే ఇంటర్మీడియట్ విద్యావిధానం అంతా కార్పొరేట్ల కబంధహస్తాల్లోకి పోయిందని దీంతో డిగ్రీ విద్య కూడా కార్పొరేట్ల వశమయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే జరిగితే పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు తీవ్రమైన నష్టం వాటిల్లుతుందన్నారు. రాష్ట్రంలో సంక్షేమ గురుకుల హాస్టల్‌లో సమస్యలు పరిష్కరించే నాధుడే కరువయ్యారన్నాడు. హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచామని అంటున్న అవి కూడా సరిపోవని వాటిని డబుల్ చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలో ప్రభుత్వ విద్యాసంస్థలు కళాశాలలు, యూనివర్సిటీలు నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. నగరంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులందరికీ ఉచితంగా బస్సు పాసులను, మెట్రోపాస్‌లను ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించడానికి విద్యార్థులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి కే.శ్రీనివాస్ మాట్లాడుతూ.. సంక్షేమ హాస్టల్‌కు దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి హాస్టల్ సౌకర్యాన్ని కల్పించాలన్నారు. యూనివర్సిటీలలో మౌలిక సదుపాయాలను కల్పించాలని, యూనివర్సిటీ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేకమైన చొరవ చేయాలన్నారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేసి కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడిని అరికట్టాలన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ గ్రేటర్ హైదరాబాద్ నాయకులు ఆసిఫ్, గౌతమ్, హరిజ్ఞ, గణేష్, శరణ్, రహీం, జాహ్నవి, సాయి కృష్ణ, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

కోట నీలిమ తల్లి అంత్యక్రియలు పూర్తి



నవతెలంగాణ-బేగంపేట

కాంగ్రెస్ సనత్ నగర్ నియోజకవర్గం ఇన్‌చార్జి కోట నీలిమ తల్లి అన్నపూర్ణ కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఆమె మృతి పట్ల కాంగ్రెస్ కార్యకర్తలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారంలో ఉన్న కోట నీలిమ నగరానికి వచ్చి తల్లి మృత దేహానికి నివాళులర్పించి తిరిగి గురువారం మహారాష్ట్ర వెళ్లిపోయారు. శుక్రవారం దిల్‌సుఖ్‌నగర్ హిందూ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. కోట నీలిమకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కాంగ్రెస్ కార్యకర్తలు కోరుకున్నారు.



నమో వెంకటేశాయ తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ హైదరాబాద్ ఆధ్వర్యంలో శుక్రవారం హిమాయత్ నగర్ లోని టీటీడీ బాలాజీ భవన్‌లో కార్తీక పౌర్ణమి సందర్భంగా మహాలక్ష్మి అమ్మవారి కుంకుమార్చన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు.500 మంది ముత్తైదువులు పాల్గొని మహాలక్ష్మి అమ్మవారిని ప్రార్థించారు. దేవాలయ ప్రధాన అర్చకులు రాఘవయ్య స్వామి అందరి చేత సంకల్పం పుణ్యాహవాచనం కలశ స్థాపన చేసి మహాలక్ష్మి అమ్మవారి సహస్ర నామాలతో కుంకు మార్చన నిర్వహించారు. టీటీడీ నుంచి మహిళలందరికీ మహాలక్ష్మి అమ్మవారి విగ్రహం, పసుపు కుంకుమ, పూలు, కార్తీకమాసానికి సంబంధించిన పుస్తకాలను అందజేశారు. అనంతరం భక్తులందరికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్తీకమాసంలో పూజతో పాటు వనభోజనంలో పాల్గొన్న తృప్తి కలిగిందని అమ్మవారి కృపకు పాత్రులైనామని సంతోషంగా ఉందని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. నవతెలంగాణ-హిమాయత్ నగర్

సీపీఐ(ఎం) మహాసభలను విజయవంతం చేయండి

- నవంబర్ 30 డిసెంబర్ 1 తేదీల్లో నిర్వహణ
- వెంగళరావు నగర్ డివిజన్‌లోని నగర్ కమ్యూనిటీ హాల్‌లో సభలు
- సీపీఐ(ఎం) సెంట్రల్ సిటీ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

నవంబర్ 30 డిసెంబర్ 1 తేదీల్లో జరిగే సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ 23వ మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) సెంట్రల్ సిటీ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్, జూబ్లీహిల్స్ జోన్ నాయకులు కోరారు. సీపీఐ(ఎం) రహమత్ నగర్ డివిజన్ ఎస్‌పీఆర్ హిల్స్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన సమావేశంలో వారు పాల్గొన్నారు. అనంతరం మీడియా సమావేశంలో పార్టీ నగర సెక్రెటేరియట్ సభ్యులు ఎం వెంకటేష్‌తో కలిసి ఎం శ్రీనివాస్ పాల్గొని మహాసభల వివరాలు తెలియజేశారు. సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ 23వ మహాసభ జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావు నగర్ డివిజన్‌లోని నగర్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించనున్నట్టు తెలిపారు. దేశంలో కార్మికులు, రైతులు, పేదల సమస్యలపై పోరాడుతున్న సీపీఐ(ఎం) పోరాడుతోందని చెప్పారు. రైతులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నల్ల చట్టాలపై ఏడాది పాటు ఢిల్లీలో రైతులు చేపట్టిన ఆందోళనకు సీపీఐ(ఎం) మద్దతుగా నిలిచిందని గుర్తు చేశారు. హైదరాబాద్ సిటీలో పేదలకు ఇండ్ల కేటాయింపులు కోసం, జిల్లా, పట్టణ ప్రజల కోసం నిరంతరం కొట్లాడి అనేక విజయాలు సాధించిందని తెలిపారు. మూసీ నది ప్రక్షాళన చేయాలని కోరుతూ పేదలకు నష్టం లేకుండా వ్యవహరించాలని ప్రభుత్వంపై ఆందోళన చేస్తున్నదని తెలిపారు. నగరంలో సీపీఐ(ఎం) చిన్న శక్తిగా ఉన్నప్పటికీ ప్రజా సమస్యలపై పోరాటంలో ఇతర పార్టీలకు దీటుగా ముందున్నదన్నారు. ప్రతి మూడేండ్లకు ఒకసారి మహాసభలు జరుపుకోవాలని, రాబోయే కాలంలో తమ పార్టీ బలాన్ని కొనసాగించేందుకు నూతన కమిటీని ఎన్నుకుంటుందన్నారు. పార్టీ చేపట్టే పోరాటాలకు, కృషికి అండగా నిలబడాలని ఆర్థికంగా సహకారం అందించాలని ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. పార్టీ జూబ్లీహిల్స్ జోన్ కన్వీనర్ ఆర్ అశోక్, పార్టీ నాయకులు టి. సాయి శేషగిరి రావు ,జాకటి స్వామి, రవీందర్ తదితరులు పాల్గొని పార్టీ నిర్ణయాలను తెలియపరిచారు.


నెలల వ్యవధిలో ముగ్గురు ఇన్‌స్పెక్టర్లు..!

- లాలగూడ పోలీసు స్టేషన్‌లో తరచూ బదిలీలు
- కనీసం సంవత్సరం కూడా పని చేయని ఇన్‌స్పెక్టర్లు..

నవతెలంగాణ-ఓయూ

హైదరాబాద్ నగరంలో ఈస్ట్ జోన్ పరిధిలోని లాలగూడా పోలీసు స్టేషన్‌లో తరుచూ ఇన్‌స్పెక్టర్ల బదిలీలు జరుగుతున్నాయి. బదిలీలపై వస్తున్న స్టేషన్ హౌస్ ఆఫీసర్లు (ఇన్‌స్పెక్టర్లు), ఒక్కరు కూడా కుదుటగా ఒక సంవత్సర కాలం అయిన పని చేయక ముందే బదిలీలయ్యారు. ఇటీవలే పోలీసు స్టేషన్స్ పునరుద్ధరణలో భాగంగా ఈ పోలీసు స్టేషన్ "సీ" గ్రేడ్ లో ఉన్నది. ఈ సంవత్సరం జనవరి 31న కె.మధులత బదిలీ పై వెళ్లారు. ఆమె తరువాత వచ్చిన ఇన్‌స్పెక్టర్ పి.పద్మ కేవలం ఒక నెల రోజులు మాత్రమే పనిచేయగా ఆమె పై సస్పెన్షన్ వేటు పడిన విషయం తెలిసిందే. తరువాత ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ గా వచ్చిన కె.రమేష్ గౌడ్ సుమారు 3 నెలలు పని చేశారు. ఆ తరువాత ఇన్‌స్పెక్టర్ గా వచ్చిన పి.కరుణాకర్ రెడ్డి కేవలం 5 నెలలు పనిచేసి ఈ నెల 11న బదిలీపై వెళ్లారు. ఇక ఇటీవల నూతన ఇన్‌స్పెక్టర్ గా కె.రఘుబాబు ఈ నెల 12న బాధ్యతలు స్వీకరించారు. ఇలా నెలల పరిధిలోనే ఇన్‌స్పెక్టర్‌లు బదిలీలు అవుతుండడంతో అక్కడ పనిచేస్తున్న ఎస్ఐ లు , పోలీసు సిబ్బంది శాఖ పరమైన ఇబ్బంది పడుతున్నట్టు తెలిసింది.





Sl.No	NAME	FROM	TO
1.	Sri V. SREENIVASA REDDY (21-06-2012)	02-06-2014	30-08-2014
2.	Sri R. KARAN KUMAR SINGH	02-06-2015	06-11-2017
3.	Sri M. RAMA KRISHNA	14-01-2018	03-10-2018
4.	Sri G. SRINIVASU	03-10-2018	13-01-2021
5.	Sri K. SREENIVASA REDDY	13-01-2021	30-04-2021
6.	Sri K. RAVI KUMAR	12-05-2021	20-01-2022
7.	Smt K. MADHULATHA	08-03-2022	31-01-2024
8.	Smt PADMA PALLE	05-02-2024	28-03-2024
9.	Sri K.RAMESH GOUD	30-03-2024	20-06-2024
10.	Sri P.KARUNAKAR REDDY	21-06-2024	11-11-2024
11.	Sri K. RAGHU BABU	12-11-2024	

ఎవరు వస్తున్నారో, బదిలీ అవుతున్నారో తెలియని దుస్థితి

మరొక వైపు స్థానికులకు కూడా ఎప్పుడు ఏ ఇన్‌స్పెక్టర్ వస్తున్నారో, ఎప్పుడు బదిలీ అవుతున్నారో అని అయోమయనికి గురవుతున్నారు.

లూప్ లైన్ కంటే లా అండ్ ఆర్డర్ బెటర్ గా

ఈ పీఎస్ కు రావడానికి కొందరు ఇన్స్పెక్టర్స్ సుముఖత వ్యక్తం చేయక పోవడంతో ఎలాంటి రాజకీయ పైరవీలు, లాబీయింగ్ లేని వారే ఇక్కడికి ఇన్‌స్పెక్టర్‌లుగా వస్తున్నారని తెలిసింది. కొందరు అయితే సచ్చినోడి పెండ్లికి వచ్చిందే కట్నం అన్న సామెతలా ఎక్కడా ట్రాఫిక్ లేదా , ఇతర కార్యాయలలో అప్రధాన్యత పోస్ట్ , గుర్తింపు లేని చోట, లూప్ లైన్ లో, అటాచ్ మెంట్‌లో పని చేయడం కంటే లా అండ్ ఆర్డర్‌లో ఒక పీఎస్‌లో ప్రస్తుతానికి ఇన్‌స్పెక్టర్‌గా చేద్దాం లే అంటు వస్తున్నట్టు పలువురు అంటున్నారు. హైదరాబాద్ నగరంలో మెట్ట మొదటి సారిగా ఒక మహిళ ఇన్‌స్పెక్టర్‌గా పూర్తిస్థాయిలో 2022 మార్చి 8న కె.మధులత నాటి హోం మంత్రి సమక్షంలో బాధ్యతలు చేపట్టారు. ఇక ఆమె కన్న ముందు పనిచేసిన కె.రవి కుమార్ 8 నెలలు మాత్రమే పని చేయగా, ఆయనకంటే ముందు పని చేసిన కె.శ్రీనివాస రెడ్డి 4 నెలలు, మాత్రమే ఇక్కడ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేశారు. అతి తక్కువ కాలం అంటే నెలల వ్యవధిలో మాత్రమే పనిచేస్తూ బదిలీలయ్యారు. మరోక వైపు ఇక్కడ గత కొన్ని సంవత్సరాలుగా డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ కూడా లేరు. దాంతో ఇక్కడ ఉన్న సిబ్బందిపై మరికొంత పని భారం పడుతోందని వినికిడి.

నేడు కంటోన్మెంట్ డిపోలో డయల్ యువర్ డీఎం

నవతెలంగాణ-కంటోన్మెంట్

సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిపోలో శనివారం సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించినట్టు డిపో మేనేజర్ డి. సుధాకర్ రావు తెలిపారు ప్రయాణికులు వివిధ రూట్లలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు ఏమైనా ఉంటే ఫోన్ నెంబర్ 9959226143 నెంబర్ కు ఫోన్ చేసి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. వివిధ రూట్లలో ప్రయాణికుల ఇబ్బందుల పరిష్కారానికి డైలీ యువర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కంటోన్మెంట్‌కు నష్టపరిహారపు నిధులు మంజూరు

కేంద్ర మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన రామకృష్ణ

నవతెలంగాణ-కంటోన్మెంట్



కంటోన్మెంట్ కు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారపు నిధులు మంజూరు చేసిందని బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ చెప్పారు. శుక్రవారం ఆయన బోర్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నిధులతో కంటోన్మెంట్లో సమగ్ర అభివద్ధికి పనులు చేపడతారన్నారు కంటోన్మెంట్ ప్రాంతంలో కారిడార్ ఏర్పాటు వల్ల పోయిన భూమికి సరిపడా నిధులను కంటోన్మెంట్‌కు ఇవ్వాలని ముఖ్యమంత్రి ప్రధాని నరేంద్ర మోడీ ద్వారా విజ్ఞప్తి చేయడంతో ప్రభుత్వం కంటోన్మెంట్ కు నిధులు మంజూరు చేసిందని తెలిపారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేందర్ మోడీకి, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేందర్ లకు రామకష్ణ కతజ్ఞతలు చెప్పారు. సుమారు రూ. 300 కోట్లు నిధులు రిలీజ్ చేయడంపై హర్షం వ్యక్తం చేశారు ఇంతకుముందు తాము మంత్రుల ద్వారా ప్రయత్నం చేయడం వల్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు కంటోన్మెంట్‌లో గత పాలకుల్లా కాకుండా తాము భవిష్యత్తు అవసరాలు దష్టిలో ఉంచుకొని అభివద్ధి పనులు చేపడుతున్నామనిఅన్నారు కంటోన్మెంట్ రామన్న కుంట చెరువు, బొల్లారం, పికెట్, నుంచి డ్రయినేజీ వ్యవస్థ నేటి ఆధునిక అవసరాలకు అనుగుణంగా మార్చి త్వరగాతినా పనులు చేపడతామని వెల్లడించారు ప్రజలకు అవసరమైన తాగునీరు, విద్యుత్ దీపాలు, రోడ్లు ఆధునికరిస్తామని తెలిపారు. ఇంతకుముందు కంటోన్మెంట్ ఉపాధ్యక్షుడిగా చేసిన వారు రూ. 500 కోట్ల బడ్జెట్ అంటే ఉలిక్కిపడేవారని, తమ హయాంలో ఇటువంటివి రెండు మూడుసార్లు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు సాధించామని తెలిపారు.

నిధుల కొరతతో స్కూల్ నిర్మాణాన్ని ఆపేయడం సిగ్గుచేటు



- సీపీఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్

నవతెలంగాణ-ఓయూ

నిధుల కొరతతో సీతాఫల్మండిలోని స్కూల్ భవన నిర్మాణాన్ని అర్ధాంతరంగా నిలిపివేయడం సిగ్గుచేటని సీపీఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ విమర్శించారు. నిధుల కొరతతో నిలిచిపోయిన స్కూల్ నిర్మాణానికి కేటాయించిన రూ. 30 కోట్లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సీపీఐ బృందం ఆగిపోయిన పనులను పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ స్కూల్లో చదువుతున్న వందలాది మంది విద్యార్థులను వేరువేరు ప్రాంతాల విద్యాసంస్థల్లో చేర్చడం ద్వారా అక్కడ సరైన సౌకర్యాలు లేక షిఫ్టులవారీగా తరగతులను నిర్వహిస్తారన్నారు. దీంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వ విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉంది కావున యుద్ధ ప్రాతిపదికన స్కూల్ నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. ముఖ్యమంత్రి అనేకసార్లు ప్రభుత్వ విద్య బలోపేతం కోసం పెద్దపీట వేశామని, విద్యారంగానికి అధికనిధులు కేటాయించామని చెబుతున్నారు కానీ ఆ మాటలు కేవలం పేపర్‌కు మాత్రమే పరిమితమయ్యాయన్నారు. క్షేత్రస్థాయిలో విద్యారంగానికి పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. స్కూల్ నిర్మాణానికి కేటాయించిన నిధులను తక్షణమే విడుదల చేసి వేగంగా నిర్మాణాన్ని చేపట్టి ప్రభుత్వ విద్య పట్ల వారికున్న చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల వివిధ రాజకీయ, ప్రజా సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకురాలు వరలక్ష్మి మాట్లాడుతూ నిధుల విడుదలకు ఎమ్మెల్యే చొరవ తీసుకొని వేగవంతంగా నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నేత కొమురెల్లి బాబు, సోమయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా, ఓయూ అధ్యక్షులు చైతన్య యాదవ్, లెనిన్, గువ్వల మల్లేష్, నాగరాజు, శ్రీహరి, యాకయ్య రమేష్, రవి, రవికాంత్, యాదగిరి, కుమార్, పాల్గొన్నారు.

'కిమ్స్ సన్ షైన్'లో నావిగేషన్ గైడెడ్ అవేక్ క్రానియోటమి ద్వారా ఫంక్షనల్ న్యూరో సర్జరీ



నవతెలంగాణ- బేగంపేట్

నిజామాబాద్ కు చెందిన 30 సంవత్సరాల యువకుడికి మెదడులో ఉన్న రక్తనాళాల కణితిని నావిగేషన్ గైడెడ్ అవేక్ క్రానియోటమి ద్వారా ఫంక్షనల్ న్యూరో సర్జరీతో పేషెంట్ స్పృహలో ఉండగానే అతనితో మాట్లాడుతూ, అతనికి ఇష్టమైన సినిమాను ట్యాబ్‌లో చూపిస్తూ రెండు గంటల్లో కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్‌లో శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు.

పూర్తి వివరాల్లోకెళ్తే.. గత కొన్ని సంవత్సరాలుగా బహరేన్‌కు(అరబ్ కంట్రీ)కి వెళ్లిన సి.బి ప్రతిప్ అక్కడే ఉద్యోగం చేస్తున్నాడు. రెండు నెలలుగా ఫిట్స్ తరచుగా రావడంతో అక్కడే హాస్పిటల్ లో కొద్ది రోజులు చికిత్స తీసుకున్నాడు. అయినా తగ్గకపోవడంతో నగరానికి వచ్చేసి బేగంపేటలోని కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్‌లో న్యూరోసర్జన్లు డాక్టర్ వేణుగోపాల్ గోక, క్టర్ మోహన శశాంక్ నేతత్వంలో ఫంక్షనల్ ఎమ్మారై, ఫ్యూషన్ టెన్స్ ర్ ఇమేజింగ్ (డీటీఐ)ల ఆధారంగా మెదడులో ఎడమవైపు భాగంలో ట్యూమర్ ఉన్నట్టు గుర్తించారు. కణితి చుట్టూ ఉన్న నరాలు మాట్లాడేందుకు, అర్థం చేసుకోవడానికి సంకేతాలు పంపేవి కావడంతో రోగికి శస్త్ర చికిత్సను నావిగేషన్ గైడెడ్ అవేక్ క్రానియోటమి ద్వారా ఫంక్షనల్ న్యూరో సర్జరీ పద్ధతిలో చేయాలని నిర్ణయించారు. శస్త్ర చికిత్స సమయంలో రోగిని మెలకువగానే ఉంచి అతనితో మాట్లాడుతూ, కొన్ని వస్తువులు జంతువుల ఫోటోలను చూపిస్తూ వాటి పేర్లు ఇతరత్రా విషయాలను గుర్తించడంతోపాటు అర్థం చేసుకుంటున్నాడా లేదా అని పరీక్షిస్తూ రెండు గంటలలో రోగికి శాస్త్ర చికిత్స చేసి కణితిని తొలగించారు. శస్త్ర చికిత్స సమయంలో రోగికి అవసరమైన మేర అనస్తీషియాను అందజేస్తూ అనసియాలజిస్ట్ డాక్టర్ అనఘ జాగ్రత్తలు తీసుకున్నారు.

శస్త్ర చికిత్స అనంతరం శుక్రవారం రోగిని హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ చేశారు. ఈ సందర్భంగా కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్స్ సీఈఓ డాక్టర్ సుధాకర్ జాదవ్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, టెక్నాలజీ, నిపుణులైన డాక్టర్ల సేవలు అందుబాటులో ఉండడం వల్లే ఇలాంటి అరుదైన శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహించ గలుగుతున్నామని తెలిపారు. 24/7 అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. పొట్టకూటి కోసం విదేశాలకు వెళ్లిన తాను అనారోగ్యంతో ఇక్కడికి వచ్చి రోజుల వ్యవధిలోనే పూర్తిగా కోరుకున్నందుకు డాక్టర్లకు రోగి కతజ్ఞతలు తెలిపారు.

ఓయూలో నూతన ప్రిన్సిపాల్స్ నియామకాలు..





నవతెలంగాణ-ఓయూ

ఓయూలోని పలు కళాశాలాలకు వీసీ ప్రొ. యం.కుమార్ గురువారం రాత్రి నూతనంగా ప్రిన్సిపాల్స్ ను నియమించి వారికి నియామక పత్రాలు అందజేశారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా తెలుగు విభాగం ప్రొపెసర్ ప్రొ. కాశింను, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఎంబీఏ ప్రొఫెసర్ ప్రొ. ఐ.శేఖర్ ను, ఓయూ సైన్సు కళాశాలకు ప్రొ. గుండా ప్రభాకర్‌ను, ఓయూ టెక్నాలజీ కళాశాలకు ప్రొ. వి.రమేష్ కుమార్‌ను ,ఓయూ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్‌గా డా.ఎస్.రాం ప్రసాద్‌ను, నిజాం కళాశాలకు ప్రొ.ఎవి.రాజశేఖర్‌ను, యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ సెన్సెస్ సైఫాబాద్‌కు ప్రొ. కె.శైలజను నియమిం చారు. అలాగే ఉస్మానియా విశ్వవిద్యాలయం కంట్రోలర్‌గా సివిల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ప్రొ. కె.శశికాంత్‌ను నియమించారు. వీరు శనివారం ఓయూలో బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇక మరోవైపు వీరికి పలువురు ప్రొఫెసర్స్ ,విద్యార్థులు ,ఉద్యోగులు శుభాకాంక్షలు తెలియజేశారు.

'దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి'



నవతెలంగాణ-ఓయూ

ఓయూలో దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని జేఏసీ చైర్మెన్ గడ్డం అశోక్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ దేశ పౌరులందరికి సమానంగా ప్రాథమిక హక్కులు వర్తించాలని రాజ్యాంగం స్పష్టం చేస్తుంది. భారత రాజ్యాంగ రచన కమిటికి నాయకత్వం వహించిన అంబేద్కర్ పౌరుల ప్రాథమిక హక్కులవైపు నిలబడి రాజ్యాంగంలో పొందు పరిచారు. అయితే అప్పటి దేశ రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ దొడ్డి దారిలో ప్రవేశపెట్టిన రాష్ట్రపతి ఉత్తర్వులు భారత రాజ్యాంగం స్థిరపరిచిన ప్రాథమిక హక్కులు అయినా ఆర్టికల్ 14, మత స్వతంత్ర హక్కు ఆర్టికల్ 25 ఉనికిని గందరగోళంలో పడేసింది. సామజిక అసమానతలు ఇమిడి ఉన్న భారతీయ సమాజంలో కుల అణిచివేతకు గురైన వారిని డిప్రెస్డ్ క్లాస్‌గా గుర్తించింది. రిజర్వేషన్ ఇవ్వాలనే చర్చ స్వాతంత్ర్యానికి ముందే జరిగింది. అందులో ఎస్సీ ,ఎస్టీ , బీసీ లు ఉన్నారు" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియా ప్రజా బంధు పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ అద్దంకి రంజిత్ ఓఫిర్, బాబు రావు, మాజీ డీజీపీ, డాక్టర్. సాధు సత్యనాథ్, రాధా మాథస్, ప్రొ. గాలి వినోద్ కుమార్, ప్రొ. నాథనియల్, గంధం జై పాల్ , రూంజల జాన్ అబ్రహం పాల్గొన్నారు.

సూత్ర ఎగ్జిబిషన్ షూరూ..

నవతెలంగాణ-బంజారాహిల్స్

సంప్రదాయ మేళవింపు కలగలిపిన సూత్ర ఫ్యాషన్ అండ్ లైఫ్ స్టైల్ ప్రదర్శనను వారాహి సిల్క్స్ ఎండీ డాక్టర్ స్పందన మద్దుల, టాలీవుడ్ నటి, బిగ్‌బాస్ ఫేమ్ హిమజ శుక్రవారం బంజారాహిల్స్ తాజ్ కష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని అనేక నగరాల మహిళా వ్యాపారవేత్తలు, డిజైనర్లు ఒకే వేదికలో విభిన్నమైన వస్త్ర, లైఫ్ స్టైల్ ఉత్పత్తులు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ నెల 17వ తేదీ వరకు కొనసాగనున్న ఈ ప్రదర్శనలో వెడ్డింగ్ సీజన్ షాపింగ్ అనుభూతిని కలిగించే ప్రత్యేకమైన ఫ్యాషన్, వెడ్డింగ్ ప్రత్యేక సేకరణలు, భారతీయ దుస్తులు, డిజైనర్, వెస్టన్ వేర్, ఇండియన్ అప్పారెల్, హ్యాండ్లూమ్స్, కాస్ట్యూమ్ అండ్ డిజైనర్ జ్యువెలరీతో పాటు గృహోపకరణాలు, పాదరక్షలు వంటి వేలాది రకాల ఉత్పత్తులను ఈ స్పెషల్ ఎడిషన్‌లో 70 స్టాల్స్ 50 వేల రకాలకు పైగా ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నామని సూత్ర నిర్వాహకులు ఉమేష్ తెలిపారు. నగర సోషలైట్స్‌తో పాటు వర్ధమాన నటులు శశికళ టికూ, మహి తదితరులు కూడా హాజరయ్యారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న వారాహి సిల్క్స్ ఎండీ డాక్టర్ స్పందన మద్దుల, నటి హిమజ తదితరులు

ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్‌కు శుభాకాంక్షలు

నవతెలంగాణ-ఓయూ



ఓయూ ఆర్ట్స్ కాలేజ్ నూతన ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రొ. కాశింను తెలంగాణ రీసెర్చ్ స్కాలర్స్ ప్రెసిడెంట్ డా.ప్రేమ్ కుమాట శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గద్వాల్ జిల్లా షాబాద్ లో డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్, జగన్జీవన్ రావ్ విగ్రహావిష్కరణకు హాజరైన సందర్భంగా కాశింను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీసీ, ఓఎస్డీ, ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ కలయికతో ఓయూ ప్రగతి పథంలో ముందుకు సాగాలని కోరారు. ఆక్రమణకు గురైన ఓయూ భూములను కాపాడాలని, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలని, యునివర్సిటీలో బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చెయ్యాలని కోరారు. పరిపాలనలో పారదర్శకంగా పనిచేస్తూ యునివర్సిటీ అభివద్ధికి పాటుపడాలని, యునివర్సిటీలో పని చేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని, ఔట్ సోర్సింగ్ వర్కర్ల వేతనాలు పెంచాలని,పార్ట్ టైం టీచర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలని ఈ సందర్భంగా కోరుతున్నట్టు తెలిపారు.

ఓల్డ్ సిటీలో హనుమాన్ ఆలయాన్ని సందర్శించిన కార్పొరేటర్

నవతెలంగాణ-బంజారా హిల్స్

ఓల్డ్ సిటీ చక్రించ్‌లోని హనుమాన్ ఆలయాన్ని శుక్రవారం ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు సతీష్, ముఖేష్‌తో పాటు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోహన్ యాదవ్‌తో కలిసి సందర్శించారు.



గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సభ్యత్వ నమోదు ఈనెల 18 నుంచి 25వ తేదీ వరకు కొనసాగుతుందని సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ తెలిపారు. స్థానిక వర్కింగ్ జర్నలిస్టుగా కనీసం ఐదేళ్ల సర్వీస్ ఆధారాలతో పాటు ప్రస్తుతం జర్నలిస్టుగా పని చేస్తున్నట్లు ధ్రువీకరణ పత్రం (ఐడీ కార్డు, అక్రెడిటేషన్ కార్డు లేదా మీడియా సంస్థ నుంచి అపాయింట్మెంట్ లెటర్) తో పాటు స్థానిక నివాస ధృవీకరణ (ఆధార్ కార్డు లేదా గ్యాస్ బిల్, కరెంట్ బిల్లు), రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు దరఖాస్తు ఫారానికి జత చేయాలని వారు సూచించారు. " గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ" పేరిట రూ.1550 బ్యాంక్ డీడీ ,రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు దరఖాస్తు ఫారానికి జత చేయాలని కోరారు. దరఖాస్తు ఫారాలు వనస్థలిపురంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి దగ్గరలోని టీవీ కాలనీ ఫేస్ 4, ప్లాట్ నెంబర్ 198 లో గల సొసైటీ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు లభిస్తాయన్నారు. ఫోన్ నెంబర్ 9100933723, 7799681212, 9393353519 లను సంప్రదించాలని కోరారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్‌ని షాపూర్ నగర్‌లోని తన నివాసం వద్ద పలువురు నాయకులు, పలు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రజలు కలిశారు. వివిధ కాలనీలలో సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. పలు వినతులు స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే.. వాటి పరిష్కారం కోసం, కాలనీల అభివృద్ధి కోసం సత్వర చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. పలువురు మాజీ ఎమ్మెల్యే కి పలు శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలు అందజేశారు.

జేఎన్‌టీయూహెచ్‌లో ఘనంగా చిల్డ్రన్స్ ఫెస్ట్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

భారత దేశ తొలి ప్రధాన మంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా.. జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సి టీ యు.జి.సి ఆడిటోరియంలో 'చిల్డ్రన్స్ ఫెస్ట్'ను ఘనంగా నిర్వహిం చారు. రాష్ట్ర జవహర్ బాల్ మంచ్ స్టేట్ చైర్మన్ మామిడి రిషికేశ్ రెడ్డి అధ్యక్షతన, స్టేట్ కోఆర్డినేటర్, ప్రోగ్రాం కన్వీనర్ జిట్టా సునీల్ కుమార్ యాదవ్ అధ్వర్యంలో నృత్య ప్రదర్శన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సెక్రటరీ కెప్టెన్. ప్రవీణ్ ధావర్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, యం. ఎల్. సి బల్మూరి వెంకట్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ లు పాల్గొని పిల్లలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయనకు పిల్లల మీద ఉన్న మక్కువతో జవహర్ బాల్ మంచ్ ఏర్పడిందన్నారు. జవహర్ లాల్ మంచ్ పిల్లలలో ఉన్న పూర్తి సామర్థ్యాన్ని తెలుసుకొని వారి ఆశయాలను చేరుకోవడానికి ప్రోత్సహిస్తుందన్నారు. పిల్లల మధ్య బంధాలను ప్రోత్సహించి ఆసక్తిగా , సరదాగా నేర్చుకునేలా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గూడెపు నాగరాజ్, కరుణాకర్ రెడ్డి, సుశీల్ ,రాహుల్ సింగ్ ,మహేందర్, లక్కీ, సాయి తరుణ్,



సంతూర్, పల్లి రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు , పాఠశాలల టీచర్స్, పిల్లలు పాల్గొని విజయవంతం చేశారు.అనంతరం నృత్య ప్రదర్శన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.



బాలల దినోత్సవం సందర్భంగా జవహర్ బాల్ మంచ్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ మామిడి రిషికేష్ రెడ్డి అధ్యక్షతన చిల్డ్రన్స్ ఫెస్ట్ సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పాటలు, నృత్యం సోలో, గ్రూప్ పోటీలు జేఎన్‌టీయూ కాలేజీ ఆడిటోరియంలో నిర్వహించారు. జిల్లా సైన్స్ అధికారి సి.ధర్మేందర్ రావ్ జిల్లాలోని అన్ని పాఠశాలల నుంచి 50 మంది విద్యార్థులకు అవకాశం కల్పించారు. అనంతరం విద్యార్థులకు చైర్మెన్ రిషికేష్ రెడ్డి చేతులమీదుగా సర్టిఫికెట్స్, మెమోంటోస్ అందజేశారు. బాలల దినోత్సవం సందర్భంగా జిల్లాలోని వివిధ పాఠశాల నుంచి విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనేలా డీఎస్‌వో ధర్మేందర్ రావ్ అవకాశం కల్పించారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆర్టస్ ఇంటర్నేషనల్ స్కూల్ లోగో, బ్రోచర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

కోకాపేట్‌లో ఆర్టస్ ఇంటర్నేషనల్ తన మొదటి క్యాంపస్ ను అందుబాటులోకి తీసుకువచ్చారు. వినూత్నమైన, సాంకేతికత, సంపూర్ణమైన అభ్యాసానికి ఇది కేంద్రంగా నిలవనుంది. ఆర్టస్ సీబీఎస్ఈ, కేంబ్రిడ్జ్ సిలబస్‌ల ప్రత్యేకమైన సమ్మేళనాన్ని అందిస్తుంది. కృత్రిమ మేధా సాంకేతికత, మానవ విలువలు, సృజనాత్మక ఆలోచనలతో సరికొత్త అభ్యాసాన్ని ఇక్కడ అందించనున్నారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాఠశాల నిర్వాహకుడు, విద్యావేత్త డాక్టర్ ప్రసన్న మండవ మాట్లాడుతూ "మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయడంలో సాంప్రదాయ పద్ధతులు చాలా తక్కువగా ఉన్నాయని మేము గుర్తించాము. ఆర్టస్ సమగ్రమైన, విలువ-ఆధారిత విధానాన్ని ప్రారంభించింది, సాంకేతికత, ప్రాజెక్ట్‌లోని తాజా పోకడలతో నాన్-లీనియర్ బోధనా విధానాన్ని ఏకీకృతం చేస్తుందన్నారు. విద్యార్థుల ఆలోచనలకు అనుగుణంగా వారిని ఆయా రంగంలో ప్రోత్సహించే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం అన్నారు. సహ వ్యవస్థాపకులు నాగ తుమ్మల మాట్లాడుతూ.. "వైవిధ్యమైన అభ్యాస విధానాలు, సాంకేతికత అభ్యాసం ద్వారా ప్రతి విద్యార్థి పై ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. ఓక్రిచ్ వికాస్ ఓయు పాఠశాలలను సమర్థవంతంగా ముందుకు సాగించిన రాజ్ యార్లగడ్డ మాట్లాడుతూ.. ప్రపంచ స్థాయి పాఠశాల వాతావరణాన్ని ఇక్కడ అందిస్తున్నామన్నారు. చదువుకునే విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు ఈ పాఠశాల సరికొత్త అభ్యాస కేంద్రంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఆర్ఎస్ కరుణాకరరావు దాసరి, మహేశ్ లంకిపల్లి, అనిరుధ్ రెడ్డి జిల్లెల, యసస్విని మండవ, నితిన్ రెడ్డి జిల్లెల, తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ నికృష్ట రాజకీయ క్రీడను ప్రజలు సహించరు..

- టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం

నవతెలంగాణ-బాలానగర్



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం తీవ్రంగా ఖండించారు. నగరంలో గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సత్యం శ్రీరంగం మాట్లాడుతూ తెలంగాణలో నికృష్టమైన రాజకీయ క్రీడకు కేటీఆర్ తెర తీశారన్నారు. అధికారం పోయిం దనే అక్కసుతో కేటీఆర్ అనువనువు ప్రభుత్వ కార్యక్రమాలను అడ్డుకోవడమే ఎజెండాగా బీఆర్ఎస్ కుట్ర పన్నుతోందని విమర్శించారు. తెలంగాణ రైతాంగం మీకు ఓట్లు వేయలేదని వారిమీద కక్షకట్టి కేటీఆర్ రెచ్చగొడుతూ గుమ్మడి కాయ దొంగ ఎవరు అంటే కేటీఆర్ భుజాలు తడుముకుంటున్నారని ఎద్దేవా చేశారు. వాస్తవానికి మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ద్వారా కేటీఆర్ లగచర్ల కుట్ర చేసారని అన్నారు. మల్లన్నసాగర్ కోసం గత ప్రభుత్వం 12 గ్రామాల ప్రజలను బెదిరించి, దౌర్జన్యం చేసి భూసేకరణ చేసిందని, పదేండ్లు రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ బీఆర్ఎస్ అమలు చేసిందని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు సొంత పార్టీ నేతలు ఒక్కరితో మాట్లాడారా? బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా కేటీఆర్ ను నమ్మడం లేదన్నారు. ప్రజాపాలనలో అభివృద్ధిని అడ్డుకోవడానికి కేటీఆర్ నీచమైన కుట్రలకు పాల్పడుతున్నాడని, దళిత, గిరిజన, బీసీ బిడ్డల జీవితాల్లో వెలుగులు నింపడానికి, ఉపాధి కల్పనకు ప్రభుత్వం కొడంగల్ లో భూ సేకరణ జరుపుతుందని అన్నారు. కాలుష్య రహిత ఫార్మా విలేజ్‌లో తీసుకు రావడం ప్రభుత్వ ఆలోచనని, పరిశ్రమలు వస్తే తెలంగాణ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే కేటీఆర్ కుట్రలు పన్నుతున్నారని అన్నారు.

ఘనంగా బీఆర్ఎస్ నేత జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డివిజన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాజా జన్మదినం సందర్భంగా.. స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్మిక విభాగం అధ్యక్షులు శ్రీనివాస రాజు ఆధ్వర్యంలో.. మల్లారెడ్డి హాస్పిటల్ సహకారం తో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శిబిరంలో దాదాపు 200 వందల మందికి వివిధ సమస్యలకు ఉచితంగా మందుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి హాస్పిటల్ మేనేజర్ డాక్టర్ రవి, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ విశాల్, ఆర్థోపెడిక్ డాక్టర్ నేహా, డెంటల్ డాక్టర్ నేహాతో పాటు నాయకులు మందడి సుధాకర్ రెడ్డి, పంజా రామ్ చందర్ ముదిరాజ్, దేవులపల్లి కృష్ణమూర్తి, రంగంపేట్ శ్రీనివాస్, తదితరులు ఖాజాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

అత్యంత వైభవంగా కోటి దిపోత్సవం

- సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ - ముషీరాబాద్



కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న కోటి దీపోత్సవ కార్యక్రమం శుక్రవారం అశేష జనవాహిని మధ్య అత్యంత వైభవంగా కార్తీక దీపాలతో వెలిగిపోయింది. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై మహదేవునికి కార్తీక దీపాలు వెలిగించి నీరాజనం పలికారు. ఈ కార్తీక కోటి దీపోత్సవం కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై పరమ శివునికి ప్రత్యేక అభిషేకం నిర్వహించి పూజలు చేశారు. అగ్నిలింగక్షేత్రం... తిరువణ్ణామలై శ్రీ అరుణాచలేశ్వరస్వామి కల్యాణం వేద పండితులు అత్యంత వైభవంగా నిర్వహించారు.

మైసూర్ అవధూత దత్త పీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామి అనుగ్రహ భూషణం నిర్వహించారు. భక్తుల చేత స్వయంగా మహాకాళేశ్వరునికి కోటి పుష్పార్చన స్వర్ణ లింగానికి అష్టోత్తర శత స్వర్ణ పుష్పార్చన, ఉజ్జయిని మహాకాళేశ్వరునికి భస్మహారతి నిర్వహించారు. భక్తులు కార్తీక పౌర్ణమి గడియాల్లో జ్వాలా తోరణం దర్శన భాగ్యం చేసుకున్నారు. పద్మశ్రీ గరికపాటి నరసింహారావు తన ప్రవచనామృతంతో భక్తుల్లో భక్తి భావాన్ని వెల్లువెత్తించి కార్తీక దీపోత్సవంలో ప్రత్యేక వెలుగులు నింపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ. కార్తీక మాసం పుణ్య తిథుల్లో ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించు భక్తి టీవీ కోటి దీపోత్సవం చీకట్లను పారదోలి కార్తీక కాంతులను నింపుతుందన్నారు. మహ దేవుని ఆశీర్వాదంతో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండి సుఖశాంతులతో వెలగాలని కోరారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషకరంగా ఉందని అన్నారు.



ప్రపంచవ్యాప్తంగా శాంతి, మత సామరస్య సందేశాన్ని వ్యాప్తి చేసిన సిక్కు గురువు, సిక్కు మత స్థాపకుడు "శ్రీ గురునానక్ దేవ్‌జీ" 555వ ప్రకాష్ ఉత్సవ్ (జయంతి వేడుకలు) శుక్రవారం నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో వేలాది మంది సిక్కు భక్తులు ఘనంగా జరుపుకున్నారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

వ్యక్తి అదృశ్యం

నవతెలంగాణ-జవహర్‌నగర్

ఓ వ్యక్తి ఇంటి నుండి అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం సంగ సంతోష్, నవనిత లకు 2009లో ప్రేమ వివాహం జరిగింది. వారికి లవన్ అనే 14 ఏండ్ల కుమారుడు ఉన్నాడు. బుధవారం ఉదయం సంతోష్ బట్టలు సర్దుకుని ఇంట్లో ఎవరూ లేని సమయంలో బయట కు వెళ్లిపోయాడు. సంతోష్ తండ్రి మధ్యాహ్నం ఇంటికి వచ్చేసరికి సంతోష్ ఇంట్లో లేడు. రాత్రి వరకు ఇంటికి రాకపోయేసరికి అతను పని చేసే దుకాణానికి ఫోన్ చేయగా వారం రోజుల నుండి రావడం లేదని చెప్పారు. ఆచూకీ లభించకపోవడంతో శుక్రవారం భార్య జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

IN THE COURT OF THE HON''BLE 3rd JUNIOR CIVIL JUDGE AT: CCC, HYDERABAD
O.S.NO 2944 Of 2024
Between:
Smt. Annapurna Kamlekar
...Plaintiff
And
MRO Nampally and all Concern
...Defendants
Please take notice that the plaintiff has filed the above suit for declaration to declare the plaintiff as legal heirs of late K. Lalitha Bai who died on 13-09-2022 and further declare that the plaintiff is the owners and possessors of the suit schedule property i.e House bearing No. 5-5-475/66, admeasuring 57.11 Sqyds situated at Mukaramjahi Market, Hyderabad Telangana, Bounded as North: Road, South: H.No.B4/F3, East: Passage, West: A.P Housing board Place, the Hon"ble court directed for publication.
That, if any person or persons having any objections, claims, they may appear before 3rd Junior Civil judge, Citi Civil Court at Hyderabad on 26-11-2024 at 10.30 a.m. either in person or through an Advocate, failing which the matter will be decided on merit.
//BY ORDER OF THE HON"BLE COURT//
G. Harilal
Advocate
Office at: 1-7-502/13, Bakaram, Musheerabad, Hyderabad, 9912785193

నేడు డయల్ యువర్ ఆఫీసర్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని టీజీఎస్ఆర్టీసీ కూకట్‌పల్లి, జీడిమెట్ల, మియాపూర్2, హెచ్‌సీయూ, మేడ్చల్ డిపోల పరిధిలో ప్రయాణం చేసే ప్రయాణికులకు శనివారం డయల్ యువర్ ఆఫీసర్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. కావున కూకట్‌పల్లి డివిజన్ అధికారి డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఆపరేషన్స్ అయినటువంటి ఆర్. కవిత ఫోన్ నెంబర్ 9959226148 కి కాల్ చేసి తమ సమస్యలు, సలహాలు తెలియజేయవచ్చునని తెలిపారు. అందుకు సమయం మధ్యాహ్నం 3:00 గంటల నుండి 4:00గంటల వరకు డయల్ యువర్ ఆఫీసర్ కార్యక్రమంలో పాల్గొనగలరని ఆమె తెలిపారు.



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ మరియు కుల సర్వే ముమ్మరంగా జరుగుతున్నది. జీహెచ్ఎంసీ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి స్థానికుల నుంచి వివరాలను సేకరిస్తూ సర్వే ఫారాలను పూర్తి చేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ఓల్డ్ రామంతాపూర్‌లో ఎన్యుమరేటర్లు పారిజాతం, శ్రవంతి క్షేత్రస్థాయిలో పర్యటించారు. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల మేరకు ఫారాలను పూర్తి చేశారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఊసేలేని దిశ..!

- రెగ్యులర్‌గా జరగని పర్యవేక్షణ కమిటీ సమావేశాలు
- కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై కొరవడిన సమీక్ష
- ఆసక్తి చూపని అధికారులు, ప్రజాప్రతినిధులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై సమీక్ష నిర్వహించాల్సిన దిశ (మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశం) ఊసే లేకుండా పోయింది. గతంలోనూ మొక్కుబడిగా జరిగిన ఈ సమావేశాలు.. నూతన ఎంపీ బాధ్యతలు స్వీకరించి నాలుగు నెలలు గడిచినా అతీగతి లేకుండా పోయాయి. అసలు ప్రతి మూడు, ఆరు నెలలకు జరగాల్సిన ఈ కమిటీ సమావేశం ఏడాదికి ఒక్కసారి కూడా జరగడం లేదు. వాస్తవానికి అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో రాష్ట్ర ప్రభుత్వ నిధులతోపాటు కేంద్ర ప్రభుత్వ నిధులు జిల్లాకు వస్తుంటాయి. అయితే జిల్లాకు అందిన నిధులు, ఆ నిధులతో చేపట్టిన పనులుపై చర్చించి, తదుపరి అవసరాల కోసం ఈ దిశ కమిటీ సమావేశంలో ప్రతిపాదనలు పంపించాల్సి ఉంటుంది. జిల్లా అభివృద్ధికి ఎంతో కీలకమైన ఈ సమావేశాన్ని మొక్కుబడిగా నిర్వహిస్తుండటం పట్ల తీవ్ర విమర్శలు వస్తున్నాయి.

గతంలోనూ నామమాత్రంగానే..

దిశ కమిటీకి స్థానిక పార్లమెంట్ సభ్యులు చైర్మెన్‌గా, కలెక్టర్ సెక్రెటరీగా వ్యవహరిస్తారు. కమిటీలో జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జెడ్పీ చైర్మెన్, మున్సిపల్ చైర్మెన్లు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, ఎంపీపీలతోపాటు పలువురు నామినేటెడ్ సభ్యులు ఉంటారు. గతంలో ఉన్న దిశ కమిటీ రద్దు కాగా.. నూతన కమిటీ ఏర్పాటు ఇంత వరకూ జరగనే లేదు. మల్లారెడ్డి, రేవంత్‌రెడ్డి ఎంపీలుగా గెలుపొందిన సమయంలోనూ ఈ దిశ సమావేశాలు అంతంత మాత్రంగానే జరిగినట్టు సమాచారం.

ప్రతిపాదనలతోనే సమస్యలకు పరిష్కారం..

ఢిల్లీ స్థాయిలో వచ్చే పనులు, నిధుల విషయంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల పనులు, ప్రతిపాదనల విషయంలో జిల్లా అధికారులు ఎప్పటికప్పుడూ సమీక్షల ద్వారా ఎంపీలకు అందిస్తే కేంద్ర స్థాయిలో కొంత పర్యవేక్షణ జరిపి సమస్యల పరిష్కారానికి అవకాశం ఉంటుంది. దిశ కమిటీ సమావేశాలు క్రమం తప్పకుండా జరిగితే జిల్లాకు కూడా అదే స్థాయిలో నిధులు, పనులు సత్వరం మంజూరయ్యేవి అనే చర్చ జరుగుతోంది. అధికారులు ఉన్నత స్థాయి ఆదేశాల మేరకు ప్రతిపాదనలు పంపుతున్నా.. ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉండటం, వాటిని ఢిల్లీ స్థాయిలో పర్యవేక్షణ చేయకపోవడంతో జాప్యం జరుగుతున్నట్టు తెలుస్తోంది. జిల్లాలో ఇప్పటికైనా క్రమం తప్పకుండా దిశ కమిటీ సమావేశాలు నిర్వహించి లోటుపాట్లు సరిదిద్దితే జిల్లా అభివృద్ధి పథంలో ముందుకెళ్లనుందని పలువురు అంటున్నారు.

చర్చించాల్సిన అంశాలివే..!

దిశ కమిటీ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలన్నింటిపై చర్చించాల్సి ఉంటుంది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద రైతులకు మూడు విడతల్లో రూ.6వేలు అందిస్తోంది. అయితే, ఈ-కేవైసీ కారణంగా కొంత మంది రైతులకు నిధులు రావడం లేదు. దీంతోపాటు కొత్తగా ఈ పథకంలో చేరేందుకు అవకాశం లేకుండా పోయింది. ఈ సమస్యను దిశ కమిటీలో చర్చించి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపితే జిల్లాలో రైతాంగానికి మేలు జరుగుతుంది. గ్రామీణ సడక్ యోజన పథకంలో సంస్కరణలు చేపట్టారు. మరో నెల రోజుల్లో ప్రతిపాదనల గడువు ముగియనున్నట్టు తెలుస్తోంది. వీటితో పాటు ఎంపీ ల్యాడ్స్‌తో కేంద్ర ప్రభుత్వ పథకాలైన పీఎం ఫసల్ బీమా యోజన, ముద్ర రుణాలు, పీఎం ఆవాస్ యోజన, ఉపాధి హామీ, జలసంరక్షణ, పీఎం ఫసల్ బీమా యోజన, రైల్వే, సర్వ శిక్ష అభియాన్, దీన్ దయాల్ అంత్యోదయ యోజన, మధ్యాహ్న భోజనం, నేషనల్ హెల్త్ మిషన్, ఉపాధి హామీ చట్టం, ఐసీడీఎస్, జాతీయ రహదారులు, స్వచ్ఛ భారత్ మిషన్, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన, టెలికాం వంటి పథకాల అమలుపై నిర్మాణాత్మక చర్చ జరిగితేనే కమిటీ సమావేశం ప్రజలకు ప్రయోజనకరంగా ఉండనుంది.

దళిత హక్కుల పోరాట సమితి 2వ జాతీయ మహా సభను విజయవంతం చేద్దాం..



నవతెలంగాణ-దుండిగల్

దళిత హక్కుల పోరాట సమితి (డి.పి.హెచ్.ఎస్) 2వ జాతీయ మహాసభ జనవరి 5, 6, 7తేదిలలో నిర్వహిస్తున్న నేపథ్యంలో.. మహాసభను విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ నాయకులు ఏసురత్నం తెలిపారు. ఈ మేరకు శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపల్ పరిధిలోని గండిమైసమ్మ చౌరస్తా వద్ద దళిత హక్కుల పోరాట సమితి మహాసభ పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాజకీయ పరిస్థితులు ఎప్పటికప్పుడు మారుతున్నా దళితుల వర్గాల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంగా ప్రభుత్వాలు ఏవైనా సమస్యల పరిష్కరించలేక పోతున్నాయని తెలిపారు. దళితులు అందరు ఐకమత్యంతో ఏకం కావలిసిన అవసరం ఉందని అందుకోసం జనవరిలో 3రోజుల పాటు జరుగనున్న జాతీయ మహా సభను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు భిక్షపతి, దళిత ఐక్య వేదిక దుండిగల్ నాయకులు ఇందారపు ఎల్లయ్య, నాగరాజు, సునీల్, సత్యం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బీసు వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

జై గౌడ ఉద్యమ రాష్ట్ర అధికార ప్రతినిధి,మదర్ తెరిసా వికలాంగుల సంఘం వ్యవస్థాపకులు బీసు వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలు శుక్రవారం చింతల్ డివిజన్‌లోని భగత్ సింగ్ నగర్‌లో గల తన కార్యాలయంలో సన్నిహితులు, అభిమానుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ముందుగా హాజరైన పలువురు ఆయన చేత కేక్ కట్ చేయించి.. జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గౌడ్ నివాసానికి వెళ్లి ఆయన సమక్షంలో జరుపుకున్నారు. ఎమ్మెల్యే శాలువా కప్పి బీసు వెంకటేష్ గౌడ్‌కు ఆయన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీసు మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలు ఇంతటి పండుగ వాతావరణంలో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో సామాజిక సేవ కార్యక్రమాలు విస్తృతం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్ఎస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు మక్సుద్ అలీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మెన్ వేణు యాదవ్, శ్రీకాంత్, గుబ్బల లక్ష్మీనారాయణ, మహమ్మద్ శౌకత్ అలీ,జాన్ తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పి సత్యం

నవతెలంగాణ-దుండిగల్

మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో సీపీఐ(ఎం) మూడో మహాసభలు శుక్రవారం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్‌లోని సుందరయ్య భవన్‌లో 3వ మహాసభ సందర్భంగా.. జిల్లా కార్యదర్శి పి.సత్యం సీపీఐ(ఎం) లోగో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలో చుట్టూ అనేక పెద్ద పెద్ద పారిశ్రామిక ప్రాంతాలు కలిగి కార్మికులు ఉద్యోగులు లక్షలాదిగా జీవిస్తున్నారన్నారు. జిల్లాలో దిగువ మధ్యతరగతి, మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి ప్రజానీకం నివసిస్తున్న అనేక చిన్నచిన్న బస్తీలు, కాలనీలు, విల్లాలు, గేటెడ్ కమ్యూనిటీలు కలిగి వైవిధ్య ఫలితమైన జీవనశైలి కలిగి ఉన్న జిల్లా అన్నారు. కానీ మౌలిక సదుపాయాల కల్పనలో అనేక ప్రాంతాలు వెనకబడి ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి, కార్మికులకు ఎటువంటి హక్కులు లేకుండా నాలుగు లేబర్ కోడ్‌ను తీసుకొచ్చిందన్నారు. కనీస వేతనం మూడు పర్యాయాలుగా సవరించక వేతనాలు సరిగా లేక కార్మిక వర్గం అనేక ఇబ్బందులకు లోనవుతున్నారని వాపోయారు. మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడిగా ఉన్న ఈటెల రాజేందర్ కార్మిక వర్గ సమస్యల పట్ల స్పందించడం లేదన్నారు. కేంద్రంలో ఉన్న ప్రభుత్వంపై ప్రజలపై అనేక బారాలను మోపుతున్న పట్టించుకోవటం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ అమలు కోసం కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతన సవరణ బిల్లును కనీస వేతనాల అధ్యయన కమిటీ సూచించిన మేరకు చేయకుండా తగ్గించి కార్మిక లోకానికి నష్టం కలిగించే విధంగా చేయటం సిగ్గుచేటు అన్నారు. అదేవిధంగా జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడ్డా యని వాటిని సత్వరమే త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బాచుపల్లి మండల కార్యదర్శి బి. వెంకట రామయ్య మాట్లాడుతూ నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని దాని పరిష్కారం కోసం ప్రభుత్వ యంత్రాంగం కృషి చేయాలని కోరారు. అదే విధంగా ప్రగతి నగర్ చెరువు కాలుష్యం కోరల్లో చిక్కుకుందని, చెరువు కాలుష్య రహితంగా తీర్చిదిద్ది, పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. పార్టీ ఆధ్వర్యంలో.. జరిగిన అభివృద్ధిని లోటుపాట్లను సమీక్షించుకుని రాబోయే రోజుల్లో జిల్లా అభివృద్ధి కోసం కార్యాచరణ ఈ మహాసభలో రూపొందించుకుంటామని తెలియజేశారు. ప్రగతి నగర్ కేంద్రంగా జరిగే ఈ మహాసభలు భవిష్యత్తులో నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి కొరకు కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ కృష్ణారావు, జిల్లా నాయకులు వరప్రసాద్, సంతోష్, కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలు కానీ లక్ష్మణ్, మేడ్చల్ మండల కార్యదర్శి నరేష్, కూకట్‌పల్లి మండల కార్యదర్శి ఎం.శంకర్, బాలనగర్ మండల కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్, బాచుపల్లి మండల నాయకులు ఎం.చంద్రశేఖర్, బాల వెంకటేశ్వరరావు, అక్బర్, వివిధ మండలాల నాయకులు కార్తీక్, కౌశిక్ బురాన్ పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మీ చెక్కు పంపిణీ..



- నియోజవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

పేద ప్రజల అభివృద్ధే లక్ష్యంగా ముఖ్య మంత్రి అండగా నిలిచి పనిచేస్తున్నారని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి కోలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. అర్హులైన పేద ప్రజలు షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి వంటి పతకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 డివిజన్ జైరామ్ నగర్ వాసులు అనిల్ సోదరి.. కె.భారతికి రూ. 1,00016ల కల్యాణ లక్ష్మి చెక్కును, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కోలన్ అందజేశారు. అనంతరం కోలన్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరూ కల్యాణ లక్ష్మీ పథకాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బెకు శ్రీనివాస్, ఎన్.ఎం.సీ బీసీ -సెల్ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, కుమార్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ వర్మ అనిల్ , సీనియర్ మహిళ కాంగ్రెస్ నాయకురాలు లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

భావితరాలకు దిక్సూచిగా నిలవాలి

- బాపూజీ ఉన్నత పాఠశాల చైర్మెన్ కరస్పాండెంట్ నవ్వ ప్రభాకర్ రావు
- అలరించిన రామాయణం ఘట్ట ప్రదర్శన

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

విద్యార్థులు భావితరాలకు దిక్సూచిగా నిలవాలని బాపూజీ హై స్కూల్ చైర్మెన్, కరస్పాండెంట్ నవ్వ ప్రభాకర్ రావు సూచించారు. బాలల దినోత్సవం పురస్కరించుకొని జగద్గిరిగుట్ట పరిధి, వెంకటేశ్వర నగర్‌లో గల పాఠశాల క్యాంపస్ గ్రౌండ్స్‌లో వేడుకలు చిన్నారుల అత్యద్భుత ప్రదర్శనల నడుమ ఉల్లాసంగా.. ఉత్సాహంగా.. కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో క్రీడలతో పాటు, శాస్త్ర, సాంకేతిక, సామాజిక విలువలతో కూడిన విద్యను అందిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. విద్య విషయంలో ఎక్కడ రాజీ పడకుండా గత మూడున్నర దశాబ్దాలుగా ఈ ప్రాంతంలోనే ఉత్తమ ఫలితాలు సాధిస్తూ తలమానికంగా తమ విద్యార్థులు నిలుస్తున్నారన్నారు. ముందుగా దివంగత ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. చిన్నపిల్లలు అంటే చాచా నెహ్రూ ఎంతో ఇష్టమని తెలిపారు. అనంతరం విద్యార్థులు చేసిన రామాయణ పౌరాణిక నాటకంలో చిన్నారి విద్యార్థులు ప్రదర్శించిన తీరు అదరహో అనిపించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





ఆలయ నిర్మాణానికి విరాళం..



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఎన్‌టీఆర్ నగర్‌లోని, శ్రీనల్లపోచమ్మ ఎల్లమ్మ ఆలయానికి, రూ.20 వేలు విరాళంగా జిల్లా గణేష్ నేత, అందజేశారు. అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో గల ఎన్‌టీ ఆర్ నగర్‌లోని శ్రీ నల్లపోచమ్మ ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణకి విరాళంగా రూ.20 వేల చెక్కును విరాళంగా జిల్లా ఇచ్చారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా.. ఆలయ కమిటీ సభ్యులు మల్లేష్, నాగరాజు, సాయి, తదితరులు ఉన్నారు. ఈ ఆలయం నిర్మాణ దశలో ఉన్నందున.. దాతలు, ఆలయ కమిటీ సభ్యులకు సహకరించి, ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలన్నారు.



అల్విన్ కాలని డివిజన్, ఎల్లమ్మబండ పీజెఆర్ నగర్‌లో, శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం నూతన గర్భ గుడి నిర్మాణ భూమి పూజ కార్యక్రమం జి. రవి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ఆహ్వానం మేరకు.. అల్విన్ కాలనీ 124 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారి శశిధర్, ఇతర కాలానివాసులు యాకయ్య గౌడ్, అగ్రవాసు, సంగమేష్, మహేష్,విక్రమ్, రామాంజనేయులు చారీ,మహేష్, రాజన్ నాయుడు, నారాయణ, అరుణ్, ప్రసాద్, శ్రీను, వెంకట్, టీం పట్వారి పాల్గొన్నారు.

నవతెలంగాణ-కూకట్‌పల్లి

దోపిడి దొంగలు రిమాండ్



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

అర్ధరాత్రి దారి దోపిడిలకు పాల్పడుతున్న నలుగురు దోపిడి దొంగలను కేపీహెచ్‌బీ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. శుక్రవారం కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాస్ రావు పాల్గొని వివరాలను వెల్లడించారు. కుత్బుల్లాపూర్ మండలం గండి మైసమ్మ చౌరస్తా దగ్గరలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ హౌలో నివాసం ఉంటున్న బీర్బల్ సింగ్, నరేష్, భాగ్యందర్ సింగ్, రవిలు కేపీహెచ్‌బీ ప్రాంతంలో అర్ధరాత్రి పూట దారిదోపిడికి పాల్పడుతున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రెండు మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర రావు, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్, సబ్ ఇన్‌స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు పలు ఆహ్వానాలు, వినతులు..



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యే కేపీ. వివేకానందని కలిశారు. వారి, వారి ఇండ్లలో నిర్వహించనున్న శుభకార్యాలకు ఆహ్వానిస్తూ పలు ఆహ్వాన పత్రికలు అందజేయగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు.

నేను నుంచి మేము వరకు

పెండ్లి...
చెప్పకోడానికి రెండు అక్షరాల పదమే అయినా రెండు మనసులు నూరేళ్లు కలిసి జీవించేలా చేసే బంధం. వివాహం తర్వాత భార్యా, భర్తలు ఒకరికొకరు ఇచ్చే విలువ వెల కట్టలేనిది. ఎన్ని కష్టాలు వచ్చినా జీవితాంతం కలిసి మెలిసి ఎదుర్కొనే ధైర్యం ఇస్తుంది. ఒకరి అభిప్రాయాలను ఒకరు గౌరవించుకుంటూ, పంచుకుంటూ జీవితంలో ముందుకు సాగుతారు. అలా కాకుండా ఎవరి జీవితం వారిదే, నీ జీవితం నీ ఇష్టం, నా జీవితం నా ఇష్టం, నాకు నచ్చినట్టు నేను ఉంటాను అంటే అది సరైన బంధం కాదు. ఇలాంటి సమస్యతో ఇబ్బంది పడే ఓ జంట కథే ఈ వారం ఐద్వా అదాలత్...


రవికి సుమారు 30 ఏండ్లు ఉంటాయి. దివ్యతో పెండ్లి జరిగి నాలుగేండ్లు అవుతుంది. ఇద్దరూ ఉద్యోగాలు చేస్తున్నారు. తల్లిదండ్రులు ఊర్లో ఉంటూ వ్యవసాయం చేస్తారు. అప్పుడప్పుడు సిటీలో ఉండే వీరి దగ్గరకు వచ్చిపోతుంటారు. దివ్యకు ఒక అక్క ఉంది. చిన్నప్పటి నుండి దివ్యకు సొంత నిర్ణయాలు తీసుకోవడం అలవాటు. ఇతరుల సలహాలు అస్సలు తీసుకోదు. తల్లిదండ్రులు కూడా ఆమెకు అడ్డు చెప్పరు. ఒక వేళ వాళ్లు ఏమైనా చెప్పినా వినదు. రవితో పెండ్లి తర్వాత కూడా అలాగే ఉండేది. 'నా జీవితం నా ఇష్టం. నాకు నచ్చినట్టుగా నేను ఉంటాను' అనేది. భర్త, అత్త మాటలు అస్సలు పట్టించుకోదు.

పైగా రవితో 'అందరి భార్యల్లా నిన్ను నేను ఇబ్బంది పెట్టను. నీకు నచ్చినట్టు నువ్వు ఉండు. ఎప్పుడు కావాలంటే అప్పుడు ఇంటికి రావొచ్చు. మాటిమాటికి ఫోన్ చేసి ఇంటికి ఎప్పుడొస్తున్నావు, తిన్నావా లేదా, ఈ రోజు ఏం వండాలి అని అడగను. నాతో షాపింగ్‌కి రా, మా పుట్టింటికి రా అని ఇబ్బంది పెట్టను. నువ్వు కూడా నాతో అలాగే ఉండాలి. నన్ను ఇక్కడికి రా అక్కడికి రా అంటూ బలవంతం చేయకూడదు. ఊరికే ఫోన్ చేసి నన్ను డిస్టబ్ చేయొద్దు' అనేది. దాంతో రవికి ఏం చేయాలో తోచక మా దగ్గరకు వచ్చి...

'మేడమ్ దివ్య కనీసం మా అమ్మానాన్న ఇంటికి వచ్చినా సరిగా మాట్లాడదు. ఏదో అలా హాయ్ అని చెప్పి వెళ్లిపోతుంది. వాళ్లకు వంట కూడా చేసి పెట్టదు. పైగా 'మీ అమ్మా నాన్నకు నేనెందుకు వంట చేయాలి. టీ చేసి ఇచ్చాను, జోమాటాలో ఫుడ్ ఆర్డర్ పెట్టాను ఇంకేంటి? నా లాంటి అమ్మాయి దొరకడం నీ అదృష్టం. ప్రతి దానికి ఇలా గొడవ చేస్తే ఒప్పుకోను' అంటుంది. అసలు ఆమెను ఎలా అర్థం చేసుకోవాలో తెలియక పిచ్చెక్కుతుంది. భార్యాభర్తలంటే సరదాగా కలిసి సినిమాలకు, టూర్లకు వెళతారు. ఆమె మాత్రం 'నేను రాను నీకు ఇష్టమైతే నువ్వు వెళ్లు' అంటుంది. నేను నా భార్యనే కదా నాతో రమ్మని అడుగుతుంది. ఎందుకు తనిలా ప్రవర్తిస్తుందో తెలియడం లేదు. మా సమస్య మీకు వింతగా అనిపించ వచ్చు. కానీ నాకు చాలా కష్టంగా ఉంది. మీరే ఎలాగైనా తనతో మాట్లాడి ఓ పరిష్కారం చూపించండి' అన్నాడు.

'మీ అమ్మా నాన్నకు నేనెందుకు వంట చేయాలి. టీ చేసి ఇచ్చాను, జోమాటాలో ఫుడ్ ఆర్డర్ పెట్టాను ఇంకేంటి? నా లాంటి అమ్మాయి దొరకడం నీ అదృష్టం. ప్రతి దానికి ఇలా గొడవ చేస్తే ఒప్పుకోను' అంటుంది. అసలు ఆమెను ఎలా అర్థం చేసుకోవాలో తెలియక పిచ్చెక్కుతుంది.

మేము దివ్యను పిలిచి మాట్లాడితే 'ఇదంతా నాకేమీ సమస్యగా అనిపించడం లేదు. రవికి నచ్చినట్టుగా వుండమని చెప్పాను. మేము సంతోషంగానే ఉన్నాము. ఆయన ఇక్కడి వరకు ఎందుకు వచ్చాడో అర్థం కావడం లేదు. అందరి భార్యల్లా ఆయనకు ఫోన్ చేసి ఎప్పుడొస్తున్నాం, బయటకు వెళదాం, అవి కొను ఇవి కొను అని ఆయన్ని ఇబ్బంది పెట్టడం లేదు కదా! ఇంకేంటి ఆయన సమస్య. పైగా తనకు ఇష్టం వుంటే ఎన్ని రోజులైనా వెళ్లిరమ్మని చెబుతున్నాను. నాకు మాత్రం ఎలాంటి సమస్యా లేదు. నాకు నచ్చినట్టు నేను ఉంటున్నాను. తనకు నచ్చినట్టు తనని ఉండమంటున్నాను. అలా వుంటే తనకు కూడా ఎలాంటి సమస్యా ఉండదు' అంటూ చెప్పుకొచ్చింది.



ఆమె చెప్పింది మొత్తం విని 'చూడు దివ్యా... పెండ్లంటే కేవలం ఇద్దరు మనుషులు ఒక ఇంట్లో ఉండడం కాదు. ఒకరినొకరు గౌరవించుకోవడం, ప్రేమించుకోవడం, కలిసి సంతోషంగా ఉండడం. ఒకరినొకరు అర్థం చేసుకోవడం. పెండ్లి చేసుకున్నాము, ఒకే ఇంట్లో కలిసి ఉంటున్నాము అనుకుంటే సరిపోదు. నువ్వు మాత్రమే సంతోషంగా ఉంటే సరిపోతుందా? నీతో పాటు కలిసి బతుకుతున్న నీ భర్త కూడా సంతోషంగా ఉండాలి కదా! అమ్మాయిలు స్వతంత్రంగా ఉండడం, సొంత నిర్ణయాలు తీసుకోవడం మంచి విషయమే. కానీ భర్తను నిర్లక్ష్యం చేయడం సరైనది కాదు. రవి గురించి ఆలోచించాల్సిన అవసరం, బాధ్యత నీకు ఉంది. అలాగే రవికి కూడా నీ పట్ల బాధ్యత ఉంటుంది. అతని కుటుంబాన్ని కూడా నువ్వు గౌరవించాలి. ఇద్దరూ కలిసి మాట్లాడుకొని నిర్ణయాలు తీసుకోవాలి. సరదాగా కలిసి బటయకు వెళితే ఒకరి ఆలోచనలు ఒకరు తెలుసుకునే అవకాశం ఉంటుంది. ఇలా ఎవరి జీవితం వారిది అనుకుంటే మీరు భార్యా భర్తలు ఎలా అవుతారు?

పెండ్లంటే కేవలం ఇద్దరు మనుషులు ఒక ఇంట్లో ఉండడం కాదు. ఒకరినొకరు గౌరవించుకోవడం, ప్రేమించుకోవడం, కలిసి సంతోషంగా ఉండడం. ఒకరినొకరు అర్థం చేసుకోవడం. పెండ్లి చేసుకున్నాము, ఒకే ఇంట్లో కలిసి ఉంటున్నాము అనుకుంటే సరిపోదు.

మీకు పిల్లలు, ఓ కుటుంబం అవసరం లేదా. భార్య భర్తకు ఫోన్ చేసి ఎక్కడున్నావు, తిన్నావా లేదా, ఎప్పుడొస్తున్నావు అని అడగటం అంటే ఇబ్బంది పెట్టడం కాదు. అది వారిద్దరి మధ్య ఉన్న ప్రేమకు నిదర్శనం. అది లేకపోతే జీవితంలో సంతోషం ఎక్కడ ఉంటుంది. మన గురించి ఆలోచించే వారు ఒకరున్నారు అనుకున్నప్పుడే కదా మనకు జీవితం విలువ తెలిసేది. అదే మనకు భరోసా. ఇదంతా నీకు అర్థం కావడం లేదు. అందుకే రవితో అలా ప్రవర్తిస్తున్నావు. నీ పద్ధతి మార్చుకోకపోతే భవిష్యత్‌లో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటావు. నీ భర్తే కాదు ఎవ్వరూ నీతో ఉండరు. జీవితంలో ఒంటరిగా మిగిలిపోతావు. అప్పుడు మనుషులు కావాలన్నా నీకు దొరకరు. బాగా ఆలోచించుకో. భార్యాభర్తలంటే ఒకరికోసం ఒకరు జీవించడం. అది నువ్వు మర్చిపోతున్నావు.

ముందు మీరిద్దరు కలిసి ఓ వారం రోజులు సరదాగా ఎక్కడికైనా వెళ్లి రండి. వారంలో ఒకరోజు సినిమాకు వెళ్లడం అలవాటు చేసుకోండి. ఇద్దరి మధ్య కమ్యూనికేషన్ పెరుగుతుంది. ఒకరినొకరు అర్థం చేసుకునే అవకాశం దొరుకుతుంది' అని చెప్పి సుమారు ఆరు నెలల పాటు ఇద్దరికీ కౌన్సెలింగ్ ఇచ్చాము. ఇలా మేము ఎంతో చెప్పిన తర్వాత ప్రస్తుతం దివ్యలో కొంత మార్పు వచ్చింది. రవితో ప్రేమగా, బాధ్యతగా ఉంటుంది. నేను నుండి మేము వరకు వచ్చింది.

ఐద్వా అదాలత్
సెల్: 9490098024

- వై వరలక్ష్మి
9948794051

చిట్లిన జుట్టుతో చింతేల?



చలికాలంలో చాలా మంది జుట్టు చిట్లడం అనే సమస్యతో ఇబ్బంది పడుతుంటారు. నిజానికి ఈ సీజన్‌లో స్కాల్ప్, హెయిర్ డ్రైనెస్ పెరుగుతుంది. దీని వల్ల జుట్టు చిట్లడం పెరుగుతుంది. సాధారణంగా జుట్టు చిట్లకుండా ఉండేందుకు అనేక రకాల హెయిర్ ప్రొడక్ట్స్‌ని ఉపయోగిస్తుంటాం. అయితే ఇది కాకుండా, కొన్ని ఇతర పద్ధతులను అనుసరించడం ద్వారా కూడా జుట్టు చిట్లకుండా జాగ్రత్త పడొచ్చు.

ప్రతి రోజు తలస్నానం చేయవద్దు

కొందరికి ప్రతిరోజూ తలస్నానం చేయటం అలవాటుంటుంది. రోజూ తలస్నానం చేయటంవల్ల సహజ నూనె పోతుంది. జుట్టును మరింత పొడిగా మారుతుంది. జుట్టు చిట్లకుండా ఉండాలంటే ఈ అలవాటును మార్చుకోవాలి. వారానికి రెండు నుంచి మూడు సార్లు తలస్నానం చేస్తే సరిపోతుంది.

మీ జుట్టు సహజంగా ఆరనివ్వండి

తలస్నానం చేశాక... జుట్టు త్వరగా ఆరాలని కొందరు హెయిర్ డ్రయ్యర్‌ను వాడుతుంటారు. అయితే, ఈ వేడి ఆధారిత ఉత్పత్తులు జుట్టు పొడిబారే సమస్యను మరింత పెంచుతాయి. అందువల్ల జుట్టును సహజంగా ఆరనివ్వాలి. అంటే కాటన్ టీ షర్టుతో జుట్టును బాగా తుడిస్తే త్వరగా ఆరిపోతుంది. చిట్లే సమస్యా తగ్గుతుంది.

చల్లని నీటితో తలస్నానం

వాతావరణం చల్లగా ఉన్నప్పుడు వేడి నీళ్లతో స్నానం చేస్తుంటాం. వేడి నీళ్లతో జుట్టు చిట్లడంతో పాటు పొడిగా మారుతుంది. చల్లటి లేదా గోరు వెచ్చని నీటితో మాత్రమే తలస్నానం చేయాలి.

మీ జుట్టును ఎప్పటికప్పుడు కత్తిరించండి

జుట్టు చిట్లిపోకుండా ఉండాలంటే, మీ జుట్టును ఎప్పటికప్పుడు ట్రిమ్ చేస్తూ ఉండాలి.

కండిషనింగ్ షాంపూ ఉపయోగించండి

కండిషనింగ్ షాంపూ, కండీషనర్ ఉపయోగిస్తే.. అది జుట్టును తేమగా ఉంచుతుంది. దీని వల్ల చిట్లడం అనే సమస్యను సులభంగా పరిష్కరించుకోవచ్చు. ■

వారసులకు ఉద్యోగాలివ్వండి

ప్రభుత్వం ఇచ్చిన జీవోను ప్రభుత్వమే అమలు చేయకపోతే ఎలా?
నియామక ఉత్తర్వుల కోసం వీఆర్‌ఏల ఎదురుచూపు
ప్రభుత్వం తక్షణమే స్పందించాలి : వీఆర్‌ఏల రాష్ట్ర సదస్సులో వక్తలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్‌ఏ)గా పనిచేస్తూ 61ఏండ్లు నిండిన వారి వారసులకు ఉద్యోగాలివ్వాలి. వాస్తవంగా వీరికి ఉద్యోగాలివ్వాలంటూ గతేడాది జులైలోనే ఉత్తర్వులు వచ్చాయి. ఆ ఉత్తర్వుల మేరకు అవసరమైన పోస్టులను మంజూరు చేస్తూ ఆర్థిక శాఖ కూడా ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే రెవెన్యూ సేవల్లో ఉన్న 3,797 మంది వీఆర్‌ఏలకు ఎందుకు ఉద్యోగాలు ఇవ్వటం లేదు? వీరినెందుకు త్రిశంకు స్వర్గంలో వదిలిపెట్టారు?. గత ప్రభుత్వం జీవో ఇస్తే దాన్ని అమలు చేయాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వానికి లేదా? వీఆర్‌ఏలకు శాశ్వత పరిష్కారం వెతుక్కునే సమయం ఆసన్నమయింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలి.'అంటూ పలువురు వక్తలు వ్యాఖ్యానించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వీఆర్‌ఏ జేఏసీ ఆధ్వర్యంలో జేఏసీ కన్వీనర్ వంగూరు రాములు అధ్యక్షతన రాష్ట్ర స్థాయి సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ హరగోపాల్, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాజ్యసభ మాజీ సభ్యులు ఆర్ కృష్ణయ్య, పాలమూరు అధ్యయన వేదిక అధ్యక్షుడు రాఘవాచారి, డీసీఏ అధ్యక్షులు లచ్చిరెడ్డి, ట్రెసా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వంగ రవీందర్, గౌతం వీఆర్‌ఏ పూర్వ జేఏసీ కన్వీనర్ రమేష్ బహదూర్ మాట్లాడారు. ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ వీఆర్‌ఏలకు 81,85 జీవోలు రావటంతో కొందరికి బాధలు తప్పట్లేదన్నారు. 3,797 మందిని త్రిశంకు స్వర్గంలో వదిలిపెట్టటం అన్యాయమన్నారు. వారసులకు ఎక్కడో ఒకచోట సర్దుబాటు చేయాలన్నారు. ఈ ప్రభుత్వంలో వీఆర్‌ఏలకు శాశ్వత పరిష్కారం వెతుక్కునే సమయం వచ్చిందన్నారు. స్పష్టమైన జాబ్ చార్ట్ ఉండాలని చెప్పారు. నిర్దిష్టమైన రిపోర్ట్ రాసి ప్రభుత్వానికి ఇద్దామన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ.. గత పదేండ్లుగా నియామకాలు కలగా మిగిలాయని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో రెవెన్యూ శాఖ పనితీరు మరువలేనిదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన జీవో ఆధారంగా 3,797 మందికి ఉద్యోగాలు అవకాశాలు ఇవ్వాలన్నారు. గ్రామ నైసర్గిక స్వరూపం వీఆర్‌ఏలకు తెలుసనిఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ అన్నారు. కరువు, కాటాకాలు వచ్చినప్పుడు వీరి పాత్ర కీలకమని చెప్పారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు.

పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. వీఆర్‌ఏలవి గొంతెమ్మ కోర్కెలు కావన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన జీవోను అమలు చేయాలని కోరుతున్నామన్నారు. వీఆర్‌ఏల పట్ల ప్రభుత్వం వివక్ష చూపుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ పదేండ్ల కాలంలో తమ బతుకులు మారతాయనుకున్నారు.. కానీ..ఆ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని చెప్పారు. అందుకే ఆ సర్కార్‌ను పారదోలామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీఆర్‌ఎస్ తోవలో పోతే పోరాటం తప్పదని హెచ్చరించారు. కార్మికుల కష్టాలు పట్టించుకోకుండా..నువ్వు దొంగ అంటే నువ్వే దొంగ అంటూ నిందలేసుకుంటూ కాల గడుపుతున్నారనీ, కడుపుకాలినోడు..ఏదో ఒక రోజు ఇద్దరి భరతం పడతారని హెచ్చరించారు. వీఆర్‌ఏలు చేసే పోరాటానికి సీఐటీయూ సంఘీభావం ప్రకటిస్తున్నదన్నారు. రాఘవాచారి మాట్లాడుతూ.. జీవో ఇచ్చిన ప్రభుత్వం పోయిందన్నారు. ఈ ప్రభుత్వమైనా వీరికి ఉద్యోగాలివ్వాలని డిమాండ్ చేశారు. భద్రతతో కూడిన ఉద్యోగం కావాలన్నారు. వంగూరి రాములు మాట్లాడుతూ జీవో ఇచ్చారు కదా? దాన్ని అమలు చేయాలని అడగటం నేరమెలా అవుతుందని ప్రశ్నించారు. రెవెన్యూ, ఉద్యోగ సంఘాల నేతలకు, నాయకులకు వినతి పత్రాలిచ్చామని గుర్తు చేశారు. అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వీఆర్‌ఏ వారసులు ఆర్థికంగా చితికి పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పదినెల్లయినా వీఆర్‌ఏల సమస్యలు పట్టించుకోవటం లేదని విమర్శించారు. 300 మంది వీఆర్‌ఏ లు, వారి వారసులు చనిపోగా మరికొందరు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లచ్చిరెడ్డి మాట్లాడుతూ వీఆర్‌ఏల ఉద్యోగాల కోసం ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం ఈ వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని విమర్శించారు. వంగ రవీందర్, గౌతం, రమేష్ మాట్లాడుతూ వీఆర్‌ఏలు ఉంటే వికారాబాద్ ఘటన జరిగేది కాదన్నారు. గజ్వేల్‌లో భూ సేకరణ సక్రమంగా జరగటానికి వీఆర్‌ఏలే కారణమన్నారు. కార్యక్రమంలో వీఆర్‌ఏ వారసులు రాష్ట్రంలోని అన్ని జిల్లాలనుంచి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీలంకలో లెఫ్ట్ ప్రభంజనం

(మొదటిపేజీ తరువాయి)

పొందిన తరువాత గత ఏడు దశాబ్దాలుగా దేశాన్ని ఏలుతూ వచ్చిన ప్రధాన సాంప్రదాయక పార్టీలకు ప్రజలు కీలెరిగి వాత పెట్టారు. 2002లో శ్రీలంకను కుదిపేసిన మహా ఆర్థిక సంక్షోభానికి ఈ పార్టీలు అనుసరించిన నయా ఉదారవాద విధానాలే కారణం. దీనికి ప్రత్యామ్నాయంతో ముందుకొచ్చిన జనతా విముక్తి పెరమున (జేవీపీ) నేత అనూర కుమార దిసనాయకెపై ప్రజలు గంపెడాశలు పెట్టుకున్నారు. మార్పు కోసం అధ్యక్ష ఎన్నికల్లో ఎన్‌పీపీకి చారిత్రాత్మక విజయం చేకూర్చిన ప్రజలు పార్లమెంటు ఎన్నికల్లోనూ తిరుగులేని విజయం చేకూర్చారు. ఈ జంట విజయాలతో దిసనాయకె ప్రభుత్వంపై బాధ్యత మరింత పెరిగిందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. నేడు శ్రీలంక ముందున్న అతి పెద్ద సవాళ్లను ఎదుర్కొనేందుకు ఆర్థిక విధానాల్లో మార్పులు తెస్తానని, పేదరిక నిర్మూలన కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెడతానని, ప్రభుత్వ వృథా వ్యయాన్ని అరికడతానని, అవినీతిపై ఉక్కుపాదం మోపుతానని ఎన్నికల ప్రచారంలో దిసనాయకె హామీ ఇచ్చారు. వాటిని నిలబెట్టుకోవడంపైనే ఎన్‌పీపీ భవిష్యత్తు ఆధారపడి ఉంది. 2019లో ఏర్పాటైన ఎన్‌పిపికి పార్లమెంటులో తిరుగులేని మెజార్టీ ఉన్నందున ఇంకెంత మాత్రం జాప్యం చేయకుండా దిసనాయకె తన ప్రజానుకూల ఎజెండాతో ముందుకు సాగాలి. ఇప్పుడాయన ముందున్న మొదటి సవాల్ 290 కోట్ల డాలర్ల ఐఎంఎఫ్ బెయిలవుట్ ప్రణాళికను తిరగదోడడం. అలాగే భారత్, చైనాలతో సంబంధాల్లో బ్యాలెన్స్ పాటించడం కూడా విదేశాంగ విధానంలో ఒక ముఖ్యమైన అంశం.2 కోట్ల పది లక్షల మంది జనాభాకు గాను కోటీ 70లక్షల మంది నమోదయిన ఓటర్లు ఉండగా అధ్యక్ష ఎన్నికల్లో 80 శాతం మంది ఓటువేయగా, ఇప్పటి ఎన్నికల్లో 70 శాతం నమోదైంది.

రాబందుల్లా భూములు గుంజుతుండ్రు

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ.. కేసీఆర్ ఆదేశాల మేరకు పార్టీ సీనియర్ నాయకులతో కలిసి సంగారెడ్డి జైల్లో ఉన్న లగచర్ల బాధితులను కలిసినట్టు చెప్పారు. గతంలో ఫార్మా అంటే కాలుష్యం అన్న రేవంత్ రెడ్డి.. ఇప్పుడు ఏ విధంగా మూడు వేల ఎకరాల పంట భూముల్ని రైతుల నుంచి బెదిరించి తీసుకుంటున్నాడో చెప్పాలని నిలదీశారు. లక్షల రూపాయల విలువ చేసే భూములకు అడ్డికిపావు శేరు ఇస్తామంటే ఎలా ఒప్పుకుంటామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. లగచర్ల సహా న్యాల్‌కల్ లాంటి ప్రాంతాల్లో భూమి కోల్పోతున్న రైతులు తీవ్రంగా రోదిస్తున్నారన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో రేవంత్ రెడ్డి రాబంధులా వచ్చి పేదల భూములను కొల్లగొడుతున్నారని విమర్శించారు. జైల్లో పదహారు మందిని కలిశామని చెప్పారు. వాళ్ల బాధ చెప్పలేని విధంగా ఉందని, అందులో ఒక ప్రభుత్వ ఉద్యోగి ఉన్నారని అన్నారు. రేవంత్ రెడ్డి పెట్టిన కులగణన కార్యక్రమంలో ఉన్న ఉద్యోగిని.. దాడిలో పాల్గొన్నాడంటూ తీసుకెళ్లారని చెప్పారు. ఇంకొక తమ్ముడు వనపర్తిలో చదువుకుంటున్నాడని, గొడవ జరిగిన విషయం తెలిసి ఇంటికి వస్తే అతన్ని కూడా జైలుకు తీసుకొచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటనతో సంబంధం లేని వాళ్లను జైల్లో పెట్టారని విమర్శించారు. నిజానికి దాడి చేసిన వాళ్లలో కాంగ్రెస్ నాయకులే ప్రధానంగా ఉన్నారన్నారు. భూములు పోతాయని వాళ్లే అధికారులపై దాడి చేశారని చెప్పారు. కానీ అరెస్టు చేసింది బీఆర్‌ఎస్ వాళ్లను అని అన్నారు. ఇరవై ఒక్క మందిని చిత్రహింసలు పెట్టి కేసులు పెట్టారన్నారు.

బీజేపీ గెలిస్తే వనరుల లూటీ



రాంచీ : జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే ఇక్కడి వనరులను బడా కార్పొరేట్లు దోపిడి చేస్తారని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ అన్నారు. సీపీఐ(ఎం) అభ్యర్థి లఖన్ లాల్ మండల్‌కు మద్దతుగా జమ్తాడ అసెంబ్లీ నియోజకవర్గంలో శనివారం నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో బృందాకరత్ ప్రసంగించారు. కాబట్టి బిజెపి అభ్యర్థులను ఈ ఎన్నికల్లో ఓడించి తీరాలని, కాషాయ నేతల చొరబాటును అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజా ఉద్యమాలతో నిత్య వనరులను కాపాడుతూ వస్తున్న సీపీఐ(ఎం) ను గెలిపించాలని కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపైన కాకుండా బీజేపీ మతతత్వ అజెండాతో ప్రచారం దట్టిస్తోందని, ఆదివాసీలకు, ఇతర సామాజిక తరగతుల ప్రజలకు మధ్య చిచ్చురాజేసి జార్ఖండ్‌లో కాషాయ పార్టీ లబ్ది పొందాలని కుయుక్తులు పన్నుతోందని విమర్శించారు. ప్రజలందరికీ విద్య, ఆరోగ్యం, యువతకు ఉపాధి అవకాశాల కల్పనపై రాజకీయ నేతలు దృష్టి సారించేలా ప్రజలు డిమాండ్ చేయాలని, అలాంటి ప్రజా సమస్యలపై చర్చ జరగాలని బృందాకరత్ అన్నారు.

ఇదేం పారదర్శకత?

న్యూఢిల్లీ : పరస్పర విరుద్ధ ప్రయోజనాలతో ముడిపడిన కేసుల విచారణ నుండి తమ ఛైర్‌పర్సన్ మాధబి పురి బచ్ తనంతట తాను వైదొలిగారని ఆగస్టులో సెబీ ఓ ప్రకటన విడుదల చేసింది. అదానీ గ్రూపుతో సంబంధమున్న ఆఫ్‌షోర్ సంస్థలతో బచ్‌కు లావాదేవీలు ఉన్నాయని, వాటిని బచ్ బహిర్గతం చేయలేదని అమెరికా షార్ట్-సెల్లర్ సంస్థ హిండెన్‌బర్గ్ ఆరోపించిన విషయం తెలిసిందే. దీనిపై వివరణ ఇస్తూ సెబీ ఈ ప్రకటన జారీ చేసింది. అయినప్పటికీ పరస్పర విరుద్ధ ప్రయోజనాల విషయంలో సెబీ పారదర్శకతపై ఇప్పటికీ అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇటీవలి పరిణామాలు దీనికి బలం చేకూరుస్తున్నాయి.

సమాచారం సిద్ధంగా లేదట

సెబీ చేసిన ప్రకటన నేపథ్యంలో సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) కింద అభ్యర్థన దాఖలైంది. అదానీ గ్రూపుపై జరుగుతున్న విచారణల్లో వేటి నుండి బచ్ వైదొలిగారో తెలియజేయాలని అందులో కోరారు. దీనిపై సెబీ స్పందిస్తూ 'ఆ సమాచారం ఇప్పుడు సిద్ధంగా లేదు' అని బదులిచ్చింది. సమాచారాన్ని అందజేయకుండా తప్పించుకునేందు కు ఆర్‌టీఐలోని సెక్షన్ 7 (9)ని సాకుగా చూపింది. దీంతో సెబీ పారదర్శకతపై మరిన్ని అనుమానాలు రేకెత్తుతున్నాయి. ముఖ్యంగా దర్యాప్తు సంస్థ నిష్పాక్షికతపై పలు సందేహాలు వ్యక్తమవుతున్న వేళ అది ఇచ్చిన సమాధానం అనేక ప్రశ్నలకు అవకాశం కల్పిస్తోంది. ఆర్‌టీఐలోని సెక్షన్ 7 (9)ని వర్తింపజేయడం తప్పుదోవ పట్టించడమే అవుతుంద ని సమాచార హక్కు కార్యకర్త లోకేష్ బత్రా చెప్పారు. సమాచారం తెలుసుకోకుండా అడ్డుకోవడానికి ఈ సెక్షన్ ఎట్టి పరిస్థితులలోనూ ఓ కవచంగా ఉపకరించదని, కీలకమైన ప్రజా ప్రయోజన విషయా లను బహిర్గతం చేయకుండా తప్పించుకోవడానికి అది ఓ మార్గం కాదని ఆయన స్పష్టం చేశారు.

హిండెన్‌బర్గ్ తాజా నివేదిక ఏం చెప్పింది?

సెబీ దర్యాప్తు కొనసాగుతున్న సమయంలో హిండెన్‌బర్గ్ సంస్థ ఆగస్టులో ఓ ఫాలో-అప్ నివేదికను ప్రచురించింది. అందులో అది తన దృష్టిని అదానీ నుండి నేరుగా సెబీ వైపు మళ్లించింది. అదానీ నెట్‌వర్క్‌తో సంబంధమున్న ఆఫ్‌షోర్ ఫండ్స్‌తో బచ్‌కు లావాదేవీలు ఉన్నాయని, వాటిని ఆమె బహిర్గతం చేయలేదని, ఇది పరస్పర విరుద్ధ ప్రయోజనాలకు సంబంధించిన విషయమేనని హిండెన్‌బర్గ్ ఆ నివేదికలో ఆరోపించింది. నిధులను మళ్లించేందుకు, వాటాల విలువను ప్రభావితం చేసేందుకు బచ్, ఆమె భర్త కలిసి అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ సోదరుడు వినోద్ అదానీ ఉపయోగించిన ఫండ్స్‌లో వాటాలు కొనుగోలు చేశారని తెలిపింది. ఈ ఆరోపణలపై స్పందించిన సెబీ ఆగస్టు 10న ఓ పత్రికా ప్రకటన విడుదల చేస్తూ పరస్పర విరుద్ధ ప్రయోజనాలకు సంబంధించిన వ్యవహారాల విచారణ నుండి బచ్ తనంతట తానుగా తప్పుకున్నారని తెలిపింది.

లోకేష్ బత్రా ఏమన్నారు?

ఆర్‌టీఐ కింద సెబీ ఇచ్చిన సమాధానం పేలవంగా ఉండడంపై లోకేష్ బత్రా అసంతృప్తి వ్యక్తం చేశారు. పరస్పర విరుద్ధ ప్రయోజనాలున్న ఏయే కేసుల విచారణ నుండి బచ్ వైదొలిగారో చెప్పేందుకు సెబీ నిరాకరించడాన్ని బట్టి దర్యాప్తు సంస్థలో పారదర్శకత లోపించిందని అర్థమవుతోందని ఆయన అన్నారు. కీలకమైన సమాచారాన్ని అందించకుండా తప్పించుకునేందుకు సెబీ వ్యూహాత్మకంగా ఈ సెక్షన్‌ను అడ్డం పెట్టుకున్నదని విమర్శించారు. సెబీ స్పందన దాని విశ్వసనీయతను కూడా దెబ్బతీస్తోందని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడ్డారు. అదానీ గ్రూపుపై జరుపుతున్న విచారణలో తాను నిష్పాక్షికంగా వ్యవహరిస్తున్నానంటూ సెబీ గొప్పలు చెప్పుకుంటో ందని, అయితే సమాచారాన్ని దాచిపెట్టడంలో దాని డొల్లతనం బయటపడిందని వారు అన్నారు.

మహిళా సంఘాలకు సోలార్ విద్యుత్ ప్లాంట్లు

ఒక్క మెగావాట్ ప్లాంట్‌కి మూడు కోట్ల రూపాయల వ్యయం
వెయ్యి మెగావాట్ల ప్లాంట్ల ఏర్పాటుకు కసరత్తు
ఇంధన శాఖకు ప్రతిపాదనలు పంపిన పంచాయతీరాజ్ శాఖ
అనుమతిపై మంత్రి సీతక్క ప్రత్యేక దృష్టి
మహిళా సాధికారత స్వావలంబనలో కీలక మలుపు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో మహిళా సంఘాలకు సోలార్ విద్యుత్ ప్లాంట్లను కేటాయించేందుకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. దానికి సంబంధించిన ప్రతిపాదనలను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేశ్‌కుమార్ ఇప్పటికే ఇంధన శాఖకు పంపినట్టు తెలుస్తున్నది. మహిళా సంఘాల సభ్యులకు సోలార్ ప్లాంట్లు ఇప్పించే విషయంపై రాష్ట్ర మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క) ప్రత్యేక దృష్టిసారించారు. ఇప్పటి వరకూ అల్లికలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, తదితర చిన్నచిన్న వ్యాపారాలకే పరిమితమైన మహిళా సంఘాల సభ్యులు సొంతకాళ్లపై ఆర్థికంగా మరింత నిలదొక్కుకునేందుకు, మహిళా సాధికారత స్వావలంబనకు ఈ పథకం అమలు కీలక మలుపు కాబోతున్నది. రాష్ట్రంలో మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వేయి మేగా వాట్ల సోలార్ పవర్ ప్లాంట్‌లను కేటాయించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కసరత్తులు మొదలుపెట్టింది. మహిళా సంఘాలకు సోలార్ ప్లాంట్లు కేటాయిస్తే అనువైన భూములను గుర్తించి మహిళా సంఘాలకు లేదా సమాఖ్యలకు లీజుకు భూములను ఇప్పిస్తామని ఇంధన శాఖ వద్ద ప్రతిపాదనలు పెట్టింది. ఒక్క మెగా వాట్ ప్లాంట్‌కి మూడు కోట్ల రూపాయల వ్యయం చేయనున్నది. అందులో మహిళా సంఘాలు 10 శాతం వాటా పెడితే 90 శాతం బ్యాంకుల ద్వారా లోన్లు ఇప్పించేలా ప్రణాళికలు రూపొందించబడ్డాయి. రూ. 5 లక్షల గరిష్ట పరిమితి మించుతుండటంతో వడ్డీ లేని రుణాలను ఇవ్వటం సాంకేతికంగా సాధ్యం కాని పక్షంలో వడ్డీలో రాయితీ కల్పించాలనీ, అతి తక్కువ వడ్డీతో రుణాలు ఇప్పించి సోలార్ ప్లాంట్లు మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేయించేలా ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం దృష్టికి సీతక్క తీసుకెళ్లారు. ఇంధన శాఖ అనుమతులిస్తే వారంలోపు సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఇన్స్టాలేషన్ పూర్తిచేసేలా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి ఏర్పాట్లు చేసుకుంటున్నది. ఒక్క మెగావాట్ ఉత్పత్తిపై ఏడాదికి రూ.30 లక్షల ఆదాయం వస్తుందని అంచనా. ఇంధన శాఖ ఆమోదం తెలపడమే మిగిలి ఉంది. మహిళా సంఘాలకు సోలార్ విద్యుత్ ప్లాంట్ల కేటాయింపు గ్రామీణ మహిళల ఆర్థిక అభ్యున్నతికి మరింత దోహదపడనున్నది.

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ పథకంపై మంత్రి సీతక్క సూచనలు, ఆదేశాలతో ఆ శాఖ అధికారులు ఇప్పటికే మహిళా సంఘాల కోసం 17 వ్యాపారాలను గుర్తించారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫాం కుట్టుపని, మహిళా శక్తి క్యాంటిన్లతో పాటు పలు రకాల వ్యాపారాల్లోకి మహిళా సంఘాలు ప్రవేశించిన విషయం విదితమే. మహిళా సంఘాలు సొంతంగా బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీ సంస్థ ద్వారా నడిపించే కసరత్తు కూడా జరుగుతున్నది. ఈ పథకాలకు గానూ బ్యాంక్ లింకేజ్ ద్వారా వడ్డీలేని రుణాలు ఇస్తూ మహిళా సంఘాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నది. ఇప్పటికే మహిళా సంఘాలకు రూ. 11 వేల కోట్ల బ్యాంక్ రుణాలను ప్రభుత్వం ఇచ్చింది. వడ్డీ కింద రూ. 350 కోట్లను బ్యాంకులకు ప్రజాప్రభుత్వం చెల్లించింది.

శతక్కొట్టారు

- తిలక్, సంజు అజేయ సెంచరీలు
- నాల్గో టీ20లో భారత్ అఖండ విజయం
- 3-1తో టీ20 సిరీస్ సూర్యసేన కైవసం

వాండరర్స్‌లో శతక మోత మోగింది. తెలుగు తేజం తిలక్ వర్మ (120 నాటౌట్), సంజు శాంసన్ (109 నాటౌట్) అజేయ సెంచరీలతో ఆకాశమే హద్దుగా చెలరేగారు. సిక్సర్ల సునామీ సృష్టించిన తిలక్, సంజు సఫారీ పేసర్లు, స్పిన్నర్లను ఊచకోత కోశారు. రెండో వికెట్‌కు అజేయంగా 210 పరుగులు జోడించిన తిలక్, సంజు భారత్‌కు 283/1 పరుగుల రికార్డు స్కోరు అందించారు. పేసర్ అర్షదీప్ సింగ్ (3/12) నిప్పులు చెరగటంతో ఛేదనలో దక్షిణాఫ్రికా చతికిల పడింది. దక్షిణాఫ్రికాతో నాలుగు మ్యాచుల టీ20 సిరీస్ 3-1తో టీమ్ ఇండియా వశమైంది.



నవతెలంగాణ-జొహనెస్‌బర్గ్

పొట్టి సిరీస్ మన సొంతమైంది. జొహనెస్‌బర్గ్‌లో చివరి మ్యాచ్‌లో ఆతిథ్య దక్షిణాఫ్రికాపై 135 పరుగుల తేడాతో ఘన విజయం సాధించిన భారత్ నాలుగు మ్యాచుల టీ20 సిరీస్‌ను 3-1తో సొంతం చేసుకుంది. 284 పరుగుల రికార్డు ఛేదనలో దక్షిణాఫ్రికా చేతులెత్తేసింది. అర్షదీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి మెరుపులతో ఏ దశలోనూ లక్ష్యం దిశగా సాగలేదు. హెన్రిచ్ క్లాసెన్ (0), రీజా హెండ్రిక్స్ (0), రియాన్ రికెల్టన్ (1), ఎడెన్ మార్‌క్రామ్ (8)లు పేసర్లు అర్షదీప్, హార్దిక్ దెబ్బకు మూడు ఓవర్ల లోపే డగౌట్‌కు చేరుకున్నారు. 10/4తో ఓటమి కోరల్లో కూరుకున్న సఫారీలకు ట్రిస్టన్ స్టబ్స్ (43, 29 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), డెవిడ్ మిల్లర్ (36, 27 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లు), మార్కో జాన్సెన్ (29 నాటౌట్, 12 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లు) గౌరవప్రద స్కోరు అందించారు. ఛేదనలో దక్షిణాఫ్రికా 18.2 ఓవర్లలో 148 పరుగులకు కుప్పకూలింది. అంతకుముందు, తిలక్ వర్మ (120 నాటౌట్, 47 బంతుల్లో 9 ఫోర్లు, 10 సిక్స్‌లు), సంజు శాంసన్ (109 నాటౌట్, 56 బంతుల్లో 6 ఫోర్లు, 9 సిక్స్‌లు) అజేయ సెంచరీలతో వీర విహారం చేశారు. అభిషేక్ శర్మ (36, 18 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్స్‌లు) సైతం రెచ్చిపోవటంతో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 1 వికెట్‌కు 283 పరుగులు చేసింది. టీ20 ఫార్మాట్‌లో భారత్‌కు ఇది రెండో అత్యధిక స్కోరు కావటం విశేషం.

మోగింది శతక మోత



టాస్ నెగ్గిన భారత్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. మూడు మ్యాచుల్లో ఓపెనర్లలో ఎవరో ఒకరు మెరువగా.. చివరి పోరులో ఇద్దరూ దంచికొట్టారు. వరుస డకౌట్లను అధిగించిన సంజు శాంసన్, అర్థ సెంచరీ ఊపుమీదున్న అభిషేక్ శర్మ అదరగొట్టారు. అభిషేక్ నాలుగు సిక్సర్లు, రెండు ఫోర్లతో విశ్వరూపం చూపించాడు. దీంతో పవర్‌ప్లేలో భారత్ 73 పరుగులు పిండుకుంది. పవర్ ప్లే ఆఖర్లో అభిషేక్ అవుటైనా.. భారత్ జోరు ఎక్కడా తగ్గలేదు. సంజు శాంసన్‌కు తెలుగు తేజం తిలక్ వర్మ జత కలిశాడు. గత మ్యాచ్‌లో సెంచరీ బాదిన తిలక్ వర్మ.. జొహనెస్‌బర్గ్‌లో జోరు పెంచాడు. సంజు, తిలక్ దూకుడు పెంచటంతో సఫారీ బౌలర్లకు తిప్పలు తప్పలేదు. మూడు సిక్సర్లు, ఐదు ఫోర్లతో సంజు శాంసన్ 28 బంతుల్లో అర్థ సెంచరీ సాధించగా.. తిలక్ వర్మ నాలుగు ఫోర్లు, ఐదు సిక్సర్లతో 22 బంతుల్లోనే ఫిఫ్టీ మార్క్ చేరుకున్నాడు. 8.3 ఓవర్లోనే భారత్ 100 పరుగుల మార్క్ చేరుకోవటంతో భారీ స్కోరుకు గట్టి పునాది పడింది. అర్థ సెంచరీల అనంతరం తిలక్, సంజు గేర్ మార్చారు. పేసర్, స్పిన్నర్ తేడా లేకుండా సిక్సర్లు, ఫోర్లు బాదిన ఈ జోడీ.. 14.1 ఓవర్లలోనే జట్టు స్కోరును 200 దాటించారు. దీంతో హైదరాబాద్‌లో చేజారిన 300 స్కోరు జొహనెస్‌బర్గ్‌లో చిక్కుతుందనే అనిపించింది. 9 సిక్సర్లు, ఆరు ఫోర్లతో 41 బంతుల్లోనే తిలక్ వర్మ సెంచరీ సాధించాడు. వరుస మ్యాచుల్లో శతకాలు సాధించిన రెండో భారత బ్యాటర్‌గా తిలక్ నిలిచాడు. సంజు శాంసన్ సైతం 8 సిక్సర్లు, ఆరు ఫోర్లతో 51 బంతుల్లో కెరీర్ మూడో సెంచరీ సాధించాడు. ఇన్నింగ్స్ చివరి మూడు బంతుల్లో బౌండరీ లేకపోవటంతో భారత్ 20 ఓవర్లలో 1 వికెట్‌కు 283 పరుగులు చేసింది. హైదరాబాద్ టీ20లో బంగ్లాదేశ్‌పై భారత్ 297 పరుగుల రికార్డు స్కోరు సాధించిన సంగతి తెలిసిందే. సఫారీ బౌలర్లలో ఎవరినీ తిలక్, సంజు వదిలిపెట్టలేదు. అందరూ ఓవర్‌కు 14-15 ఎకానమీ చొప్పున పరుగులు సమర్పించుకున్నారు.

సంక్షిప్త స్కోరు వివరాలు

భారత్ ఇన్నింగ్స్ : 283/1 (తిలక్ వర్మ 120, సంజు శాంసన్ 109, అభిషేక్ 36, సిపామ్లా 1/58)

దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ : 148/10 (ట్రిస్టన్ స్టబ్స్ 43, మిల్లర్ 36, జాన్సెన్ 29, అర్షదీప్ 3/20, అక్షర్ 2/6)

పేస్‌కు పరేషాన్!

- మ్యాచ్ సిములేషన్‌లో బ్యాటర్ల వైఫల్యం
- వాకాలో టీమ్ ఇండియా ముమ్మర సాధన

బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ ఆరంభానికి ముందే భారత బ్యాటర్లు పేస్‌కు పరేషాన్ అవుతున్నారు. పెర్త్ టెస్టు ముంగిట మ్యాచ్ సిములేషన్స్‌లో ద్వితీయ శ్రేణి బౌలర్లు సైతం విరాట్ కోహ్లి, కెఎల్ రాహుల్, రిషబ్ పంత్, యశస్వి జైస్వాల్‌ను ఇబ్బంది పెట్టగలిగారు. శుక్రవారం 75 ఓవర్ల పాటు భారత్ మ్యాచ్ సిములేషన్స్‌లో ముమ్మర సాధన చేసింది. రానున్న రోజుల్లోనూ రోహిత్‌సేన ఇదే కొనసాగించనుంది!.

నవతెలంగాణ-పెర్త్

ప్రసిద్ కృష్ణ, నితీశ్ కుమార్ రెడ్డి, ఆకాశ్ దీప్, ముకేశ్ కుమార్.. పెర్త్ వాకా స్టేడియంలో భారత స్పెషలిస్ట్ బ్యాటర్లను ఇరకాటంలో పడేసిన పేసర్లు. మూడు రోజుల వార్మప్ మ్యాచ్‌ను రద్దు చేసుకున్న టీమ్ ఇండియా.. అందుకు బదులుగా మ్యాచ్ సిములేషన్స్‌లో సాధన చేస్తోంది. పెర్త్ వాకా పిచ్ పేస్‌కు స్వర్గధామం. దీంతో సహజంగానే భారత టాప్ ఆర్డర్ బ్యాటర్లు వికెట్ల వెనకాల క్యాచులు ఇచ్చేశారు. భారత అగ్రశ్రేణి బౌలర్లు బంతి అందుకోకపోయినా.. ద్వితీయ శ్రేణి బౌలర్ల పేస్‌కు సైతం బ్యాటర్లు తడబడ్డారు. స్పెషలిస్ట్ బ్యాటర్లు అందరూ రెండేసి పర్యాయాలు బ్యాటింగ్ చేసినా 75 ఓవర్ల మ్యాచ్ సిములేషన్‌లో 339/8 పరుగులు నమోదయ్యాయి.

రాహుల్‌కు గాయం?

కెప్టెన్ రోహిత్ శర్మ తొలి టెస్టుకు అందుబాటులో ఉండేది అనుమానంగా మారింది. దీంతో మ్యాచ్ సిములేషన్‌లో యశస్వి జైస్వాల్‌కు తోడుగా కెఎల్ రాహుల్ ఓపెనర్‌గా బ్యాటింగ్ చేశాడు. మేఘావృత వాతావరణంలో రాహుల్ మెరుగ్గా కనిపించాడు. షార్ట్ బాల్స్‌ను సమర్థవంతంగా ఎదుర్కొన్నాడు. కానీ ప్రసిద్ కృష్ణ ఓవర్లో రాహుల్ కుడి చేతి ఎల్బోకు గాయమైంది. దీంతో రాహుల్ గాయం నొప్పితో మైదానం వీడాడు. ఇతర బ్యాటర్లు అందరూ రెండోసారి క్రీజులోకి వచ్చినా.. రాహుల్ మళ్లీ బ్యాట్ పట్టలేదు. యశస్వి జైస్వాల్ దూకుడుగా ఆడాడు. కవర్స్‌లో చూడచక్కని బౌండరీలు బాదాడు. కానీ 15 పరుగులకే రెండో స్లిప్స్‌లో క్యాచౌట్‌గా నిష్క్రమించాడు. విరాట్ కోహ్లి ఫిట్‌నెస్‌పై అనుమానాలు నెలకొన్నా.. ప్రాక్టీస్‌లో సౌకర్యవంతంగా కనిపించాడు. కవర్స్‌లో మంచి షాట్లు ఆడాడు. ముకేశ్ కుమార్ ఓవర్లో 15 పరుగులకే సెకండ్ స్లిప్స్‌లో క్యాచౌట్‌గా పెవిలియన్ బాట పట్టాడు. ఆ తర్వాతి నెట్స్‌లో సుమారు 30 నిమిషాల పాటు కోహ్లి బ్యాటింగ్ సాధన కొనసాగించాడు. భారత బ్యాటర్లపైకి షార్ట్ బంతులను ప్రయోగించారు.

పెర్త్ క్లబ్ క్రికెటర్లు సైతం మ్యాచ్ సిములేషన్‌లో బౌలింగ్ వేశారు. రిషబ్ పంత్ షార్ట్ బాల్స్ ఆడేందుకు ఇబ్బంది పడ్డాడు. ఆఫ్ సైడ్ బౌండరీతో మెరిసినా.. నితీశ్ కుమార్ రెడ్డి ఓవర్లో క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. ఆ తర్వాత ధ్రువ్ జురెల్‌ను సైతం నితీశ్ కుమార్ రెడ్డి



అవుట్ చేశాడు. రెండు గంటల పాటు క్రీజులో నిలిచిన శుభ్‌మన్ గిల్ స్ట్రయిక్ రొటేషన్‌కు ఇబ్బంది పడ్డాడు. 28 పరుగుల వద్ద గల్లీలో నవదీప్ సైనికి వికెట్ కోల్పోయాడు. ఉదయం సెషన్లోనే స్పిన్ సైతం ప్రయోగించారు. వాషింగ్టన్ సుందర్, తనుశ్ కొటియన్‌లు వికెట్‌కు రెండు వైపులా మాయ చేశారు. లంచ్ సమయానికి బ్యాటింగ్ జట్టు 106/5తో నిలిచింది.

విరామం తర్వాత, బ్యాటింగ్ జట్టు మ్యాచ్ సిములేషన్ కొనసాగించింది. ఓపెనర్లు యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్ ఆకట్టుకున్నారు. జైస్వాల్ అజేయంగా 58 పరుగులు చేయగా.. శుభ్‌మన్ గిల్ అజేయంగా 42 పరుగులు చేశాడు. డ్రింక్స్ విరామం అనంతరం విరాట్ కోహ్లి, రిషబ్ పంత్ బ్యాటింగ్‌కు వచ్చారు. విరాట్ కోహ్లి ఆరంభంలో ఇబ్బంది పడినా.. బ్యాక్‌ఫుట్ షాట్లతో అలరించాడు. 30 పరుగులకు కోహ్లి వికెట్ కోల్పోగా.. పంత్ 24 పరుగులకు ముకేశ్ కుమార్ ఓవర్లో క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. పంత్ రెండు సార్లు బౌల్డ్ కావటం గమనార్హం. ధ్రువ్ జురెల్, ఆకాశ్ దీప్ ఆఖర్లో బ్యాటింగ్ సాధన చేశారు. తొలి రోజు సిములేషన్‌లో బ్యాటింగ్ జట్టు 75 ఓవర్లలో 8 వికెట్లకు 339 పరుగులు చేసింది.

విజేత ఉమ్మడి జిల్లాల జట్టు

హెచ్‌సీఏ ఏ డివిజన్ టీ20 లీగ్



నవతెలంగాణ-హైదరాబాద్

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ఏ డివిజన్ టీ20 లీగ్ టోర్నమెంట్‌లో ఉమ్మడి జిల్లాల జట్టు ఘన విజయం సాధించింది. శుక్రవారం హైదరాబాద్‌లోని జింఖాన మైదానంలో జరిగిన ఫైనల్లో మారెడ్‌పల్లి కోల్ట్స్ ఉమ్మడి జిల్లాల జట్టు మూడు వికెట్ల తేడాతో గెలుపొందింది. తొలుత మారెడ్‌పల్లి కోల్ట్స్ 20 ఓవర్లలో 204/4 పరుగులు చేసింది. మికిల్ జైస్వాల్ (107, 64 బంతుల్లో 8 ఫోర్లు, 8 సిక్స్‌లు), వైష్ణవ్ రెడ్డి (64 నాటౌట్) రాణించారు. ఛేదనలో హర్షవర్ధన్ సింగ్ (49), మహ్మద్ అఫ్రోజ్ (52 నాటౌట్) మెరవటంతో ఉమ్మడి జిల్లాల జట్టు 19.2 ఓవర్లలోనే 209/7 పరుగులు చేసింది. విజేతగా నిలిచిన ఉమ్మడి జిల్లాల జట్టును హెచ్‌సీఏ అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్ రావు, కార్యదర్శి దేవరాజ్ సహా జిల్లా క్రికెట్ సంఘాల ప్రతినిధులు ఆగం రావు, శ్రీనివాస్, రాజశేఖర్, రవి కుమార్‌లు అభినందించారు.

షేక్ రషీద్ డబుల్ సెంచరీ

ఆంధ్ర తొలి ఇన్నింగ్స్ 448/9



నవతెలంగాణ-హైదరాబాద్

ఆంధ్ర యువ బ్యాటర్, వైస్ కెప్టెన్ షేక్ రషీద్ (203, 372 బంతుల్లో 28 ఫోర్లు) ద్వి శతకంతో దుమ్మురేపాడు. రంజీ ట్రోఫీ ఎలైట్ గ్రూప్-బిలో ఉప్పల్ స్టేడియం వేదికగా హైదరాబాద్‌తో మ్యాచ్‌లో షేక్ రషీద్ సూపర్ ఇన్నింగ్స్ నమోదు చేశాడు. కరణ్ షిండె (109, 221 బంతుల్లో 12 ఫోర్లు) తోడుగా మూడో వికెట్‌కు 236 పరుగుల భారీ భాగస్వామ్యం నమోదు చేసిన షేక్ రషీద్ ఆంధ్రకు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం కట్టబెట్టాడు. కెప్టెన్ హనుమ విహారి (0) డకౌట్‌గా నిష్క్రమించినా కె.ఎస్ భరత్ (33), సందీప్ (33 నాటౌట్) మెరవటంతో ఆంధ్ర తొలి ఇన్నింగ్స్‌లో 143 ఓవర్లలో 9 వికెట్లకు 448 పరుగులు చేసింది. హైదరాబాద్ బౌలర్లలో అనికెత్ రెడ్డి (4/137), సివి మిలింద్ (2/57), రక్షణ్ రెడ్డి (2/75) రాణించారు. తొలి ఇన్నింగ్స్‌లో హైదరాబాద్‌పై 147 పరుగుల ముందంజ సాధించింది. నేడు చివరి రోజు ఆట కావటంతో ఫలితం కోసం హైదరాబాద్‌పై ఒత్తిడి పెంచేందుకు ఆంధ్ర ప్రయత్నం చేయనుంది. తొలి ఇన్నింగ్స్‌లో హైదరాబాద్ 301 పరుగులు చేసిన సంగతి తెలిసిందే. నేడు మ్యాచ్ ఫలితం తేలకపోయినా.. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో ఆంధ్ర విలువైన పాయింట్లు సొంతం చేసుకోవటం ఖాయం.

నవచిత్రం

ఫీల్ గుడ్ లవ్ సాంగ్.. 'సాహిబా'



విజయ్ దేవరకొండ, రాధిక మదన్

వరల్డ్ వైడ్‌గా ఛాట్ బస్టర్స్‌లో నిలిచిన 'హీరియే' సాంగ్ తర్వాత మ్యూజిక్ కంపోజర్, సింగర్ జస్లీన్ రాయల్ తన కొత్త సాంగ్ 'సాహిబా'తో మరోసారి మ్యూజిక్ లవర్స్ ముందుకొచ్చారు.

ఈ మ్యూజిక్ ఆల్బమ్‌లో హీరో విజయ్ దేవరకొండ నటించారు. విజయ్‌కు జోడీగా రాధిక మదన్ కనిపించారు. ఈ జంట స్క్రీన్ ప్రెజెన్స్ ఈ మ్యూజిక్ ఆల్బమ్‌కు ఆకర్షణగా నిలుస్తోంది. శుక్రవారం మేకర్స్ ఈ సాంగ్‌ను విడుదల చేశారు.

ఈ మ్యూజిక్ ఆల్బమ్‌కు సుధాంశు సరియా దర్శకత్వం వహించారు. తన సరికొత్త సంగీత శైలి, భావోద్వేగాలతో ఈ పాటను శ్రోతల ముందుకు తీసుకొచ్చారు జస్లీన్ రాయల్. వింటేజ్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ పాట చిరకాలం మ్యూజిక్ లవర్స్ మనసుల్లో నిలిచిపోయేలా రూపొందించారు. ఈ సాంగ్‌లో విజయ్ దేవరకొండ ఫోటోగ్రాఫర్‌గా కనిపించారు. ఫీల్‌గుడ్ లవ్ సాంగ్‌గా 'సాహిబా' మ్యూజిక్ వీడియో సంగీత ప్రపంచంలో ఒక కొత్త సెన్సేషన్ క్రియేట్ చేయనుంది అని మేకర్స్ తెలిపారు.


సందేశాత్మక బాలల చిత్రం



'ఆదిత్య', 'విక్కీస్ డ్రీమ్', 'డాక్టర్ గౌతమ్' వంటి సందేశాత్మక బాలల చిత్రాలతో పసి మనసుల్లో మంచి నాటే ప్రయత్నం చేసి ఎంతోమంది పిల్లలు, తల్లిదండ్రుల ప్రశంసలతో పాటు జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు అందుకున్నారు దర్శక, నిర్మాత భీమగాని సుధాకర్ గౌడ్. ఆయన శ్రీలక్ష్మి ఎడ్యుకేషనల్ ఛారిటబుల్ ట్రస్ట్ సమర్పణలో సంతోష్ ఫిలిమ్స్ బ్యానర్ పై రూపొందిస్తున్న మరో బాలల లఘు చిత్రం 'అభినవ్'.

ఈ చిత్రంలో సమ్మెట గాంధీ, సత్య ఎర్ర, మాస్టర్ గగన్, గీతా గోవింద్, అభినవ్, చరణ్, బేబీ అక్షర కీలక పాత్రల్లో నటించారు. శుక్రవారం ఫిలింఛాంబర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో దర్శక, నిర్మాత భీమగాని సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ,'పిల్లల్లో చిన్నప్పటి నుంచే దేశభక్తిని పెంపొందించాలనే లక్ష్యంతో ఈ సినిమాను రూపొందించాను. విదేశాల్లో పిల్లలకు చిన్నప్పటి నుంచే దేశ రక్షణ విషయంలో అవగాహన కల్పించి, శిక్షణ ఇస్తుంటారు. అలా మన పిల్లలను కూడా తీర్చిదిద్దాలి. దురదృష్టవశాత్తూ మన పిల్లలు గంజాయి వంటి వ్యసనాలకు అలవాటు పడుతున్నారు. డ్రగ్ మాఫియా మన గ్రామీణ ప్రాంతాల్లోనూ బాగా విస్తరించింది. ఎన్‌సీసీ, స్కౌట్స్, యోగ, ధ్యానం నేర్చుకోవడం ద్వారానే పిల్లలు ఇలాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండగలరు. దేశ రక్షణలో భాగం కాగలరు. ఇలాంటి స్ఫూర్తికరమైన అంశాలతో, బాలలను గొప్ప మార్గంలో పయనించేలా ఉత్తేజపరుస్తూ ఈ చిత్రాన్ని తెరకెక్కించాను. ఈ చిత్రాన్ని అన్ని ఫిలిం ఫెస్టివల్స్‌కు పంపించాం. అలాగే నేషనల్ అవార్డ్సుకు పంపిస్తున్నాం. ఈ సినిమా అందర్నీ మెప్పించడమే కాకుండా ఆలోచింపజేస్తుందనే నమ్మకం ఉంది' అని అన్నారు.

సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, రెడ్ క్రాస్ సొసైటీ ప్రాజెక్ట్ ఛైర్మన్ విజయభాస్కర్, నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ, నిర్మాత లయన్ సాయివెంకట్, నటుడు బాలాజీ, సైకాలజిస్ట్ డాక్టర్ శ్రీపూజ తదితరులు ఈ



'డాకు మహారాజ్'గా బాలకృష్ణ

నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా నటిస్తున్న 109వ చిత్రానికి బాబీ కొల్లి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. కార్తీక పూర్ణిమ శుభ సందర్భంగా చిత్ర టైటిల్‌ని ప్రకటించడంతో పాటు, టీజర్‌ను విడుదల చేశారు నిర్మాతలు.

ఈ సినిమాకి 'డాకు మహారాజ్' అనే శక్తివంతమైన టైటిల్‌ను పెట్టారు. శుక్రవారం ఉదయం హైదరాబాద్‌లోని ఏఎంబీ మాల్‌లో టీజర్ విడుదల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు దర్శకుడు బాబీ కొల్లి, నిర్మాత సూర్యదేవర నాగవంశీ, సంగీత దర్శకుడు ఎస్.తమన్ హాజరయ్యారు.

'ఈ కథ రాజ్యం లేకుండా యుద్ధం చేసిన ఒక రాజుది. గండ్ర గొడ్డలి పట్టిన యమధర్మ రాజుది. మరణాన్ని వణికించిన మహారాజుది' అంటూ 'డాకు మహారాజ్'గా బాలకృష్ణను పరిచయం చేసిన తీరు అదిరిపోయింది. మునుపెన్నడూ చూడని సరికొత్త రూపంలో గుర్రంపై బాలకృష్ణ ఎంట్రీ ఇవ్వడం అభిమానులకు పూనకాలు తెప్పించేలా ఉంది. టీజర్‌లోని ప్రతి ఫ్రేమ్‌లో భారీతనం కనిపిస్తుంది. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. తమన్ నేపథ్య సంగీతం టీజర్‌ని మరోస్థాయికి తీసుకెళ్లిందని యూనిట్ తెలిపింది.

దర్శకుడు బాబీ కొల్లి మాట్లాడుతూ, 'బాలయ్య సృష్టిస్తున్న రికార్డులను దృష్టిలో పెట్టుకుని, కేవలం మాస్‌లోనే కాకుండా అన్ని వర్గాలలో ఆయనకు ఉన్న ఆదరణను దృష్టిలో పెట్టుకుని ఈ సినిమా చేశాను' అని అన్నారు.

'టీజర్‌లో మీరు చూసింది చాలా చిన్నది. సినిమాలో ఇలాంటివి ఎన్నో ఉన్నాయి. థియేటర్లలో ఈ సినిమా అభిమానులకు అసలు సిసలైన పండుగలా ఉంటుంది' అని నిర్మాత సూర్యదేవర నాగవంశీ చెప్పారు.

సంగీత దర్శకుడు తమన్ మాట్లాడుతూ, 'బాబీ చాలా గొప్ప సినిమా తీశారు. బాలయ్యతో ఇది నా ఐదవ సినిమా. ఆయనతో పని చేయడం సంతోషంగా ఉంది. సినిమా ఏదైతే కోరుకుంటుందో, దానికి తగ్గట్టుగా సంగీతం అందించాను.ఈ సినిమా అద్భుతంగా ఉంటుంది' అని తెలిపారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ఈ సినిమా విడుదల కానుంది.

అందుకే భారీ కలెక్షన్లు వస్తున్నాయి



కేఈ జ్ఞానవేల్ రాజా

హీరో సూర్య నటించిన తాజా చిత్రం 'కంగువ'. భారీ పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్‌గా దర్శకుడు శివ రూపొందించారు. దిశా పటానీ, బాబీ డియోల్ కీలక పాత్రల్లో కనిపించారు. స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ బ్యానర్స్ పై కేఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ నిర్మించారు.

ఈ సినిమాను నైజాం ఏరియాలో మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ చేశారు. ఈ సినిమా ఈ నెల 14న విడుదలై, ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. రిలీజైన ప్రతి ఏరియా నుంచి ఈ చిత్రానికి సూపర్ హిట్ రెస్పాన్స్ వస్తోంది.

ఈ నేపథ్యంలో నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు.

■ ఈ సినిమాకు మేం పడిన మూడేళ్ల కష్టానికి ఫలితంగా ప్రేక్షకులు ఘన విజయాన్ని అందించారు. మంచి చిత్రాలను ఆదరించడంలో తెలుగు ప్రేక్షకుల అభిరుచి మరోసారి వెల్లడైంది. తమిళంలో కంటే తెలుగులో కలెక్షన్స్ ఎక్కువగా వస్తున్నాయి. సూర్య సినిమాల్లో హయ్యెస్ట్ కలెక్టెడ్ మూవీగా ఇది నిలుస్తుంది. తెలుగులో కలెక్షన్స్ బాగా పెరుగుతున్నాయి. మల్టీప్లెక్స్‌లు హౌస్‌ఫుల్ అవుతున్నాయి. డిస్ట్రిబ్యూట్ చేసిన మైత్రీ సంస్థ నుంచి మాకు సంతోషాన్నిచ్చేలా కలెక్షన్ నెంబర్స్ వస్తున్నాయి.

■ నార్త్ బెల్ట్‌లో కూడా మంచి నెంబర్స్ చేస్తోంది. వీకెండ్‌లో ఈ రేంజ్ కలెక్షన్స్ రావడం గుడ్ సైన్ అంటూ అక్కడి నుంచి బాక్సాఫీస్ రిపోర్ట్స్ వస్తున్నాయి. నార్త్‌లో రిలీజైన అన్ని సౌత్ మూవీస్‌లో ఈ సినిమా బిగ్ ఓపెనింగ్స్ దక్కించుకుంటోంది. మా టీమ్ మెంబర్స్ థియేటర్స్‌కు వెళ్లి ఆడియెన్స్ రెస్పాన్స్ చూసి హ్యాపీగా ఫీలవుతున్నారు.

■ ఈ మధ్య కాలంలో ఆడియెన్స్ బిగ్ స్కేల్ మూవీస్ చూసేందుకు బాగా ఇష్టపడుతున్నారు. ఈ చిత్రంలో మేం ఒక కొత్త వరల్డ్‌ని బిల్డ్ చేశాం. హ్యూజ్ ప్రొడక్షన్ వ్యాల్యూస్, సీజీ వర్క్ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటోంది. ప్రొడక్షన్ వైజ్ హై క్వాలిటీతో ఉందనే అప్రిషియేషన్స్ రావడం నిర్మాతగా నేను సంతోషించే విషయం. సినిమాను లైవ్ లొకేషన్స్‌తో పాటు సెట్స్ వేసి చేశాం. నేను స్క్రీన్ మీద సినిమా చూస్తున్నప్పుడు ఏది సెట్, ఏది సీజీ అనేది గుర్తుపట్ట లేకపోయాను (నవ్వుతూ).

■ మూవీ ప్రొడక్షన్‌లో దర్శకుడు శివ చాలా సపోర్ట్ చేశారు. ప్రొడక్షన్ టెన్షన్స్ నా మీద పడకుండా కొంత తగ్గించారు. ఆయన మూవీ కథ, పాత్రల్లోని జెన్యూనిటీ తగ్గకుండా, మరోవైపు కమర్షియల్ ఎలిమెంట్స్‌తో మిక్స్ చేస్తూ అద్భుతంగా రూపొందించారు. క్లైమాక్స్‌లో వచ్చే గెస్ట్ రోల్‌ను సర్‌ప్రైజ్ కోసం రివీల్ చేయలేదు. మేం అలా హైడ్ చేసి ఉంచడం వల్లే ఈ రోజు థియేటర్స్‌లో ఆడియెన్స్ థ్రిల్ అవుతున్నారు.


■ సూర్య చేసిన రెండు డిఫరెంట్ రోల్స్‌కు మంచి అప్రిషియేషన్స్ వస్తున్నాయి. ఆయన ఈ మూవీ కోసం పడిన హార్డ్ వర్క్ స్క్రీన్ మీద కనిపించింది. సూర్య నటనకు ప్రతి ఒక్కరూ ప్రశంసలు అందిస్తున్నారు. బాబీ డియోల్ పర్‌ఫార్మెన్స్ మరో హైలైట్ అని చెబుతున్నారు.

■ దేవిశ్రీ ప్రసాద్ మంచి మ్యూజిక్ ఇచ్చారు. బీజీఎం కూడా ది బెస్ట్ అందించారు. యోలో, ఫైర్ సాంగ్, నాయకా.. ఇలా ప్రతి సాంగ్‌కు సూపర్బ్ రెస్పాన్స్ వస్తోంది.

■ 'కంగువ 2' లో దీపిక పడుకొనెను నాయికగా తీసుకుంటున్నామనే విషయంలో నిజం లేదు. డైరెక్టర్ శివకు అజిత్‌తో ఓ మూవీ చేయాల్సిన కమిట్‌మెంట్ ఉంది. ఆ ప్రాజెక్ట్ అయ్యాక 'కంగువ 2' చేస్తాం.

■ ప్రస్తుతం కార్తితో మా స్టూడియో గ్రీన్‌లో చేస్తున్న 'వా వాతియర్' జనవరి చివరలో లేదా ఫిబ్రవరిలో రిలీజ్‌కి సన్నాహాలు చేస్తాం.

ఏడు లోకాల నేపథ్యంలో 'పరకామణి'



సి.హెచ్. సుమన్ బాబు

'ఎర్రచీర' దర్శకుడు సి.హెచ్.సుమన్‌బాబు దర్శకత్వంలో మరో అద్భుతమైన భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రం తెరకెక్కనుంది. దీనిని సోషియో ఫాంటసీ జోనర్లో నిర్మిస్తున్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం ఈ చిత్ర టైటిల్ 'పరకామణి'ని విడుదల చేశారు.

ఇంతకు ముందు ఎన్నడూ చూడని సరికొత్త కథాంశంతో తెరకెక్కిస్తున్నట్లు డైరెక్టర్ సి.హెచ్. సుమన్ బాబు తెలిపారు. సుమారు రూ.20 కోట్ల నిర్మాణ వ్యయంతో దీన్ని నిర్మిస్తున్నామన్నారు. సృష్టిలో ఏడు లోకాలైన అతల, వితల, సుతల, తల తల, రసాతల, పాతాళ లోకాలను చూపిస్తూ, అద్భుతమైన గ్రాఫిక్స్‌తో ఈ సోషియో ఫాంటసీ చిత్రం ప్రేక్షకులకు అద్భుతమైన అనుభూతిని ఇస్తుందని అని తెలిపారు.

ఇందులో ఇద్దరు ప్రముఖ హీరోలు నటిస్తారని, ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు త్వరలో వెల్లడిస్తామన్నారు. అయితే సుమన్ బాబు నటించి, స్వీయ దర్శకత్వం వహించిన 'ఎర్ర చీర' చిత్రం డిసెంబర్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

నవతెలంగాణ

ఏం సాధించారని ప్రజాపాలన వారోత్సవాలు?



- కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం 11 నెలల్లో ఏం సాధించిందని ప్రజాపాలన వారోత్సవాలు చేసుకుంటున్నారని బీఆర్ఎస్ నేత కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా పాలనను గాలికొదిలేశారని విమర్శించారు. హాస్టళ్లలో 36 మంది విద్యార్థుల చావుకు ప్రభుత్వం కారణం కాదా? అని ప్రశ్నించారు. పిల్లల మాక్ అసెంబ్లీలో కాంగ్రెస్ పాలనపై విద్యార్థిని కూడా సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారని గుర్తుచేశారు. రాష్ట్రంలో ప్రజలు ఎక్కడ తిరుగుబాటు చేసినా బీఆర్ఎస్ కుట్ర చేసిందని తప్పించుకుంటున్నారని విమర్శించారు. ఆరు గ్యారెంటీల్లో ఉన్న 13 అంశాలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రజాభవన్ ధర్నాలకు అడ్డాగా మారిందని ఎండగట్టారు. ప్రజాపాలనపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఏటీఎంగా మారిందని విమర్శించారు.

రేవంత్ రెడ్డికి సహాయమంత్రిగా బండి సంజయ్

-బీఆర్ఎస్ ఎమ్మెల్యే కే.పీ.వివేకానంద

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డికి సహాయ మంత్రిగా మారిపోయారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఇద్దరు కలిసి బీఆర్ఎస్ పార్టీని లేకుండా చేయాలనీ చూస్తున్నారనీ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించారు. అన్ని వర్గాలను మోసం చేసి 11 నెలలుగా ఆటవిక పాలన చేస్తున్నా ..బండి సంజయ్ కాంగ్రెస్ సర్కారును విమర్శించడం లేదని గుర్తుచేశారు. సీఎం రేవంత్ రెడ్డి, బండి సంజయ్‌లు ఆర్.ఎస్.బ్రదర్స్‌లాగా పని చేస్తున్నారనీ, బీజేపీ ఎంపీ డి.కె.అరుణను లగచర్ల వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నా బండి సంజయ్ నోరువిప్పలేదని తెలిపారు. గిరిజన రైతులను అరెస్టు చేసినా, కొడంగల్‌ను అగ్నిగుండంగా మార్చినా స్పందించని బండి సంజయ్ కేటీఆర్ బావమర్ది ఇంట్లో పార్టీ జరిగితే స్పందించారని తెలిపారు. బండికి నెట్, వర్క్, వర్త్ ఏదీ లేదని ఎద్దేవా చేశారు. లగచర్లలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే అధికారులపై దాడులు చేశారన్నారు. కాళేశ్వరం కొట్టుకుపోయిందనీ, ఫోన్ ట్యాపింగ్ జరిగిందంటూ ఐదు సందర్భాల్లో బీఆర్ఎస్‌ను ఇరికించేందుకు కాంగ్రెస్ ప్రయత్నించి విఫలమైందని తెలిపారు.

బీఆర్ఎస్ నేత డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డికి ఎస్కార్ట్ వాహనం ఎందుకిస్తున్నారో చెప్పాలని డీజీపీనీ, సీఎస్ ను ప్రశ్నించారు. తిరుపతి రెడ్డి రజాకార్ల నాయకుడని విమర్శించారు.

ప్రభుత్వం దగ్గర విషం తప్ప విషయం లేదని తెలిపారు. రైతులు తిరుగుబాటు చేస్తే బీఆర్ఎస్ వెనుకుండి చేయించిందని అసత్య ప్రచారం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లగచర్ల గిరిజనుల పక్షాన బీఆర్ఎస్ ఉంటుంది బీఆర్ఎస్ నిలబడుతుందని స్పష్టం చేశారు.

ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాళ్ల సంఘం అధ్యక్షులుగా కృష్ణకుమార్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాళ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా కె కృష్ణకుమార్ తిరిగి ఎన్నికయ్యారు. శుక్రవారం ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా టీజీజేఎల్ఏ రాష్ట్ర అధ్యక్షులు పి మధుసూదన్‌రెడ్డి వ్యవహరించారు. నూతన అధ్యక్షులుగా కె కృష్ణకుమార్, ప్రధాన కార్యదర్శిగా కె రవీందర్‌రెడ్డి, గౌరవాధ్యక్షులుగా కెఎస్ రామారావు, అసోసియేట్ ప్రెసిడెంట్లుగా ఆర్ మాధవరావు, శాగంటి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీలుగా వి ఆంజనేయరావు, బి రాజన్న, ఆర్థిక కార్యదర్శిగా కె లక్ష్మణ్‌రావు, మహిళా కార్యదర్శిగా కె రజిత, ఉపాధ్యక్షులుగా కవితా కిరణ్, కె శశిధర్, సిహెచ్ ప్రభాకర్‌రెడ్డి, పి సంపత్, ఎస్ వెంకటేశ్వరరావు తదితరులు ఎన్నికయ్యారు. ఈ కమిటీ మూడేండ్లపాటు కొనసాగుతుంది.

కేజీబీవీ టీచర్లను రెగ్యులర్ చేయండి

- కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు తపస్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో కేజీబీవీల్లో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయుల సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని తపస్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను శుక్రవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు హన్మంతరావు, ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ కలిసి వినతిపత్రం సమర్పించారు. కేజీబీవీ టీచర్లకు మినిమం టైంస్కేల్‌ను అమలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించాలని కోరారు. స్కూల్ అసిస్టెంట్ (ఎస్ఏ) పదోన్నతులకు టెట్ మినహాయింపు విషయంలో తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. జీహెచ్ఎం స్థాయి వరకే పదోన్నతులున్నాయనీ, ఆ పై స్థాయిలో డిప్యూటీఈవో, ఎంఈవో, డైట్ లెక్చరర్ వంటి పోస్టుల పదోన్నతులకు అడ్డంకిగా ఉన్న ఏకీకృత సర్వీసు నిబంధనలు ఉన్న న్యాయపరమైన చిక్కులను తొలగించేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీఆర్ఎస్ఎం ప్రతినిధి సూరం విష్ణువర్ధన్‌రెడ్డి, సహాధ్యక్షులు బెండి ఉష, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కోట్ల కాశీరావు, కేజీబీవీ ఉపాధ్యాయులు కవిత, సాయిబిందు తదితరులు పాల్గొన్నారు.

ఇగ్నో ప్లానింగ్ బోర్డు సభ్యునిగా వెంకటరమణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ (ఇగ్నో) ప్లానింగ్ బోర్డు సభ్యునిగా హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ప్రొఫెసర్ వి వెంకటరమణ నియమితులయ్యారు. ఆయన ఈ పదవిలో మూడేండ్లపాటు కొనసాగుతారు. ఇగ్నోకు సంబంధించి పలు కార్యక్రమాలను ఆయన రూపకల్పన చేయాల్సి ఉంటుంది. ఉన్నత విద్యారంగంలో వెంకటరమణ చేసిన సేవలు ఆయన ప్రతిభను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఆయన్ను ఈ పదవికి ఎంపిక చేసింది. ఉన్నత విద్యామండలి వైస్ చైర్మెన్‌గా ఏడేండ్లపాటు సేవలందించారు. ఆర్జీయూకేటీ బాసర ట్రిపుల్‌ఐటీ ఇన్‌చార్జీ వీసీగా రెండేండ్లపాటు పనిచేశారు. ఇటీవలే ఆయన హెచ్‌సీయూలో ప్రొఫెసర్‌గా చేరారు.

వక్ఫ్‌బోర్డు చట్టం పేరుతో 90 ఎకరాల ఆక్రమణ

- ఆ బోర్డుకు సుప్రీం కోర్టు కంటే ఎక్కువ అధికారాలు : ఎంపీ కొండా

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో వక్ఫ్ బోర్డు చట్టాన్ని అడ్డుపెట్టుకుని గుట్టల బేగంపేటలో 90 ఎకరాలు ఆక్రమించుకున్నారనీ, నేటికీ ఔరంగజేబు మాదిరిగా దాడులు చేసి భూములు లాక్కుంటున్నారని బీజేపీ ఎంపీ కొండా విశ్వేశర్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్య దేశంలో అత్యుత్తమైన వ్యవస్థ సుప్రీంకోర్టు అనీ, దాని ఆదేశాలు పాటించాల్సిందేనని చెప్పారు. కానీ, కొంత మంది నాయకులు రాజ్యాంగాన్ని పట్టుకుని మరీ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగ, సెక్యులర్ స్ఫూర్తికి వ్యతిరేకంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 1995 వక్ఫ్ చట్టం ట్రిబ్యునల్‌ను తీసుకొచ్చిందన్నారు. సుప్రీంకోర్టు కంటే మించి వక్ఫ్ బోర్డుకు ఎక్కువ అధికారాలిచ్చారని విమర్శించారు. దాన్ని అడ్డం పెట్టుకుని కొంత మంది భూములను ఆక్రమిస్తున్నారని ఆరోపించారు. కుప్పలు కుప్పలుగా డాక్యుమెంట్లు, ఆధారాలున్నా ఆ భూములు తమవి లాక్కోవడం దుర్మార్గమన్నారు. ముస్లిం దేశాల్లో కూడా ఈ యాక్టు ప్రభుత్వం పరిధిలోకి వస్తుందనీ, మతం పరిధిలోకి రాదని చెప్పారు. మన దేశంలో వక్ఫ్‌బోర్డు అమలును చూసి నవ్వాలో, ఏడ్వాలో అర్థం కావడం లేదన్నారు.

కంటోన్మెంట్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి :రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-సిటీబ్యూరో, కంటోన్మెంట్

సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం శుక్రవారం కంటోన్మెంట్ బోర్డు మూడో వార్డులోని దోభీఘాట్ గ్రౌండ్‌ను ఎమ్మెల్యే గణేష్, కంటోన్మెంట్ సీఈవో మధుకర్ నాయక్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. కంటోన్మెంట్ ప్రాంత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఈ ప్రాంతం అభివృద్ధి జరగాలని డిఫెన్స్, రాష్ట్ర ప్రభుత్వం కో-ఆర్డినేట్ చేసుకొని ఎలివేటర్ కారిడార్‌పై వేగవంతంగా అడుగులు ముందుకు వేసిందన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధికి గణేష్ కృషి చేస్తున్నారన్నారు. కరీంనగర్, ఆదిలాబాద్, సిద్దిపేట ప్రాంత ప్రజలు నగరానికి రావడానికి ఎంత టైం పడుతుందో.. అల్వాల్ నుంచి అంతే టైం పడుతుందని తెలిపారు. ఇప్పటికే ఎలివేటర్ కారిడార్‌కు శంకుస్థాపన చేసుకున్నామనీ, మహానగరం దినదినాభివృద్ధి చెందుతున్న తరుణంలో మారేడుపల్లి వరకు మెట్రో అనుసంధానం పెంచామనీ చెప్పారు. ఎలివేటర్ కారిడార్‌లో భాగంగా రోడ్డు, హైవే, మెట్రో ఒకేసారి నిర్మాణం ఉంటుందన్నారు. మారేడుపల్లి నుంచి అల్వాల్ వరకు ఎలివేటర్ కారిడార్‌తో మెట్రో లింక్ ఉంటే ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు ఉండవని చెప్పారు. రవాణాపరంగా ఎలివేటర్ కారిడార్ ఉపయోగపడుతుందన్నారు. అండర్ గ్రౌండ్ డ్రయినేజీ సిస్టమ్, రోడ్లు ఇతర అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఈ గ్రౌండ్ నుంచి ఫుట్‌బాల్ ఆటగాళ్లు ఎంతోమంది వచ్చారని గుర్తు చేశారు. ఈ గ్రౌండ్‌ను స్పోర్ట్స్ అథారిటీ రాష్ట్ర ప్రభుత్వం తరఫున అభివృద్ధి చేస్తామన్నారు. ప్రభుత్వం యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ పెడుతుందని తెలిపారు. సికింద్రాబాద్‌లో ఈ గ్రౌండ్ క్రీడాకారులకు ఉపయోగపడే విధంగా మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలైన ఉచిత విద్యుత్, గ్యాస్ ఎవరికైనా రాకపోతే సంబంధిత అధికారికి చెప్పాలన్నారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలు వద్దని, ప్రాంతాలకు, రాజకీయాలకు అతీతంగా చూడాలని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డుల పైలట్ ప్రాజెక్టు ప్రాసెస్ నడుస్తున్నదన్నారు. గత పాలకులు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో బ్యాంక్ అకౌంట్ వివరాలు తీసుకోవడం లేదని, అకౌంట్ ఉందా లేదా అని మాత్రమే అడుగుతున్నారని చెప్పారు. కులం చెప్పబోమనుకుంటే 999 ఆప్షన్ ఉందని, ఈ సర్వే ఎవరికీ వ్యతిరేకం కాదన్నారు. ఇప్పటికే 30 శాతం సర్వే పూర్తయిందన్నారు. సర్వే ద్వారా సామాజిక రుగ్మతలు తొలగించొచ్చునన్నారు. సర్వేపై ఎలాంటి అపోహలూ పడొద్దన్నారు. రాజకీయ కుట్ర చేసేవారు ఇలాంటి అపోహలు సృష్టిస్తున్నారని తెలిపారు.

సన్న వడ్లకు బోనస్ ఎఫెక్ట్

- పెరిగిన విస్తీర్ణం
- తగ్గిన దొడ్డు రకాల వరి సాగు
- ఊపందుకున్న ధాన్యం కొనుగోళ్లు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి- హైదరాబాద్

రాష్ట్రంలో సన్నాల సాగు విస్తీర్ణం పెరిగింది. ఈమేరకు వ్యవసాయ శాఖ లెక్కల ప్రకారం 2023 వానాకాలంలో వరి సాగు విస్తీర్ణం 65.94 లక్షల ఎకరాలు కాగా అది ఈ ఏడాదిలో వరి సాగు విస్తీర్ణం 66.77 లక్షల ఎకరాలకు చేరింది. నిరుడు 146 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనా వేయగా, ఈసారి 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి ఉంటుందని వ్యవసాయశాఖ భావిస్తున్నది. ఈ సీజన్ నుంచే సన్న వడ్లకు కనీస మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్‌గా చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించించిన విషయం విదితమే. దీంతో ఈసారి సన్న రకాల వరి సాగు విస్తీర్ణం గతంతో పోలిస్తే 61 శాతం పెరిగింది. గత ఏడాది వరి సాగు విస్తీర్ణంలో 25.05 లక్షల ఎకరాలు (38 శాతం) సన్న రకాలుంటే.. ఈసారి 40.44 లక్షల ఎకరాలు అంటే పెరిగింది. గత ఏడాది 40.89 లక్షల ఎకరాలు దొడ్డు రకాలు సాగు చేయగా, ఈసారి 26.33 లక్షల ఎకరాల్లో ఈ సీజన్లో మొత్తం 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని పౌర సరఫరాల విభాగం అంచనా వేసింది. ధాన్యం కొనుగోళ్లకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 7411 ధాన్యం కొనుగోలు కేంద్రాలు నెలకొల్పింది. అక్టోబరు మొదటి వారం నుంచే రైతులకు అందుబాటులో ఉండేలా కొన్ని చోట్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించింది. కానీ మొదట్లో బహిరంగ మార్కెట్లో కనీస మద్దతు ధర కంటే ఎక్కువ ధర ఉండటంతో కొనుగోలు కేంద్రాల కంటే బయట వ్యాపారులకు అమ్ముకునేందుకు రైతులు మొగ్గు చూపారు. దీంతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రద్దీ గతంతో పోలిస్తే తగ్గింది. నవంబర్ మొదటి వారం నుంచి ధాన్యం కొనుగోళ్లు రాష్ట్ర వ్యాప్తంగా ఊపందుకున్నాయి. ఇప్పటివరకు నవంబర్ 14వ తేదీ నాటికి కొనుగోలు కేంద్రాల ద్వారా రాష్ట్రంలో 1.41 లక్షల మంది రైతుల నుంచి 9.58 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సివిల్ సప్లయిస్ విభాగం కొనుగోలు చేసింది. అందులో 7.49 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు వడ్లు, 2.09 లక్షల టన్నుల సన్న వడ్లు. ధాన్యం అమ్మిన రైతులకు ప్రభుత్వం చెల్లింపులను కూడా వేగవంతం చేసింది. సన్న వడ్ల బోనస్ కింద రూ.33 కోట్లు అదనంగా కేటాయించింది. గత ఏడాది ఇదే సమయానికి 9.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు జరిగాయి. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఇబ్బంది పడకుండా ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకుంది. ఎక్కడైనా మిల్లర్లు, వ్యాపారులు రైతులను ఇబ్బంది పెట్టే చర్యలకు పాల్పడితే ఎస్మా ప్రయోగించాలని ఇటీవలే ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోళ్లు సక్రమంగా నిర్వహించేందుకు ఉమ్మడి జిల్లాల వారీగా ఐఏఎస్ అధికారులనూ నియమించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.

బస్తీ నిద్రలో రాజాసింగ్‌కు చోటేది?

- పార్టీ పట్టించుకోవడం మానేసిందా!
- బీజేపీ ఆఫీసుకూ దూరంగానే
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాజాసింగ్ మధ్య గ్యాప్ తీవ్రమంటూ ప్రచారం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్‌లో ఏకైక బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్‌ను ఆ పార్టీ పట్టించుకోవడం మానేసిందా? బస్తీ నిద్ర కార్యక్రమంలో కావాలనే ఆయన పేరును తప్పించిందా? కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి, రాజాసింగ్‌కు అస్సలు పొసగటం లేదా? అందుకే ఆ ఎమ్మెల్యే బీజేపీ ఆఫీసు మెట్లు ఎక్కడం లేదా? జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే అది నిజమే కాబోలు అనిపిస్తోంది. జీహెచ్ఎంసీ ఎన్నికలకు ఇప్పటి నుంచే సన్నాహాలు మొదటుపెట్టిన కమలం పార్టీ..మూసీ ప్రక్షాళనలో భాగంగా పరివాహక ప్రాంతాల్లో ఇండ్లను ప్రభుత్వం కూల్చేయటాన్ని తనకు అనుకూలంగా మార్చుకునేందుకు ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చూస్తున్నది. సబర్మతి, గంగా నదుల ప్రక్షాళన అంశాన్ని సీఎం, మంత్రులు బలంగా తీసుకురావడంతో మూసీ ప్రక్షాళనకు వ్యతిరేకం కాదు..పేదల ఇండ్లను కూల్చడానికే వ్యతిరేకమని గళాన్ని మార్చింది. మూసీ ప్రక్షాళన, హైడ్రా విషయంలో ఇప్పటికే పలువురు బీజేపీ నేతలు భిన్నాభిప్రాయాలను వినిపించిన విషయం తెలిసిందే. దీన్నిబట్టే ఆ పార్టీలో నేతల మధ్య అంతర్గత పోరు జరుగుతున్నదని స్పష్టంగా అర్థమవుతున్నది. ప్రభుత్వం పేదల ఇండ్లను కూల్చటాన్ని రాజకీయ అస్త్రంగా మార్చుకుని ముందుకు సాగేందుకు బీజేపీ బస్తీ నిద్ర కార్యక్రమాన్ని తలపెట్టింది. బోడుప్పల్ నుంచి పాతబస్తీ వరకు మూసీ పరివాహక ప్రాంతాల్లో 20 చోట్లను ఎంపిక చేసింది. ఆ ప్రాంతాల్లో బీజేపీ నేతలు 16న రాత్రి అక్కడకెళ్లి స్థానికులతో రచ్చబండ నిర్వహించనున్నారు. బాధితుల ఇండ్లలోనే భోజనం చేసి అక్కడే నిద్రించనున్నారు. ఇదీ ఆ ప్రోగ్రాం కార్యాచరణ. 20 ప్రాంతాల్లో పాల్గొనే ముఖ్య నేతల పేర్లనూ ప్రకటించింది. అందులో హైదరాబాద్‌లో ఆ పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్న ఏకైక ఎమ్మెల్యే రాజాసింగ్‌కు మాత్రం చోటు దక్కలేదు. ఇతర జిల్లాలకు చెందిన నేతలకు చోటిచ్చి ఆయనకు ఎందుకివ్వలేదనేది చర్చనీయాంశంగా మారింది. గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో రాజాసింగ్ తన అనుచరులకు కార్పొరేటర్లుగా పోటీ చేసే అవకాశం కల్పించే విషయంపై పెద్ద గలాట చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో ఆయన్ను కొంత కాలం పాటు పార్టీ సస్పెండ్ చేసిన విషయం విదితమే. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ ఆయన తీరు సరిగా ఉండటం లేదనీ, మరో అభ్యర్థికి సీటిస్తారనే చర్చ కూడా జరిగింది. కానీ, జాతీయ నాయకత్వం రాజాసింగ్ వైపే మొగ్గుచూపింది. సీటిచ్చింది. హైదరాబాద్‌లో గెలిచింది ఆయనొక్కడే. వరుసగా మూడు సార్లు గెలిచిన రాజాసింగ్‌ను కాదని ఎల్పీనేతగా మహేశ్వర్‌రెడ్డిని పార్టీ ప్రకటించింది. ఆ పదవి రాజాసింగ్‌కు దక్కకుండా చేయడంలో సీనియర్లు కీలక పాత్ర పోషించారనే విమర్శ ఉంది. ఈ క్రమంలోనే రాజాసింగ్‌కు, కిషన్‌రెడ్డికి బాగా గ్యాప్ వచ్చినట్టు ప్రచారం జరుగుతున్నది. తనను పార్టీలో తొక్కేస్తున్నారనే భావనతో ఉన్న ఆయన గోషామహల్ నియోజకవర్గానికే పరిమితమయ్యారు. పార్టీతోనూ అంటీముట్టనట్టుగానే ఉన్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా జరిగిన ఆ పార్టీ ఎల్పీ సమావేశాలకూ దూరంగా ఉంటున్నారు. మొక్కుబడిగా ఒకటెండ్రు రోజులు అసెంబ్లీ సమావేశాలకు హాజరైపోతున్నారు. ఆయన బీజేపీ ఆఫీసు మెట్లు ఎక్కడం చూసి చాలా కాలమైంది. ఈ నేపథ్యంలోనే పార్టీని సీనియర్లు కూడా ఆయన్ను క్రమంగా దూరం పెడుతున్నట్టు, పొమ్మనలేక పొగబెడుతున్నట్టు తెలిసింది. అందుకే ఆయనకు బస్తీ నిద్ర కార్యక్రంలో చోటివ్వలేదనే చర్చ నడుస్తున్నది.

'క్లైమేట్ ఫైనాన్స్' అనేది 'పెట్టుబడి లక్ష్యం' కాదు

- కాప్29లో స్పష్టం చేసిన భారత్
- చర్చల నుంచి అర్జెంటీనా వాకౌట్
- హాజరు కాని ఫ్రాన్స్ మంత్రి



బాకు, న్యూఢిల్లీ : వాతావరణ మార్పులను ఎదుర్కొవడానికి వర్ధమాన, పేద దేశాలకు చేసే ఆర్థిక సహాయం (క్లైమేట్ ఫైనాన్స్) పెట్టుబడి లక్ష్యం కాదని భారత్ స్పష్టం చేసింది. అభివృద్ధి చెందుతున్న దేశాలకు అభివృద్ధి చెందిన దేశాలు ఆర్థిక మద్దతు ఖచ్చితంగా చేయాలని భారత్ వక్కానించింది. బాకులో జరుగుతున్న కాప్29లో భారత్ ఈ విషయాన్ని వెల్లడించింది. పేద, అభివృద్ధి చెందుతున్న దేశాలు పునరుత్పాదక ఇంధనలు వినియోగించడాన్ని ప్రోత్సహించడాన్ని, వినియోగాన్ని సులభతరం చేయడానికి అవసరమైన ఆర్థిక సాయం చేయడాన్ని అభివృద్ధి చెందిన దేశాలు 'పెట్టుబడి లక్ష్యాలు'గా చూడ కూడదని భారత్ పేర్కొంది. అలాగే క్లైమేట్ ఫైనాన్స్ ఎవరు అందించాలి, ఎవరు సమీకరించాలి అనే దాన్ని పారిస్ ఒప్పందం స్పష్టంగా పేర్కొందని కూడా భారత్ గుర్తు చేసింది. భారత ప్రధాన సంధానకర్త నరేష్ పాల్ గాంగ్వార్ ఈ వివరాలను కాప్ 29 సదస్సులో మాట్లాడుతూ తెలిపారు. నరేష్ పాల్ గాంగ్వార్ చేసిన ప్రసంగాన్ని భారత పర్యావరణ మంత్రిత్వ శాఖ అధికారికంగా శుక్రవారం విడుదల చేసింది. 'వాతావరణ మార్పులకు వ్యతిరేకంగా పోరాటంలో మేం కీలకమైన దశలో ఉన్నాం. మనం ఇక్కడ (బాకులో) నిర్ణయించుకోవాల్సింది ప్రపంచానికి ముఖ్యంగా గ్లోబల్ సౌత్‌కు ప్రధానమైన ఉపశమన చర్యలు తీసుకోవాలి, ఆర్థిక సహాయం స్వీకరించడానికి వీలు కల్పించాలి. అప్పుడే కాప్ చారిత్రాత్మకం అవుతుంది' అని గాంగ్వార్ పేర్కొన్నారు. అజర్‌బైజాన్‌లోని బాకులో జరుగుతున్న ఐరాస కాప్29లో సాంకేతిక, గ్లోబల్ వార్మింగ్ వంటి అంశాలపైనా చర్చలు జరుగుతున్నా..'క్లైమేట్ ఫైనాన్స్' అనేదే ప్రధాన అంశంగా ఉన్న సంగతి తెలిసిందే. క్లైమేట్ ఫైనాన్స్‌పై నూతన కలెక్టివ్ క్వాంటిఫైడ్ గోల్ (ఎన్‌సిక్యూజి) నిర్ణయించడమే ప్రధాన ఎజెండాగా ఈ సమావేశం ప్రారంభమయింది. 2009లో అంగీకరించబడిన దాని ప్రకారం 2025 ఏడాది వరకూ సంవత్సరానికి 100 బిలియన్ల డాలర్లను అందించాలి. అయితే ఇది 2022లో ఒక్కసారి మినహా ఎప్పుడూ అమలుకాలేదు.

బాకులో జరుగుతున్న చర్చల నుంచి అర్జెంటీనా ప్రతినిధులు వాకౌట్ చేశారు. ఆ దేశ అధ్యక్షులు జేవియర్ మిలీ ఆదేశాల మేరకే ప్రతినిధులు ఈ నిర్ణయం తీసుకున్నారు. బాకు నుంచి నిష్క్రమించారు. కాగా, జేవియర్ మిలీ వాతావరణ సంక్షోభాన్ని 'సోషలిస్ట్ అబద్ధం' అని గతంలోనే విమర్శించారు. గత ఏడాది ఎన్నికల ప్రచారంలో 'పారిస్ ఒప్పందం' నుంచి వైదొలగుతామని ప్రకటించారు. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికైన దగ్గర నుంచి పారిస్ ఒప్పందం భవిష్యత్‌పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అర్జెంటీనా బాటలో మరిన్ని దేశాలు నడిచే అవకాశం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే బాకు సమావేశాలకు దూరంగా ఉండాలని ఫ్రాన్స్ నిర్ణయం తీసుకుంది. షెడ్యూల్ ప్రకారం ఈ సమావేశాలకు మంత్రి అగ్నెస్ రునచెర్ పాల్గొనవల్సి ఉంది. అయితే మంత్రి చివరి క్షణంలో తన పర్యటనను రద్దు చేసుకుంటున్నట్లు ప్రకటించారు.

ఇగ్నో ప్లానింగ్ బోర్డు సభ్యునిగా వెంకటరమణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ (ఇగ్నో) ప్లానింగ్ బోర్డు సభ్యునిగా హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ప్రొఫెసర్ వి వెంకటరమణ నియమితులయ్యారు. ఆయన ఈ పదవిలో మూడేండ్లపాటు కొనసాగుతారు. ఇగ్నోకు సంబంధించి పలు కార్యక్రమాలను ఆయన రూపకల్పన చేయాల్సి ఉంటుంది. ఉన్నత విద్యారంగంలో వెంకటరమణ చేసిన సేవలు ఆయన ప్రతిభను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఆయన్ను ఈ పదవికి ఎంపిక చేసింది. ఉన్నత విద్యామండలి వైస్ చైర్మెన్‌గా ఏడేండ్లపాటు సేవలందించారు. ఆర్జీయూకేటీ బాసర ట్రిపుల్‌ఐటీ ఇన్‌చార్జీ వీసీగా రెండేండ్లపాటు పనిచేశారు. ఇటీవలే ఆయన హెచ్‌సీయూలో ప్రొఫెసర్‌గా చేరారు.

ఎస్‌హెచ్‌జీలకు సోలార్ ప్లాంట్లు

- సమీక్షా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘాల సభ్యులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం ప్రజాభవన్‌లో జరిగిన అధికారుల సమావేశంలో ఆయా సంఘాల ఫెడరేషన్లకు అవసరమైన స్థలాలను సేకరించి, వారికి లీజుకు ఇవ్వాలని కోరారు. సోలార్ పవర్ ఉత్పత్తికి అవసరమైన ఆర్థిక నిధుల కోసం బ్యాంకర్లతో సమావేశాలు ఏర్పాటు చేసి రుణాలు ఇప్పించాలని చెప్పారు. రుణాల రీ పేమెంట్ లో స్వయం సహాయక సంఘాల సభ్యులు 99 శాతం ప్రగతిని కనబరుస్తున్నారనీ, వీరికి రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు ఆసక్తిగా ఉన్నారని తెలిపారు. సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, ట్రాన్స్‌కో సీఎమ్‌డీ కృష్ణభాస్కర్, రెడ్కో సీఎమ్‌డీ వావిలాల అనీల తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ రైల్వే స్టేషన్ నుంచి సరుకు రవాణా ప్రారంభం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

హైదరాబాద్ డివిజన్‌లోని బాలానగర్ రైల్వే స్టేషన్ నుంచి తొలిసారిగా సరుకు రవాణా ప్రారంభమైంది. శుక్రవారం ఈ స్టేషన్ నుంచి న్యూ మోడిఫైడ్ గూడ్స్ (ఎన్ఎమ్‌జీ) రేకుల ద్వారా ఎలక్ట్రిక్ ఆటోలను ఢిల్లీలోని బిజ్వాసన్ రైల్వేస్టేషన్‌కు రవాణా చేశారు. 1,770 కిలోమీటర్ల దూరానికి ఆటోలను రవాణా చేయడం ద్వారా దక్షిణ మధ్య రైల్వేకు రూ17.5 లక్షల ఆదాయం సమకూరినట్టు హైదరాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ లోకేష్ విష్ణోయ్ తెలిపారు. తొలిసారిగా రవాణా జరుగుతున్న బాలానగర్ రైల్వేస్టేషన్‌ను ఆయనతోపాటు హైదరాబాద్ డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ అనిరుధ్ పామర్ జెడ్, హైదరాబాద్ డివిజన్ సీనియర్ డివిజనల్ ఆపరేషనల్ మేనేజర్ వీ విద్యాధర్ సందర్శించారు. ప్రయాణీకుల కోచ్‌లను ఎన్ఎమ్‌జీ రేక్‌లుగా మార్చి వాటిద్వారా కార్లు, ఆటోలు, మోటార్ సైకిళ్లు, స్కూటర్లు, తేలికపాటి వాణిజ్య వాహనాల రవాణాకు ఉపయోగిస్తున్నట్టు వారు తెలిపారు.

కవచ్ 4.0 వెర్షన్ ఏర్పాటు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సనత్‌నగర్ - వికారాబాద్ సెక్షన్‌లో 63 రూట్ కిలోమీటర్ల మేర రైలు ప్రమాదాల నివారణకు ఉద్దేశించిన కవచ్ 4.0 వెర్షన్‌ను విజయవంతంగా ఏర్పాటు చేసినట్టు దక్షిణ మధ్య రైల్వే శుక్రవారంనాడొక పత్రికా ప్రకటనలో తెలిపింది. ఈ సాంకేతికతను స్వదేశీంగా అభివృద్ధి చేసినట్టు వివరించారు. జోన్ పరిధిలో మొత్తం 1,465 రూట్ కి.మీ., మేర ఏర్పాటు చేశామన్నారు.

సింగరేణిలో 36 శాతం లాభాల వృద్ధి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సింగరేణి కాలరీస్‌లో తొలి ఆరునెలల్లో లాభాల వృద్ధి 36 శాతానికి పెరిగిందని ఆ సంస్థ సీఎమ్‌డీ ఎన్ బలరాం తెలిపారు. ఆర్థిక క్రమశిక్షణ వల్లే లాభాలు పెరిగాయనీ, అధికారులు, ఉద్యోగులు, కార్మికుల సమిష్టి కృషి వల్లే ఇది సాధ్యమైందని పేర్కొన్నారు. కార్మికులకు లాభాల వాటా, దీపావళి బోనస్‌లు ఇచ్చామనీ, దీనితో వారిలో మరింత ఉత్సాహం పెరిగిందన్నారు.

రాష్ట్రంలో అల్లెగ్రో పరిశోధన కేంద్రం

- ప్రత్యక్షంగా 500 మందికి ఉపాధి : ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అల్లెగ్రో పరిశోధన కేంద్రం ఏర్పాటుతో రాష్ట్రంలో 500 మందికి ఉద్యోగాలు లభిస్తాయని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో అల్లెగ్రో కంపెనీ ప్రతినిధులతో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుంది. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ విద్యుత్తు వాహనాల తయారీలో ఉపయోగించే మ్యాగ్నెటిక్, సెన్సర్లు, చిప్‌ల తయారీలో దిగ్గజ సంస్థ అయిన అల్లెగ్రో రాక.. రాష్ట్రంలో సెమీకండక్టర్ పరిశ్రమకు ఊతమిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యుత్ వాహనాల సిగ్నల్ డిజైన్, వెరిఫికేషన్, వ్యాలిడేషన్‌తో పాటు రోబోటిక్ ఆటోమేషన్‌లో కూడా అల్లెగ్రా చిప్‌లను రూపొందిస్తుందని వెల్లడించారు. బీఎండబ్ల్యు విద్యుత్ కార్ల తయారీ సంస్థతో పాటు ఈవీ రంగంలో బ్యాటరీల నిర్వహణ, పవర్ చిప్‌ల తయారీలో ఈ సంస్థ అగ్రగామిగా ఉందని తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చే కంపెనీలకు ప్రభుత్వం అన్ని రకాలుగా సహాయ, సహకారాలు అందిస్తుందని మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అల్లెగ్రో మైక్రోసిస్టమ్స్ సీఈఓ వినీత్ నర్గోల్వాలా, సుమన్ నారాయణ్, మ్యాక్స్ గ్లోవర్ తదితరులు పాల్గొన్నారు.

టూరిజం ప్రమోషన్ కోసం నూతన కమిటీ

- పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణలో టూరిజం ప్రమోషన్ కోసం త్వరలో నూతన కమిటీని ఏర్పాటు చేయనున్నట్టు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో గల హైటెక్స్‌లో నిర్వహించిన "ట్రవెర్నియా ఫెస్ట్"కు ముఖ్యతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన కమిటీకి సంబంధించి కార్యాచరణ రూపొందిస్తున్నామనీ, త్వరలో వివరాలు వెల్లడిస్తామని ప్రకటించారు. టూరిస్టులతో పాటు జాతీయ, అంతర్జాతీయ సదస్సులు, సమావేశాలు, అధికారిక కార్యక్రమాలు, ఆయా పనుల నిమిత్తం తెలంగాణకు వచ్చే వారిని పర్యాటక ప్రాంతాలకు తీసుకెళ్లేందుకు వీలుగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. వచ్చిన ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూఎన్ టూరిజం అంబాసిడర్ కార్ల్ జోషువా, ప్రముఖ చరిత్రకారులు డా. సిన్హారాజా తమ్మిట, ట్రవేర్నియా ఫెస్ట్ వ్యవస్థాపకులు డా. అంతొని విపిన్ తదితరులు పాల్గొన్నారు.

కులాలు, భాష పేరుతో ప్రజల విభజన దురదృష్టకరం

- కులాలు, భాష పేరుతో ప్రజల విభజన దురదృష్టకరం
- 21 నుంచి లోకమంథన్ భాగ్యనగర్ -2024
- అందులో గిరిజన కళాకారులు కళా, చేతివృత్తి ప్రదర్శనలు : కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దేశంలో కులాలు, భాష పేరుతో ప్రజలను విభజించే ప్రయత్నం చేయడం దురదృష్టకరమని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి అన్నారు. లోకమంథన్ భాగ్యనగర్-2024 కార్యక్రమం ఈ నెల 21న శిల్పారామంలో ప్రారంభమవుతుందని తెలిపారు. దక్షిణ భారతదేశంలో నిర్వహించడం ఇదే తొలిసారి అని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లోని టూరిజం ప్లాజాలో ఆయన మీడియాతో మాట్లాడారు. వనవాసీ, గ్రామవాసీ, నగరవాసీ ఈమూడు కలిస్తేనే భారతవాసీ అన్నారు. సరైన సమయంలో రాజకీయాలకతీతంగా జాతీయ భావజాలంతో లోకమంథన్ కార్యక్రమం హైదరాబాద్ వేదికగా జరగడం గొప్ప విషయమని చెప్పారు. ఆ కార్యక్రమంలో వెయ్యిమందికిపైగా గిరిజన కళాకారులు పాల్గొని తమ చేతివృత్తులు, కళారూపాలను ప్రదర్శిస్తారనీ, స్టాల్స్‌లో ప్రజలకు తమ నైపుణ్యాలను వివరిస్తారని తెలిపారు. ప్రపంచాన్ని అర్థం చేసుకోవడం, సమస్యల మీద చర్చ జరపడం, ప్రపంచంలోని సమస్యల పరిష్కారం కోసం ఆలోచనా విధానాన్ని ఏర్పాటు చేసుకోవడం, దానికి కావాల్సిన వ్యవస్థను నిర్మాణ చేసుకోవడం అనే అంశాలపై ప్రధానంగా చర్చలు జరుగుతాయని చెప్పారు. 21న తేదీన స్టాల్స్, ఎగ్జిబిషన్స్, రిజిస్ట్రేషన్ ఉంటుందనీ, ఆ కార్యక్రమాన్ని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ప్రారంభిస్తారని తెలిపారు. 22న ద్రౌపది ముర్ము చేతుల మీదుగా లోకమంథన్ కార్యక్రమం ప్రారంభం అవుతుందని చెప్పారు.

సియోల్‌లో హన్‌నది పరిశీలించిన స్పీకర్ బృందం



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

గతంలో మురికి, కాలుష్యాన్ని వెదజల్లుతూ...సియోల్ నగరం మధ్య నుంచి ప్రవహించే హన్‌నదిని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ నేతృత్వంలోని బృందం పరిశీలించింది. సౌత్ కొరియా పర్యటనలో భాగంగా శుక్రవారం ఆ దేశానికి చేరుకుంది. ఇరవై ఏండ్ల క్రితం ఆ నదిని శుభ్రం చేసి సుందరంగా తీర్చిదిద్దారని స్పీకర్ తెలిపారు. అదే విధంగా చియాంగీచాన్ నది వెంట మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు పర్యాటకం బాగా అభివృద్ధి చేశారని తెలిపారు. అదే తరహాలో హైదరాబాద్‌లోని మూసీ నది పరిస్థితి ఉందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మూసీనది పునరుజ్జీవనం, సుందరీకరణ పూర్తి చేస్తే హైదరాబాద్ నగరం పర్యాటక ప్రదేశంగా మారబోతున్నదని చెప్పారు. ఈ పర్యటన బృందంలో శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, వైస్ చైర్మెన్ బండా ప్రకాశ్ ముదిరాజ్, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి. నరసింహాచార్యులు ఉన్నారు.

19న వరంగల్‌కు సీఎం రేవంత్ రెడ్డి

- బహిరంగసభకు ఏర్పాట్లు
- లోటుపాట్లు తలెత్తకుండా చర్యలు
- అధికారులకు మంత్రి కొండాసురేఖ ఆదేశాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఈ నెల 19న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి వరంగల్‌లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కాళోజీ కళాక్షేత్రం ప్రారంభించడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు. ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తి కావస్తున్న నేపథ్యంలో ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మహిళా స్వయం సహాయక బందాలు, జిల్లా సమైఖ్య సభ్యులు, గ్రామ సమైఖ్య సభ్యులకు వివిధ శాఖల వారీగా ఈ సందర్భంగా ఆస్తులను పంపిణీ చేయనున్నారు.

ముఖ్యమంత్రి వరంగల్ పర్యటన నేపథ్యంలో రాష్ట్ర దేవాదాయ అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులకు దిశానిర్దేశం చేశారు. వరంగల్‌లో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై శుక్రవారం సచివాలయంలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రూట్ మ్యాప్, వేదిక ఏర్పాట్లు, పార్కింగ్ తదితర లాజిస్టిక్ అంశాలపై అధికారులతో చర్చించారు. భద్రత పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు చర్యలపై సమీక్షించారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని మంత్రి సురేఖ ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనను అందరం కలిసి దిగ్విజయం చేయాలని పేర్కొన్నారు. మహిళలు ఎక్కువ దూరం నడవకుండా పక్కాగా పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులను కోరారు.

వేం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలు, చిన్నారుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం గతేడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు విజువల్స్ ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున విస్తృతంగా ప్రచారం చేయాలని పేర్కొన్నారు. 19న వరంగల్‌లో జరగనున్న ముఖ్యమంత్రి పర్యటన, ప్రజా పాలన విజయోత్సవ సభ గురించి ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ద్వారా విస్తతంగా ప్రచారం నిర్వహించాలని కోరారు. అధికారులంతా సమన్వయంతో ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేసేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఏడాది కాలంలో తెలంగాణను దేశంలోనే రోల్ మోడల్‌గా నిలిపారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా వేలాది కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులే నిదర్శమని చెప్పారు. రోడ్లు, భవనాలశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాస్ రాజు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సమచ్చార, పౌరసంబంధాల శాఖ కమిషనర్ హరీష్, ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

'వాయనాడ్ విపత్తు'పై పిటిషన్ వాయిదా

కొచ్చి : ముండక్కై-చురల్‌మల కొండచరియల విపత్తుపై దాఖలైన సుమోటో పిటిషన్‌ను కేరళ హైకోర్టు వాయిదా వేసింది. ఈ కేసును వచ్చే వారం పరిశీలిస్తామని కోర్టు ప్రకటించింది. కొండచరియలు విరిగిపడిన విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించలేమని కేంద్రం తేల్చిచెప్పిందని రాష్ట్ర ప్రభుత్వం కోర్టుకు నివేదించింది. ఇందుకు సంబంధించి కేంద్రం ఇచ్చిన లేఖను ప్రభుత్వం ముందుంచింది. వాయనాడ్‌లో సంభవించిన విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించాలని అమికస్ క్యూరీ రంజిత్ థంపన్ గతంలో నివేదిక సమర్పించారు. ఈ అంశంపై తన వైఖరిని తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది. జాతీయ విపత్తుగా ప్రకటించేందుకు నిపుణుల కమిటీ సంప్రదింపులు జరుపుతోందని కేంద్రం గతంలోనే సమాధానం ఇచ్చింది. అయితే, వాయనాడ్ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించలేమని కేంద్ర ప్రభుత్వం కేరళకు ఇటీవల తెలియజేసింది. కేంద్ర హెూంశాఖ, సహాయ మంత్రి నిత్యానంద రాయ్ ఢిల్లీలోని కేరళ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి కేవీ థామస్‌కు సమాచారం అందించారు. కేరళ లేవనెత్తిన ప్రధాన డిమాండ్లన్నింటినీ కేంద్రం తోసిపుచ్చింది.

రాష్ట్రం పట్ల కేంద్రం వివక్ష : కేరళ ఆర్థిక మంత్రి కెఎన్ బాలగోపాల్

వాయనాడ్ కొండచరియలు విరిగిపడిన బాధితులకు సహాయాన్ని అందించడానికి నిరాకరించిన కేంద్ర ప్రభుత్వాన్ని కేరళ ఆర్థిక మంత్రి కెఎన్ బాలగోపాల్ తీవ్రంగా విమర్శించారు. జులై 2024లో జరిగిన ఈ దుర్ఘటనలో దాదాపు 400 మంది ప్రాణాలు కోల్పోగా, 100 మందికి పైగా గల్లంతు అయ్యారు. విపత్తు తీవ్రతగా ఉన్నప్పటికీ దీనిని జాతీయ విపత్తుగా ప్రకటించి, అవసరమైన సహాయాన్ని అందించాలని కేరళ చేసిన అభ్యర్థనను కేంద్ర ప్రభుత్వం తిరస్కరించిందని బాలగోపాల్ పేర్కొన్నారు. ఈ నిర్ణయాన్ని రాష్ట్రం పట్ల వివక్షగా వర్ణించారు. కేరళ భారతదేశంలోనే ఉందని ప్రతిరోజు కేంద్ర ప్రభుత్వానికి గుర్తు చేయాల్సిన పరిస్థితి ఉందని బాలగోపాల్ కేంద్ర ప్రభుత్వ వైఖరిపై ఘాటు విమర్శలు చేశారు. కేరళ ప్రజల పట్ల కేంద్రం అవమానకరంగా వ్యవహరిస్తుందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం సహాయం అందించడానికి నిరాకరించడం రాష్ట్రానికి వ్యతిరేకంగా రాజకీయ పక్షపాతాన్ని సూచిస్తుందని బాలగోపాల్ పేర్కొన్నారు.

'ట్రంప్-2' ఆరోగ్య కార్యదర్శిగా 'యాంటీ వ్యాక్సిన్'

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యాంటీ వ్యాక్సిన్ రాబర్ట్ ఎఫ్. కెన్నెడీ జూనియర్‌ను ఆరోగ్య కార్యదర్శిగా నియమించారు. కెన్నెడీ జూనియర్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్ అండ్ హ్యూమన్ సర్వీసెస్ (హెచ్‌హెచ్ఎస్) కార్యదర్శిగా నియమితులయ్యారు. రెండవ ట్రంప్ పరిపాలనలో కెన్నెడీ జూనియర్‌కు ముఖ్యమైన స్థానం ఉంటుందని నివేదికల మధ్య ఈ ప్రకటన వెలువడింది.

అధ్యక్ష పదవికి పోటీలో నిలిచిన రాబర్ట్ ఎఫ్. కెన్నెడీ జూనియర్ అనంతరం పోటీ నుంచి వైదొలిగి ట్రంప్‌కు మద్దతు పలికారు. కెన్నెడీ కొన్నేళ్ళుగా అమెరికాలో టీకా వ్యతిరేక సిద్ధాంతకర్తలలో ప్రముఖంగా ఉన్నారు. ట్రంప్ ఎన్నికల విజయం తర్వాత తన ప్రసంగంలో మంచి రోజులను ఆస్వాదించమని పర్యావరణవేత్త అయిన కెన్నెడీ జూనియర్‌ను కోరారు.

దేశ ఆరోగ్య సంక్షోభానికి దోహదపడే హానికరమైన రసాయనాలు, కాలుష్య కారకాలు, పురుగుమందులు, ఫార్మాస్యూటికల్ ఉత్పత్తులు మరియు ఆహార సంకలనాల నుండి ప్రతి ఒక్కరినీ రక్షించడంలో హెచ్.హెచ్.ఎస్ కీలక పాత్ర పోషిస్తుందని ట్రంప్ అన్నారు. కెన్నెడీ వ్యాక్సిన్‌ల గురించి తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేశారని ఆరోపించారు. రాబర్ట్ జూనియర్ యుఎస్ మాజీ అధ్యక్షుడు జాన్ ఎఫ్.కెన్నెడీ మేనల్లుడు, మాజీ సెనేటర్ రాబర్ట్ ఎఫ్ కెన్నెడీ కుమారుడు.

ముంపు ముప్పు తప్పేదెప్పుడు..?

కాళేశ్వరం బ్యాక్ వాటర్‌తో తిప్పలు | పరిసర గ్రామాల్లో వందల ఎకరాల్లో పంటలు మునక

- హామీలకే పరిమితమవుతున్న కరకట్ట నిర్మాణం
- వర్షాకాలం రాగానే అన్నదాతల ఆందోళన

గతంలో గోదారి జలాలతో సిరులు పండించిన రైతులు.. ఇప్పుడు అవే జలాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ కారణంగా పరిసర గ్రామాల్లో పంట పొలాలు నీట మునగడంతో వేసిన పంటంతా వరద పాలవుతోంది. ఐదేండ్లుగా ఈ పొలాల్లో పంటలు వేయాలంటేనే భయపడాల్సిన పరిస్థితి. ఏటా గోదావరి ఉప్పొంగి ప్రవహించడం.. అప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టులో నీటి నిల్వ ఉండటంతోపాటు అధికంగా వచ్చే వరద నీరు సమీప గ్రామాల్లో పంట పొలాలను ముంచెత్తుతోంది. దీంతో ఖరీఫ్ పంటలు వేసిన రైతులు ఆదిలోనే నష్టాలు చవిచూడాల్సి వస్తోంది. ఈ సమస్య పరిష్కారానికి గత ప్రభుత్వం కరకట్ట నిర్మాణం చేపడతామని హామీనిచ్చినప్పటికీ కార్యరూపం దాల్చలేదు. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం కరకట్ట నిర్మాణానికి నిధులు కేటాయించామని చెబుతున్నా కాగితాలకే పరిమితవుతోంది. ఫలితంగా అన్నదాతలు నష్టపోవాల్సి వస్తోంది.





నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన కాళేశ్వరం ప్రాజెక్టుతో మేలు జరగడం పక్కన పెడితే.. నష్టం మాత్రం చవి చూడాల్సి వస్తోంది. గోదావరి, ప్రాణహిత నదుల నుంచి వచ్చే నీరు సముద్రంపాలు కాకుండా వాటిని ఒకే దగ్గర నిల్వ చేయాలని గత ప్రభుత్వం భావించింది. తద్వారా లక్షల ఎకరాలకు సాగు నీరందించాలనే ఉద్దేశంతో కాళేశ్వరం వద్ద భారీ ప్రాజెక్టు నిర్మించింది. ఈ ప్రాజెక్టు దిగువన మంచిర్యాల జిల్లాలో అన్నారం, సుందిళ్ల(పార్వతి), ఎల్లంపల్లి బ్యారేజీలను నిర్మించింది. ప్రతి ఏటా ఎగువ నుంచి వచ్చే నీటిని వీటిలో నిల్వ చేస్తోంది. ఐదేండ్ల కిందట ఈ ప్రాజెక్టుతోపాటు బ్యారేజీలు పూర్తికావడంతో నీటిని నిల్వ చేస్తోంది. ఈ ఏడాది మాత్రం ప్రాజెక్టుకు గండి పడిందనే కారణంగా ప్రభుత్వం నీటి నిల్వ చేయలేదు. కానీ నాలుగేండ్లుగా అన్నారం బ్యారేజీ దిగువన ఉన్న జైపూర్ మండలంలోని వేలాల, శివ్వారం గ్రామ పరిసరాల్లోని వందల ఎకరాల భూములు ముంపునకు గురవుతున్నాయి.

వేలాలలో సుమారు 100 ఎకరాల వరకు ముంపునకు గురికాగా.. శివ్వారంలో సుమారు 31 ఎకరాల వరకు ముంపునకు గురవుతున్నట్టు అధికారులు గుర్తించారు. ప్రతి ఏటా వరదలు రావడంతో ఈ బ్యారేజీ దిగువన ఉన్న పంట పొలాలు వరద పాలవుతున్నాయి. పొలాల్లోని వ్యవసాయ పరికరాలు, రసాయనిక ఎరువులు కొట్టుకుపోవడంతోపాటు ఒండ్రు మట్టి కొట్టుకొస్తుండటంతో నేల సారం దెబ్బతింటోందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ప్రతి ఏటా ఇదే సమస్య ఎదురవుతుండటం కారణంగా ఆయా గ్రామాల్లోని రైతులు వ్యవసాయం చేయాలంటేనే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది.

ముంపుతో పంటలన్నీ నాశనం

కాళేశ్వరం బ్యాక్ వాటర్ కారణంగా మా గ్రామంలో సుమారు 30 ఎకరాల వరకు ముంపునకు గురవుతోంది. పంటలు వేయగానే వరద రావడంతో నీటిలో మునిగిపోతుంది. నష్ట పరిహారం డబ్బులు మంజూరయ్యాయని చెబుతున్నా చేతికివ్వడం లేదు. వరద నీరు రాకుండా కరకట్ట కడతామని చెబుతున్నా కార్యరూపం దాల్చడం లేదు.

- రైతు అడెపు లింగయ్య, శివ్వారం



హామీలకే పరిమితం..!

ప్రతి ఏటా వర్షాకాలం రాగానే ఈ బ్యారేజీ పరిసర గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతుంటారు. ఎగువ నుంచి వచ్చే నీటితో బ్యారేజీ పూర్తిగా నిండిపోవడంతో దిగువ జలాలు సమీప పంట పొలాల్లోకి వెళ్లడం కారణంగా పంటలు వేసుకోలేని పరిస్థితి ఉంది. ఈ సమస్యపై ఐదేండ్లుగా రైతులు ఆందోళన వ్యక్తం చేయడంతోపాటు నిరసన తెలిపిన సందర్భాలున్నాయి. దీంతో గత ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారానికి కరకట్ట నిర్మాణం చేపడతామని హామీనిచ్చింది. కానీ కార్యరూపం దాల్చలేదు. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం సైతం కరకట్ట కోసం నిధులు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించింది. కానీ విడుదల చేసిన దాఖలాలు లేవు. కిందటేడాది వరదల కారణంగా నీట మునిగిన పంటలకు ప్రభుత్వం రూ.10వేల చొప్పున నష్ట పరిహారం చెల్లించింది.

శాశ్వత పరిష్కారం చూపించాలి



గోదావరికి వరదలు వచ్చిన సమయంలో వందల ఎకరాలు నీట మునిగిపోతున్నాయి. పంటలు నాశనం అవుతుండటంతో ఐదేండ్ల నుంచి గోస పడుతున్నాం. పొలం చదును చేసిన తర్వాత వరదలు రావడం.. పంటలు కొట్టుకుపోవడంతోపాటు ఒండ్రు మట్టి వచ్చి చేరుతోంది. ప్రభుత్వం కరకట్ట నిర్మాణం చేపట్టి శాశ్వత పరిష్కారం చూపించాలి.

- రైతు కౌటం బాలు, వేలాల

జీఎస్టీ ఒక శాతం సర్‌చార్జ్ పెంపునకు అనుమతి ఇవ్వండి

- గోదావరి-పెన్నా నదుల అనుసంధానానికి సహకరించండి
- అమరావతిలో సింగపూర్ భాగస్వామ్యాన్ని పునురుద్ధరించండి : కేంద్ర మంత్రులు సీతారామన్, జై శంకర్‌లకు ఏపీ సీఎం చంద్రబాబు విజ్ఞప్తి

న్యూఢిల్లీ : విజయవాడ వరద నష్టం పూడ్చేందుకు రాష్ట్ర జీఎస్టీపై ఒక శాతం పెంచుతామనీ, అందుకు అనుమతి ఇవ్వాలని ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. ఈ మేరకు శుక్రవారం నాడిక్కడ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, విదేశీ వ్యవహరాల మంత్రి జై శంకర్‌తో ఆయన వేర్వేరుగా భేటీ అయ్యారు. తొలిత కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజయవాడ వరదల్లో నష్టపోయిన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో సహా నష్టాన్ని పూడ్చేందుకు జీఎస్టీపై ఒక శాతం సర్ ఛార్జ్ పెంచుకోవటానికి అనుమతివ్వాలని కోరారు. అలాగే గోదావరి-పెన్నా నదుల అనుసంధాన ప్రాజెక్టుకు కేంద్ర సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కేంద్ర విదేశాంగ మంత్రి జై శంకర్‌తో భేటీ అయిన చంద్రబాబు.. అమరావతిలో సింగపూర్ భాగస్వామ్యాన్ని పునరుద్ధించాలని, దానిపై దృష్టి పెట్టాలని కోరారు. అమెరికాలో కొత్త ప్రభుత్వం ఏర్పాటైన నేపథ్యంలో దాని ప్రభావం దేశంపైన, దేశ ఆర్థిక వ్యవస్థపైన ఎలా ఉంటుందో, ఎటువంటి మార్పులు జరుగుతాయనే అంశాలపై చర్చించారు. దేశం చేపట్టే చర్యలపై ఆంధ్రప్రదేశ్ పాత్రపై కూడా చర్చించినట్టు చెప్పారు. అలాగే పెట్టుబడిదారులు వస్తే తమ రాష్ట్రానికి పంపాలని చంద్రబాబు కోరారు. దేశానికి ఏ ప్రతినిధి బృందం వచ్చినా.. ఆంధ్రప్రదేశ్‌కు మళ్లిస్తామని విదేశాంగ మంత్రి బదులిచ్చారు. విద్యార్థులకు, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఇమ్మిగ్రేషన్ సమస్యను పరిష్కరించాలని కోరారు. అమెరికా వెళ్లే ఇండియా విద్యార్థులపై ప్రభావం ఎలా ఉంటుందో ఈ భేటీలో చర్చించారు.అనంతరం టీడీపీ ఎంపీలు కలిశెట్టి అప్పలనాయుడు, తెన్నేటి కృష్ణ ప్రసాద్‌తో కలిసి టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత లావు .శ్రీకృష్ణ దేవరాయులు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చంద్రబాబు ఢిల్లీ పర్యటన విషయాలను వెల్లడించారు.

జీఎస్టీ ఒక శాతం పెంపును కోరామని, అలాగే గోదావరి-పెన్నా నదుల అనుసంధానానికి సాయం కోరినట్టు చెప్పారు. అందుకు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. గోదావరి-పెన్నా నదులు అనుంధానం ప్రాజెక్టును దాదాపు రూ.60 వేల కోట్లపైగా వ్యయంతో తీసుకువస్తున్నామనీ, డీపీఆర్ పూర్తి అయిన తరువాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని అన్నారు. ఈ ప్రాజెక్టు ముందుకు తీసుకెళ్లేందుకు మొత్తం రాష్ట్ర ప్రభుత్వం మీదే భారం పడకుండా, కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా అడుగుతున్నామని చెప్పారు.

ఈ ప్రాజెక్టు రాయలసీమ, ప్రకాశం జిల్లాకు సాగునీరు, తాగునీరు అందించేందుకు ఉపయోగపడుతోందని అన్నారు. పోలవరం పూర్తి అయిన తర్వాత అక్కడ నుంచి కుడి కాలువ ద్వారా ప్రకాశం బ్యారేజీలో నీటిని పోస్తున్నామనీ, ప్రకాశం బ్యారేజీ నుంచి ఎత్తిపోతల పథకం ద్వారా నాగార్జున సాగర్ కుడికాలువకు నీరు పంపించేందుకు 2015-16లోనే ప్రాజెక్టు టెండర్ కూడా చేశారని తెలిపారు. తర్వాత ఆ ప్రాజెక్టు ముందుకు సాగలేదని వివరించారు. ఇప్పుడు గోదావరి-పెన్నా నదులు అనుసంధానంతో ప్రకాశం బ్యారేజీ నుంచి నాగార్జున సాగర్ కుడి కాలువకు నీటిని పంపించే ప్రాజెక్టును ముందకు తీసుకెళ్తున్నామనీ, దాంతో పాటు నాగార్జున సాగర్ కుడి కాలువ నుంచి నీటిని ఎత్తిపోతల పథకం ద్వారా వినుకొండలోని బొల్లాపల్లి వద్ద రిజర్వాయర్‌కు నీటిని తీసుకెళ్తామని తెలిపారు. అలాగే, బొల్లాపల్లి నుంచి ఎత్తిపోతల పథకం ద్వారా పెన్నా నదీ పరివాహక ప్రాంతం బనకచర్ల వరకు నీటిని తీసుకెళ్తామని వివరించారు.

నేడు మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు

నేడు (శనివారం) ఢిల్లీలో జరిగే 'హిందూస్తాన్ టైమ్స్' వందేండ్ల వార్షికోత్సవంలో ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర విదేశాంగ మంత్రి జై శంకర్ పాల్గొంటారు. అక్కడ నుంచి ముంబయి వెళ్లి మహారాష్ట్రలో ఎన్డీయే తరపున ఎన్నికల ప్రచారం చేస్తారు. అక్కడ నుంచి ఆదివారం సాయంత్రం అమరావతికి చేరుకుంటారు.

'బిర్సా ముండా' కలలను సాకారం చేయాలి

ఎంపీ పోరిక, జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్, ట్రైకార్ చైర్మెన్ బెల్లయ్య

ములుగులో రాష్ట్రస్థాయి జన్ జాతీయ గౌరవ్ దివస్ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ - ములుగు

గిరిజనుల సంక్షేమం కోసం దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన మహావ్యక్తి బిర్సా ముండా అని, ఆయన కలలను సాకారం చేయాలని ఎంపీ పోరిక బలరాం నాయక్, జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్‌నాయక్, ట్రైకార్ చైర్మెన్ బెల్లయ్య నాయక్ అన్నారు. శుక్రవారం ములుగు జిల్లా పరిధి జాకారం గ్రామంలోని వైటీసీ కేంద్రంలో జన్ జాతీయ గౌరవ్ దివస్ దినోత్సవం, బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు నిర్వహించారు.



ఈ సందర్భంగా మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్ మాట్లాడుతూ.. భూమి, నీటి కోసం పోరాటం చేయడమే కాకుండా భూమి శిస్తును వ్యతిరేకిస్తూ.. గిరిజన జాతి అభివృద్ధి కోసం బిర్సా ముండా నిరంతరం పోరాటం చేశారని గుర్తు చేశారు. ఆయన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని కేంద్ర ప్రభుత్వం జాతీయ యువ దినోత్సవం నిర్వహించడం గొప్ప విషయమన్నారు. కేంద్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమ కోసం రూ.78వేల 600 కోట్లు కేటాయించిందని, గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. గిరిజనుల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రూ.360 కోట్లు కేటాయించినట్టు తెలిపారు. ములుగులో ఏర్పాటు చేసిన జాతీయ గిరిజన విశ్వవిద్యాలయంలో గిరిజనులకు 80 శాతం సీట్లు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్‌నాయక్ మాట్లాడుతూ.. గిరిజనుల సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గిరిజనుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్‌లో ఎస్సీ, ఎస్టీ జాతీయ కార్యాలయం ఏర్పాటు చేసిందన్నారు. ఎస్టీ కమిషన్‌పై ఇప్పటివరకు గిరిజనులకు సరైన అవగాహన లేదని, ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.

ట్రైకార్ చైర్మెన్ బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ.. గతంతో పోలిస్తే గిరిజన ప్రాంతాలు, జీవన ప్రమాణాలు మెరుగుదల, అభివృద్ధికి ఎలాంటి ప్రణాళికలు, పథకాలు, విధి విధానాలు తీసుకురావాలో ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. గిరిజన సంక్షేమశాఖ సెక్రెటరీ శరత్ మాట్లాడుతూ.. కొమురం భీమ్ కూడా గిరిజనుల హక్కుల, పరిరక్షణ కోసం ఎంతగానో కృషి చేశారని చెప్పారు. వీరి భావాలను ఆదర్శంగా తీసుకొని గిరిజన యువత ముందుకెళ్లాలని సూచించారు.

అనంతరం జిల్లాలోని ఉత్తమ పెసా గ్రామపంచాయతీలుగా ఎన్నికైన అక్కినపల్లి మల్లారం, పసర, రాయినిగూడెం గ్రామాలకు అవార్డులు అందజేశారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు సీడ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ శరత్, అదనపు కార్యదర్శి జ్ఞానేష్ భారతి, జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్, ఐటీడీఏ పీఓ చిత్రమిశ్ర, డీఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్, డైరెక్టర్ భాస్కర్, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర రెడ్డి, గ్రంథాలయ చైర్మెన్ బానోత్ రవిచందర్, అదనపు కలెక్టర్(రెవెన్యూ) సీహెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, డీడీ పోచం, పెసా కోఆర్డినేటర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ కులగణనలో... కాంగ్రెస్ సర్కార్‌ది విప్లవాత్మక ముందడుగు

- ఆ పార్టీ సీనియర్ నేత జైరాం రమేష్

న్యూఢిల్లీ : కులగణన విషయంలో తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ విప్లవాత్మక ముందడుగు వేసిందని ఆ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ అన్నారు. రాష్ట్రంలో సామాజిక న్యాయానికి కులగణన తొలిమెట్టని అభివర్ణించారు. 2021లో జరగాల్సిన దశాబ్ద జనాభాగణనను నిర్వహించడంలో కేంద్రం విఫలమైందని విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో కులాల సర్వే విషయంలో తెలంగాణ ప్రభుత్వం చరిత్ర సృష్టిస్తుందని వివరించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ప్రతి ప్రభుత్వం ఆచరిస్తోన్న జనాభా లెక్కల సంప్రదాయాన్ని మోడీ సర్కార్ తుంగలో తొక్కిందిన ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన ఎంతో విశిష్టతను సంతరించుకున్నదని కొనియాడారు. ఈ మేరకు శుక్రవారం సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా జైరాం రమేశ్ తెలుగులో తన అభిప్రాయాల్ని పంచుకున్నారు. "కుల గణన సర్వే కేవలం సామాజిక న్యాయం దిశగా విప్లవాత్మకమైన ముందడుగు మాత్రమే కాదు. దీనికి అపారమైన పాలనా సామర్థ్యం కావాలి. ఇది చాలా పెద్ద పని. తెలంగాణలో 33 జిల్లాల్లో 1.17 కోట్ల కుటుంబాల సర్వేకు 80 వేల మంది ఎన్యుమరేటర్లు పనిచేస్తున్నారు.

ఇంటింటికీ వెళ్లి విభిన్న సంస్కృతులు, ఆర్థిక పరిస్థితి వంటి సమగ్ర సర్వే చేయటానికి గ్రామ, వార్డు స్థాయి నుంచి సీఎంవో స్థాయి వరకు యుద్ధ ప్రాతిపదికన పనిచేయాలి. నల్గొండ జిల్లాలో ఇప్పటికే 55 శాతం సర్వే పూర్తయిపోయింది. మిర్యాలగూడ మున్సిపాలిటీలో అధికారులు 44 వార్డుల్లో పర్యటించి 288 ఎన్యుమరేషన్ బ్లాకుల జీఐఎస్ (భౌగోళిక సమాచార వ్యవస్థ) మ్యాప్‌ను అభివృద్ధి చేశారు. ఈ సాంకేతికత మున్సిపాలిటీని అభివృద్ధి చేయటానికి, భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించడానికి ఎంతో ఉపయోగకరం. అలాగే, సర్వే నివేదికలను సురక్షితంగా నిల్వ చేయటానికి తగిన భద్రతా చర్యలు తీసుకుంటున్నారు. కులాల సర్వే సమగ్రత ఎన్నికల ప్రక్రియకు సమానంగా, సమాంతరంగా ఉంటుంది" అని జైరాం రమేశ్ రాసుకొచ్చారు. ఈ ట్వీట్ కు కుల గణన ప్రక్రియ, సర్వే జరుగుతోన్న తీరు, ఇప్పటి వరకు పూర్తయిన బ్లాక్ వివరాలతో కూడిన ఫోటోలను ఆయన జత చేశారు.

మట్టిలో మాణిక్యాలు..

- రెండు, మూడు ఉద్యోగాలు సాధించిన పేదింటి బిడ్డలు
- చదివింది ప్రభుత్వ పాఠశాలల్లో..
- ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్న మౌనిక, శ్రీకాంత్

నవతెలంగాణ-కంగ్టి, జోగిపేట

చదువుకు పేదరికం ఎప్పుడూ అడ్డుకాదు. చదవాలనే పట్టుదల ఉంటే.. ఎన్ని కష్టాలొచ్చినా చదువు మాత్రం దూరం కాదు. ఆ చదువుకు తగ్గట్టుగానే ఉద్యోగాలు సైతం సొంతం చేసుకోవచ్చు. ఈ విషయాన్ని ఇప్పటికే ఎంతోమంది నిరూపించి ఆదర్శంగా నిలిచారు. తాజాగా ఓ యువతీ, యువకుడు సైతం ఈ మాటలను నిజం చేస్తూ.. ఒకరు రెండు, ఇంకొకరు మూడు ప్రభుత్వ ఉద్యోగాలను సాధించారు. సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని నాగన్‌పల్లి గ్రామానికి చెందిన కొండల్వాడి మహాదేవీ-తుకారం దంపతులు వ్యవసాయం చేస్తూ





కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. వికలాంగుడైన తుకారం ఎంతో కష్టపడి పిల్లలను చదివించాడు. తల్లిదండ్రుల కష్టాన్ని చిన్ననాటి చూస్తూ పెరిగిన కొడుకు శ్రీకాంత్.. ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి వరకు చదివిన అతడు.. ఉన్నత చదువు బోధన్, మెదక్‌లో పూర్తి చేశాడు. ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా ప్రిపేర్ అయ్యాడు. ఆ క్రమంలోనే ఎక్సైజ్ కానిస్టేబుల్ ఉద్యోగాన్ని సాధించాడు. ఆ ఉద్యోగం చేస్తూనే నెల కిందట వెలువడిన డీఎస్సీలో టీజీటీగా అర్హత సాధించి న్యాల్కల్ మండలంలో ఉపాధ్యాయుడిగా విధుల్లో చేరాడు. అయితే, తాజాగా గురువారం విడుదలైన గ్రూప్-4 ఫలితాల్లో అర్హత సాధించి జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం పొందాడు. మారుమూల గ్రామంలో పేదింటికి చెందిన యువకుడు.. ఏకంగా మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం పట్ల గ్రామస్తులు అభినందిస్తున్నారు. తమ కష్టాన్ని ప్రత్యక్షంగా చూసిన కొడుకు.. చిన్ననాటి నుంచి బాగా చదువుకుని ఉద్యోగాన్ని సాధించాడని తల్లిదండ్రులు మురిసిపోతున్నారు.

అందోల్ మండలం నాదులాపూర్ గ్రామానికి చెందిన మిరపకాయల హేమలత- శివప్ప దంపతుల కూతురు మౌనిక. పేద కుటుంబం కావడంతో మౌనిక విద్యాభ్యాసం మొత్తం ప్రభుత్వ పాఠశాలలోనే కొనసాగింది. స్వగ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్య, పక్క గ్రామమైన డాకూర్‌లో ప్రభుత్వ ఉన్నత విద్యను మంచి మార్కులతో పూర్తి చేసి, ప్రభుత్వ స్కాలర్‌షిప్‌తో ఇంటర్ చదివింది. ఉన్నత విద్య ఉస్మానియా యూనివర్సిటీలో సీటు సంపాదించింది. మౌనిక ఉన్నత విద్య చదువుతూనే తన ఉద్యోగ వేటలో అలుపెరగని పట్టుదలతో చదివి సాధించింది. ఇటీవల ఎక్సైజ్ కానిస్టేబుల్‌గా ఎంపికైంది. తాజాగా వెలువడిన గ్రూప్-4 ఫలితాల్లో కూడా ఉద్యోగాన్ని సాధించి అందరిచేత శభాష్ అనిపించుకుంది. కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగా లేకపోయినా.. తమ బిడ్డకు ఎలాంటి కష్టం రాకుండా చదువుపైనే దృష్టి పెట్టాలని చెప్పడంతో ఆమె తాము కన్న కలలను సహకారం చేసిందని తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో కూడా ప్రతి ఒక్కరూ తమ కూతురును మెచ్చుకుంటున్నారని సంబుర పడుతున్నారు.